అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 29-11-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 330 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

హైవేలపై వీర బాదుడు

రూ.1.44 లక్షల కోట్లు టోల్ వసూలు

వివరాలు 6లో





కన్నబిడ్డల్లా చూడాలి..

పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి : కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

వసతిగృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఆగ్రహం

బాధ్యులపై వేటేయాలని ఆదేశాలు

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలనీ, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావివ్వొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై గురువారం హైదరాబాద్‌లో సీఎం పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలనీ,.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. అనేక సార్లు ఆదేశాలిచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు రుజువైతే వారిని విధుల నుంచి తొలగించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారాన్ని అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారనీ, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామనీ, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారనీ, వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.



ఫూలేకు సీఎం నివాళి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పూలే చిత్రపటానికి గురువారం సీఎం రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌పై టాస్క్ ఫోర్స్

ముగ్గురు సభ్యులతో ఆహార నాణ్యత పరిశీలన

హాస్టళ్లు, గురుకులాలు,అంగన్‌వాడీల్లో కమిటీలు

ఉత్తర్వులు జారీ

5లో..



ప్రధాని మోడీ

నోరు విప్పాలి

మూడోరోజూ దద్దరిల్లిన పార్లమెంట్

అదానీ ముడుపులపై చర్చకు నో అంటున్న కేంద్రం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ ముడుపుల వ్యవహారం పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తోంది. అమెరికాలో అదానీ సంస్థపై కేసు నమోదు, ఈ సంస్థపై వచ్చిన లంచం ఆరోపణలపై చర్చకు ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. కానీ ఇందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో గురువారం మూడో రోజూ పార్లమెంట్ ఉభయ సభల్లో అదే పరిస్థితి నెలకొంది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు...13లో



13లో.

వాయనాడ్ ఎంపీగా ప్రియాంకా గాంధీ ప్రమాణం

తొలిసారి లోక్‌సభకు

రాజ్యాంగంపై

బీజేపీ బుల్డోజర్

దళితులు, గిరిజనుల హక్కులు కాలరాస్తోంది

- సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతోంది
- కార్మికుల హక్కుల కోసం సంఘటితంగా పోరాడుదాం
- రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ స్వీకరించలేదు : రాజ్యసభ మాజీ సభ్యులు బృందాకరత్
- ఆదిలాబాద్‌లో సీఐటీయూ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

"భారత రాజ్యాంగంపై బీజేపీ ప్రభుత్వం బుల్డోజర్ ప్రయోగిస్తోంది. దళితులు, గిరిజనుల హక్కులను కాలరాస్తోంది. ఇది బీజేపీ ప్రభుత్వం కాదు.. ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం.. 1950 నుంచి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని ఎప్పుడూ స్వీకరించలేదు.. దేశంలో మనుస్మృతి అమలు చేయాలని కోరుకుంటోంది. బీజేపీ ప్రభుత్వం రెండు తుపాకీ గొట్టాలతో పాలిస్తోంది.. ఇందులో ఒకదాన్ని కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా వినియోగిస్తుండగా.. మరో గొట్టంతో దేశంలో వివిధ వర్గాల మధ్య ఐక్యతను దెబ్బతీయటానికి ఉపయోగిస్తోంది" అని రాజ్యసభ మాజీ సభ్యులు బృందాకరత్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆమె నూతనంగా నిర్మించిన బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రాన్ని(సీఐటీయూ జిల్లా కార్యాలయం) ప్రారంభించారు. అనంతరం ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో కార్మికులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.

ఆర్ఎస్ఎస్ విధానాలతో బీజేపీ ముందుకు సాగుతోందని, ప్రతి ప్రసంగంలో మైనార్టీలను లక్ష్యంగా చేసుకుంటోందని బృందాకరత్ ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిషు వారు ఏ విధంగానైతే విభజించి పాలించే సూత్రాన్ని పాటించారో అదే సూత్రాన్ని బీజేపీ ప్రభుత్వం పదేండ్ల నుంచి అనుసరిస్తోందని విమర్శించారు. పార్లమెంటులో రాజ్యాంగం గురించి గొప్పలు చెప్పిన ప్రధాని మోడీ.. దానికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం నిమ్నజాతులకు హక్కులు కల్పిస్తే.. వీటిని వ్యతిరేకిస్తూ మనుస్మృతిని అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుంటోందని చెప్పారు. 5వ షెడ్యూల్‌ను తొలగించి దేశంలోని అటవీ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోందన్నారు. పార్లమెంటులో పోరాటం కారణంగా అటవీ హక్కు చట్టాన్ని సాధించామని, కానీ నేడు పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులపై ప్రభుత్వం కేసులు నమోదు చేస్తోందని తెలిపారు. పార్లమెంటులో చేసిన ఆదివాసీ వ్యతిరేక చట్టాలకు అనుకూలంగా ఇక్కడి బీజేపీ ఎంపీ చేతులెత్తారని విమర్శించారు. ఆదివాసులు, కార్మికులు, కర్షకులు కేంద్రం నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం సాగించాల్సిన ఆవశ్యకతను వివరించారు.

కేంద్రం ధనికులకు రుణాలు మాఫీ చేయడంతో పాటు పన్నులను రద్దు చేసింది. కానీ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు కనీస వేతనం, సమాన హక్కుల కోసం పోరాడుతున్నా పెడచెవిన పెడుతోందన్నారు. పోరాటాల ఫలితంగా సాధించిన చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ కోసం పోరాడాలని, అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే ఏదైనా సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. జిల్లాకు చెందిన మన్యం వీరుడు కుమురంభీం పోరాటం, రాంజీగోండ్ చేసిన త్యాగాలను ఆమె స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, మాజీ ఎంపీ మిడియం బాబురావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ...6లో

టెన్త్‌లో గ్రేడింగ్

విధానానికి స్వస్తి

ఇకనుంచి విద్యార్థులకు మార్కులు

20 ఇంటర్నల్ మార్కుల విధానం ఎత్తివేత

100 మార్కులకు 'పది' పరీక్షలు

24 పేజీల బుక్‌లెట్ అందజేత

ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే అమలు

విద్యాశాఖ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. పదో తరగతి పరీక్షల్లో గ్రేడింగ్ విధానానికి స్వస్తి పలికింది. విద్యార్థులకు ఇక నుంచి మెమోలో గ్రేడింగ్‌కు బదులుగా మార్కులు ...6లో

కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అప్‌గ్రేడ్‌కు

కేంద్రం అంగీకారం

విభజన చట్టం షెడ్యూల్ 13లోని పెండింగ్ అంశాలపై ముందడుగు

కేంద్ర హోం శాఖ సెక్రెటరీ నేతృత్వంలో నార్త్ బ్లాక్‌లో భేటీ

తెలంగాణ నుంచి సీఎస్, స్పెషల్ సీఎస్, సెక్రెటరీలు హాజరు

13లో.

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం

వలసల జిల్లాకే వలసలు రావాలి

మిగతా రుణమాఫీ, రైతుభరోసాపై 30న సీఎం ప్రకటన : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

దుర్భర ఆర్థిక పరిస్థితుల్లోనూ రైతు రుణమాఫీ చేశాం :ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి

రైతుల పండుగను చూస్తుంటే ఆనందం వేస్తోంది : ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ

అమిస్తాపూర్‌లో 'రైతు పండుగ' ప్రారంభం



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తక్కువ ఖర్చుతో అధిక లాభాలు వచ్చే కొత్త వంగడాలతోపాటు కొత్త వ్యవసాయ విధానాలతో సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలోని అమిస్తాపూర్ గ్రామంలో మూడ్రోజులపాటు (28-30వరకు) నిర్వహిస్తున్న 'రైతు పండుగ'ను గురువారం మంత్రి ప్రారంభించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రైతులపై భారం పడకుండా అధునాతన వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించేందుకు ఈ...13లో

ఇప్పుడు అజ్మీర్ దర్గా వంతు

శివాలయంపై నిర్మించారని పిటిషన్

విచారణకు స్వీకరించిన రాజస్థాన్ కోర్టు

దర్గా కమిటీ, మైనారిటీ మంత్రిత్వ శాఖ, ఏఎస్ఐలకు నోటీసులు

20న తదుపరి విచారణ

6లో..



బీడీఎల్‌లో

సీఐటీయూ గెలుపు

ఐఎన్‌టీయూసీ అనుబంధ యూనియన్‌పై 116 ఓట్లతో విజయం

విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన కార్మికులు

కార్మికులకు సీఐటీయూ రాష్ట్ర కమిటీ విప్లవ జేజేలు



వివరాలు 3లో

అనుమతులిచ్చి

ఆందోళనలేంటి?

ఇథనాల్ కంపెనీ విషయంలో కేటీఆర్‌వన్నీ అబద్ధాలే

అక్కడికెళ్లి అడుగుదాం..వచ్చేందుకు సిద్ధమా? : మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇథనాల్ కంపెనీకి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతులిచ్చిందని రాష్ట్ర మంత్రి సీతక్క చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ నాడు అనుమతులిచ్చి నేడు ఆందోళనలు చేయటమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే పనిలో బీఆర్ఎస్ నేతలు ఉన్నారని విమర్శించారు. ఎవరు అనుమతులిచ్చారో తెల్చుకునేందుకు అక్కడికి పోదాం వస్తారా? అని సవాల్ విసిరారు. మాజీ మంత్రి తలసాని వియ్యంకుడు సుధాకర్, ఆయన కుమారుడు ఆ కంపెనీకి డైరెక్టర్లుగా ఉన్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే చిల్లర.. కుళ్ళు రాజకీయాలు బీఆర్ఎస్ చేస్తున్నదనీ, అలాంటి తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. తప్పులు చేయటమేగాక, విధ్వంసం చేయటం, తిరిగి జనాలను ...6లో

మంత్రి కొండా సురేఖకు

నాంపల్లి కోర్టు సమన్లు



13లో.

డిసెంబరు 12న విచారణకు హాజరు కావాలంటూ ఆదేశం

జార్ఖండ్ సీఎంగా

హేమంత్ సోరెన్

నాలుగోసారి బాధ్యతలు

ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోశ్ గంగ్వార్

రాంచీలోని మొరాబాదీ మైదానంలో కార్యక్రమం

కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే, అగ్రనేత రాహుల్, పశ్చిమ బెంగాల్ సీఎం మమత హాజరు

కేజ్రీవాల్, అఖిలేశ్‌తో పాటు పలువురు ఇండియా బ్లాక్ నేతలు కూడా..

13లో.



కార్పొరేట్లకు 3. 14 లక్షల కోట్ల లబ్ది

తక్కువ పన్ను రేట్ల ప్రభావం

ఐదేండ్లలో బీజేపీ సర్కార్ ఉదారత

టాప్ 10 శాతం కంపెనీలకు బంపర్ ఆఫర్



న్యూఢిల్లీ : పేద ప్రజల సంక్షేమానికి పైసా విదల్చడానికి, మధ్య తరగతి ప్రజలపై పన్ను రేట్లను తగ్గించడానికి ఒకటికి నాలుగు సార్లు ఆలోచించే బీజేపీ ప్రభుత్వం.. కార్పొరేట్లకు మాత్రం అడక్కుండానే లక్షల కోట్ల లబ్ది చేకూర్చింది. తక్కువ పన్ను రేట్లను అమలు చేయడం ద్వారా గడిచిన ఐదేండ్లలో బడాబాబులకు రూ.3.14 లక్షల కోట్లు ఆదా అయ్యింది. మోడీ సర్కార్ రెండో దఫా అధికారంలోకే రాగానే 2019లో కార్పొరేట్లకు భారీగా పన్నులు తగ్గిస్తూ సంస్కరణలు చేసింది. ది హిందూ కథనం ప్రకారం.. గడిచిన దశాబ్ద కాలంలో కంపెనీలకు మంజూరు చేసిన వివిధ ప్రోత్సాహకాలు, తగ్గింపుల ద్వారా వాటి రాబడి అదనంగా రూ.8 లక్షల కోట్లు పెరిగింది. దీంతో ఆ మొత్తం ప్రభుత్వ ఖజానాకు గండి పడినట్టయింది. ముఖ్యంగా దేశంలోని అత్యంత ఆదాయాలు కలిగిన టాప్ 10 శాతం కంపెనీలు భారీగా లాభపడ్డాయి. 2018-19తో ముగిసిన ఐదేండ్లలో కంపెనీల లాభాలు నెమ్మదిగా 10.4 శాతం మాత్రమే పెరిగాయి. పన్ను రేట్ల తగ్గింపు తర్వాత అదే ఐదేండ్లలో కంపెనీల లాభాలు 32.5 శాతం పెరగ్గా.. చెల్లించే పన్నుల్లో మాత్రం 18.6 శాతమే పెరుగుదల ఉండటం గమనార్హం.పన్ను సంస్కరణలకు ముందు రూ.400 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ కలిగిన దేశీయ కంపెనీలపై 25 శాతం పన్ను విధించారు. ఇతర కంపెనీలపై 30 శాతం రేటు అమల్లో ఉంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2019లో కార్పొరేట్ పన్ను రేటును 22 శాతానికి తగ్గించింది. మరోవైపు కంపెనీలకు ఆదాయపు పన్ను చట్టం కింద కొన్ని మినహాయింపులను ఇచ్చింది. కొత్తగా స్థాపించబడిన తయారీ సంస్థలకు మరింత తక్కువ పన్నులను కల్పించింది. దీంతో ప్రభుత్వ ఆదాయాలు ...6లో

రూ.10 లక్షల కోట్ల

మొండి బాకీల రద్దు

ఐదేండ్లలో బడాబాబులకు మోడీ సర్కార్ నజరానా



వివరాలు 13లో

విద్యతోనే ప్రజలకు సైన్స్ ఫలాలు

- విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం
- రాజ్‌భవన్ సాంస్కృతిక వేదికలో చెకుముకి టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యతోనే సైన్స్ ఫలాలు ప్రజలకు అందించొచ్చని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. చెకుముకి సైన్స్ సంబురాల్లో భాగంగా హైదరాబాద్ జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నగరంలోని రాజ్ భవన్ సాంస్కృతిక వేదికలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్ ఫలాలు ప్రజలందరికీ అందాల్సిన అవసరం ఉందన్నారు. సైన్స్ పరిశోధనలు, ఆవిష్కరణల లక్ష్యం ప్రజల సమిష్టి ప్రగతి మాత్రమేనని, అటువంటి సైన్సు ఆవిష్కరణలను దుర్వినియోగం చేయకూడదని అన్నారు. ప్రజలందరి సమిష్టి కృషి ఫలితమైన సైన్స్‌ను నేడు కొన్ని శక్తులు మేధోసంపత్తి హక్కులు, కాపీరైట్స్ మొదలగు పేర్లతో దుర్వినియోగం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని సైన్స్ ఫలాలు సమాజపరం అయ్యేటట్టు కృషి చేయాలన్నారు. కొంతమంది లాభాల కోసం కాకుండా కొత్త ఆవిష్కరణలు ప్రజలందరికీ చేరువయ్యే విధంగా పాటుపడాలన్నారు.కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ.. తన సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులను అలరించారు. అదేవిధంగా రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ రాధా.. చిన్నప్పటి నుంచే ప్రశ్నించేతత్వాన్ని నేర్పటం ద్వారా కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఏర్పడుతుందని సూచించారు. తల్లిదండ్రులు ఆ దిశగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలను ప్రోత్సహించాలని తద్వారా మెరుగైన శాస్త్రీయతతో కూడిన కొత్త సమాజాన్ని నిర్మించుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని తెలియజేశారు. చిన్నచిన్న వస్తువులతో ప్రయోగాలు చేసి దానిలో ఉన్న సైన్స్‌ను విద్యార్థులకు చాలా సులభతరంగా అర్థమయ్యే రీతిలో జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు చంద్రయ్య వివరించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన విద్యార్థులకు గవర్నర్ డిప్యూటీ సెక్రటరీ జి.పల్లవి, గవర్నర్ జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, జేవీవీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ బి.యస్ రెడ్డి, జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఎస్వీ లింగస్వామి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.భరత్, ప్రధాన కార్యదర్శి ఎం.రవీంద్రబాబు, నాయకులు ఎం.శ్రీనివాసరావు, భీమేష్, కె.సూర్యనారాయణ, శాంతి, వి.రాహుల్, అల్తాఫ్, రాజశేఖర్ , సిహెచ్.సాయి పాల్గొన్నారు.

పీటీ ఉషతో జితేందర్ రెడ్డి, ఎంపీలు భేటీ

- నేషనల్ గేమ్స్ హైదరాబాద్‌లో నిర్వహించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

నేషనల్ గేమ్స్‌ను నిర్వహించడానికి తెలంగాణ సిద్ధంగా ఉందని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పీటీ ఉష కు వివరించారు. అందువల్ల హైదరాబాద్‌లో నేషనల్ గేమ్స్ నిర్వహించాలని కోరారు. ఈ మేరకు గురువారం పీటీ ఉషను జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు అనిల్ కుమార్, రామ సహాయం, కడియం కావ్యలు కలిశారు.

రవాణాశాఖలో ప్రమోషన్స్ ఉత్తర్వులు జారీ

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అధికారుల కృతజ్ఞతలు

నవతెలంగాణ- సిటీబ్యూరో

రవాణాశాఖలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లను జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లుగా, ఆర్టీవోలను డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లుగా ప్రమోషన్స్ కల్పిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొంతకాలంగా రవాణా శాఖలో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగోన్నతులు కల్పించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా ప్రమోషన్స్ పొందిన మామిండ్ల చంద్ర శేఖర్‌గౌడ్, శివ లింగయ్య, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా ప్రమోషన్ పొందిన రవీందర్ కుమార్, ఆర్.వాణి, సదానందం, కిషన్, సురేష్ రెడ్డి హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్లే ఈ ఉద్యోగోన్నతులు సాధ్యమయ్యాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ కుమార్, తెలంగాణ గ్రూప్-1 ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వాహనదారులకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడంతోపాటు రహదారి భద్రతను పెంపొందించడానికి కృషి చేయాలని వారికి సూచించారు.

ఇంజినీరింగ్ రంగంలో కొత్త ఆవిష్కరణలు రావాలి

- సుస్థిర అభివృద్ధిలో యువ ఇంజినీర్ల పాత్ర కీలకం : ఇస్కీ అంతర్జాతీయ సదస్సులో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంజినీరింగ్ రంగంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలు రావాలని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. గురువారం హైదరాబాద్‌లోని ఇజినీరింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఇస్కీ) ఆధ్వర్యంలో "ఇంజినీరింగ్ సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు, స్థిరమైన అభివృద్ధి" అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా కలకత్తా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా వైస్ చైర్మెన్ డాక్టర్ నూతన్ కుమార్ దాస్ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల ఆవశ్యకతపై ఐక్యరాజ్య సమితి సూచనల అమలుకు ఇంజినీరింగ్ నిపుణులు మరింతగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, వనరుల క్షీణత, సామాజిక-ఆర్థిక అసమానతలు వంటి అనేక సమస్యలకు పరిష్కారాలు కనుగొనాల్సిన అవసరముందని వ్యాఖ్యానించారు. నూతన పరిశ్రమలు, స్మార్ట్ నగరాలు, బాధ్యతాయుతమైన వినియోగం ఉత్పత్తికి సంబంధించిన అంశాలతో పాటు 2030 నాటికీ ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు పరిశోధనలు జరగాలని అభిప్రాయపడ్డారు. కళశాల డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్‌రావు మాట్లాడుతూ ఇస్కీ గత నాలుగు దశాబ్దాలుగా పర్యావరణం, పవర్ అండ్ ఎనర్జీ, క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటీ, మేనేజ్ మెంట్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మైనింగ్‌కు సంబంధించిన అంశాలపై పరిశోధనలు చేస్తున్నదని అన్నారు. దేశంలోని పలు ఇంజినీరింగ్ శాఖలకు చెందిన ఉద్యోగులు శిక్షణ కోసం ఇక్కడికి వస్తుంటారనీ, డాక్టర్ అబ్దుల్ కలాం కూడా ఈ సంస్థలో ఒకప్పుడు ఫ్యాకల్టీగా ఉన్నారని గుర్తు చేశారు. రెండు రోజులు జరిగే ఈ అంతర్జాతీయ సమావేశంలో క్లీన్ ఎనర్జీ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రవాణా మౌలిక సదుపాయాలు తదితర విషయాలపై చర్చించనున్నట్టు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 76 పరిశోధనాత్మక వ్యాసాలు వచ్చాయనీ, వాటిలో 26 మంది రచయితలను ఎంపిక చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల మాజీ అధ్యక్షులు డాక్టర్ నరేంద్రసింగ్, ఇంజనీరింగ్ అధికారులు, అసోసియేట్ సభ్యులు పీఎం. గుణరాజ, ఎం నాగరాజ్, డాక్టర్ చౌడే గౌడ, డాక్టర్ ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన మండలంగా మల్లంపల్లి

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ములుగు జిల్లాలోని రెండు గ్రామ పంచాయతీలతో కొత్తగా మల్లంపల్లి మండలాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గురువారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ జీవో నెంబర్ 125 జారీ చేశారు. మల్లంపల్లితో పాటు రామచంద్రపూర్ గ్రామాలు ఈ మండలం పరిధిలోకి రానున్నాయి. కొత్తగా మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. పదేండ్లుగా ఈ ప్రాంత ప్రజలు మండలం కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మండలం ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు.

SCHOOL LAND FOR SALE

1.50 Acers Open Land in DTCP Approved Layout abetting Bangalore National Highway at **Kothur, Nandigama**

90100 94455

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD

O.S No. 591 of 2022

Between:
Nvayanadi Purnachander & Ors ...Plaintiffs
And
Singireddy Veera Hanuman Reddy & Ors ...Defendants

Notice is hereby issued pursuant to the order of the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, at Hyderabad in IA No.756 of 2022 in suit bearing O.S No. 591 of 2022 filed by Nvayanadi Purnachander & Ors against Singireddy Veera Hanuman Reddy and 9 others. Therefore, Defendant No.6, Mrs. Khadeer Begum alias Quadeerunissa Begum is hereby called upon to appear in person or through her duly instructed counsel on **03-12-2024** at 10:30 AM before the Hon'ble Court failing which the suit shall be decided ex-parte.

PRANAV MUNIGELA
(Counsel for Plaintiffs)
#301, South Block, Mythri Villa, Rd. No.13, Banjara Hills, Hyderabad - 500034.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S. No. 1284 OF 2021

BETWEEN:
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad.
Rep., by its POA Holder and Manager, Mr. Satish Kumar M. S/o. M Thirupati rao Aged 47 years, Occ: Debt Service Manager R/o. Hyderabad. ...Plaintiff
AND
Anirudh Reddy Toom
To,
Anirudh Reddy Toom S/D/W/o Ravinder Reddy Aged about: 31 years, Occ: Private Employee R/o: Flot No. 403. Lasya Villas, Beeramguda, Near Pichareddy Sweets Hyderabad- 502032 ...Defendant

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 24-12-2024 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

BY ORDER OF THE HONOURABLE COURT

Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82.

IN THE COURT OF HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. No.5696 OF 2023

BETWEEN:
M/s. ICICI Bank Limited ...Plaintiff
Versus
Mr. Vimal Chand Rahul Jain ...Defendant

To,
Mr. Vimal Chand Rahul Jain, S/o. Gajmal Vimal Chand Jain, Aged: 31 Years, Occ: Venue Manager, R/o. H No. 8-51/1, Srinivas Nagar, Chintal, Qutubullapur, Hyderabad, Telangana- 500054.
And also at
Plot No. 22, Venkanna Hills, Phase-I, Chintal, Qutubullapur, Hyderabad, Telangana-500054.
And also at
Oravel Stays Private Limited, Ektha Towers, 4th and 5th Floor, White Filed Road, Kondapur, Hyderabad, Telangana-500084.
(M) 9000999385
Email: rkj231091@gmail.com ...Defendant

Whereas the Plaintiff herein has instituted the suit O. S No. 5696 of 2023 against you for recovery of an amount of Rs.4,99,149/- along with interest. Take notice that the above suit is posted to 13-12-2024 for your appearance on which day you are required to be present before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, at 10:30 A.M. either personally or through a counsel duly instructed, in case you fail to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad, on 13-12-2024 at 10:30 A.M. the suit will be heard and determined in your absence.

(BY THE ORDER OF THE COURT)
B. Ravindra Reddy, Advocate,
Off: Flat No.204, 3rd Floor, H. No.2-2-14/2, Praveen Residency, D.D Colony, Near OU Campus, Hyderabad-500007.

IN THE COURT OF HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. No. 5762 OF 2023

BETWEEN:
M/s ICICI Bank Limited ...Plaintiff
Versus
Mr. Estari Shravan Kumar ...Defendant

To,
Estari Shravan Kumar, S/o. Estari Venkatesh, Aged: 30 Years, Occ: Tax Consultant, R/o. H. No.1-92/2, Sai Nagar, Malkajgiri, Hyderabad- 500047.
And also at :-
Deloitte Tax Services India Pvt. Ltd, Block-C, 6th Floor, Divyasree Building, Hitech City, Kondapur, Hyderabad- 500084 (M) 9966556040
Email: babbisonu@gmail.com ...Defendant

Whereas the Plaintiff herein has instituted the suit O. S No.5762 of 2023 against you for recovery of an amount of Rs. 4,34,816/- along with interest. Take notice that the above suit is posted to 13-12-2024 for your appearance on which day you are required to be present before the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court, Hyderabad, at 10:30 A.M. either personally or through a counsel duly instructed, in case you fail to appear before the Hon'ble XXII Junior Civil Judge, City Civil Court, Hyderabad, on 13-12-2024 at 10.30 A.M, the suit will be heard and determined in your absence.

(BY THE ORDER OF THE COURT)
B. Ravindra Reddy, Advocate,
Off: Flat No. 204, 3rd Floor, H. No. 2-2-14/2, Praveen Residency, D.D Colony, Near OU Campus, Hyderabad-500007.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S. No. 3168 OF 2021

BETWEEN:
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad.
Rep., by its POA Holder and Manager, Mr. Lokesh Kumar Siddabattula, S/o. Apparao, Aged 34 years, R/o. Hyderabad. ...Plaintiff
AND
Potturi Suhma Varma
To,
Potturi Suhma Varma S/o. Durga Raju Potturi Aged about: 30 years, Occ: Private Employee R/o : Flat No. 102, Plot No. HIG 9, Symphony Residency, Taneshanagar, Manikonda, Puppala ...Defendant

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 24-12-2024 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

BY ORDER OF THE HONOURABLE COURT
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No.6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82.

తెలంగాణ ప్రభుత్వం
GHMC జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఎల్‌ఆర్ నెం. E1/09/Paper add/JMC/2024-25, తేది : 27.11.2024

నిర్దిష్టమైన అభివృద్ధి & మెయింటెనెన్స్ పనులు, రూపాయలు 52.00 లక్షలు వ్యయం కాగలవు.,జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో. ఏమైనా సందేహాలున్నచో దయచేసి డిఇఇ ని సంప్రదించగలరు (9704984096).తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ట్రీ పార్క్ @ https://tender.telangana.gov.in వద్ద చూడగలరు.

సం./-కమిషనర్, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్.

DIPR R.O.No.7201-PP/CL/ADVT/1/2024-25, Dt: 28.11.2024

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తాడేపల్లిగూడెం మెయిన్ బ్రాంచ్ (00922), తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా

సంక్షిప్త డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఋణగ్రహీతలు: 1) శ్రీ నారాయణ నాగేశ్వరరావు, తండ్రి: వెంకటరత్నం, డి.నెం.4-14-6/2, దూలిపాలి ... Housing Loan A/c No.38036346662 ... SBI Suraksha Loan A/c No.38072068511 ... డిమాండ్ నోటీసు తేదీ: 25-10-2024 ... NPA తేదీ: 25-10-2024 ...

తేదీ: 28-11-2024, ప్రదేశం: తాడేపల్లిగూడెం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియన్ బ్యాంక్ / ALLAHABAD
యం.యం.పాడు బ్రాంచి : డి.నెం. 23-1-3ఎస్, లక్ష్మణరావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఏపి-520002

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"ANNEXURE VI-A" [See proviso to rule 8 (6)]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్, యం.యం.పాడు బ్రాంచి వారికి మిస్ అనుమోలు కావ్య (ఋణగ్రహీత) మరియు శ్రీ అనుమోలు పూర్ణచంద్రరావు (సహ ఋణగ్రహీత) 3) శ్రీమతి అనుమోలు జగన్‌మోహిని, భర్త : ఎ. పూర్ణచంద్రరావు (హామీదారు & మిస్. ఎ. కావ్య (ఎన్ఆర్ఐ) కి జిపిఎ హోల్డర్), హెచ్.నెం. 4-113/5ఎ, భవానీ నగర్, కోదాడ, దేగ బాబు ఇల్లు దగ్గర, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ - 508206. విజయవాడ చిరునామా: ఆర్/ఓ. డి.నెం. 54-14/5-16, ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-4, ఆర్‌బిఎస్ స్మార్ట్ అపార్ట్‌మెంట్, రోడ్డు నెం. 11ఎ, భారతీనగర్, విజయవాడ - 520008. గార్లు ది. 27-11-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 52,11,154.82/- (అక్షరాల యాభై రెండు లక్షల పదకొండు వేల నూట యాభై నాలుగు రూపాయల ఎనభై రెండు పైసలు మాత్రమే) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, యం.యం.పాడు బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే భౌతికంగా / నిర్మాణాత్మకంగా (లాంఛనాత్మకంగా) స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" వద్ద తిపై తేది 06-01-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఇందుమూలముగా సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-1 : హైదరాబాద్, రంగారెడ్డిజిల్లా, సరూర్‌నగర్ గ్రామం & మండలం, గ్రీన్ హిల్స్ కాలనీ, బ్లాక్ నెం. 13, వార్డు నెం. 11, సర్వే నెం. 7 వద్ద ప్లాట్ నెం. 22/3 మరియు ప్లాట్ నెం. ... 11-13-1099/2/3/201. భూమికి హద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం. 22/బి, దక్షిణం : 40 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు : ప్లాట్ నెం. 22/3 పార్ట్, పడమర : ప్లాట్ నెం. 22/4.

షెడ్యూల్-2 : అనుమోలు పూర్ణచంద్రరావు, తండ్రి : ఎ. రఘునాధరావు గారి పేరిట సరూర్ నగర్ వద్ద 1194.5 చ॥గ॥ల విస్తీర్ణంలోని నిర్మించిన 'జూబిలీ హెవెన్స్' అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ నందు రెండవ అంతస్తు నందు ఫ్లింత్ ఏరియా 1631 చ॥అ॥ (కామన్ ఏరియాతో కలిపి), 160 చ॥అ॥లు పార్కింగ్ ఏరియాతో ఫ్లాట్ నెం. 201 కి చెందిన నివాస ఫ్లాట్. హద్దులు : ఉత్తరం : శూన్యాకాశము, దక్షిణం : లిఫ్ట్ మరియు శూన్యాకాశము, తూర్పు : శూన్యాకాశము, పడమర : కారిడార్.

ఆస్తిపై తాకట్టు రుణభారాలు : లేవు	రిజర్వుధర : రూ. 1,13,00,000/-
ధరావత్తు : 11,30,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 1,00,000/-
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB7379964872	

ఈ-వేలం తేది & సమయం : 06-01-2025
ఉ॥ 10.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు

నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం. & అకౌంట్ పేరు : 6125500634 - ఈ-ఆక్షన్ ఇ.యం.డి. అకౌంట్, విజయవాడ జోన్
బ్రాంచి పేరు & ఐ.ఎఫ్.ఎస్. కోడ్ : ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి, ఐ.ఎఫ్.ఎస్.సి : IDIB000G001

ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం : 03-12-2024 నుండి 04-01-2025 మధ్యన ఉ॥ 10.00 గం. నుండి సా॥ 04.00 గం. వరకు

టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి. డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం : 30-11-2024 నుండి 05-01-2025 వరకు

ఇ.యం.డి. సొమ్మును గ్లోబల్ ఇయండి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది : 06-01-2025

బిడ్డరు దారులు సంబంధిత ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ PSB alliance Pvt. Ltd., వారి వెబ్‌సైట్ (https://www.ebkray.in) ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి 82912 20220కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి,బయానా స్థితిని తెలుసుకొనుటకు support.ebkray@psballiance.com కు ఇమెయిల్ లో సంప్రదించగలరు.

ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు https://www.ebkray.in మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు దయచేసి PSB alliance Pvt.Ltd., ను సంప్రదించండి. కాంటాక్ట్ నెం. : 8291220220.

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబరు ఉపయోగించి వెబ్‌సైట్ https://www.ebkray.in నందు సంప్రదించగలరు.

తేది : 28-11-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : యం.యం.పాడు, విజయవాడ ఇండియన్ బ్యాంక్

సంప్రదించు వ్యక్తులు :
1. అధీకృత అధికారి : శ్రీ ఎస్. రామ మూర్తి, మొబైల్ : 9912223805

---

pnb Housing Finance Limited
... ఇ-వేలం ద్వారా స్థిరాస్తి/ఆస్తుల యొక్క బహిరంగ విక్రయ ప్రకటన ... ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com ... బ్రాంచ్ చిరునామా: ఎంసిహెచ్ నెం.15-24-173, రోడ్ నెం.1, జెపిహెచ్‌బి కాలనీ, రెండో అంతస్తు, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. ...

లోన్ నెం.	డిమాండ్ నోటీసు తేదీ		రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల	
NHL/HYD/0719/721107	రూ.74,95,480.09 / 27-01-2022	ఫిజికల్	Rs. 21,816,000/-	Rs. 21,81,600/-	Rs. 2,00,000/-	17.12.24
NHL/HYDK/0318/506323	25-01-2024	ఫిజికల్	Rs. 15,39,44,100/-	Rs. 1,53,94,410/-	Rs. 5,00,000/-	17.12.24
NHL/HYDK/1219/764980		ఫిజికల్	Rs. 4,58,94,000/-	Rs. 45,89,400/-	Rs. 2,00,000/-	30.12.24
HOU/HYDK/0718/559004	13-05-2024	ఫిజికల్	Rs. 96,19,000/-	Rs. 9,61,900/-	Rs. 1,00,000/-	30.12.24

... www.bankeauctions.com ... auction@pnbhousing.com ... www.pnbhousing.com

తేది: 28-11-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, పీఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

క్ర. సం.	రుణ ఖాతా నెం.	ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసులు/హామీదారులు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనత రకం	తేది : 27-11-2024 నాటికి బకాయి ఉన్న మొత్తం
2.	TCHHF085000100137961	శ్రీ దేవిరెడ్డి ఎల్లయ్య, & దేవిరెడ్డి రసలక్ష్మి	రూ.11,83,484/-	రూ.29,67,000/-	రూ.2,96,760/-	భౌతికంగా	రూ.14,60,796/-

... https://sarfaesi.auctiontiger.net ... 8588983696 ... https://www.tatacapital.com/property-disposal.html ...

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
తేది: 29-11-2024

విద్యా స్వేచ్ఛపై ఆంక్షలా?

'ఒకే దేశం...ఒకే చందా' పథకంపై విద్యావేత్తల ఆందోళన | కేంద్ర ప్రభుత్వ జోక్యం ఎందుకని మండిపాటు

మా అవసరాలు వారికెలా తెలుస్తాయని ఆగ్రహం

విమర్శకుల గొంతు నొక్కేందుకేనని అనుమానం



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఒకే దేశం...ఒకే చందా' పథకం భారత విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొస్తుందని, యువతకు సాధికారత కల్పిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల క్రితం ప్రకటించారు. ఈ పథకం కింద... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యాజమాన్యంలోని ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ పరిశోధన-అభివృద్ధి సంస్థలు ఒకే పోర్టల్‌లో అత్యంత నాణ్యతతో కూడిన విద్యా సంబంధమైన జర్నల్స్‌ను పొందవచ్చునని, వాటి కోసం ఆయా సంస్థలు వేర్వేరుగా చందాలు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రభుత్వం చెబుతోంది. ఈ పథకం 1.8 కోట్ల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ప్రయోజనకరంగా ఉంటుందని ఓ అధికార ప్రకటన వివరించింది.

విభిన్న అవసరాలు ఎలా తీరుస్తాయి?

వాస్తవానికి ఈ పథకం తమ విధులకు ఆటంకం కలిగిస్తుందని. విద్యాపరంగా తమ స్వేచ్ఛను పరిమితం చేస్తుందని వివిధ సంస్థలకు చెందిన అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేశారు. పథకం ఎలా పని చేస్తుందో ప్రభుత్వం ఇప్పటి వరకూ వివరించలేదు. విద్యా సంస్థల అవసరాలు భిన్నంగా ఉంటాయని, అదీకాక కొన్ని దేశాలకు చెందిన కొన్ని జర్నల్స్ మాత్రమే ఆ పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయని చెబుతున్నారని మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్ రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ సి.లక్ష్మణన్ తెలిపారు. కొన్ని జర్నల్స్ మాత్రమే అందుబాటులో ఉంటే ప్రయోజనం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు.

స్పష్టత ఏది?

జర్నల్స్‌ను ఎలా ఎంపిక చేసుకోవాలి, అవి వేర్వేరు సంస్థల అవసరాలు ఎలా తీరుస్తాయి అనే విషయంపై ప్రభుత్వం నుండి ఇంకా స్పష్టత రాలేదు. జర్నల్స్ ఎంపికకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేయలేదని, ఈ పథకాన్ని ప్రవేశపెట్టే ముందు విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నదీ లేనిదీ తెలియదని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ ఈ.వెంకటేశు చెప్పారు. 'ప్రభుత్వ సర్క్యులర్‌లో వివరాలేవీ లేవు. నిబంధనలు మాకు తెలియవు. విద్యార్థులకు అందజేయాల్సిన పత్రాలు జర్నల్స్‌లో లేకుంటే ఏం చేయాలో కూడా తెలియడం లేదు' అని ఆయన అన్నారు. అసలు విద్యాసంస్థకు కావాల్సిన జర్నల్స్ ఏమిటో అడిగే వారే లేరు. తమ విద్యాసంస్థకు ఏ జర్నల్స్, ఏ ప్రచురణలు అవసరమో నిర్ణయించాల్సింది అక్కడ పనిచేస్తున్న అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ యేనని కొందరు స్పష్టం చేశారు. 'మా సంస్థ అవసరాలు ఢిల్లీలో కూర్చునే వ్యక్తికి ఎలా తెలుస్తాయి?. ప్రభుత్వ నిర్ణయం విద్యా సంబంధమైన మా వ్యవహారాలలో, మేధో స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడమే అవుతుంది' అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏమిటీ పథకం?

'ఒకే దేశం...ఒకే చందా' పథకాన్ని కేంద్రం మొదట 2022 లోనే ప్రకటించింది. 2023 ఏప్రిల్‌లో దీనిని అమలు చేయాలని అనుకున్నప్పటికీ అది ఈ ఏడాదికి వాయిదా పడింది. ఈ నెల ఐదవ తేదీన విద్యా శాఖ ఓ ఆర్డర్‌ను విడుదల చేసింది. మంత్రిత్వ శాఖ నుండి తదుపరి సమాచారం వచ్చే వరకూ వివిధ జర్నల్స్‌కు కడుతున్న చందాను రెన్యువల్ చేయవద్దని అందులో ఆదేశించింది. ఈ పథకం అమలుకు మొదటి మూడు సంవత్సరాల కోసం కేంద్రం రూ.6,000 కోట్లు కేటాయించింది. పథకంలో 6,300కు పైగా విద్యా సంస్థలను భాగస్వాములను చేశారు. కేంద్రీకృత పోర్టల్‌లో 30 మంది పేరొందిన అంతర్జాతీయ ప్రచురణకర్తలకు చెందిన సుమారు 13,000 ఈ-జర్నల్స్ అందుబాటులో ఉంటాయి.

ఆంక్షల కోసమే...

ప్రభుత్వ అభిప్రాయాలతో ఏకీభవించని పత్రాలు, జర్నల్స్‌పై ఆంక్షలు విధించేందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చారని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. 'లౌకిక భావాలు ఉన్న వారు, విమర్శకులు, కులాలను వ్యతిరేకించే వారు, వామపక్ష భావజాలం కలిగిన వారు, వివిధ అభిప్రాయాలు, ఆలోచనలు ఉన్న వేర్వేరు వ్యక్తులు...ఇలా వీరందరి ప్రచురణలను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనివల్ల జర్నల్స్ నాణ్యతతో రాజీ పడాల్సి వస్తుంది. ఏకపక్షంగా, పక్షపాతపూరితంగా ఉండే ప్రచురణలనే మేము చదవాల్సి వస్తుంది' అని వారు వాపోయారు. ఇప్పుడు ఏం చదవాలో చెబుతున్నారని, భవిష్యత్తులో ఏం రాయాలో, ఏం బోధించాలో కూడా వారే చెప్పేలా ఉన్నారని వ్యాఖ్యానించారు. విద్యా వ్యవస్థలో రాజకీయ జోక్యం కారణంగా దేశ ప్రగతి నిలిచిపోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

స్వేచ్ఛకు మంగళం

కేంద్ర ప్రభుత్వం ఇలాంటి జోక్యం చేసుకోవాల్సిన అవసరమేమీ లేదని కొందరు విద్యావేత్తలు స్పష్టం చేశారు. తమకు అవసరమైన పత్రాలు, జర్నల్స్‌ను పొందేందుకు కావాల్సిన వ్యవస్థలు ఇప్పటికే అనేక సంస్థలకు ఉన్నాయని వారు గుర్తు చేశారు. ఉదాహరణకు న్యూఢిల్లీకి చెందిన డెవలపింగ్ లైబ్రరీ నెట్‌వర్క్‌లో తొమ్మిది వేల విద్యాసంస్థలు ఉన్నాయి. ఎవరికి ఏ పత్రం కావాల్సి వచ్చినా నెట్‌వర్క్‌లోని ఇతర సంస్థలను అడిగి తీసుకుంటాయి. అలాగే జెస్టార్ అనే అంతర్జాతీయ వెబ్‌సైట్ కూడా పెద్ద సంఖ్యలో జర్నల్స్‌ను అందుబాటులో ఉంచుతోంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వ ప్రమేయం అవసరం లేదని విద్యావేత్తలు కుండబద్దలు కొట్టారు. తమకు ఏ జర్నల్స్ అవసరమో నిర్ణయించుకునే స్వేచ్ఛను ప్రభుత్వ పథకం హరిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.



అటవీ భూముల వివాదం

మధ్యప్రదేశ్ గ్రామంలో ఉద్రిక్తత

ఓబీసీల ఇండ్లకు గిరిజన భిల్లులు నిప్పు | వాహనాలు ధ్వంసం

భోపాల్ : ఓబీసీలు, గిరిజనుల మధ్య నెలకొన్న వివాదం కారణంగా మధ్యప్రదేశ్-రాజస్థాన్ సరిహద్దున ఉన్న పన్వేతీ గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. ఓబీసీలైన బంజారాల ఇళ్లను గిరిజన్ భిల్లులు మంగళవారం దగ్ధం చేశారు. అటవీ భూమికి సంబంధించి ఇటీవల జరిగిన ఘర్షణలో ఒక భిల్లు యువకుడు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తెగకు చెందిన వారు ప్రతీకార దాడులకు తెగబడ్డారు. సాయుధ భిల్లు గిరిజనులు అనేక వాహనాలలో పన్వేతీ గ్రామంలో ప్రవేశించారు. ఆ సమయంలో బంజారా తెగకు చెందిన పురుషులు పనుల కోసం పొలాలకు వెళ్లారు. సాయుధ దుండగులను చూసిన మహిళలు, చిన్నారులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని పరుగులు తీశారు. దీంతో దుండగులకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది.

వివాదాస్పద అటవీ భూమిలో బంజారాలు కట్టుకున్న 12-15 ఇళ్లకు గిరిజనులు నిప్పు పెట్టారు. ఒక కారు సహా వారి వాహనాలనూ ధ్వంసం చేశారు. దగ్ధమైన కొన్ని ఇళ్లలో పొలం పనులకు తెచ్చుకున్న డీఏపీ ఎరువు బస్తాలు ఉన్నాయని తెలుస్తోంది. బంజారా తెగపై మరిన్ని దాడులు జరుపుతామంటూ పోలీసుల సమక్షంలోనే భిల్లులు హెచ్చరికలు జారీ చేశారు. 'వందలాది మంది భిల్లులు మా ఇళ్లలోకి చొరబడ్డారు. అక్కడ నుండి వెళ్లిపోవాలని మా ఆడవారిని, పిల్లలను భయపెట్టారు. ఆ తర్వాత మా ఇళ్లకు, ఆస్తులకు నిప్పు పెట్టారు. అంతా బూడిదైై పోయింది. కట్టుబట్టలతో మిగిలాము' అని బంజారా తెగకు చెందిన ధాఖో బాయ్ బంజారా అనే మహిళ వాపోయారు.

సమాచారం అందుకున్న అధికారులు హుటాహుటిన పోలీసులతో గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఏడు నుండి ఎనిమిది పోలీస్ స్టేషన్లకు చెందిన సిబ్బందిని గ్రామంలో నియమించారు. రాజస్థాన్ సరిహద్దుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలో ఈ నెల 1న అటవీ భూమి విషయంలో భిల్లులు, బంజారాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఆ వ్యక్తి గిరిజనుడు కావడంతో భిల్లులు ప్రతీకార చర్యలకు పాల్పడ్డారు.



బోరు బావి నుంచి నీరు తీసుకున్నాడని...

దళితుడిని కొట్టి చంపారు

మధ్యప్రదేశ్‌లో దారుణం

భోపాల్ : స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు దాటినా దేశంలో కుల వివక్ష అంతం కాలేదు. ఏదో ఒక రూపంలో అది కోరలు చాపుతూనే ఉంది. తాజాగా మధ్యప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఓ యువకుడు కుల దురహంకారానికి బలయ్యాడు. బోరు బావి నుండి నీరు తీసుకోవడమే ఆ దళిత యువకుడు చేసిన నేరం. గ్రామ సర్పంచ్, అతని భార్య సహా ఐదుగురు వ్యక్తులు ఆ యువకుడిపై దాడి చేసి కొట్టి చంపారు.

మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లా ఇందర్‌గర్ గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది. గ్వాలియర్ జిల్లాకు చెందిన దళిత యువకుడు నరద్ జాతవ్ మంగళవారం గ్రామంలోని తన బంధువు పొలానికి బోరు బావి నుండి నీరు పెడుతున్నాడు. ఆ సమయంలో గ్రామ సర్పంచ్ పదమ్ సింగ్ ధాకడ్, అతని భార్య దఖా బాయ్, మరో ముగ్గురు సహాయకులు అతనిపై దాడి చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. జాతవ్‌పై కర్రలు, రబ్బరు పైపులతో దుండగులు విచక్షణారహితంగా దాడి చేయడం ఆ వీడియోలో కన్పించింది. బోరు బావి విషయంలో ఓబీసీలైన ధాకడ్ కులానికి, ఎస్సీ జాతవ్ కులానికి మధ్య వివాదం నడుస్తోందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎనిమిది మంది నిందితులపై హత్య కేసు, ఎస్సీ-ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద అభియోగాలు నమోదు చేశారు. గ్రామ సర్పంచ్ సహా నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని యూరప్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.

హతుడి కుటుంబానికి ముఖ్యమంత్రి విచక్షణ నిధి నుండి నాలుగు లక్షల రూపాయలు అందించాలని కూడా ఆయన ఆదేశించారు. గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని శివపురి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న ప్రద్యుమన్ సింగ్ తోమర్‌కు సూచించారు.

పని హక్కుకు విఘాతం

'ఉపాధి' చట్టం నుంచి భారీగా కార్మికుల తొలగింపు | కుంటిసాకులు చెబుతున్న ప్రభుత్వం



న్యూఢిల్లీ : ఏడాదికి వంద రోజుల పని దినాలు పొందే చట్టబద్ధమైన హక్కును ఉపాధి హామీ చట్టం (నరేగా) ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నివసించే కుటుంబాలు పొందుతున్నాయి. ఈ పథకం కింద ప్రతి గ్రామీణ కుటుంబానికీ ఓ జాబ్ కార్డు అందజేశారు. ఈ కార్డు లేని వారికి పథకం వర్తించదు. అయితే జాబ్ కార్డులోని సభ్యుల పేర్లను తొలగించడానికి చట్టంలో కొన్ని నిబంధనలు పొందుపరిచారు. వాటిని ఆసరాగా చేసుకొని 2021-22లో 1.49 కోట్ల మంది కార్మికుల పేర్లను కార్డుల నుండి తొలగించారు. 2022-23 నాటికి ఆ సంఖ్య 5.53 కోట్లకు పెరిగింది. అంటే ఏకంగా 247 శాతం పెరిగిందన్న మాట. గత నాలుగు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా 10.43 కోట్ల మందిని ఈ పథకం నుండి దూరం చేశారు.

2022-23లో కార్మికులను అధిక సంఖ్యలో తొలగించడానికి ఓ కారణం ఉంది. ఉపాధి పథకానికి ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానాన్ని (ఏబీపీఎస్) వర్తింపజేస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక సర్క్యులర్లు జారీ చేసింది. ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానం పనిచేయాలంటే ముందుగా ప్రతి కార్మికుడి ఆధార్ నెంబరును జాబ్ కార్డుతో అనుసంధానించాల్సి ఉంటుంది.

పథకం నుండి కార్మికులను తొలగించడంపై ఫిబ్రవరి 6న లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కార్మికులను చేర్చడం, తొలగించడం అనేవి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చేపట్టే నిరంతర ప్రక్రియలని ఆమె సెలవిచ్చారు. కచ్చితత్వం, పారదర్శకత్వం కోసం ఇది అవసరమని తెలిపారు. అయితే సరైన వెరిఫికేషన్ చేయకుండా జాబ్ కార్డులను తొలగించడమే ఫీల్డ్ ఆఫీసర్లు పనిగా పెట్టుకున్నారని, ఏబీపీఎస్ సమ్మతి శాతాన్ని పెంచడమే వారి లక్ష్యమని ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురితమైన ఓ పత్రం తెలిపింది.

బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లా మదన్‌పూర్ బ్లాక్‌లో సుమారు 53 వేల కార్మికుల పేర్లను తొలగించారు. అలాగే పశ్చిమ బెంగాల్‌లోని బిర్‌భుమ్ జిల్లా మయురేశ్వర్-1 బ్లాక్‌లో 32 వేల పేర్లు గల్లంతయ్యాయి. మదన్‌పూర్ బ్లాక్‌లోని దక్షిణి ఉమంగ గ్రామంలోనే 4,877 పేర్లను జాబ్ కార్డుల నుండి తీసేశారు. పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి మిగిలిన రాష్ట్రాల కంటే భిన్నంగా ఉంది. 2021 డిసెంబర్ 26 నుండి ఆ రాష్ట్రానికి కేంద్రం నుండి ఎలాంటి నిధులు అందలేదు. దీంతో అప్పటి నుండే అక్కడ ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయి. కానీ జాబ్ కార్డుల నుండి కార్మికుల తొలగింపు మాత్రం కొనసాగుతూనే ఉంది. బెంగాల్‌లోని ఓ బ్లాక్‌లో 2021-22లో 550 పేర్లను తొలగించగా ఆ తర్వాతి సంవత్సరం 31,861 పేర్లను తీసేశారు. తొలగించిన వారిలో సగం మంది డూప్లికేట్ దరఖాస్తుదారులేనని అధికారులు తేల్చేశారు. 10,446 మంది పంచాయతీలో నివసించడం లేదని తెలిపారు.

ఏ సమయంలో అయినా పని చేసేందుకు జాబ్ కార్డు చట్టబద్ధమైన గ్యారంటీ ఇస్తోంది. 'పని చేయడానికి ఇష్టపడడం లేదు' అనే కారణంతో పేరు తొలగిస్తే కార్మికులకు ఆ హక్కు ఉండదు. ఈ కారణం చూపించే 1.90 లక్షల పేర్లను తొలగించారని ఓ శాంపిల్ సర్వే తెలిపింది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే 'పని చేయడానికి ఇష్టపడడం లేదు' అని చెప్పి పేర్లు తొలగించిన వారిలో చాలా మంది వాస్తవానికి పని చేశారు. లేదా ఆ ఆర్థిక సంవత్సరంలో పని కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. కార్మికుల తొలగింపు ఎక్కువగా గ్రామసభల ద్వారానే జరిగింది. అయితే ఆందోళన కలిగించే విషయమేమంటే గ్రామసభ జరుగుతున్న విషయమే ఆ కార్మికులకు తెలియకపోవడం.

గ్రామం పట్టణంగా మారిందన్న కారణంతో కొందరు కార్మికులను జాబ్ కార్డుల నుండి తొలగించారు. 1,914 గ్రామాలలో శాంపిల్ సర్వే నిర్వహించగా వాటిలో 153 పట్టణ రూపాన్ని సంతరించుకున్నాయి. చట్టం ఏం చెబుతోందంటే ఏదైనా గ్రామం పట్టణంగా మారినప్పుడే ఆ గ్రామానికి చెందిన కార్మికులందరినీ జాబ్ కార్డుల నుండి తొలగించాల్సి ఉంటుంది. కాబట్టి తొలగింపులకు ఈ కారణాన్ని చూపడం అసంబద్ధం. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ రేటు అధికంగా ఉన్నప్పటికీ 71 శాతం మంది కార్మికులు 'పని చేయడానికి ఇష్టపడడం లేద'ని అధికారులు చెబుతున్నారు.

జాబ్ కార్డుతో ఆధార్‌ను అనుసంధానించడానికి, తొలగిస్తున్న కార్మికుల సంఖ్య పెరగడానికి సంబంధం లేదని ప్రభుత్వం వాదిస్తోంది. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. అసలు జాబ్ కార్డుల నుండి కార్మికులను ఎందుకు తొలగిస్తున్నారో తెలుసుకునేందుకు ప్రభుత్వం వైపు నుండి ఎలాంటి ప్రయత్నం జరగడం లేదు. దీనిని బట్టి చూస్తే పని చేసే హక్కును ప్రభుత్వం నిరాకరిస్తోందని స్పష్టమవుతోంది.

బీడీఎల్‌లో సీఐటీయూ గెలుపు

• ఐఎన్‌టీయూసీ అనుబంధ యూనియన్‌పై 116 ఓట్లతో విజయం

విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన కార్మికులు

కార్మికులకు సీఐటీయూ రాష్ట్ర కమిటీ విప్లవ జేజేలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్(బీడీఎల్) వెరిఫికేషన్ ఎన్నికల్లో సీఐటీయూ అనుబంధ యూనియన్ అయిన భారత్ డైనమిక్ ఎంప్లాయీస్ యూనియన్ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ అనుబంధ సంఘమైన భారత డైనమిక్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్‌పై 116 ఓట్లతో గెలుపొందింది. గురువారం హైదరాబాద్‌లోని ఆ సంస్థలో ఎన్నికల అధికారి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్(సి) డి.శ్రీనివాసులు పర్యవేక్షణలో ఎన్నికలను నిర్వహించారు. 1550 మంది కార్మికులు ఓటు హక్కును కలిగి ఉండగా అందులో నేరుగా 1512 మంది ఓట్లు వేశారు. 20 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలైన 1532 ఓట్లలో బీడీఈయూ(సీఐటీయూ అనుబంధం)కు అత్యధికంగా 788 ఓట్లు లభించాయి. బీడీఈటీయూ(ఐఎన్‌టీయూ అనుబంధం) 672 ఓట్లు దక్కించుకున్నది. బీఎంఎస్ అనుబంధ సంఘమైన బీడీఎల్ కార్మిక సంఘ్ కేవలం 70 ఓట్లకే పరిమితమైంది. మొత్తంగా రెండు ఓట్లు చెల్లుబాటు కాలేదు. అంతిమంగా భారత్ డైనమిక్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) 116 ఓట్లతో విజయం సాధించినట్టు ఎన్నికల అధికారి డి.శ్రీనివాసులు ప్రకటించారు. అనంతరం బీడీఈయూ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు యాదవ్ మాట్లాడుతూ..దూకుడుగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ చర్యలకు పూనుకుంటున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు అద్భుతమైన తీర్పు ఇచ్చారని కొనియాడారు. తెలంగాణలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఐఎన్‌టీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్న కాలంలోనే ఆయా సంస్థలను మూసేయడం, బలహీనం చేయడమో జరిగిన తీరును వివరించారు. వాటి ఫలితంగానే బీడీఎల్‌లో కార్మికులు ఐఎన్‌టీయూసీని చిత్తుగా ఓడించారన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం కృషి చేస్తామనీ, బీడీఎల్ కార్మికులు చేపట్టే పోరాటాలకు, కార్మికుల ఐక్యతకు అంకితమై పనిచేస్తామని చెప్పారు. ఎన్నికలు అయిపోయాయి కాబట్టి హక్కుల కోసం జరిగే పోరాటాల్లో సంఘాలకు అతీతంగా కార్మికులంతా కలిసి రావాలని కోరారు. ర్యాలీలో బీడీఈయూ అధ్యక్షులు బాపూరావు, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, నాయకులు విజయ్‌కుమార్, యాదగిరి, శ్రీధర్, మురళి, రవీందర్, శ్రీలక్ష్మి, శంకర్, బీఆర్‌టీయూ అధ్యక్షులు దానకర్ణాచారి, ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి, నాయకులు వినోద్, ఈ ఎన్నికల్లో మద్దతు తెలిపిన వివిధ అసోసియేషన్ల నాయకులు రాఘవేందర్ రెడ్డి, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

బీడీఎల్ ఉద్యోగులకు, యూనియన్ నాయకులకు సీఐటీయూ అభినందనలు

ఎన్నికల్లో స్టార్ గుర్తుకు ఓటేసి బీడీఎల్‌ఈయూను గెలిపించిన ఉద్యోగులకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ విప్లవ జేజేలు తెలిపారు. ప్రతిష్టాత్మక సంస్థలో 116 ఓట్లతో గెలుపొందటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సీఐటీయూ అనుబంధం సంఘం గెలుపులో కీలక పాత్ర పోషించిన బీడీఎల్‌ఈయూ నాయకులకు అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో మద్దతుగా నిలిచిన బీఆర్‌టీయూ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం జరిగే పోరాటాలకు సీఐటీయూ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీనిచ్చారు.

వాల్యూజోన్ కచ్చితంగా గొప్ప రిటైల్ ఫార్మాట్

• ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ •నాచారంలో 'వాల్యూజోన్' షాపింగ్ మాల్ ప్రారంభం

నవతెలంగాణ - చర్లపల్లి

రిటైల్ వ్యవస్థ చరిత్రలో 'వాల్యూజోన్' సరికొత్త అధ్యాయమని, వినూత్నమైన షాపింగ్ అనుభవాన్ని పొందాలనుకునే వినియోగదారులకు హైపర్ మార్ట్ వాల్యూజోన్ ఆకర్షణీయ కేంద్రం అని ప్రముఖ నటుడు, ఏపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. దేశంలోనే అతి పెద్ద హైపర్ మార్ట్ వాల్యూజోన్‌ను హైదరాబాద్ నాచారంలో గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వాల్యూజోన్ ఉత్పత్తుల శ్రేణి, షాపింగ్ అనుభవం, సాటిలేని రీతిలో హైదరాబాద్‌కు గర్వకారణంగా మారుతుందని చెప్పారు. వాల్యూజోన్‌లోని కలెక్షన్లు, బ్రాండ్లు, ఆహ్లాదకరమైన సమయం వినియోగదారుల కోసం వేచి ఉన్నాయన్నారు. భారతదేశపు అతి పెద్ద హైపర్ మార్ట్‌లో షాపింగ్ అనుభవాన్ని పొందాలన్నారు. నాచారంలోని రామకృష్ణ స్టూడియోలో గతంలో తాను షూటింగ్స్‌లో పాల్గొంటూ చుట్టుపక్కల ప్రాంతాల్లో తిరిగేవాన్నని గుర్తు చేసుకున్నారు. అందువల్ల తాను లోకల్ అని అన్నారు. తెలుగు రాష్ట్రాలు రెండుగా ఉన్నప్పటికీ మనమంతా ఒక్కటేనన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థులకు బాసటగా ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. బాలకృష్ణ చేతుల మీదుగా నలుగురు ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. ఎంబీబీఎస్ సీటు సాధించిన వారికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫీజు చెల్లించడం గొప్ప విషయమని బాలకృష్ణ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనను అభినందించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



రోజువారి అవసరాలకు వన్ స్టాప్ ఫ్యామిలీ షాప్

వాల్యూజోన్ హైపర్ మార్ట్ ఆలోచన పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగత పి.సత్యనారాయణది. మారుతున్న రిటైల్ ఫార్మాట్‌ను రూపొందించాలనే వారి సామూహిక దృష్టి, ఈ విస్తారమైన షాపింగ్ గమ్యస్థానంగా మారింది.

ఫ్యాషన్, కిరాణా సరుకులు, ఫుట్‌వేర్, లగేజ్, ఫర్నిషింగ్, స్టేషనరీ, సాధారణ సరుకులతో పాటు ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ, భారతీయ బ్రాండ్లను వినియోగదారులకు అందించడంపై దృష్టిసారించి, ఒకేచోట సమగ్ర రిటైల్ షాపింగ్ అనుభవాన్ని వాల్యూజోన్ అందిస్తుంది. ఫ్యాషన్, నిత్యావసర సరుకులు, వస్తువులపై 365 రోజులూ అద్భుతమైన ఆఫర్లు ఉండనున్నట్టు నిర్వాహకులు చెప్పారు. "1.7 లక్షల చదరపు అడుగులతో మునుపెన్నడూ లేని షాపింగ్ అనుభవం, సౌకర్యవంతమైన షాపింగ్, వెడల్పైన ఐల్స్ హ్యాసిల్, ఫ్రీ చెకౌట్ కోసం 40 ప్లస్ క్యాష్ కౌంటర్లు, 2000 ప్లస్ ఉత్పత్తులు, ఒక వస్తువు కొనుగోలుపై మరొకటి పొందే అవకాశం, విస్తృతమైన స్టాక్‌తో పెద్ద మొత్తంలో ఆదా" అవుతుందన్నారు. 10,000 ప్లస్ కిరాణా వస్తువులతో మీ అవసరాలన్నీ ఒకేచోట ఉండనున్నాయి. బహుళ వస్త్రాల బ్రాండ్ల నుంచి 1000 ప్లస్ ఉత్పత్తులు.. ఇంటిని స్టైలిష్‌గా సౌకర్యవంతంగా చేస్తాయి. పురుషుల కోసం ఎంచుకోవడానికి 100 కంటే ఎక్కువ జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, 2000 ప్లస్ రకాల సిల్క్ చీరలు, ప్రతి సందర్భం, సంప్రదాయం శైలికి అనుకూలంగా చీరలు లభించనున్నాయి. వాల్యూజోన్ వినోదం, సౌకర్యం ఆహ్లాదకరమైన షాపింగ్‌ను కలిపే రిటైల్ అనుభవాన్ని పంచుతుంది. వాల్యూజోన్‌ను పలు ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నాచారంలో వాల్యూజోన్ హైపర్ మార్ట్‌ను అనేక రవాణా మార్గాల ద్వారా సులభంగా చేరుకోవచ్చు. ఇది ఆదర్శవంతమైన షాపింగ్ గమ్యస్థానంగా మారుతుంది. రాయితీ బ్రాండెడ్ ఉత్పత్తుల ద్వారా వినియోగదారులు, ఫ్యాషన్, ఫుడ్, ఫన్‌లతో కూడిన ప్రత్యేకమైన రిటైల్ అనుభవాన్ని ఆస్వాదించడానికి ఔట్‌లెట్ మాల్‌గా రూపొందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

విద్యా జ్ఞానం, సంపద ఎంతవున్నా.. వినయం, విధేయత, మానవత్వం లేకపోతే మనిషికి విలువ వుండదు -స్వామి వివేకానంద

సంపాదకీయం

డోనాల్డ్ ట్రంప్ ఉడుత ఊపులు!

ఇల్లలకగానే పండగ కాదు. అలాగే వర్తమాన ప్రపంచీకరణ యుగంలో ఎవరైనా ఏకపక్షంగా వ్యవహరిస్తామంటే కుదరదు. దెబ్బకు దెబ్బ తీసే రోజులివి. తాను అధికారానికి వచ్చిన తొలి రోజే చైనా,మెక్సికో,కెనడాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై పది, ఇరవై అయిదు శాతాల చొప్పున పన్ను విధిస్తానని రెండోసారి ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. తాము కూడా చేయాల్సింది చేస్తామని ఈ దేశాలు ఆ పెద్దమనిషికి స్పష్టం చేశాయి. వైట్‌హౌస్‌లో కొలువు తీరేందుకు ఇంకా యాభై రోజులకు పైగా గడువు ఉంది. ఈ లోగా ఈ మూడు, ఇతర దేశాలను కూడా లొంగదీసుకొని సాధ్యమైనంత మేరకు తమ కార్పొరేట్లకు లబ్ది చేకూర్చాలన్నది ట్రంప్ ఎత్తుగడ. అందువలన అప్పటివరకు ఈ వ్యవహారంలో దోబూచులాటలు నడుస్తాయి. గత అనుభవాన్ని బట్టి ఎవరూ తెగేదాగా లాగే అవకాశం లేదు. ఈలోగా ఎవరి తురుపు ముక్కలను వారు ప్రయోగిస్తారు. విదేశాల మీద నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై ఏ దేశమైనా సుంకం విధిస్తే ఆ మేరకు తమ వినియోగదారులపై భారాలు మోపాలి లేదా జనం నుంచి వ్యతిరేకత వస్తుందనుకుంటే ఆ మేరకు ప్రభుత్వాలు భరించాల్సి ఉంటుంది.

పన్ను ప్రకటన తరువాత మెక్సికో, కెనడా అధినేతలతో ట్రంప్ ఫోన్ సంభాషణలు చేయటం బెదిరింపు-బుజ్జగింపు వ్యవహారం తప్ప మరొకటి కాదు. వాణిజ్య యుద్ధం ఎవరికీ మంచిది కాదు, తమ మంచితనాన్ని అలుసుగా తీసుకుంటే అనుభవిస్తారంటూ చైనా హెచ్చరించింది. గతంలో తమ వస్తువులపై విధించిన పన్నుకు ప్రతిగా అమెరికా ఎగుమతి చేసే సోయా, ఇతర వ్యవసాయ ఉత్పత్తులపై చైనా కూడా ప్రతి చర్యలు తీసుకుంది. ట్రంప్ పోయి బైడెన్, తిరిగి ట్రంప్ రాకతో తన ఎగుమతులకు ప్రత్యామ్నాయ మార్కెట్లను చూసుకుంటున్నది. అందువలన తన ఉడుత ఊపులకు బెదిరే దేశాలేవీ లేవన్నది ట్రంప్ ఎంతగా గ్రహిస్తే అన్ని దేశాలకూ అంతమంచిది.




2023 సంవత్సర వివరాలను పరిశీలించినపుడు చైనా, మెక్సికో, కెనడాల నుంచి అమెరికా దిగుమతి చేసుకున్న వస్తువుల విలువ 1.2లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. ఈ మొత్తంలో చైనా నుంచి 60శాతం ఉంది.ట్రంప్ చెప్పినట్లుగా పన్ను విధిస్తే అమెరికాలోని ప్రతి కుటుంబం మీద 1,900 నుంచి 7,600 డాలర్ల వరకు భారం పడుతుంది. పర్యవ సానంగా 1.4 నుంచి 5.1శాతం వరకు ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. తాము దిగుమతి చేసుకున్న వస్తువుల ధరలు పెరిగితే అంతిమంగా జనం నుంచే వసూలు చేస్తామని ఇప్పటికే వాల్‌మార్ట్ వంటి బడాసంస్థలన్నీ ప్రకటించాయి. మంచి తరుణం మించిపోతుంది, పాత స్టాకు ధర ఇది పన్ను పెరిగితే ఇంత అంటూ ఇప్పటికే అనేక సంస్థలు వినియోగ దార్లను ఊరిస్తున్నాయి. చైనా నుంచి దిగుమతి చేసుకొనే ఎలక్ట్రానిక్ వస్తువు ధరలు పెద్ద మొత్తంలో పెరుగుతాయి. ట్రంప్ తొలిసారి అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన వాణిజ్య యుద్ధం విధించిన పన్నులు వినియోగదారుల మీద పెద్దగా ప్రభావం చూపలేదు గానీ, ఈ సారి అలా ఉండదని అంటున్నారు.

చైనా నుంచి వినియోగ వస్తువులను ఎక్కువగా దిగుమతి చేసుకుంటుండగా మెక్సికో, కెనడాల నుంచి ఇంధనం సింహ భాగం ఉంది.దాని ధరలు పెరగటం అనివార్యం. అమెరికా దిగుమతి చేసుకొనే మొత్తం ఇంధన దిగుమతుల్లో కెనడా, మెక్సికోల నుంచి నాలుగో వంతు, ఖాద్యతైలాల్లో కెనడా నుంచి సగం ఉంది. వ్యవసాయ, గొడ్డుమాంస ఉత్పత్తులను, పొటాష్ ఎరువును కూడా ఈ రెండు దేశాల నుంచి అమెరికా పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకుంటున్నది. అమెరికాలో విక్రయించే వంద చెప్పుల జతల్లో 99 విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నవే, ఒక్క చైనా నుంచే 56శాతం ఉన్నాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై విధించే పన్నుతో కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు జరపవచ్చని, స్వదేశంలో ఉత్పత్తి పెంచటం ద్వారా ఉద్యోగ రక్షణ, కొత్త ఉపాధి కల్పించవచ్చని గతంలో ట్రంప్ అండ్ కో చెప్పిన కబుర్లకు ఎలాంటి విశ్వసనీయ ఆధారాలు లేవు.

'తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే దూడగడ్డి ఎక్కడుందో చూద్దామన్నట్టుగా' దిగుమతి పన్ను విధించేందుకు ట్రంప్ చెప్పిన సాకులు తర్కానికి నిలిచేవి కాదు. మెక్సికో నుంచి అక్రమంగా వలసలు వస్తున్నారంటూ గతంలో ఆ దేశ సరిహద్దులో గోడ నిర్మించినప్పటికీ వలసలు ఆగలేదు, చైనా నుంచి మత్తుపదార్థాలు దిగుమతి అవుతున్నట్లు ఆరోపించాడు. ప్రపంచంలో ఏ దేశానికీ లేని నిఘా వ్యవస్థ ఉన్న అమెరికా అధినేత ఇలా మాట్లాడటం కుంటిసాకు, అమెరికన్లను వంచించటం తప్ప మరొకటి కాదు. పన్ను ప్రకటన తరువాత మెక్సికో, కెనడా అధినేతలతో ట్రంప్ ఫోన్ సంభాషణలు చేయటం బెదిరింపు-బుజ్జగింపు వ్యవహారం తప్ప మరొకటి కాదు. వాణిజ్య యుద్ధం ఎవరికీ మంచిది కాదు, తమ మంచితనాన్ని అలుసుగా తీసుకుంటే అనుభవిస్తారంటూ చైనా హెచ్చరించింది. గతంలో తమ వస్తువులపై విధించిన పన్నుకు ప్రతిగా అమెరికా ఎగుమతి చేసే సోయా, ఇతర వ్యవసాయ ఉత్పత్తులపై చైనా కూడా ప్రతి చర్యలు తీసుకుంది. ట్రంప్ పోయి బైడెన్, తిరిగి ట్రంప్ రాకతో తన ఎగుమతులకు ప్రత్యామ్నాయ మార్కెట్లను చూసుకుంటున్నది. అందువలన తన ఉడుత ఊపులకు బెదిరే దేశాలేవీ లేవన్నది ట్రంప్ ఎంతగా గ్రహిస్తే అన్ని దేశాలకూ అంతమంచిది.

లలైసింగ్ బౌద్ధ-నిబద్ధత ఎలాంటిది?



డాక్టర్ దేవరాజు మహారాజు

'వర్ణ్ అవుర్ జాత్, పురోహిత్ కి బాత్-కబీ నహీ.. మాన్‌నా' :- అని పిలుపునిచ్చిన లలైసింగ్ గురించి దక్షిణ భారతీయులకు తక్కువగా తెలుసు. పెరియార్ ఇ.వి. రామసామి అనుచరుడిగా మారి, ఆయన రచనను 'సచ్చీ రామాయణ్' పేరుతో అనువదించి, ఉత్తర భారత పెరియార్‌గా ప్రసిద్ధుడైన వాడు లలైసింగ్ యాదవ్. ఉద్యోగ రీత్యా ఆర్మ్‌డ్ ఫోర్స్ కానిస్టేబుల్‌గా చేరి, గ్వాలియార్ నేషనల్ అకాడమీ నుండి హైకమాండర్‌గా పదవీ విరమణ చేసిన వాడు. కుటుంబంలో తల్లీ, తండ్రీ, భార్య, కూతురు ఒక్కొక్కరుగా అందరికీ అందరూ చనిపోయినా ఒంటరిగా జీవిస్తూ- తన వ్యక్తిగత జీవితాన్ని చూసుకోకుండా అహరహం బహుజనుల ఉద్ధరణ కోసం తపిస్తూ శ్రమించిన త్యాగశీలి. బ్రిటీషు ప్రభుత్వంలో ఉద్యోగిగా ఉండి, ఆ ప్రభుత్వానికే వ్యతిరేకంగా పనిచేసి, స్వాతంత్ర్య యోధుడై జైలు పాలయినవాడు. ఈయన బోధనలు, రచనలు తమకు వ్యతిరేకంగా సాగుతున్నాయని గ్రహించిన మనువాదులు ఆయన్ను చంపాలని అనేకసార్లు ప్రయత్నించారు. ఒకరోజు రాత్రి ఆయన మీద దాడి జరిగే అవకాశముందని ఒక మిత్రుడు ఆయన్ను హెచ్చరించాడు. ఆయన తన గదిలోనే ఉండి ఒక మిత్రుడితో బయటకు తాళం వేయించు కున్నాడు.దుండగులు వెతుక్కుంటూ వచ్చారు తాళం చూసి ఇంట్లో లేడని వెళ్లిపోయారు. అయితే తాళం వేసి పోయిన మిత్రుడు తాళం చెవి పోగొట్టాడు అందువల్ల లలైసింగ్ ఆ గదిలోనే రెండు మూడు రోజులు బందీగా ఉండి పోవాల్సి వచ్చింది. మరోసారి బౌద్ధసభలో మాట్లాడుతుండగా మనువాదులు కాల్పులు జరపగా గురితప్పి బతికిపోయాడు.


ఉత్తరప్రదేశ్‌లో బహుజనులు అధికారంలోకి వచ్చారు. కానీ, వారు బహుజనుల ప్రయోజనాలు చూడలేక పోయారని లలైసింగ్ విచారం వ్యక్తం చేశాడు. రాజకీయ చేతనతో పాటు సామాజిక చేతన కూడా చాలా అవసరమని ఆ సందర్భంగా ఆయన సామాన్య జనానికి ఒక సందేశం ఇచ్చాడు. ఆయన చెప్పింది నిజమే! యాదవులు అధికారం లోకి వచ్చినా, బహుజన నాయకుడైన లలైసింగ్‌ను మరణానంతరమైనా గౌరవించుకుందామన్న స్పృహ ఆ రాష్ట్ర నాయకులకు రాలేదు. ఆయన స్మృతి చిహ్నంగా విగ్రహం పెట్టడమో, ఏదైనా పార్క్‌కు ఆయన పేరు పెట్టడమో, కనీసం ఆయన పుస్తకాలు పునర్ముద్రించి జనంలోకి తీసుకెళ్లడమో - ఏదీ చెయ్యలేకపోయారు. బ్రాహ్మణ వాదానికి భజనలు చేస్తూ పరశురాముడి విగ్రహం ప్రతిష్టాపించారు. వారి సమాజ్‌వాది పుస్తకాలయ్-లోనైనా లలైసింగ్ పుస్తకాలు పదిలపరచి, ఆయన రచనలపై, సామాజిక కృషిపై పరిశోధన చేయడానికి యువతీ యువకులను ప్రోత్స హించవచ్చు కదా? అదీ చేయలేదు తమ రాజకీయాలలో తాము మునిగిపోయారు. పండిత పురోహితులమని చెప్పుకుని తిరిగేవారికి ఎవరికీ దాన, మాన, మత్‌దాన్ - ఇవ్వకూడదని లలైసింగ్ పిలుపునిచ్చాడు. ఉత్త పుణ్యానికే బ్రాహ్మణార్యులకు దానాలు ఇవ్వగూడదనీ, పుణ్యమనేది ఏదీలేదని చెప్పాడు. మానాన్ని అంటే ఆత్మగౌరవాన్ని వదులుకుని బ్రాహ్మణుడికి సాష్టాంగ పడకూడదు. అలాగే వారు ఎన్నికల్లో నిలబడితే మత్‌దాన్- ఓటెయ్యగూడదు- పిల్లలు పుట్టించే సామర్థ్యమున్న వారు పుట్టిన పసికూనకు పేరు పెట్టుకోలేరా? దానికోసం బ్రాహ్మణుడి కాళ్లమీద పడటం అవసరమా? నచ్చిన అమ్మాయి అబ్బాయి పెండ్లి చేసుకునే ప్రక్రియలో బ్రాహ్మణుడి తంతు ఎందుకూ? అతను లేకుండా భార్యా భర్తలు కాలేరా? అని లలైసింగ్ తీవ్రంగా ప్రశ్నించేవాడు-ఇలాంటివన్నీ ఆ వర్గం వారు వారి పూట గడుపుకోవడం కోసం ఏర్పరచుకున్న ఆచారాలు, సంప్రదాయాలు! వాటి నుండి ఎంతదూరంగా బయటికి వెళ్తే అంత మంచిది. తర్కబద్ధంగా ఆలోచిస్తూ, మనుషులంతా ఒక్కటే అనే ఆలోచనతో ముందుకు వెళితేనే సమాజం బాగుపడుతుంది-అని నిరంతరం లలైసింగ్ జనానికి చెపుతుండేవాడు.

వ్యక్తిగత జీవితం ఆయన, అతిసాధారణంగా గడిపేవాడు. పూర్తి శాఖాహారి. ఉదయం రెండు, సాయంత్రం రెండు రొట్టెలు మాత్రం తినేవాడు. కూరగాయల జ్యూస్ తాగేవాడు. ఎంత దూరమైనా నడిచే వెళ్లేవాడు, డంబుల్స్ లాగా ఒక్కోచేతిలో మూడు-నాలుగు ఇటుకలు పెట్టుకుని వ్యాయామం చేసేవాడు. బక్కపల్చగా ఉండేవాడు. కానీ, గొంతుమాత్రం ఖంగుమని మోగేది. సభల్లో మాట్లాడడానికి మైకు అంతగా అవసరమయ్యేది కాదు. చెప్పే విష యాలలో నాన్పుడు ధోరణి లేకుండా స్పష్టంగా తను చెప్పదల్చుకున్నది చెప్పి తీరేవాడు. జనం అధిక సంఖ్యలో ఆకర్షితులయ్యేవారు. కానీ, ఆ వైఖరివల్ల మనువాద శత్రువులు అధికమయ్యేవారు. అయినా ఆయన ఖాతరు చేసే వాడు కాదు. అలాంటి వ్యతిరేకత వస్తుందని ఆయనకు తెలుసు. తెలిసినా, లెక్క చేసేవాడు కాదు. తను నమ్మింది ఆచరించే వాడు. తను ఆచరించేదే ఇతరులకు చెప్పేవాడు.

బాలబాలికల గురించి లలైసింగ్ చాలా ఆలోచించేవాడు. పాఠశాల విద్యార్థులకు సమాజంలో గల అగ్ర- నిమ్న వర్గాల గురించిన అవగాహన కల్పించాలనేవాడు. పైగా, బహుజన సమాజంతో సంబంధం లేని వారి జీవిత చరిత్రలు బలవంతంగా పాఠ్యగ్రంథాల్లో చేర్చారని ఆవేదన చెందేవాడు. బుద్ధుడు, కబీర్, రవిదాస్, పూలే దంపతులు, అంబేద్కర్, పెరియార్ ఇ.వి. రామసామి వంటి వారి గురించి ఎందుకు పిల్లలకు బోధించరూ? బహుజనుల ప్రయోజనాల కోసం పాటు పడినవారు, మానవ జాతి అంతా ఒక్కటేనని నినదించిన వారి గురించి ఎందుకు పాఠ్యగ్రంథాల్లో చేర్చరూ? మనువాద సంస్కృతికి వంత పాడే వారి గూర్చే భావి భారత పౌరులు తెలుసుకోవాలా? అని ఆయన ఆక్రోశించేవాడు. జాతి నిర్మూలన అంశం పాఠ్యగ్రంథాల్లో ఉంటేనే వారు సరైన పౌరులుగా ఎదుగుతారని ఆయన అభిప్రాయపడేవారు. అలా అయితేనే వారు పెరిగిన తర్వాత కులాంతర వివాహాలు చేసుకోగలుగుతారని, సమాజ స్వరూపాన్ని మార్చగలుగుతారనీ ఆయన విశ్వసించేవాడు. కులాంతర వివాహమనగానే ఒక అగ్రవర్ణం వారు మరో అగ్రవర్ణం వారిని పెండ్లి చేసుకోవడం కాదు. వివాహాలు స్పృశ్యులు-అస్పృశ్యుల మధ్య జరగాలని ప్రజలకు ఉద్బోధించేవాడు. బ్రాహ్మణవాదం ఒక కనపడని వల. దానిలోంచి బహుజనులు ఎంత వేగంగా బయటికొస్తే అంత మంచిదని చెప్పేవాడు. ఎందుకంటే బ్రిటీషు వారి గులామీ పోయింది కానీ, కులీన్ సత్తాకి గులామీ పోలేదనేవాడు. చూస్తున్నాం కదా? ఇప్పుడు ఆ మనువాద హిందుత్వమే మోసపూరితంగా అధికారంలోకి వచ్చి, దేశ ప్రజల జీవితాలతో ఇష్టం వచ్చినట్టు ఆడుకుంటోంది.

అణగారిన వర్గాల మీద బ్రాహ్మణ వాదులు జరిపిన ధార్మిక-నైతిక దాడుల గురించి, దోపిడీల గురించి పుస్తకాలు రాసి ప్రకటించిన లలైసింగ్ పరంపర - పునర్జన్మ - సంప్రదాయం - కర్మకాండ - దేవుడు - భక్తి - అర్చన - ఆత్మ సమర్పణ - మోక్షం వంటి మోసపూరితమైన పదాలు బహుజనులెవ్వరూ నిత్య జీవితంలో వాడ కూడదని పిలుపునిచ్చాడు. ఆదివాసీలు, ఈ దేశ మూలవాసులంతా తమ మూలాలు తెలుసుకోవాలని, పరాయీకరణ చెందడం మాని, ఉన్నతమైన మానవీయ విలువల్ని నిలుపుకోవాలని అభిలషించేవాడు. తర్కబద్ధత లేని పిట్టకథల్ని నమ్ముతూ, ఆధునిక వైజ్ఞానిక అవగాహనను దూరం పెట్టగూడదనీ చెపుతూ ఉండేవాడు. లలైసింగ్, పెరియార్‌ని ఎంత అభిమానించేవాడో అంబేద్కర్‌నూ అంతగానే అభిమానించేవాడు. అంబేద్కర్ బౌద్ధదీక్ష తీసుకున్న రోజు ఆయనతో పాటే ఈయన కూడా తీసుకోవాలనుకున్నాడు. అప్పటికే ఆయన టి.బి. ప్రబలి, కాన్పూర్ నుండి నాగ్‌పూర్ ప్రయాణం చేయలేనంతగా అనారోగ్యానికి గురయ్యాడు. అయితే కోలుకున్నాక, అంబేద్కర్‌కు దీక్ష ఇప్పించిన అదే చంద్రమణి మహాథేరోతో లలైసింగ్ దీక్ష తీసుకున్నాడు.

"ఆంగ్లేయులు ఈ దేశంలో అడుగుపెట్టేంతవరకు లిబర్టీ (స్వేచ్ఛ), ఈక్వాలిటీ(సమానత్వం), ఫ్రాటర్నిటీ (సౌభ్రాతృత్వం),



బహుజన సమాజంతో సంబంధం లేని వారి జీవిత చరిత్రలు బలవంతంగా పాఠ్యగ్రంథాల్లో చేర్చారని ఆవేదన చెందేవాడు. బుద్ధుడు, కబీర్, రవిదాస్, పూలే దంపతులు, అంబేద్కర్, పెరియార్ ఇ.వి. రామసామి వంటి వారి గురించి ఎందుకు పిల్లలకు బోధించరూ? బహుజనుల ప్రయోజనాల కోసం పాటు పడినవారు, మానవ జాతి అంతా ఒక్కటేనని నినదించిన వారి గురించి ఎందుకు పాఠ్యగ్రంథాల్లో చేర్చరూ? మనువాద సంస్కృతికి వంత పాడే వారి గూర్చే భావి భారత పౌరులు తెలుసుకోవాలా? అని ఆయన ఆక్రోశించేవాడు. జాతి నిర్మూలన అంశం పాఠ్యగ్రంథాల్లో ఉంటేనే వారు సరైన పౌరులుగా ఎదుగుతారని ఆయన అభిప్రాయపడేవారు. అలా అయితేనే వారు పెరిగిన తర్వాత కులాంతర వివాహాలు చేసుకోగలుగుతారని, సమాజ స్వరూపాన్ని మార్చగలుగుతారనీ ఆయన విశ్వసించేవాడు. కులాంతర వివాహమనగానే ఒక అగ్రవర్ణం వారు మరో అగ్రవర్ణం వారిని పెండ్లి చేసుకోవడం కాదు. వివాహాలు స్పృశ్యులు-అస్పృశ్యుల మధ్య జరగాలని ప్రజలకు ఉద్బోధించేవాడు. బ్రాహ్మణవాదం ఒక కనపడని వల. దానిలోంచి బహుజనులు ఎంత వేగంగా బయటికొస్తే అంత మంచిదని చెప్పేవాడు.

జస్టిస్ (న్యాయం) అనే సామాజిక విలువలు హిందూ సమాజానికి పరిచయం లేని భావాలు. అంత వరకు బలవంతులు చేసిందే ఇక్కడ న్యాయం. విద్వాంసులు చెప్పిందే న్యాయం. బలవంతులు, విద్వాంసులూ అనుమ తించిందే స్వేచ్ఛ. సమానత్వం అనే ఊహే ఇక్కడ లేదు. ప్రాథమిక దశలో మేధావులు. యోధులు, వ్యాపారులు, సామాన్యులుగా సమాజం విభజింపబడింది. వారినే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా గుర్తించడం జరిగింది. అందరిలోకి బ్రాహ్మణులు, సర్వోత్తములు అనే భావాన్ని వారే బాగా ప్రచారం చేసుకున్నారు". అని అన్నారు -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

సమాజం పట్ల లలైసింగ్‌కు ఉన్న నిబద్ధత ఎంత గాఢమైందో చెప్పుకోవాలంటే ఒక సంఘటన గుర్తు చేసుకోవాలి! బౌద్ధం స్వీకరించిన లలైసింగ్ (1 సెప్టెంబర్ 1911-7ఫిబ్రవరి 1993) మరణించడానికి కొన్ని వారాల ముందు 1993 జనవరిలో బీహార్ ఏరియాలో సమ్రాట్ అశోక్ స్థూప ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం అందితే వెళ్లాడు. ఆ కార్యక్రమం బోధ్ శరణ్ హంస్ (ఎస్‌డిఎం) ఆధ్వర్యంలో జరిగింది. ఈయనకు లలైసింగ్ బౌద్ధపై అమి తమైన గౌరవం ఉండేది. లలైసింగ్ బౌద్ధను 'లెజెండ్ బౌద్ధిస్ట్' అని అందరికీ పరిచయం చేసేవాడు. ఆ కార్యక్రమం గొప్పగా సాగింది. చివరలో లలైసింగ్ బౌద్ధ మాట్లాడుతున్నప్పుడు మనువాదులు ఎక్కడినుండో ఆయన మీద కాల్పులు జరిపారు. కారణం ఏమిటంటే ఇతను బతికి ఉంటే జనాన్ని అధిక సంఖ్యలో బౌద్ధంలోకి తీసుకుపోతాడని వారికి భయం పట్టుకుని ఉంటుంది. లేదా తమకు వ్యతిరేకమైన భావజాలాన్ని ప్రచారం చేస్తున్నాడన్న కక్ష కూడా కావచ్చు. అయితే దుండగుల గురితప్పింది.ఆ బుల్లెట్లకు లలైసింగ్ బలికాలేదు. ప్రాణాలతో బతికి బయటపడ్డాడు. నిర్వా హకులు ఊపిరి పీల్చుకున్నారు. అందరూ భయకంపితులయ్యారు. వాతావరణం వెడెక్కింది. లలైసింగ్ బౌద్ధను నిర్వాహకులు జాగ్రత్తగా హోటల్ గదికి చేర్చారు.

రాత్రి నిద్రపోయే సమయానికి బోధ్ శరణ్ హంస్(ఎస్‌డిఎం) మరో అనుచరుణ్ణి తీసుకుని లలైసింగ్ హోటల్ గదికి వచ్చాడు. తాము కూడా ఆయనతో పాటు అక్కడే పడుకుంటామన్నారు. లలైసింగ్ ఒప్పుకోలేదు. ఇలాంటి ప్రమాదాలు తనకు అలవాటేనని, ఏమీ కంగారు పడవద్దని సమాధాన పరిచాడు. కానీ, బోధ్ శరణ్ హంస్ వినలేదు 'మిమ్మల్ని జాగ్రత్తగా వెనక్కి పంపించేదాకా మీ బాధ్యత మాదే' - అని బలవంతంగా వారు కూడా అక్కడే పరుపులు తెప్పించుకుని ఆ గదిలోనే పడుకున్నారు.అర్ధరాత్రి దాటాక ఏడుపు వినిపించి బోధ్ శరణ్ హంస్ లేచి చూస్తే ఏముందీ? లలైసింగ్ బౌద్ధ గుక్కపట్టి ఏడుస్తున్నాడు. తనూ, తన అనుచరుడూ లేచి లలైసింగ్ చుట్టూ చేరి 'ఏమిటి ఏమైంది' ఎందుకు ఏడుస్తున్నారు? అని అడిగారు. లలైసింగ్ బౌద్ధ ఏడవడమే గాని సమాధానం చెప్పడం లేదు. "మా వల్ల ఏదైనా పొరపాటు జరిగిందా?" అని మళ్లీ మళ్లీ అడిగారు. అప్పుడు లలైసింగ్ ఏడుపు ఆపుకుని చెప్పాడు. "లేదు బోధ్ శరణ్ గారూ! మీవల్ల ఏ పొరపాటు జరగలేదు. నాకు ఏలోటూ జరగలేదు. కానీ, అంతా అయిపోతూ ఉంది. నావ మునిగిపోతూ ఉంది. మన సమాజం మునిగిపోతూ ఉంది. భవిష్యత్తు అంతా అంధకారంగా కనిపిస్తోంది. జరుగుతున్న మోసాన్ని ఈ సమాజం గ్రహించడం లేదు. ఇవన్నీ ఆలోచిస్తూ ఉంటే నాకు దు:ఖం ఆగడం లేదు-" అని లలైసింగ్ బౌద్ధ తన దు:ఖానికి కారణం చెప్పాడు. ఆయన అలా చెప్పగానే బోధ్ శరణ్ హంస్ కు, అతని అనుచరుడికి కూడా దు:ఖం ఆగలేదు. ఇది జరిగిన కొన్ని వారాల వ్యవధిలోనే 82 ఏండ్ల వయసులో లలైసింగ్ బౌద్ధ బ్రెయిన్ స్ట్రోక్‌తో కన్నుమూశాడు. సమాజం పట్ల ఆయన ఎంత ఆవేదన పడేవాడో మనకు ఈ సంఘటనతో తెలుస్తుంది.ఇలాంటి వారి గూర్చి ప్రభుత్వాలు పట్టించుకోవు. మీడియా ప్రచారం చేయదు. అయితే ఇలాంటి నిస్వార్థ సమాజ సేవకుల గురించి వచ్చే తరాలకు తప్పక తెలియాలి!

- సుప్రసిద్ధ సాహితీ వేత్త,
జీవశాస్త్ర వేత్త (మెల్బోర్న్ నుంచి)

మెయిల్ @ నవతెంగాణ

'కల్తీ'ని అరికట్టేదెలా..?

రాష్ట్రంలో అహార పదార్థాల కల్తీలు పెరిగిపోయాయి. నాణ్యమైన సరుకులు, పదార్థాలు వినియోగదారులకు లభించని పరిస్థితి. ఏదైనా ఘటన జరిగినప్పుడు తప్పితే కల్తీ నియంత్రణపై ప్రభుత్వం స్పందించడం లేదు. తనిఖీలు, దాడులు కొనసాగించడం లేదు. హైదరాబాద్‌లో కొన్నిచోట్ల అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించినప్పుడు ఆయా ఫుడ్ తయారీ కేంద్రాల్లో కల్తీలు వెలుగుచూస్తున్న ఘటనలు దిన పత్రికల్లో, టీవీల్లో చూస్తున్నాం. రోడ్లపై మిర్చి బండ్ల నుంచి మొదలుకుంటే పానిపూరీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, పేరు మోసిన రెస్టారెంట్లలో కూడా కల్తీలు బయట పడుతున్నాయి. ఇక హోటళ్లలో అపరిశుభ్రత, నాణ్యత లేని నీరు, కల్తీ వస్తువులతో ప్రజలు అనారోగ్య సమస్యలు 'కొని' తెచ్చుకుంటున్నట్టే అవుతోంది. కల్తీ పదార్థాల వలన క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోనే అహార కల్తీ నియంత్రణ విభాగం ఉంది. దీని పర్యవేక్షణతో పాటు నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు అనారోగ్యపాలవుతున్నారు.

కొద్దిరోజుల క్రితం హైదరాబాద్‌లో మోమోస్ మయోనీజ్ తినడంతో ఒకరు చనిపోయి, పదుల సంఖ్యలో అస్వస్థతకు గురైన విషయం విదితమే. బజారులో రోజూ తినే పదార్థాలు..కల్తీయా, నాసి రకమా అనే తేడా తెలియడం లేదు. నిత్యావసరంగా ఇంట్లోకి తీసుకెళ్లే పసుపు, కారం, దనియాలు, పప్పులు, నూనెలు కూడా అంతే. ప్యాకెట్స్ ఎక్స్‌పైరీ డేట్ అయిపోయిన వాటిపై స్టిక్కర్స్ అతికించి దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. పెద్ద పెద్ద మార్ట్‌ల్లోనూ ఇవి దర్శనమిస్తున్నాయి. ప్రత్యేకంగా చూస్తే తప్ప గుర్తించలేని పరిస్థితి. ఆరోగ్యం కోసం పండ్లు తినాలన్నా అనుమానమే కలుగుతోంది. కుర్‌కురే, చట్‌పట్, పాపడ్స్, చాక్లెట్లు చాలా నాసిరకంగా ఉంటున్నాయి. స్వీట్స్ హౌజ్‌ల్లో లడ్డూ, జిలేబీ, కేక్‌లలో విచ్చలవిడిగా కలర్స్ వినియోగిస్తున్నారు. దీనివల్ల క్యాన్సర్‌తో పాటు లివర్ సంబంధిత వ్యాధులు వస్తాయని రైతులు చెబుతున్నారు. ఇక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వినియోగించే ఆయిల్, కలర్స్, ముడి పదార్థాల గురించి వేరే చెప్పనవసరం లేదు. హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్స్, మెస్, కన్ఫెక్షనరీ షాపుల్లో ఎనభై శాతం ఏదో రకమైన నాసిరకం పదార్థాలు తయారు చేసి వినియోగదారులకు అందిస్తున్నారు.కల్తీ ఉత్పత్తులను నిగ్గుతేల్చి, వినియోగ దారులకు నాణ్యమైన పదార్థాలందేలా చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ సేఫ్టీ విభాగం కళ్లుండీ చూడనట్లుగా వ్యవహరిస్తోంది.

గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌లను మంజూరు చేసినప్పటికీ ఆచరణలో కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఏ మేరకు ఈ కల్తీని నియంత్రిస్తుందో స్పష్టతనివ్వలేదు. ఇక దుకాణాలు, హోటళ్లు, అహార ఉత్పత్తి సంస్థల రిజిస్ట్రేషన్, లైసెన్సుల జారీ.. ఇవన్నీ చిదంబర రహస్యాలే. అహార పదార్థాల తయారీ దారులు, హోటళ్ల యజమానులు, ఇతర దుకాణా దారుల దరఖాస్తులను జీఎఫ్ఐ పరిశీలించి రిజిస్ట్రేషన్, లైసెన్సులు జారీ చేయాల్సి ఉంది. ఆయా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశాక, క్షేత్ర స్థాయిలో ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ పరిశీలించి, అర్హతలున్నట్టు నిర్ధారించాకే, కొన్ని షరతుల మేరకు వారికి లైసెన్స్‌లు జారీ చేయాలి. కానీ, అలా జరగడం లేదనే ఆరోపణలు కోకొల్లలు. లైసెన్సుల జారీ, తనిఖీలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. అహార ఉత్పత్తులు, విక్రయ కేంద్రాలు లక్షల్లో ఉంటే రిజిస్ట్రేషన్, లైసెన్సుల జారీ మాత్రం వేలల్లో ఉంటున్నాయి. ఫుడ్ సేఫ్టీ సిబ్బందిపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధి కారులు, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ లేకుండా పోయింది. గతంలో నెలకోసారైనా సమీక్ష నిర్వహించి కల్తీ నిర్వాహకులకు ఫైన్ వేయడం, సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకునేవారు. కానీ ఇప్పుడా సమీక్షలు లేవు. దీంతో కల్తీ మూడు పూలు ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఈ కల్తీని అరికట్టేలా సమీక్షలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

-సిహెచ్. జనార్ధన్, 8121938106

అడవి ఎదపై 'యురేనియం' పిడుగు


"వ్యవసాయం, తోటలు, నదులు, అడవులు, చెట్లు, సముద్రాలు, భూగర్భజలాలు, ఖనిజాలు అన్ని కొల్ల గొట్టడానికి పాలకులు వాడుతున్న పదం అభివృద్ధి. పాలకులు అభివృద్ధి అన్నారంటే అది విధ్వంసం అని ప్రజలు గ్రహించాలి". - మేధా పాట్కర్



అరుణ
9705450705

తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్ ఐటిడిఏ పరిధిలోని అమ్రాబాద్ అటవీ ప్రాంతం, ఏపీలోని కర్నూలు జిల్లా దేవరకొండ మండలం కప్పట్రాళ్ల ఫారెస్టు భూమిలో అణుకుంపటి రాజుకుంటోంది. ఇక్కడ యురేని యం తవ్వొద్దంటూ ప్రభావిత గ్రామాల ప్రజలు కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో కొవ్వాడ, రాయల సీమలో కడప జిల్లా తుమ్మలపల్లి, ఇలా వివిధ ప్రాంతాల్లోని యురేనియం నిక్షేపాలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు శాపంగా మారుతున్నాయి. కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టు పరిధిలో యురేనియం కోసం అరవైఎనిమిది బోర్ల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. అలాగే తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో నల్లమల అడవిలో కేంద్ర బృందం జెట్ విమానంతో సర్వే చేపట్టింది.యురేనియం పరీక్షలు నిర్వహించింది. చెంచులు, ఆదివాసులు నివసిస్తున్న గూడేలను ఖాళీ చేయించే ప్రయత్నం చేసింది. దీంతో ఫారెస్టు అధికార యంత్రాంగం దూకుడుగా వ్యవహరించింది. ప్రజలు ముంచుకొస్తున్న ముప్పును గ్రహించి ఉద్యమించడంతో కాస్తా వెనక్కితగ్గింది.

ప్రజల ప్రయోజనాలకు అణువంత కూడా ఉపయోగపడని యురేనియానికి దేశ పాలకులు ఎందుకు అను మతులిస్తున్నట్టు? పచ్చని అడవుల్లో ఎందుకీ విధ్వంసం? అంటే ఏలికల దగ్గర ఎలాంటి సమాధానం లేకపోవచ్చు. కానీ, మనకు తెలియాల్సింది ఏమిటంటే ఇది కార్పొరేట్లకు దోచిపెట్టే పన్నాగం! రాయలసీమలో యురేనియం నిక్షేపాలను దశాబ్దాల కిందటే గుర్తించారు. 2007 ప్రాంతంలో తవ్వకాలకు సన్నాహాలు జరిగాయి.అక్కడి ప్రజలు మైనింగును వ్యతిరేకిస్తూ ఉద్యమించారు. కడప బేసిన్ కప్పట్రాళ్లలో 2017లో డ్రిల్లింగ్ చేసి యురేనియం నిక్షేపాలను గుర్తిం చారు. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ ప్రాంతంలో పన్నెండు వందల ఎకరాల అటవీ భూమిలో తవ్వ కాలకు కార్పొరేట్లకు అనుమతులిచ్చింది. యురేనియం వెలికితీత మొదలైతే అడవి నాశ నమై పోతుంది. చుట్టు పక్కల పచ్చని పొలాలు బీళ్లుగా మారతాయి. తోటలు, పర్యావరణం దెబ్బతింటాయి. ప్రభావిత గ్రామాల ప్రజలు క్యాన్సర్ వంటి భయానక రోగాల బారిన పడతారు. పీల్చుకోవడానికి స్వచ్ఛమైన గాలి కూడా లభించదు. హంద్రీ- నీవా, కృష్ణా, తుంగభద్ర సహా అన్ని నీటి వనరులు కాలుష్యమయమవుతాయి.తాగే నీటిలో యురేనియం పాళ్లు అధికమై క్యాన్సర్, కిడ్నీ, చర్మ, ఊపిరితిత్తుల వ్యాధులు ప్రబలుతాయి.



ఇప్పటికే భారత్ తీవ్రమైన, జీవ వైవిధ్య సమస్యను ఎదుర్కొంటోంది. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ సూచీల భారత్ 180 దేశాలలో 176వ స్థానంలో అట్టడుగున ఉంది. భూమి నిర్వహణ, జీవ వైవిధ్యం, పర్యావరణం వంటి అంశాలు సూచికగా తీసుకుంటే మనం చివరెక్కడో ఉన్నాం. దేశంలో 2001 నుంచి 2019 మధ్య కొనసాగుతున్న అటవీ నిర్మూలన కారణంగా 23,300 చదరపు కిలోమీటర్ల అడవిని ఇప్పటికే కోల్పోయాం. ఈ స్థితిలో యురేనియం తవ్వకాలు 'గోరుచుట్టుపై రోకటి పోటు' అన్న చందంగా మారాయి. ప్రకృతికి పెట్టుబడి, సామ్రాజ్యవాదం ప్రధాన శత్రువులై హాని తలపెడుతుంటే పర్యావరణ సమతుల్యం దెబ్బతిని ప్రకృతి ప్రకోపిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మానవ తప్పిదాల వలన అనేక ప్రకృతి విపత్తులతో ఎంతో ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లుతోంది. మనదగ్గర ఉత్తరాఖండ్‌లో కొండ చరియలు విరగడం, అనేక రాష్ట్రాల్లో వర్షాలు బీభత్సం సృష్టించడం ఈకోవకు చెందినవే. గత చరిత్ర నుంచి గుణ పాఠాలు, నేర్వని ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. అభివృద్ధి పేరుతో పర్యావరణ హననానికి పాటుపడుతున్నాయి. 2011లో జపాన్‌లోని 'ఫుకుషిమా' అణు రియాక్టర్ సునామి దెబ్బకి ధ్వంసం కాగా లక్షలాది మంది పౌరులు అసువులు బాశారు. ఎంతోమంది క్షతగాత్రులయ్యారు. ఈ అనుభవాల నుంచి జపాన్, రష్యా, ఫ్రాన్స్ వంటి దేశాలు అణు రియాక్టర్లను పూర్తిగా మూసివేశాయి. ఈ సామ్రాజ్యవాద దేశాలు మన పాలకుల మెతక వైఖరి కారణంగా భారత్ వంటి దేశాలకు అణు ప్రాజెక్టులకు తరలిస్తున్నాయి.

ఎన్డీయే సర్కార్‌కు ప్రజల ఆరోగ్యం, ప్రాణాలతో ఎలాగూ పనిలేదు. కార్పోరేట్ల లాభాలే లక్ష్యంగా పని చేస్తోంది. యురేనియం అణుధార్మికత చాలా ప్రమాదమని, అధికఖర్చని తెలిసినా అమెరికా ఒత్తిడితో కేంద్రం అను మతులివ్వడం ప్రజల ఆరోగ్యం పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోంది. యురేనియం శుద్ధి వల్ల విషవాయువులు వెలు వడుతాయి. అది భూమిలో నుండి బయటికి రాగానే గాలిలోని ఆక్సిజన్‌తో చర్య జరుపుతుంది. అణుధార్మికతతో విషం కక్కుతుంది.గాలిలో ప్రవేశించిన తరువాత మనుషుల, జంతువుల శరీరాలల్లోకి ప్రవేశించి ఎముకల్లో స్థిరపడు తుంది. దీంతో చాలా సులభంగా క్యాన్సర్ వివిధ రకాల చర్మవ్యాధులు వ్యాపిస్తాయి. కొన్ని వందల ఏండ్ల పాటు అవ యవాల లోపంతో వికృత సంతానం కలుగుతుంది. దీర్ఘకాలం సంతానలేమి కూడా ఉండవచ్చు. పురుషుల్లో శుక్రకణాల ఉత్పత్తి వేగం తగ్గుతుంది. స్త్రీలల్లో అండాల విడుదల క్రమం దెబ్బతింటుంది. గర్భాశయ క్యాన్సర్లు వస్తాయి. గాలి, నీరు కలుషితమై మనుషులు చనిపోతారు. జంతువులు, పక్షులు కూడా మృత్యువాతపడతాయి. పంట పొలాల్లో విత్తనాలు వేసినా మొలకెత్తవు. మొలకెత్తినా ఎదుగుదల ఉండదు. మొత్తం ఆ ప్రాంతం భూమి విషతుల్యమై, నిస్సారమైపోతుంది.ఇది యురేనియం తవ్వకాలతో ఏర్పడబోయే ముప్పును ముందే గ్రహించి తేల్చారు శాస్త్రవేత్తలు.

గత చరిత్ర నుంచి గుణ పాఠాలు, నేర్వని ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. అభివృద్ధి పేరుతో పర్యావరణ హననానికి పాటుపడుతున్నాయి. 2011లో జపాన్‌లోని 'ఫుకుషిమా' అణు రియాక్టర్ సునామి దెబ్బకి ధ్వంసం కాగా లక్షలాది మంది పౌరులు అసువులు బాశారు. ఎంతోమంది క్షతగాత్రులయ్యారు. ఈ అనుభవాల నుంచి జపాన్, రష్యా, ఫ్రాన్స్ వంటి దేశాలు అణు రియాక్టర్లను పూర్తిగా మూసివేశాయి. ఈ సామ్రాజ్యవాద దేశాలు మన పాలకుల మెతక వైఖరి కారణంగా భారత్ వంటి దేశాలకు అణు ప్రాజెక్టులను తరలిస్తున్నాయి.

యురేనియం నిక్షేపాలున్న చోట టైగర్‌జోన్ పేరుతో తరతరాలుగా అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీ, గిరిజనులను అడవి నుంచి పంపే ప్రయత్నాలు చేస్తోంది కేంద్రం.కప్పట్రాళ్లలో పన్నెండు గ్రామాలు, నల్లమలలో ఎనిమిది గ్రామాలు యురేనియం ప్రభావానికి గురవుతన్నాయి. మైదాన ప్రాంతాల్లో జీవించలేని ఆది వాసులకు ఇదో జీవన్మరణ సమస్య. ఈ నేపథ్యంలో వారి మనుగడే ఓ ప్రశ్నార్థకంగా మారింది. ప్రజల ఆరోగ్యాల్ని ఫణంగా పెట్టి, వారికి హాని తలపెడుతున్న దేశ రాజకీయ వ్యవస్థను సమూలంగా మార్చుకుంటే తప్ప మనకు భవి ష్యత్తు లేదన్న అంశాన్ని పౌర సమాజం గుర్తెరగాలి. ప్రత్యామ్నాయ వామపక్ష సోషలిస్టు రాజకీయాల ద్వారా వ్యక్తిగత ఆస్తికి తావులేని సమ సమాజాన్ని నిర్మించుకోవాలి.ఈ ప్రకృతి అనగా ఈ నేల, ఈ గాలి, ఈ అటవీ సంపద, మొత్తంగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి. ఇంతటి వినాశకారకమైన యురేనియం వెలికితీత తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశంలో ఎక్కడ చేపట్టినా ప్రజలు వ్యతిరేకించాలి, ఉద్యమించాలి, తిరుగుబాటు ద్వారా వెనక్కి తిప్పికొట్టాలి. లేదంటే మనం, మన భావితరం తగిన మూల్యం చెల్లించక తప్పదు.

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

- షెడ్యూల్ విడుదల
- తొమ్మిది రోజులపాటు నిర్వహణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ మేరకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేయాలని ఆదేశించింది. డిసెంబర్ ఒకటి నుంచి ఏడు వరకు చేపట్టాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింద. అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించింది. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలతో కూడిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. తేదీల వారిగా వివరాలు ఇలా ఉన్నాయి.

డిసెంబర్ 1

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల 2వ దశకు శంకుస్థాపన కార్యక్రమాలు.
విద్యార్థుల కోసం వ్యాస రచన పోటీలు.
సీఎం కప్ పోటీలు (డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 8 వరకు)

డిసెంబర్ 2

16 నర్సింగ్, 28 పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం.
213 కొత్త అంబులెన్సులు ప్రారంభం.
33 ట్రాన్స్ జెండర్ క్లినిక్‌ల ప్రారంభం.
ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్ జెండర్లపై పైలట్ ప్రాజెక్టు.

డిసెంబర్ 3

హైదరాబాద్ రైజింగ్ కార్యక్రమాలు.
ఆరాంగర్ నుంచి జూ పార్క్ వరకు నిర్మించినఫ్లైఓవర్ ప్రారంభం
రూ. 150 కోట్లు విలువైన బ్యూటిఫికేషన్ పనుల ప్రారంభం

డిసెంబర్ 4

తెలంగాణ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ భవన శంకుస్థాపన
వర్చువల్‌గా వృక్ష పరిచయం కేంద్రం ప్రారంభం
9,007 మందికి నియామక పత్రాల పంపిణీ

డిసెంబర్ 5

ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం
స్వయంసహాయక గ్రూపుల్లో చర్చలు
3 (మేడ్చల్, మల్లేపల్లి, నల్లగొండలో)
అధునాతన టెక్నాలజీ సెంటర్ల ప్రారంభం.
ఘట్ కేసర్‌లో బాలిక కాలేజీ ప్రారంభం.

డిసెంబర్ 6

యాదాద్రి పవర్ ప్లాంట్ లో విద్యుదుత్పత్తి ప్రారంభం.
244 విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపన.

డిసెంబర్ 7

స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం
పోలీస్ బ్యాండ్ ప్రదర్శన
తెలంగాణ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు

డిసెంబర్ 8

7 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐక్మి ప్రాజెక్టుల ప్రారంభం
130 కొత్త 'మీ సేవ'ల ప్రారంభం
యంగ్ ఇండియా యూనివర్సిటీకి శంకుస్థాపన
తెలంగాణ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక వేడుకలు.

డిసెంబర్ 9

లక్షలాది మంది మహిళా శక్తి సభ్యుల సమక్షంలో
తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ
ట్యాంక్ బండ్ మీద ముగింపు వేడుకలు
డ్రోన్ షో, ఫైర్ వర్క్, ఆర్ట్ గ్యాలరీ, వివిధ స్టాళ్ల ఏర్పాటు

విద్యా కమిషన్ రాష్ట్రవ్యాప్త పర్యటన

- నాణ్యమైన విద్యే లక్ష్యంగా అధ్యయనం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రత్యేకంగా అధ్యయనం చేయనుంది. మెరుగైన విద్య కోసం అవసరమైన సలహాలు, సూచనలు చేసేందుకు మాజీ ఐఏఎస్, కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి నేతృత్వంలో సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు, వెంకటేశ్, జ్యోత్స్న పర్యటనకు గురువారం నుంచి శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో డిసెంబరు ఏడు వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో పర్యటించి, అక్కడి పరిస్థితులను పరిశీలించనున్నారు. గురువారం సంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్‌లో కమిషన్ పర్యటన చేపట్టింది. కమిషన్ పర్యటనకు సహకరించడంతోపాటు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను సర్వీస్‌లోకి తీసుకోవాలి

- హైర్ బస్ సర్వీసులు నిలిపేసి ధర్నా




నవతెలంగాణ-మహబూబాబాద్

ఎనలైజర్లు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ఆర్టీసీ యాజమాన్యం కాంట్రాక్ట్ ఉద్యోగులను సర్వీసు నుంచి తొలగించిందని, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ గురువారం మహబూబాబాద్ జిల్లాలోని ఆర్టీసీ డిపో వద్ద హైర్ బస్సులను నిలిపేసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి, హైర్‌బస్ సిబ్బంది యూనియన్ గౌరవ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ.. తాజాగా స్వామి మాలధారణ వేసుకున్న డ్రైవర్ విధులకు హాజరయ్యే క్రమంలో బ్రీత్ అనలైజర్‌లో తప్పుడు సమాచారం వచ్చిందని తెలిపారు. దాంతో కాంట్రాక్టు ఉద్యోగులు సర్వీసులు నిలిపి ఆర్టీసీ బస్టాండ్‌లో నిరసన తెలిపినట్టు చెప్పారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం సరైన బ్రీత్ అనలైజర్లు వాడి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. తప్పుడు సమాచారం వల్ల సర్వీసు నుంచి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాత చంద్రశేఖర్, ఐలేష్, శ్రావణ్, మహేందర్, కొమురెల్లి రమేష్, సతీష్, రాజు, సంపత్, సంతు ఎలేందర్, ప్రవీణ్, శ్రీశైలం, ఐలయ్య, వెంకటేష్ సాయి పాల్గొన్నారు.

అరోర్ లైఫ్ సైన్సెస్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-జిన్నారం



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని ఖాజీపల్లి పారిశ్రామికవాడలో ఉన్న అరోరా లైఫ్ సైన్సెస్ పరిశ్రమలో గురువారం తెల్లవారు జామున రియాక్టర్ వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో పారిశ్రామిక జనం ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమైన కార్మికులు, పరిశ్రమ యాజమాన్యం ఫైర్ ఇంజన్లకు సమాచారం అందించారు. పటాన్‌చెరు, జీడిమెట్ల, నర్సాపూర్ నుంచి ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను ఆర్పివేశాయి. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని పరిశ్రమ యాజమాన్యం తెలిపింది. బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి ఘటనాస్థలికి చేరుకొని పరిశ్రమను పరిశీలించారు.

జవాన్‌కు ఇచ్చిన స్థానం కిసాన్‌కు లేదు

అన్నదాతను నిలబెట్టుకోవాలి... ఎవుసాన్ని కాపాడుకోవాలి

- రైతులకు కులం, మతం లేదు
- వర్ణాశ్రమ ధర్మంతోపాటు రైతు చైతన్యం కోసం పూలే పోరాడారు : జోతిరావుపూలే వర్ధంతి సభలో నందిని సిద్ధారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'జై జవాన్, జై కిసాన్ అని ఆనాడు నినాదమిచ్చారు. అప్పుడు సమాన స్థానం ఇవొచ్చు. కానీ ఈనాడు జవాన్‌కు ఇచ్చిన స్థానం కిసాన్‌కు ఇవ్వడం లేదు. రైతులు ఏడాదిపాటు ఢిల్లీలో రోడ్ల మీదికొచ్చి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కొట్లాడారు. అయినా పట్టించుకున్న స్థితి లేదు. కండ్లు మూసుకుపోయిన కొందరు ఛాందసవాదులు రైతులకేం కష్టాలు లేవు. హిందువులు, భక్తులకే కష్టాలున్నాయని అన్నారు. హిందువుల్లో కూడా రైతులున్నారు. రైతులకు కులం, మతం లేదు. ఉన్నది సేవాభావం మాత్రమే. అందుకే జై కిసాన్‌ను పట్టించుకోవాలని ఆనాడే పూలే అన్నారు. కిసాన్ బతికుంటేనే, క్షేమంగా ఉంటేనే, రైతన్నల ఆత్మహత్యలు మానుకుని పంటలు పండిస్తేనే సమాజం, ప్రజలు, వ్యవస్థ బాగుంటుంది. ఎద్దేడ్చిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం బాగుపడదు. వర్ణాశ్రమ ధర్మంపై జోతిబాపూలే ఎంత పోరాటం చేశారో, రైతు చైతన్యం కోసం అంతే పోరాడారు. అన్నదాతను నిలబెట్టుకోవడానికి ప్రయత్నం చేద్దాం. ఎవుసాన్ని కాపాడుకుందాం'అని ప్రముఖ కవి, మంజీరా రచయితల సంఘం వ్యవస్థాపకులు నందిని సిద్ధారెడ్డి అన్నారు. జోతిరావుపూలే 134వ వర్ధంతి సభ గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కళానిలయంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం, టీపీఎస్‌కే, ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలే చిత్రపటానికి నందిని సిద్ధారెడ్డి, ఎస్ వినయకుమార్, సురేందర్‌రెడ్డి, భూపతి వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ వర్ణాశ్రమ ధర్మంపై పూలే పోరాటం చేశారని చెప్పారు. గులాంగిరీ రాశారని అన్నారు. రైతాంగం కోసం కూడా పూలే పోరాడారని వివరించారు. పురోహితుల వల్ల రైతులు ఎలా అన్యాయానికి గురవుతున్నారో సమాజంలో చైతన్యం పెంపొందించారని చెప్పారు. ఆచారాల పేరుతో రైతుల పంటలను పురోహితులు ఎలా దోచుకున్నారో వివరించారని అన్నారు. ఆయన సంఘ సంస్కర్త మాత్రమే కాదనీ, శ్రమజీవి అని చెప్పారు. పొలంలో కష్టపడి పనిచేశారనీ, పూలు అమ్మారని గుర్తు చేశారు. అందుకే పూలే అనే పేరు వచ్చిందన్నారు. మార్కెట్‌లో రైతులు ఎలా దోపిడీకి గురవుతున్నారో గుర్తించి దానికి వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. శూద్రులకు చదువు చెప్పాలనీ, అందులో వ్యవసాయం ఉండాలన్నారని అన్నారు. విద్యార్థులను వ్యవసాయక్షేత్రంలోకి తీసుకెళ్లి పంటలు ఎలా పండుతాయో, రైతుల కష్టం ఏంటో చూపించాలని చెప్పారని వివరించారు. ఇప్పుడు పిల్లలను బియ్యం ఎలా వస్తాయని అడిగితే సూపర్ మార్కెట్ నుంచి అన్న సమాధానం వస్తుందన్నారు. వర్ణాశ్రమ ధర్మంపై ప్రజలను మేల్కొల్పుతూనే రైతాంగంపై దోపిడీని ప్రశ్నించారని చెప్పారు. సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి ప్రజల్లో చైతన్యం పెంచారని అన్నారు. ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమి ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్ములు కావడం మామూలు విషయం ఆదన్నారు. ఎన్నో త్యాగాలు, ఎన్నో అవమానాలు, ఎంతో పోరాటం చేస్తేనే మహాత్ములవుతారని చెప్పారు. శూద్రులకు విద్య అందించేందుకు పూలే విశేష కృషి చేశారని గుర్తు చేశారు. దారిద్ర్యం పోవాలంటే విద్య కావాలన్నారు. ఆర్థిక, సామాజిక న్యాయం జరగాలంటే అందరికీ విద్య అందాలని చెప్పారు. అధ్యక్షత వహించిన ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులుగా సమాజాన్ని పూలే విభజించారని అన్నారు. ఆయన రచనలు మిగిలిన సంఘసంస్కర్తల కంటే భిన్నంగా ఉంటాయన్నారు. శూద్రులకు విద్య అందించడం కోసం కృషి చేశారని చెప్పారు. ఉన్నత కులాలకే విద్యనందిస్తే ఉపయోగం లేదంటూ హంటర్ కమిషన్‌కు పూలే నివేదిక ఇచ్చారని వివరించారు. సామాజిక ఉద్యమాలను అర్థం చేసుకోవాలంటే పూలే రచనలను అధ్యయనం చేయాలనీ, అర్థం చేసుకోవాలని అన్నారు. బ్రాహ్మణీయ విలువలు, వేదాలను నిరాకరిస్తూ సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేశారని చెప్పారు. అంబేద్కర్‌కు మార్గదర్శి పూలే అని అన్నారు. నందిని సిద్ధారెడ్డి రాసిన అన్నదాత నృత్యప్రదర్శనను త్రైలోక్య ఆర్ట్స్ అకాడమి ఇందిరా పరశరాం ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఇది అందరినీ ఆకట్టుకుంది. 'జై జవాన్, జై కిసాన్, అన్నదాత వర్ధిల్లాలి'అంటూ నినాదాలిచ్చారు.

క్లాబ్యాక్ ఆఫ్ కమిషన్ నిబంధనను నిలిపేయాలి

- పాలసీలపై బోనస్‌రేటు పెంచాలి..ప్రీమియంపై జీఎస్టీ తొలగించాలి : ఎల్ఐసీ ఏజెంట్ల ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం క్లాబ్యాక్ ఆఫ్ కమిషన్ నిబంధన పేరుతో ఎల్ఐసీ ఏజెంట్లకు వస్తున్న కమిషన్‌ను ఐదు శాతం తగ్గించడం అన్యాయమనీ, ఆ నిబంధనను వెంటనే ఎత్తేయాలని ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (సీఐటీయూ అనుబంధం)రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. గురువారం సికింద్రాబాద్‌లోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద హైదరాబాద్-సికింద్రాబాద్ కమిటీల ఆధ్వర్యంలో నలపరాజు సైదులు అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. అందులో ఎల్ఐసీ ఏఓఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌వీఎన్. రెడ్డి, తన్నీరు కుమార్, సికింద్రాబాద్ జోనల్ అధ్యక్షులు మంజునాథ్, హైదరాబాద్ డివిజన్ కన్వీనర్ గూడూరు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె.వెంకటేశ్ మాట్లాడుతూ..దేశంలో ఏ సంస్థలోని ఉద్యోగులకైనా ఉన్న జీతాలను, కమిషన్లను తగ్గించకుండా పెరిగే ధరలకనుగుణంగా కొంత మొత్తంలోనైనా పెంచడం సాంప్రదాయమని చెప్పారు. దానికి భిన్నంగా మోడీ సర్కారు ఎల్ఐసీ ఏజెంట్లకు కమిషన్ తగ్గించడం దారుణమని విమర్శించారు. ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియంపై జీఎస్టీని తక్షణమే ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసీ ఏజెంట్లు కేవలం తమ భద్రత కోసమే కాకుండా ఎల్ఐసీ మరింత పటిష్టంగా ఉండాలనీ, సంస్థ పరిరక్షణే ధ్యేయంగా శ్రమించి పని చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ఐసీ బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందర్నీ ఎల్ఐసీ ఏఓఐ జాగృతం చేసే కృషికి, భవిష్యత్ కార్యాచరణకు సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ అండగా నిలబడుతుందని హామీనిచ్చారు. మంజునాథ్ పాలసీలపై బోనస్ రేటును పెంచాలనీ, ప్రతి పాలసీదారుని గరిష్ట వయసును 50 ఏండ్లకు పెంచాలనీ, ఏజెంట్లకు మొదటి సంవత్సరపు కమిషన్‌ను పాత పద్ధతిలోనే చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రెండు నెలల నుంచి ఎల్ఐసీ ఏజెంట్లకు ఇస్తున్న కమిషన్ తగ్గింపును వ్యతిరేకిస్తూ విస్తృత స్థాయిలో క్యాంపెయిన్ ఎల్ఐసి ఏఓఐ చేస్తున్నదనీ, ఆ ఉద్యమానికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు.

'మూసీ' పై కేంద్రాన్ని తప్పుదోవపట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- వాస్తవాలను దాచిపెడుతున్న సీఎం రేవంత్ : మాజీ మంత్రి హరీశ్‌రావు
- చర్చకు సిద్ధమా అంటూ సవాల్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ బాధితులకు పునరావాసం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం... కేంద్రాన్ని, పార్లమెంటును తప్పుదోవపట్టిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించి 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేస్తున్నామంటూ రేవంత్ సర్కారు పచ్చి అబద్ధాలు వల్లె వేస్తోందని ఆయన దుయ్యబట్టారు. తమ పార్టీ రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు వచ్చిన సమాధానం ఇదే విషయాన్ని రుజువు చేస్తోందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ...మూసీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ అమలు చేస్తున్నది ఒకటి, కేంద్రానికి చెబుతున్నది మరొకటని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం కంటే మెరుగైన చట్టాన్ని అమల్జేశామని తెలిపారు. నిర్వాసితులకు 250 గజాల స్థలంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి ఇచ్చామని గుర్తు చేశారు. కానీ రేవంత్ సర్కార్ అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్టపోతున్న బాధితులను ముందుగా గుర్తించాల్సిన ప్రభుత్వం... ఆ విధానాన్ని ఎక్కడా పాటించటం లేదన్నారు. ఎలాంటి నోటీసులు, డీపీఆర్‌లు, ఎన్యుమరేషన్లు లేకుండానే ఇండ్లను కూలగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం ముందుగా పబ్లిక్ నోటీసులివ్వాలి, అభ్యంతరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి, వాటిని పరిష్కరించాకే అధికారులు ముందుకెళ్లాలని తెలిపారు. కానీ మూసీ ప్రక్షాళన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవేవీ పాటించటం లేదని వాపోయారు. ముఖ్యమంత్రే స్వయంగా మున్సిపల్ శాఖను పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఇలాంటి చర్యలు తగునా? అని ప్రశ్నించారు. హైడ్రా విషయంలోనూ సర్కారు ఇదే రకంగా అన్యాయంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇలాంటి దుందుడుకు చర్యలతో సీఎం రేవంత్ పేదల ఉసురుపోసుకుంటున్నారని దుయ్యబట్టారు. మూసీ బాధితులకు పరిహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటులో చెప్పిన అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హరీశ్‌రావు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆ చర్చకు ముఖ్యమంత్రి సిద్ధమా? అని సవాల్ విసిరారు. మూసీ, హైడ్రా బాధితుల సమస్యలపై వచ్చే శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలేస్తామని ఆయన హెచ్చరించారు.

30 న మహబూబ్ నగర్‌లో రైతు పండగ సభ

- హాజరుకానున్న సీఎం
- నిర్వహణపై సీఎస్ సమీక్ష

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహబూబ్ నగర్‌లో శనివారం రైతు పండుగ సభ జరుగనున్నది. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని గురువారం సీఎస్ శాంతికుమారి అన్ని ప్రభుత్వ శాఖలను ఆదేశించారు. మహబూబ్ నగర్ లో 30న సీఎం పాల్గొనే రైతు పండగ సభా ఏర్పాట్లపై గురువారం సీఎస్ సచివాలయం నుంచి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, సమాచార శాఖ కమీషనర్ హరీష్, మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర తదితర సీనియర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ శనివారం సాయంత్రం 4 గంటలకు సభా వేదికకు ముఖ్య మంత్రి చేరుకుంటారనీ, మధ్యాహ్నం రెండున్నర వరకే రైతులు సభా వేదిక వద్దకు చేరుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. గురువారం ప్రారంభమైన రైతు పండగ వేదికలో దాదాపు 150 స్టాళ్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సభావేదిక వద్దకు చేరుకునే నాలుగు మార్గాల సమీపంలోనే పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సభకు హాజరయ్యే రైతులకు తగిన సీటింగ్, మంచినీటి సౌకర్యం,మెడికల్ క్యాంపులు, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు.

ఈ సభకు కనీసం 25 వేలకు పైగా మహిళారైతులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి తగు ఏర్పాట్లు చేయాలూరాని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని ప్రతీ జిల్లా, మండలం నుండి వచ్చే బస్సుల్లో ఒక కానిస్టేబుల్, ఒక ప్రత్యేక లయజన్ అధికారిని నియమించాలని సూచించారు.

ఆఫ్‌షోర్ మినరల్స్ బ్లాక్స్ వేలంతో కొత్త అధ్యాయం

- ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల భాగస్వామ్యంతో ముందుకు : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలోనే తొలిసారి నిర్వహిస్తున్న అఫ్ షోర్ మైనింగ్ బ్లాక్స్ వేలంతో కొత్త అధ్యాయం మొదలు కాబోతున్నదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. గురువారం ఢిల్లీలోని ఆఫ్ షోర్ ఏరియా మినరల్ బ్లాక్స్ వేలం ప్రక్రియను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్లూ ఎకానమీ ద్వారా గ్రీనర్ ప్లానెట్ సాధ్యమని ప్రధాని తరుచూ చెబుతున్నారన్నారు. ఆఫ్‌షోర్ మినరల్ డెవలప్‌మెంట్ యాక్టు-2002ను 2010లో అమల్లోకి తెచ్చారనీ, పలు ఆటంకాలు, సమస్యలతో ఇన్నేండ్లు వేలం ప్రక్రియ జరగలేదని చెప్పారు. దేశంలో 21 లక్షల ఎకరాల ఆఫ్ షోర్ మినరల్ కెపాసిటీని ఎక్స్ ప్లోర్ చేశామని తెలిపారు. దీని ద్వారా వికసిత్ భారత దిశగా భారతదేశపు మైనింగ్ రంగం మరింత పురోగతి సాధించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రెన్యూవబుల్ ఎనర్జీ పరికరాలు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ డిమాండ్ దేశంలో పెరుగుతున్నదనీ దీంతో లిథియం, కోబాల్ట్, నికెల్.. తదితర క్రిటికల్ మినరల్స్ అవసరం మరింత పెరుగనున్నదని చెప్పారు. అంతర్జాతీయ ఏజెన్సీల అంచనాల ప్రకారం 2030 నాటికి ఆఫ్ షోర్ మినరల్స్ మార్కెట్ దాదాపు లక్షకోట్ల రూపాయలకు చేరనుందని తెలిపారు. దేశంలో క్రిటికల్ మినరల్ మిషన్ ప్రారంభించుకోబోతున్నామని చెప్పారు. అర్జెంటీనాలో ఐదు లిథియం బ్లాక్స్ తీసుకుని ఎక్స్‌ప్లోరేషన్ చేస్తున్నామని తెలిపారు. పలు దేశాలతో చర్చిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పీఎస్‌యూలతోపాటు ప్రయివేటు సంస్థలను భాగస్వాములుగా చేసి ఈ రంగాన్ని మరింత ఉత్తమ ఫలితాల కోసం ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం సంస్కరణలు తీసుకొచ్చామన్నారు.

పారదర్శకంగా మినరల్ బ్లాక్స్ వేలం కారణంగా రాష్ట్రాల రెవెన్యూ కూడా గణనీయంగా పెరిగిందనీ, 2004-2015 వరకు రాష్ట్రాల రెవెన్యూ రూ.60 వేల కోట్లుంటే 2015-2024 వరకు ఇది రూ.2.54 లక్షల కోట్లకు పెరిగిందని చెప్పారు. బ్లూ ఎకానమీ రంగంలో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆత్మనిర్భర భారత నిర్మాణంలో, వికసిత భారత నిర్మాణంలో ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

ఫుడ్ పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్

- ముగ్గురు సభ్యులతో ఆహార నాణ్యత పరిశీలన
- హాస్టళ్లు, గురుకులాలు, అంగన్‌వాడీల్లో కమిటీలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- కమిటీ రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని గురుకులాల్లో వరసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆహార నాణ్యత పరిశీలనకు టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసింది. ముగ్గురు సభ్యులతో ఆ కమిటీని ఏర్పాటు చేస్తూ గురువారం సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఫుడ్‌సేఫ్టీ కమిషనర్ లేదా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, ఆయా సంస్థల అధిపతులు, జిల్లా స్థాయి అధికారులు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లో ఆహార నాణ్యతను ఈ కమిటీ పర్యవేక్షించనున్నది. ఫుడ్‌పాయిజన్ జరిగితే దానికి గల కారణాలు, బాధ్యులను గుర్తించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లో ఆహార భద్రత కోసం ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్, వార్డెన్, మరో ఇద్దరు సిబ్బంది సభ్యులుగా ఆహార నాణ్యత కమిటీలను ప్రభుత్వం నియమించింది. ఆహార నాణ్యతలో రాజీ పడకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి రోజూ వంట చేయటానికి ముందు స్టోర్‌రూమ్, వంటగది పరిశీలించి ఫొటోలు తీయాలని ఆదేశాలిచ్చింది. ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం చేసిన తర్వాతే ఆ ఆహార పదార్థాలను పిల్లలకు పెట్టాలని పేర్కొంది.

జ్యోతిబాపూలే నేటి తరానికి మార్గదర్శి

- కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబాపూలే నేటి తరానికి మార్గదర్శి అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో కేవీపీఎస్ నగర కార్యదర్శి బి సుబ్బారావు అధ్యక్షతన పూలే 134వ వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పంచాయతీరాజ్ శాఖ రిటైర్డ్ అధికారి ఇరిగి నర్సింగరావు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ సామాజిక విప్లవస్ఫూర్తి ప్రదాత, అసమానతలను అంతం చేసేందుకు నిరంతరం పాటుపడిన మహనీయుడు పూలే అని కొనియాడారు. 1848లో ప్రపంచంలో రెండు పెనుమార్పులు చోటు చేసుకున్నాయన్నారు. జ్యోతిబాపూలే నాగపూర్ లో స్థాపించిన మొట్టమొదటి బాలిక పాఠశాల మెజారిటీ ప్రజలైన శూద్రుల జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. రెండోది మార్క్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక కష్టజీవుల జీవితాల మార్పునకు మార్గ నిర్దేశం చేసిందని చెప్పారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ నాగరాజు, జి రాములు, ఆంజనేయులు, అశోక్ రెడ్డి,జె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి రవి, శ్రీనివాస్‌కి గజ్జల మల్లారెడ్డి పురస్కారాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజాశక్తి మాజీ ఎడిటర్ తెలకపల్లి రవి, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె శ్రీనివాస్‌కి గజ్జల మల్లారెడ్డి జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేయనున్నట్టు యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె కృష్ణారెడ్డి వెల్లడించారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రముఖ రచయిత, సాహిత్యవేత్త గజ్జల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కార ఎంపిక కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా వీరికి పురస్కారాలు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. సమకాలీన పరిస్థితులను అర్థం చేసుకుని సమాజానికి ఉపయోగపడే రచనలు చేయడంలో కె శ్రీనివాస్, తెలకపల్లి రవి తమదైన శైలీలో ముందున్నారని పేర్కొన్నారు. ప్రజాపక్షం వహించి సంపాదకీయాలు రాయడంలోనూ, సాహిత్య రచనలు చేయడంలోనూ వీరి ఇరువురూ ప్రజాస్వామ్య పద్ధతులను అవలంభించారని ప్రశంసించారు. డిసెంబర్‌లో అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపారు.

మిడిమిడి జ్ఞానంతో కేటీఆర్ మాటలు


- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేటీఆర్ మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారనీ, తమపై ఆయన చేసిన ట్వీట్‌ను ఖండిస్తున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్‌తో పనిచేసిందే బీఆర్ఎస్ అనీ, ఇప్పుడు బురద జల్లడం కోసం తమపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తెరచాటు ఒప్పందంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. పదేండ్లపాటు బీఆర్ఎస్ అనుసరించిన మోసపూరిత విధానాలనే ఇవాళ కాంగ్రెస్ కాపీ కొట్టి ఏడాదిగా అనుసరిస్తున్న మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ మొదలైన బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన కుంభకోణాలు, కేసుల విషయంలో ఎందుకు పురోగతి లేదని నిలదీశారు. రైతులను మోసం చేయడంలో, నిరుద్యోగ యువతను నడిరోడ్డుపై నిలబెట్టడంలో, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనని విమర్శించారు. బీజేపీ ఒక సిద్ధాంతం ఆధారంగా ఎదిగిన పార్టీ అని చెప్పారు. రాజకీయ అస్తిత్వాన్ని కోల్పోతున్న సందర్భంలో ఏదో ఒకటి మాట్లాడితే ప్రజలే బుద్ధిచెబుతారని తెలిపారు.

ఇప్పుడు అజ్మీర్ దర్గా వంతు

- శివాలయంపై నిర్మించారని పిటిషన్
- విచారణకు స్వీకరించిన రాజస్థాన్ కోర్టు
- దర్గా కమిటీ, మైనారిటీ మంత్రిత్వ శాఖ, ఏఎస్ఐలకు నోటీసులు
- 20న తదుపరి విచారణ



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా మసీదుల విషయంలో న్యాయస్థానాల్లో హిందూత్వ శక్తుల పిటిషన్ల పర్వం కొనసాగుతున్నది. రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గా పైనా ఒక పిటిషన్ దాఖలైంది. శివాలయం మీద నిర్మించారంటూ సదరు పిటిషన్‌ను పేర్కొన్నది. రాజస్థాన్‌లోని దిగువ కోర్టు ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. అజ్మీర్ దర్గా కమిటీ, కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ)లకు నోటీసులు జారీ అయ్యాయని పిటిషనర్ తరపు న్యాయవాది యోగేశ్ సిరోజా తెలిపారు. హిందూ సేన జాతీయ అధ్యక్షుడు విష్ణు గుప్తా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అజ్మీర్ వెస్ట్ సివిల్ జడ్జి మన్మోహన్ చండేల్.. తదుపరి విచారణను డిసెంబర్ 20కి వాయిదా వేశారు.

సూఫీ సన్యాసి ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ సమాధి వాస్తవానికి శివుడి ఆలయమని విష్ణు గుప్తా తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అజ్మీర్ షరీఫ్ దర్గాలో కాశీ, మథుర వంటి హిందూ ఆలయం ఉన్నదని వివరించారు. దర్గా కిటికీలపై ఓం, స్వస్తిక్ చిహ్నాలు కనిపించాయని పేర్కొన్నది. దర్గా కమిటీని అక్కడి నుంచి తొలగించి, దర్గాను సర్వే చేయాలని కోరారు. అజ్మీర్ షరీఫ్ దర్గాను భగవాన్ శ్రీ సంకటమోచన మహాదేవ విరాజమాన్ ఆలయంగా ప్రకటించాలని వివరించారు. పిటిషన్‌ను స్వీకరించిన అజ్మీర్‌లోని స్థానిక కోర్టు అజ్మీర్ దర్గా కమిటీతో పాటు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఏఎస్ఐలకు నోటీసులు జారీ చేసింది. మేము పిటిషన్ ఎందుకు దాఖలు చేస్తున్నామో చెప్పాలని కోర్టు ప్రశ్నించిందనీ, మా వాదనలను విన్న కోర్టు సంబంధిత పక్షాలకు నోటీసులు జారీ చేసిందని గుప్తా తెలిపారు.

వచ్చే ఏడాది జనవరిలో అజ్మీర్ దర్గా తన 813వ ఉర్సును జరుపుకోనున్నది. ఇలాంటి తరుణంలోనే కోర్టులో పిటిషన్ దాఖలు కావటం గమనార్హం. ముస్లింల పట్ల ద్వేషాన్ని రగిల్చేందుకే ఈ పిటిషన్ దాఖలు చేశారని కేసును దర్గా కస్టోడియన్ సయీద్ సర్వర్ చిస్తీ ఆరోపించారు. అన్ని మతాలవారు ఆరాధించే ప్రదేశంగా దర్గా ఉన్నదనీ, ఇక ముందు కూడా ఇలాగే ఉంటుందని ఆయన చెప్పారు. యూపీలోని సంభాల్‌లో గల షాహీ జామా మసీదు సర్వేకు కోర్టు ఆదేశించిన తర్వాత కొన్ని రోజులకే ఈ పరిణామం చోటు చేసుకోవటం గమనార్హం.

కార్పొరేట్లకు 3.14 లక్షల కోట్ల లబ్ది

(మొదటిపేజీ తరువాయి)

తగ్గాయి. కార్పొరేట్లపై పన్ను రేట్లను తగ్గించినప్పటికీ ప్రయివేటు రంగ పెట్టుబడులు మాత్రం మిశ్రమంగానే ఉన్నాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ అసోసియేట్ ప్రొఫెసర్ సురంజలి టాండన్ పేర్కొన్నారు. కరోనా కాలం నుంచి ఇప్పటికీ పన్ను ప్రోత్సాహకాలు సమానంగానే ఉన్నాయన్నారు. కార్పొరేట్లపై పన్ను తగ్గింపుతో ఆ వ్యాపార వర్గాలకు అసమాన ప్రయోజనం చేకూరుతుందని ఐఐటీ బాంబే సీనియర్ ఫెలో ఆర్ నాగరాజ్ పేర్కొన్నారు. ఈ తరహా విధానం ప్రపంచంలో ఎక్కడా కూడా మెరుగ్గా పని చేస్తుందనడానికి తమ వద్ద ఆధారాలు లేవన్నారు. ముఖ్యంగా భారత్‌లో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.బీఎస్ఈ-500 కంపెనీలను విశ్లేషిస్తే.. ఆర్థిక సంవత్సరం 2018-19 నాటికి కార్పొరేట్ ట్యాక్స్ సగటున 30 శాతంగా ఉంది. మోడీ ప్రభుత్వ నూతన విధానంతో ఇది 2023-24 నాటికి 21.2 శాతానికి తగ్గిపోయింది. దీంతో దేశంలోని టాప్ 10 శాతం కంపెనీలు తక్కువ పన్ను రేట్లతో భారీగా లబ్ది పొందాయి. 2019 ముందు నాటి పన్ను రేట్లతో పోల్చితే సంస్కరణల తర్వాత రూ.3.14 లక్షల కోట్ల అదనపు ఆదాయం పొందాయని.. దీంతో ఆ మొత్తం రాబడిని ప్రభుత్వం కోల్పోయిందని అంచనా.

ఇతర ప్రోత్సాహకాలు అదనం

కార్పొరేట్ సంస్థలు పన్ను రేటు తగ్గింపులతో పాటు ఇతర ప్రోత్సాహకాలు అందుకుంటున్నాయి. ఐటీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కంపెనీలు పన్ను రాయితీ తగ్గింపులను కూడా పొందుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లోని స్వచ్ఛంద సంస్థలకు విరాళాలు, రాజకీయ విరాళాలు, శాస్త్రీయ పరిశోధన, సంస్థలకు విరాళాల కోసం ఆదాయపు పన్ను చట్టం కింద వివిధ మినహాయింపులను పొందాయి. బడ్జెట్ పత్రాల ప్రకారం.. ఈ రాయితీల వల్ల ప్రభుత్వానికి 2012-13 నుంచి 2021-22 మధ్య రావాల్సిన రూ.8.22 లక్షల కోట్ల ఆదాయానికి గండి పడింది. పన్ను రేట్ల తగ్గింపునతో ప్రయివేటు పెట్టుబడిని ప్రోత్సహించడం, ప్రపంచ వ్యాప్తంగా పోటీ వాతావరణాన్ని ఎదుర్కొనే ఉద్దేశం అయినప్పటికీ దీని ప్రభావం అసంపూర్తిగానే ఉందని అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జికో దాస్‌గుప్తా పేర్కొన్నారు.

ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించడం, ఉద్యోగాలను సృష్టించడం, పోటీ వ్యాపార వాతావరణాన్ని నెలకొల్పానే ఉద్దేశంతో సాధారణంగా పన్ను ప్రోత్సాహకాలు ఇస్తారన్నారు. కాగా.. ఇటీవల మోడీ సర్కార్ కొత్త ట్రెండ్‌ను అవలంబిస్తోన్న విషయం తెలిసిందే. తనకు అత్యంత కావాల్సిన అదానీ లాంటి పెట్టుబడిదారులకు పన్ను తగ్గింపులు, ప్రోత్సాహకాలతో పాటు కారు చౌకగా ప్రభుత్వ ఆస్తులు, సంస్థలను కట్టబెట్టడం, ప్రజలపై అనేక భారాలు మోపి అదానీ ఆదాయాలు పెరిగేలా చేస్తున్న ఘటనలు విపరీతంగా పెరిగినట్టు రిపోర్టులు రావడం మరింత ఆందోళనకర అంశం.

గురుకులాలాల మీద రాజకీయాలు చేయొద్దు

బీసీ సంక్షేమ, రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్

- మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సిద్దిపేట

గురుకులాల మీద పాలిటిక్స్ చేయొద్దని, గతంలో కిరాయిలు ఇవ్వలేక, మెస్ చార్జీలు ఇవ్వలేక ఇబ్బందులు పెట్టారని, భవిష్యత్‌లో గ్రీన్ ఛానెల్ ద్వారా మెస్ ఛార్జీలు చెల్లిస్తామని బీసీ సంక్షేమ, రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను గురువారం మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల ఆవరణలో పాఠశాల గ్రౌండ్, వంటగది, బాత్‌రూమ్స్, వంటగదులను పరిశీలించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అప్పటికే తయారుచేసిన అన్నం, కూరలను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో.. విద్యాబోధన ఎలా ఉందని, ఆహారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, ప్రభుత్వం గురుకులాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుగుతుందా అని ఆరా తీశారు. విద్యార్థులకు విధిగా హెల్త్ చెకప్ చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 50 శాతం రెంట్లు పూర్తి చేశామని, యజమానులు భవనంలో పెండింగ్ పనులు ఏం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎక్కడ లోపం లేకుండా చూసుకోవాలని, ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచిందని, ఆహార నాణ్యతలో లోటు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి సూచన మేరకు జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్‌లను జిల్లా కమిటీలు వేస్తున్నట్టు చెప్పారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో డీఎంహెచ్ఓ, డీఆర్డీఓ, డీపీఓ, స్థానిక పంచాయతీ సెక్రటరీలతో కలిసి మండల స్థాయిలో మరో కమిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కమిటీలు ప్రతి 15 రోజులకోసారి ఈ కమిటీ హాస్టల్స్‌ను విజిట్ చేయాలని ఆదేశించారు. ఆహారంలో ఏదైనా సమస్య ఉంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గురుకుల పాఠశాల ప్రాంగణంలో మునగ, జామ, కరివేపాకు తదితర అవసరమైన చెట్లను పెంచాలని సూచించారు. ఏమైనా సమస్య ఉంటే ప్రిన్సిపల్స్.. జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఫుడ్ పాయిజన్‌కు అవకాశమే లేకుండా అన్ని రకాలుగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు ఉపాధ్యాయులు ధైర్యం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వంకు ఏమైనా సూచనలు చేయాలని, అంతేకానీ విద్యార్థుల మీద రాజకీయం చేయొద్దని, విద్యార్థి నాయకునిగా అన్నిటి మీద కన్సర్న్ ఉందని ప్రతిపక్షాలకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో తగ్గుతున్న ఆహార సబ్సిడీ

- ఎనర్జీ యూనివర్సిటీకి ఎలాంటి సాయం అందించలేదు : కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో ఆహార సబ్సిడీ తగ్గుతూ వస్తోంది. ఈ మేరకు లోక్‌సభలో ఎంపీ పార్థసారధి అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం వివరాలు స్పష్టం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆహార సబ్సిడీ ఏటికేడు తగ్గుతూ వచ్చింది. ఇందులో ఎఫ్‌సీఐ, రాష్ట్రాలకు ఇచ్చే సబ్సిడీ కూడా తగ్గింది.

ఎనర్జీ యూనివర్సిటీకి ఎలాంటి సాయం అందలేదు

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో ఏర్పాటు చేసే ప్రపంచ స్థాయి ఎనర్జీ యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సాయం అందించలేదని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. బుధవారం లోక్‌సభలో ఎంపీ లక్ష్మీనారాయణ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 89,35,525 రేషన్ కార్డులు ఉన్నాయని, 2,68,30,006 మంది లబ్దిదారులు ఉన్నారని తెలిపారు.

సంవత్సరం	ఎఫ్‌సీఐ ఇచ్చే సబ్సిడీ మొత్తం (రూ.కోట్లలో)
2020-21	4,62,789.00
2021-22	2,08,929.00
2022-23	2,00,219.20
2023-24	1,39,661.03

సంవత్సరం	తెలంగాణకు వచ్చే సబ్సిడీ (రూ.కోట్లలో)
2020-21	6,879.59
2021-22	7,665.02
2022-23	5,242.76
2023-24	5,367.07

సంవత్సరం	సబ్సిడీ మొత్తం (కోట్లలో)
2020-21	రూ. 5,41,126.77
2021-22	రూ. 2,88,718.54
2022-23	రూ. 2,72,501.70
2023-24	రూ. 2,11,394.39

సంవత్సరం	రాష్ట్రాలకు ఇచ్చే సబ్సిడీ మొత్తం (రూ.కోట్లలో)
2020-21	78,337.77
2021-22	79,789.54
2022-23	72,282.50
2023-24	71,733.36

సంవత్సరం	ఏపీకి వచ్చే సబ్సిడీ (రూ.కోట్లలో)
2020-21	8,424.72
2021-22	9,323.38
2022-23	6,635.97
2023-24	6,268.19

అనుమతులిచ్చి ఆందోళనలేంటి?

(మొదటిపేజీ తరువాయి)

రెచ్చగొట్టటం తదితర చర్యలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అధికారులను నిర్బంధించి,దాడులకు కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవాలు ఆలస్యంగానైనా బయటకొస్తాయన్నారు. ఢిల్లీ పెద్దలనుంచి అనుమతులు ఇప్పించింది కేటీఆర్,కేసీఆర్ అని నొక్కి చెప్పారు. అసెంబ్లీ లో కూడా దీనిపై చర్చ పెడతామన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటన మీద ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ, ఇతర మంత్రులు శైలజను పరామర్శించారని గుర్తుచేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయనీ, ఎంతోమంది విద్యార్థులు మరణించారనీ, కానీ..ఒక్క మంత్రి కూడా పరామర్శకు పోలేదని గుర్తు చేశారు. హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ మీద కుట్రలు జరుగుతున్నాయనే అనుమానా లొస్తున్నాయని వ్యాఖ్యానించారు. అధికారులు కుట్రలకు సహకరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

టెన్త్‌లో గ్రేడింగ్ విధానానికి స్వస్తి

(మొదటిపేజీ తరువాయి)

ఉండనున్నాయి. పదో తరగతి విద్యార్థులకు ఉమ్మడి రాష్ట్రంలో 2010 నుంచి గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి విద్యార్థుల మెమోలో మార్కులకు బదులుగా గ్రేడింగ్‌ను ఇస్తున్నారు. అంటే 92 నుంచి వంద మార్కులొస్తే ఏ1 గ్రేడ్, 91 నుంచి 83 మార్కులొస్తే ఏ2 గ్రేడ్, 82 నుంచి 75 మార్కులొస్తే బీ1 గ్రేడ్, 74 నుంచి 67 మార్కులొస్తే బీ2 గ్రేడ్, 66 నుంచి 59 మార్కులొస్తే సీ1 గ్రేడ్, 58 నుంచి 51 మార్కులొస్తే సీ2 గ్రేడ్, 50 నుంచి 43 మార్కులొస్తే డీ1 గ్రేడ్, 42 నుంచి 35 మార్కులొస్తే డీ2 గ్రేడ్‌ను కేటాయిస్తారు. 34 అంతకంటే తక్కువ మార్కులొస్తే ఈ గ్రేడ్‌ను కేటాయిస్తారు. అంటే వారు ఫెయిలైనట్టుగా భావించాల్సి ఉంటుంది. పదో తరగతి విద్యార్థులకు 2010కి ముందు మార్కుల విధానమే మళ్లీ అమల్లోకి రానుంది. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి వంద మార్కులకు పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సబ్జెక్టులోనూ ఇంటర్నల్ అసైన్‌మెంట్స్ పేరుతో 20 మార్కులను కలిపే విధానాన్ని ఎత్తేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసారి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 24 పేజీల బుక్‌లెట్ ఇవ్వాలనే మరో నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ మరో ఉత్తర్వును జారీ చేసింది. ఇప్పటివరకూ పదోతరగతి పబ్లిక్ పరీక్షలను ఎస్ఎస్‌సీ బోర్డు 80 మార్కులకు నిర్వహిస్తున్నది. ఇంటర్నల్ అసైన్‌మెంట్స్ పేరుతో పాఠశాలలే విద్యార్థులకు 20 మార్కులను ఇస్తాయి. ఈసారి అలాకాకుండా వంద మార్కులకు పదో తరగతి వార్షిక పరీక్షలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకూ మెయిన్ ఆన్సర్ షీట్ (నాలుగు పేజీలు)తో పాటు అదనంగా నాలుగు పేజీల ఆన్సర్ షీట్ ఇస్తున్న విషయం విదితమే. ఈ విద్యా సంవత్సరం వార్షిక పరీక్షల నుంచి సైన్స్ మినహా మిగతా ఐదు పరీక్షలకు 24 పేజీల ఒకే బుక్‌లెట్‌ను ఇవ్వనున్నారు. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పేపర్లకు మాత్రం 12 పేజీల చొప్పున వేర్వేరుగా బుక్‌లెట్‌లను ఇవ్వనున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు-2025 నుంచే ఈ విధానం రాష్ట్రంలో అమల్లోకి రానుంది. ఈ మేరకు డీఈఓలు, డిప్యూటీ డీఈఓలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లకు, పదోతరగతి విద్యార్థులకు విద్యాశాఖ సమాచారాన్ని పంపింది.

హైవేలపై వీర బాదుడు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జాతీయ రహదారులపై సామాన్యుల నుంచి ముక్కుపిండి మరీ టోల్ వసూలు చేస్తున్నారు. హైవేలపై ఏర్పాటు చేసిన టోల్ ప్లాజాల వద్ద వాహనదారుల నుంచి రూ.1.44 లక్షల కోట్లు వసూలు చేసినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జాతీయ రహదారులపై ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం (పీపీపీ)తో ఈ టోల్ ప్లాజాలు నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగంపై బీజేపీ బుల్డోజర్

(మొదటిపేజీ తరువాయి)

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి, టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్, జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, కోశాధికారి కె.సునీత, వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు లంక రాఘవులు, రైతు సంఘం అధ్యక్షులు బండి దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్షా దివస్

- తెలంగాణ భవన్‌లో ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దీక్ష చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం అన్ని జిల్లాల్లో 'దీక్షా దివస్' పేరిట కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో చేపట్టబోయే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను గురువారం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్ తదితరులు పరిశీలించారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కేటీఆర్, ఇతర నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

ఆ కంపెనీతో నా కుటుంబానికి ఎలాంటి సంబంధమూ లేదు : తలసాని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిర్మల్ జిల్లాలోని ఇథనాల్ కంపెనీతో తన కుటుంబానికి ఎలాంటి సంబంధమూ లేదని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఆ కంపెనీతో తన కుమారుడికి సంబంధాలున్నట్టు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి సీతక్క చేసిన ఆరోపణల్లో నిజం లేదని కొట్టిపారేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ స్థానిక ప్రజలు ధర్నాలు చేపడుతున్నారనీ, దీనికి రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ కంపెనీతో తన కుటుంబానికి సంబంధాలున్నట్టు నిరూపిస్తే... ఆ కంపెనీనే రాసిస్తానంటూ సవాల్ విసిరారు.

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఓ విద్యార్థి సంఘం నాయకుని అరెస్టు



నవతెలంగాణ - గండిపేట్

సీవీఆర్ కళాశాల యాజమాన్యాన్ని బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఓ విద్యార్థి సంఘం నాయకుడిని పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా నార్సింగి పీఎస్ పరిధిలో గురువారం జరిగింది. నార్సింగ్ సీఐ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన నాగారం ప్రశాంత్ ఓ విద్యార్థి సంఘంలో పనిచేస్తున్నాడు. అతను సీవీఆర్ కళాశాల మేనేజర్ శ్రీపతి నారాయణరెడ్డికి పలుమార్లు ఫోన్‌చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. కళాశాల నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని ఆరోపిస్తూ.. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యం ఇలాగే వేధించడంతో నారాయణరెడ్డి పోలీసులను ఆశ్రయించారు. నారాయణరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నార్సింగి పోలీసులు ప్రశాంత్‌ను అరెస్టు చేసి గురువారం రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు. నిందితునికి రాజేంద్రనగర్ కోర్టు జడ్జి 24 రోజుల జ్యూడిషియల్ కస్టడీ విధించినట్టు సీఐ తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ మహాసభలకు రండి..

- సీఎం రేవంత్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఆహ్వానం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిసెంబరు 28,29,30 తేదీల్లో నల్లగొండలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) మహాసభలకు ముఖ్య అతిథిగా రావాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు సీఎంకు ఆహ్వాన పత్రికను అందజేశారు. దీంతోపాటు మోడల్ స్కూలు టీచర్లకు 010 ద్వారా జీతాలు చెల్లించాలి, కెజిబివి టీచర్లకు మినిమం బేసిక్ పే ఇవ్వాలి, గురుకులాల కాల నిర్ణయ పట్టికలో మార్పులు చేయాలి, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న పండిట్,పిఇటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలి, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలనే అంశాలపై ఆయన సీఎంకు వినతిపత్రాలను అందజేశారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

రీ సైక్లింగ్ రంగంలో రూ.200 కోట్ల పెట్టుబడులు

- కొత్తగా 500 మందికి ఉద్యోగాలు : మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమతో సర్క్యులర్ ఎకానమీకి తోడ్పడుతున్న అంకుర సంస్థ 'బన్యన్ నేషన్' రూ.200 కోట్ల పెట్టుబడితో భారీ విస్తరణ చేపట్టేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం సంస్థ ప్రతినిధులు సచివాలయంలో మంత్రిని కలిసి పెట్టుబడులపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో 15 వేల టన్నుల వార్షిక సామర్థ్యంతో 'బన్యన్ నేషన్' రీ సైక్లింగ్ పరిశ్రమను నిర్వహిస్తోందనీ, దీన్ని 45 వేల టన్నులకు విస్తరించడానికి ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. విస్తరణ పూర్తయితే మరో 500 మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. రీసైకిల్ చేసిన ప్లాస్టిక్‌ను యూనిలివర్, టాటా మోటార్స్ లాంటి పెద్ద కంపెనీలకు ఈ సంస్థ విక్రయిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఐటీ సలహాదారు సాయికృష్ణ, టీజీఐఐసీ సీఈవో వి. మధుసూదన్, బన్యన్ నేషన్ సీఈవో మణి వాజ్‌పేయ్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ, సమగ్రశిక్షలో మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

- టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ - విలేకరులు

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల సిబ్బందికి, సమగ్రశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నిరసన తెలిపారు. కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ (యుఆర్ఎస్), సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది, వర్కర్లందరికీ పోస్టుకు తగ్గ కనీస వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలల ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. కూసుమంచిలో ర్యాలీ నిర్వహించారు. ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం కేజీబీవీ ఎదుట, ఎర్రుపాలెంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

మహిళల అభివృద్ధికి పాటుపడిన జ్యోతిరావు పూలే

- ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోనే రాజ్యాంగం రద్దుకు కుట్ర : కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ
- పూలే 134వ వర్ధంతి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహిళల అభివృద్ధి కోసం పాటుపడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ అన్నారు. రిజర్వేషన్లను రద్దుచేసి అణగారిన వర్గాలను అభివృద్ధికి దూరంగా ఉంచేందుకు ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో రాజ్యాంగం రద్దుకు మతోన్మాద బీజేపీ కుట్ర చేస్తోందని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి జాన్‌వెస్లీ, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట రాములు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలు, మహిళల అభివృద్ధి కోసం పూలే ఎంతో కృషి చేశారని అన్నారు.

జ్యోతిరావు పూలే చిన్నతనం నుంచే సమాజంలో జరుగుతున్న కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా, స్త్రీలకు సమాన హక్కుల కోసం కృషి చేశారని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడన్నారు. యువతీయువకులు ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. స్త్రీలకు సమాన హక్కులు కావాలని, స్త్రీ విద్యపై పోరాడారని, తన భార్య సావిత్రిబాయి పూలేకు స్వయంగా చదువు నేర్పించి ఆమె ద్వారా 1948లో పూణేలో బాలికల విద్య కోసం పాఠశాలను ప్రారంభించారని వివరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిందన్నారు. కానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ రిజర్వేషన్లను రద్దుచేసి అణగారిన వర్గాలను అభివృద్ధికి దూరంగా ఉంచేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ రక్షణ కోసం, రాజ్యాంగ కల్పించిన హక్కుల సాధన కోసం, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.మాణిక్యరాజు, టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు, నాయకులు రాజు, నందు, భాస్కర్, సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'సంధ్య కన్వెన్షన్' శ్రీధర్‌రావుపై కేసు నమోదు

- ఎఫ్‌టీఎల్ స్థలంలో అక్రమంగా చదును చేస్తున్నట్టు ఫిర్యాదు
- జేసీబీని సీజ్ చేసి స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-మియాపూర్

ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు సంధ్య కన్వెన్షన్ యాజమాని శ్రీధర్‌రావుపై రంగారెడ్డి జిల్లా రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. ఖాజాగూడలోని భగీరథ చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో మట్టి పోసి చదును చేస్తున్నట్టు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇరిగేషన్ అధికారులు శ్రీధర్‌రావుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చెరువు ప్రాంతంలో చదును చేస్తున్న జేసీబీని సీజ్ చేసి, స్వాధీనం చేసుకున్నారు. శ్రీధర్‌రావుతోపాటు మరో ముగ్గురు వెంకటేశ్వరరావు, వీర వెంకట సత్యనారాయణ మూర్తి, మణికంఠలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలోనూ శ్రీధర్ రావుపై పలు కేసులు ఉన్నట్టు సమాచారం.

కెమెరా పేరుతో రూ.45 వేలకు టోకరా

నవతెలంగాణ-హయత్ నగర్

ఓ వ్యక్తికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి.. మంచి కెమెరా ఉందని చెప్పి తన వద్ద నుండి 45వేల రూపాయలు ఫోన్‌లో కొట్టించుకొని మోసం చేశాడు.ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ కాస్మోపోలిటీన్ కాలనీలో నివాసం ఉంటున్న బొడ్డుపల్లి జానకీరాములు. అతనికి గత నెల 29న ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి.. తన వద్ద ఎఫ్ ఆక్సీ 3 కెమెరా ఉందని చెప్పాడు. దాని కోసం 75వేల రూపాయలు చెల్లించాలని చెప్పాడు. కెమెరా విదేశాల్లో నుండి ఓ ఓడలో వస్తుందని, మొదటగా 25వేలు, మరల రూ.20వేలు యూపీఐ ద్వారా కొట్టించుకున్నాడు. మిగిలిన మొత్తాన్ని కెమెరా ఇచ్చాక తీసుకుంటానని చెప్పి ఫోన్‌లో మరో 10వేలు కొట్టాలని చెప్పగా బాధితుడికి అనుమానం వచ్చింది. వెంటనే బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పద్మావతి కాలనీలో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ - హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ పద్మావతి కాలనీలో కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ గురువారం జీహెచ్ఎంసీ ఏఈ మల్లికార్జున గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పల్లం శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి పర్యటించారు. తర్వాత వారు పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు.. గతంలో మంజూరైన రోడ్డు నిర్మాణ పనులను నేటికీ చేపట్టలేదని, వెంటనే ఆ పనులు చేపట్టాలని కోరారు. ఆ నిర్మాణ పనులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తామని, వెంటనే పనులు ప్రారంభించాలని ఏఈ మల్లికార్జున గౌడ్ కాంట్రాక్టర్‌ను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గతంలో మంజూరై నిధులు లేక నిలిచిపోయిన పనులను ఒక్కొక్కటిగా చేపడుతున్నట్లు తెలిపారు.

మురుగు నీటి సమస్యను పరిష్కరించండి

- సీపీఐ(ఎం) నాయకులు





నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపల్ పరిధి 23వ వార్డులోని సుందరయ్య కాలనీ వద్ద నిలిచిన డ్రైనేజ్ మురుగు నీటిని స్థానికులతో కలిసి గురువారం సీపీఐ(ఎం) పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుందరయ్య కాలనీ చుట్టుపక్కలో ఉన్న ఇందిరమ్మ కాలనీ, లక్ష్మీ నగర్, ఆపిల్ రెవెన్యూ కాలనీల నుండి వస్తున్న డ్రైనేజీ వాటర్‌తో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడుగా కమ్మగూడ మస్కత్ డైరీ సాయి ప్రియ కాలనీ, టీచర్స్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, ప్రగతి నగర్ కాలనీల నుండి వస్తున్న డ్రైనేజ్ మురుగు నీటిని ..సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, యాపిల్ ఎవెన్యూ కాలనీ, ఇంజాపూర్ ఇందిరమ్మ కాలనీల దగ్గరలో వదిలేయడం వలన తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందన్నారు. దీనికి తోడు దోమలు, పందులు ఎక్కువ కావడంతో లక్ష్మీ నగర్ సుందరయ్య కాలనీ, యాపిల్ ఏవెన్యూ కాలనీల ప్రజలు డెంగు, మలేరియా వంటి విష జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పైపు లైను సైజు పెంచి తొర్రూర్ రోడ్డు వరకు వేయాలని కోరారు. ఈ సమస్యను పరిష్కరించలేని పక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ ఇంజాపూర్ జోన్ బాధ్యులు మండల సత్యనారాయణ, మున్సిపల్ కమిటీ సభ్యులు ఇల్లూరి భాస్కర్, సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పొడేళ్ల శ్రీనివాసులు, శాఖ కార్యదర్శి ఐ. కృష్ణ, కే. కుమార్, కాలనీవాసులు శంకర్ నాయక్, కొర్ర రవికుమార్, కే. ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు
రూ.10వేలు ఇవ్వాలి : శేఖర్ యాదవ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని బాలాపూర్ మండల సీఐటీయూ కన్వీనర్ వి.శేఖర్ యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం సీఐటీయూ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన సందర్భంగా బాలాపూర్ మండలం తహసీల్దార్ ఇందిరా దేవికి గురువారం సీఐటీయూ బాలాపూర్ మండల కన్వీనర్ వి.శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.10 వేలు కేటాయించాలని, మూడు నెలల నుండి పెండింగులో ఉన్న బిల్లులు కేటాయించాలని, అదే విధంగా ఈఎస్ఐ, పీఎఫ్ ఇన్సూరెన్స్ టీఏ, డీఏలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ నాయకులు అంజమ్మ, లలిత, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు ఉన్నారు.

'సమాచార హక్కు చట్టంపై భరోసా కల్పించాలి'



నవతెలంగాణ-హయత్‌నగర్

సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలని బత్తుల మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బత్తుల మహేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాలక్రమేణ ఆర్టీఐ యాక్ట్ చట్టం అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమాచారాన్ని వెల్లడించకపోవడం వలన సక్రమంగా జరగాల్సిన పనులు అడ్డదారిలో జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆయా శాఖల పౌరసమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటుచేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి, లక్ష్మీ ప్రియ యాదగిరి గౌడ్, వి.దయాకర్ రెడ్డి, జి.కుమార్ యాదవ్, లగ్గొని శ్రీనివాస్ గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన శివశంకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ ఆస్పత్రిని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ శివశంకర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అంకాలజీ మరియు నెఫ్రాలజీ వార్డులో రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులతో మాట్లాడారు. తర్వాత నిమ్స్ డయాలసిస్ వీడియో మానిటరింగ్ యూనిట్ ద్వారా జిల్లా యూనిట్‌లోని డయాలసిస్ రోగులతో కూడా మాట్లాడారు.

నిమ్స్ ఆస్పత్రి కోఆర్డినేటర్ చికిత్స ప్రోటోకాల్ గురించి మరియు రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు కలుగుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా అడ్మిషన్లు, సంరక్షణ గురించి సలహాలు, సూచన చేశారు. ఆయన వెంట జేఈఓ ఎంపానెల్‌మెంట్ డాక్టర్ నరేష్, జీఎం ఫీల్డ్ ఆపరేషన్స్ డాక్టర్ రాంబాబు, జిల్లా మేనేజర్ తదితరులు ఉన్నారు.

సలీంనగర్ పార్క్‌లో ఇద్దరు వ్యక్తులు మృతి

నవతెలంగాణ-మలక్‌పేట్





మలక్‌పేట్‌లోని సలీం నగర్ పార్కులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా మృతిచెందారు. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్‌పేట్‌కు చెందిన వెంకటేష్(35) జీహెచ్ఎంసీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సంజీవయ్య నగర్ ముషరాంబాగ్‌కు చెందిన నరేందర్ (45) ఆ ప్రాంతంలో భిక్షాటన చేస్తుంటాడు. ఇద్దరు సాయంత్రం సమయంలో పార్కు ఆవరణలో మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సురేష్ తెలిపారు

మహిళలకు
విద్యనందించిన ప్రదాత జ్యోతిరావు పూలే



నవతెలంగాణ -ఎల్బీనగర్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి.. భారతదేశంలో మొట్టమొదటిగా మహిళా విద్యను ప్రోత్సహించిన సంఘసంస్కర్త జ్యోతి రావు పూలే అని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ కొనియాడారు. పూలే 134వ వర్ధంతి వేడుకలను న్యూ నాగోల్‌లోని ఎస్.ఏ.డాంగే భవన్‌లో సీపీఐ సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డు పల్లి కృష్ణ..బాతరాజు నరసింహతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి విద్య ఎంతో అవసరమని, విజ్ఞానానికి దూరంగా ఉన్న అట్టడుగు సామాజిక వర్గాలను చైతన్యవంతం చేయడానికి పాఠశాలలు ప్రారంభించారని గుర్తుచేశారు. ముఖ్యంగా స్త్రీ విద్యను ప్రోత్సహించిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు బోయపల్లి రాములు గౌడ్, కందుల సుధాకర్, జిల్లాల కృష్ణ, జి.శ్రీనివాస్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు వి నాగమణి, ఆర్. లింగస్వామి, జి శోభ, పి. అనిత, జి. శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, పార్వతమ్మ, భాగ్య, రమణమ్మ ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీ శాఖల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్



మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నందు ఉన్న ఆయన విగ్రహానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,కాంగ్రెస్ నేతలు ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న, అదేవిధంగా హయత్ నగర్‌లో ఉన్న పూలే విగ్రహానికి సీపీఐ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ- నాగోల్





సమాజంలో చదువు లేనిదే జ్ఞానం లేదు.. జ్ఞానం లేనిదే పురోగతి లేదనే సత్యాన్ని గ్రహించి..19వ శతాబ్దం తొలినాళ్లలోనే నిమ్న జాతుల కోసం మొట్టమొదటిసారిగా పాఠశాలను ఏర్పాటు చేసిన మహనీయుడు గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విద్యను అందించేలా కృషి చేసిన మహనీయుడు, తత్వవేత్త అని కొనియాడారు. విద్య వ్యాప్తి ద్వారానే కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారని వివరించారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు, వివక్షతలకు గురైన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపు దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ చైర్మెన్ జోగి, మహేందర్, భిక్షపతి, సైదులు, మహేష్, శివ కుమార్, సాయి, ప్రభాకర్, భాస్కర్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీ సుధీర్ బాబును పరామర్శించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మాతృవియోగం పొందిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య పరామర్శించారు. మాజీ పార్లమెంటు సభ్యులు గొట్టే భూపతి సతీమణి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మాతృమూర్తి శాంతమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్, చైర్మెన్ రాజయ్య కలిసి మాజీ పార్లమెంటు సభ్యులు గొట్టే భూపతి, పోలీస్ కమిషనర్ సుధీర్ బాబులను కరీంనగర్‌లోని వారి స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. శాంతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం :ఎమ్మెల్యే

నవతెలంగాణ-మలక్‌పేట్



మలక్‌పేట్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే బాలల అన్నారు. నియోజకవర్గ పరిధిలో రూ.3.54 కోట్లతో చేపట్టిన గడియార స్తంభం, రబ్ బ్రిడ్జి, వర్టికల్ గార్డెన్, కమ్యూనిటీ హాలు, రహదారులను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మలక్‌పేట్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని వివరించారు. చాదర్‌ఘాట్‌లోని ఆజంపూర చమాన్‌లో నిర్మించిన గడియార స్తంభంతో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు. గతంలో ఈ ప్రాంతం అభివృద్ధి లేక మద్యం బాబులకు నిలయంగా ఉండేదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆజంపురా కో కార్పొరేటర్ ఎస్ఎం అబ్రార్, జీహెచ్ఎంసీ అధికారులు, పార్టీ కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.



సంపులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ- నాగోల్

సంపులో పడి అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ నాగ ప్రసాద్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ కాలనీ, శివపురి కాలనీకి చెందిన అత్తిలి క్రాంతి కుమార్(38) అదే కాలనీకి చెందిన కుమార్ గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో గల సంపులో పడి చనిపోయాడు. మృతుడు క్రాంతి కుమార్ ఫిట్స్ వ్యాధితో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటు మద్యానికి బానిస అయ్యాడు. ఈ నెల 25న మద్యం కోసం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి చేరుకోలేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా ఈనెల 28న గురువారం సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో అదే కాలనీకి చెందిన కుమార్‌గౌడ్ ఇంట్లో గల సంపులో పడి ఎవరో ఒక వ్యక్తి చనిపోయినట్లు గుర్తించి, శవాన్ని బయటికి తీసి చూడగా చనిపోయింది క్రాంతి కుమార్ అని గుర్తించినట్లు ఎస్సై శివ నాగ ప్రసాద్ తెలిపారు. వెంటనే పోస్టుమార్టం నిమిత్తం ఆ మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుని సోదరుడు అత్తిలి సంతోష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

'విద్యార్థి దశ నుంచే నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి'

నవతెలంగాణ-ఎల్బీనగర్



విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని పాణినీయ మహావిద్యాలయం ప్రిన్సిపాల్ ఉషా రాణి విద్యార్థులకు సూచించారు. పాణినీయ మహా విద్యాలయ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులు రోడ్డు భద్రత కోసం చేపట్టవలసిన జాగ్రత్తలను ప్లే కార్డు చేతబుని కమలా నగర్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు.


ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడుపకూడదన్నారు. ముఖ్యంగా స్కూల్స్, హాస్పిటల్స్, కాలేజీల వద్ద వాహనాలను నెమ్మదిగా నడపాలని కోరారు. రోడ్డు దాటుతున్న విద్యార్థులకు వాహనదారులు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన వచ్చే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన ప్లే కార్డులు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశాయని తెలిపారు. అదేవిధంగా ఆటోలో ఓవర్ లోడింగ్, అతివేగం వలన అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలియజేస్తూ విద్యార్థులు గీసిన చిత్రాలు అందర్నీ ఆకట్టుకున్నాయని అన్నారు. ఈ ర్యాలీలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్త్ సిటీ రైతులతో కేఎల్ఆర్ భేటీ

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల రైతులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తర్వాత తుక్కుగూడ కార్యాలయంలో వారితో కలిసి మాటమంతీ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డారు. 300 ఫీట్ల రోడ్డు ద్వారా ఈ ప్రాంతంలో భూముల ధరలు పదిరెట్లు పెరిగి అన్నదాతలకు లాభం అవుతుందన్నారు. మెట్రో, వాటర్ లైన్లు కూడా పెద్దరోడ్డు ద్వారానే వేస్తామన్నారు. పరిహారం ఇచ్చే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కొత్త చట్టం, ల్యాండ్ పూలింగ్ ద్వారా సముచిత న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ హబ్, స్కిల్ యూనివర్సిటీ ద్వారా కొత్త పట్టణంలో అంతర్జాతీయ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.



జలమండలి జీఎంతో కార్పొరేటర్ కళ్లెం..

నవతెలంగాణ-హయత్‌నగర్

రాఘవేంద్ర కాలనీలో గత 5, 6 నెలలుగా తాగునీరు సరిగ్గా రావడంలేదని సంబంధిత జలమండలి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో గురువారం హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వయంగా కాలనీవాసులతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌ను ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత ఈ విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 5, 6 నెలలుగా డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీవాసులు తాగునీరు సరిగ్గా రావడం లేదని సమాచారం ఇచ్చినప్పటికీ జలమండలి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వివరించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డివిజన్ వాసులకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా చూడాలని జలమండలి జనరల్ మేనేజర్‌ను కోరారు. కార్పొరేటర్ వెంట కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చిన్న, లింగ రెడ్డి, హరినాథ్ బాబు, నరహరి, జనార్దన్ రెడ్డి, బుచ్చి రెడ్డి, సుబ్రహ్మణ్యం, బీజేపీ నాయకులు జంజ్య నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ- దిల్‌సుఖ్‌నగర్



ఏసీపీ కృష్ణయ్య

మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణ హెచ్చరించారు. గురువారం సరూర్ నగర్ హుడా కాంప్లెక్స్ సమీపంలో సరూర్ నగర్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ఒక్కోసారి ప్రాణాలు కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో వాహనదారులు ప్రమాదాలకు గురి కావడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలు కూడా తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తోందన్నారు. మద్యం ప్రియులు డ్రైవర్లు లేకుండా రాత్రి వేళల్లో ప్రయాణం చేయకపోవడం మంచిది అని ఆయన సూచించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌లోసరూర్ నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి, ఎస్ఐ మహేందర్, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్ కుటుంబానికి చేయూత



నవ తెలంగాణ-పోచారం

పోచారం మున్సిపాలిటీ పరిధిలో గురువారం అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటూ ఇన్ఫోసిస్ కంపెనీలో ఒక వెండర్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న బొడ్డు గిరిబాబు దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. అతనికి భార్య బొడ్డు సరళ, అతని ఇద్దరి కుమార్తెలు ఉమామహేశ్వరి, ధరణిల పై చదువుల కోసం బాసటగా నిలిచింది ఇన్ఫోసిస్ కంపెనీ. ఇద్దరి పిల్లల చదువులకై ఒక్కొక్కరికి రూ. 30,000 చొప్పున చెక్కులను అందజేసింది. ఈ సందర్భంగా గిరిబాబు కుటుంబ సభ్యులు ఇన్ఫోసిస్ కంపెనీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

సర్వేను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-పోచారం

గురువారం పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురంలోని నీలిమ మెడికల్ కళాశాలలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని కమిషనర్ వీరారెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. మున్సిపాలిటీలో మొత్తం 7162 అప్లికేషన్లురగా ఇప్పటి వరకు దాదాపు 1950 వరకు డాటా ఎంట్రీ పూర్తి అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, మున్సిపల్ అధికారులు కిరణ్, సాయి రాజ్, అధికారులు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాలు











నవతెలంగాణ-కాప్రా

సమాజంలో కులవివక్ష, అసమానతలు రూపుమాపడానికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, మహిళా విద్యను ప్రోత్సాహించిన మార్గదర్శి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పరితపించిన మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా సైనిక్ పూరిలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

పురస్కరించుకొని కుషాయిగూడ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు క్యాత దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే134వ వర్ధంతి కార్యక్రమానికి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పసగట్ల చక్రపాణి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి.విజయ్, యావపురం రవి, కొడకండ్ల యాదయ్య, చల్లా వెంకటేష్, చిదం బాలనర్సింహా, బ్యాటరీ గోపాల్, బ్రహ్మాచారి, దయానంద్, జనార్ధన్, లడ్డు, రాకేష్, శ్యామ్, బాలకృష్ణ, స్వామి, కృష్ణ, నాని, కనకరాజు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా సైనిక్‌పురి లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా స్ఫూర్తి గ్రూపు సభ్యులు, నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంస్మరణ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే తను విద్యను అభ్యసించటమే కాక తన భార్యకు కూడా విద్యను బోధించి అందరికీ విద్యను అందించేందుకు ఎనలేని కృషి చేశారని చెప్పారు. ముఖ్యంగా దళితుల పిల్లలకు సావిత్రిబాయి పూలే ఆచారత్వంలో చదువులు చెప్పించి, బడులను నిర్మించి, విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేశారన్నారు. ఆల్ ఇండియా శాంతి సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి జంపాల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే బ్రిటిష్ వారి సమయంలోనే పేద బడుగు వర్గాలకు వారి సమస్యలపై పోరాటాలు చేయటం, వారికి తగిన సహాయ సహకారాలు అందించారన్నారు. బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడమే కాకుండా అగ్రవర్ణ ఆధిపత్యాలతో ప్రజలని హీనంగా చూస్తున్న సంస్కృతిని వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచారన్నారు. సనాతనం పేర జరుగుతున్న మహిళలపై దుర్మార్గాలను ఎదిరించి, వారికి సహాయంగా నిలిచారన్నారు. పూలే భారత ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలిచారని చెప్పారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు కోమటి రవి ప్రసంగించారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు జి.శివరామకృష్ణ మాట్లాడుతూ.. పూలే చేసిన కృషికి మనందరం వారి ఆశయ సాధనకు కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఏ రహీం, గిరీష్, శివరామకృష్ణ, భాస్కర్ అడ్వకేట్, యాదగిరి రావు, కోమటి రవి, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. పూలే 134 వర్ధంతి సందర్భంగా సైనిక్ పూరిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఉప్పల్ ఇన్‌చార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, ఏఎస్ రావ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ విఠల్ నాయక్, ఏఎస్ రావ్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, భూపాల్ రెడ్డి, అజీజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చర్లపల్లి

సమాజంలో కులవివక్ష, అసమానతలు రూపుమాపడానికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, మహిళల విద్యను ప్రోత్సాహించిన మార్గదర్శి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పరితపించిన వారు మహాత్మ జ్యోతి రావు పూలే అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద పూలే విగ్రహానికి పులామాల వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. గౌతమ్ నగర్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన 134వ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలలో కార్పొరేటర్ పాల్గొని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బాల్యవివాహాల రద్దు అంటరానితల నిర్మూలన తోపాటు నిరక్షరాస్యతని ఆయన అక్షరాస్యతగా తీర్చిదిద్దిన మహనీయుడని, పూలే చేసిన సేవలను కొనియారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కీసర

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా నాగారంలోని ఎలక్ట్రికల్ డివిజన్ ఆఫీసులో టీసీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ముత్యం వెంకన్నగూడ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కీసర డిఈ లింగయ్య గౌడ్, రాంప్రదీప్, దయానంద్, మురళి, ఎలక్ట్రికల్ ఉద్యోగులు పాల్గొన్నారు.






పాఠశాల మరమ్మతులు పూర్తి ..
ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ ద్వారా మంజూరైన సీఎస్‌ఆర్ నిధులతో చేస్తున్న మరమ్మతులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ జనరల్ మేనేజర్స్ కే.శ్రీనివాస్, సీహెచ్ విశ్వనాథన్, కందుకూరి రవి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాలలో మౌలిక వస్తువుల ఏర్పాటుకు భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ముందుకు వచ్చి సహాయం చేసిందని, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క పనుల అంచనా విలువ రూపాయలు 21 లక్షలు, ఈ నిధులతో పాఠశాల యొక్క ప్రహరీ, నీటి పంపు, రంగులు, టాయిలెట్స్, మెయిన్ గేటు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, సిబ్బంది, బెల్ కంపెనీ ఫైనాన్స్ హెడ్ బి.శ్రీనివాస్ రావు, ఎంప్లాయ్స్ యునియన్ ప్రెసిడెంట్ సౌందర్ రాజు, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలు కుమార్ సింగ్, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, వెంకటాచారి, భూపతి అశోక్, చంద్ర మోహన్, ఉల్లెం బాలరాజు, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



దమ్మాయిగూడా మున్సిపల్ కమిషనర్ నాగమణి

నవతెలంగాణ-కీసర

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని దమ్మాయిగూడా మున్సిపల్ కమిషనర్ నాగమణి అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని తిమ్మాయిపల్లి, చీర్యాల ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఎలాంటి కల్తీ లేకుండా జాగ్రత్తగా వంటలు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చీర్యాల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో కలిసి కమిషనర్ మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో చీర్యాల పంచాయతీ సెక్రెటరీ నారాయణ గౌడ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

● బాలాజీ నగర్ ఏఈ సాంబశివ రావు

నవతెలంగాణ-జవహర్ నగర్

బాలాజీ నగర్ 33/11 కేవి, 33కేవి సీఆర్పిఎఫ్ సబ్‌స్టేషన్‌లలో వార్షిక నిర్వహణ చేపడుతున్నందున నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ సాంబశివ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

బాలాజీ నగర్ పరిధిలో..

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు బాలాజీ నగర్ ప్రధాన రహదారి, సంతోష్ నగర్, శివాజీ నగర్, శ్రీరామ్ నగర్, మార్వాడి లైన్, జ్యోతి కాలనీ, బజరంగ్ నగర్, వికే ఎన్‌క్లేవ్, మోహన్ రావు కాలనీ, మార్కెట్ రోడ్, శాంతి నగర్, ముత్తుస్వామి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, బిజేఆర్ నగర్, చెన్నాపురం, బగత్‌సింగ్ కాలనీ, ఆర్మీ డెంటల్ కాలేజ్, లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ, వికలాంగుల కాలనీ, ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

సీఆర్పిఎఫ్ పరిధిలో...

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీఆర్పిఎఫ్, అరుంధతి నగర్, మల్లెలగూడ, ఫరా నగర్, మల్కారం, గోశాల ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రోడ్ల సమస్యపై ప్రత్యేక దృష్టి



నవతెలంగాణ-బోడుప్పల్

నగరంలోని రోడ్ల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్టు పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ అన్నారు. గురువారం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్-మేడిపల్లి ప్రధాన రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్లు కె.సుభాష్ నాయక్, బండారు మంజుల రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మేడిపల్లి నుంచి పర్వతాపూర్ వెళ్ళే మార్గంలో నిత్యం రద్దీగా మారిందని అయితే ఈ మార్గంలో రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ఈ మార్గం గుండా ప్రయాణం చాలా ఇబ్బందిగా మారిందన్నారు. ప్రజల అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే ఈ మార్గంలో నూతన రోడ్డు వేసేందుకు ఈ పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారి రవీందర్, పలువురు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలలో విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఏది

● చింతల అనిల్

నవతెలంగాణ-ఘట్కేసర్

వసతి గృహాలలో విద్యార్థులకు మంచి ఆహారం అందించడంలో విఫలం అవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చింతల అనిల్ మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్ నిరసిస్తూ ఘనాపూర్ జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చింతల అనిల్ సందర్శించి, పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వసతి గృహాలల్లో ఉన్న విద్యార్థులకు గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 51 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్‌తో మరణి ంచడం చాల భాధకరమని తెలి పారు. పాఠశా లల్లో నీటి సమస్య, మరుగుదొడ్ల నిర్వహణ సరిగ్గా లేక విద్యా ర్థులు భాద పడుతు న్ననప్పటికీ రాష్ట్ర ప్రభు త్వం విద్యార్థుల పక్షాన నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శిం చారు.



ఇప్పటికైనా ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొ ని వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, గోపి, వంశీ, భాను, శ్రీరామ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పును తగ్గించండి




● నాగారం మున్సిపల్ టీపీఓ శ్రీదేవికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కీసం

నాగారం మున్సిపల్ రాంపల్లి గ్రామంలోని 2వ వార్డు, 3వ వార్డు అంబేద్కర్ విగ్రహం నుంచి మాల బస్తీ వాగు వరకు రోడ్డు 100 ఫీట్లకు మార్కింగ్ తగించాలని కోరుతూ గ్రామస్తులు గురువారం నాగారం మున్సిపల్ టీపీఓ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. గతంలో 1983 సంలో లేఅవుట్లో 40 ఫీట్లు రోడ్డుతో కూడిన ప్లాట్లు కొనుగోలు చేశామన్నారు. అప్పటి గ్రామ పంచాయితీ నుంచి పర్మిషన్ తీసుకుని ప్రతి సంవత్సరం గ్రామ పంచాయితీ టాక్స్, మున్సిపల్ టాక్స్ ఈరోజు వరకు కట్టమన్నారు. మా ఇండ్ల ముందు డ్రయినేజీతో పాటు వాటర్ లైన్ కూడా ఉన్నదని కొన్ని ఇండ్లు గ్రామ కంఠంలో ఉన్నయని. వాటికి పర్మిషన్లు ఉన్నవని తెలిపారు. వాటికి కూడా టాక్స్ కడుతున్నామని సర్వే నెం. 191, 192లో లేఅవుట్ 1983లో రిజిస్టర్ చేసుకుని పర్మిషన్ తీసుకుని ఇండ్లు నిర్మించుకున్నామని తెలిపారు. వాటికి కూడా ఈరోజు వరకు ఇంటి టాక్స్ చెలించమన్నారు. రోడ్డు వెడల్పు కారణంగా దాదాపు 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న గ్రామంలోని పేదల ఇండ్లకి తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. పేదలు ఉన్న ఇండ్లు కోల్పోవడంతో రోడ్డున పడాల్సి వస్తోందన్నారు. రోడ్డు వెడల్పు తగ్గించాలని జిల్లా కలెక్టర్, నాగారం మున్సిపల్ కమిషనర్‌లకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. పాత గ్రామం వరకు 50 ఫీట్ల రోడ్డు వరకు కుదించి నిరుపేదలకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గండి అంజయ్య గౌడ్, మచ్చ శ్రీనివాస్ గౌడ్, నవీన్, గండి శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా థాంక్స్ గివింగ్ డే వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

ఈసీఐఎల్ నారాయణ సీబీఎస్‌ఈ పాఠశాలలో ఘనంగా జరిగిన థాంక్స్ గివింగ్ డే వేడుక కార్యక్రమం. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నవంబర్ 4వ వారం థాంక్స్ గివింగ్ డే పండుగ జరుపుకుంటారు. ఇది సాంప్రదాయ ఉత్తర అమెరికా పండగ కానీ అన్ని దేశాల ప్రజలు ఆరాధించే పండుగగా పరిణామం చెందింది. జీవిత ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలుపుటకు ఇది ఒక హృదయపూర్వక సందర్భం అందుకే ఈథాంక్స్ గివింగ్ డేని పురస్కరించుకుని ఈసీఐఎల్ పాఠశాల విద్యార్థులు సిబ్బంది సమాజసేవ చేస్తున్నటువంటి పరిశుద్ధ కార్మికులకు అంగన్వాడీ కార్యకర్తలకు ట్రాఫిక్ పోలీసులకు తదితర సేవకులకు తమ వంతు సహాయం చేశారు. దీనిలో భాగంగా దుప్పట్లు చాపలు టోపీలు మాస్కులు, పండ్లు, మిఠాయిలు, పువ్వులు తదితర అవసరమైన వస్తువులు అందించారు. ఈ సహాయం అందుకున్న వ్యక్తులు కృతజ్ఞతా భావంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణ పాఠశాల ఏజీఎం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో సేవా దృక్పథం అలవాడాలని, ఇటువంటి కార్యక్రమాలలో ముందుండాలని తెలిపారు. విద్యార్థులలో ప్రేరణ కల్పించే విషయాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజు భార్గవి ఎల్లప్పుడూ తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ పార్క్‌లకు మహర్దశ



● అభివృద్ధి చేసేందుకు హెచ్ఎండీఏ అధికారుల పర్యటన

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో ఉన్న పార్క్ స్థలాలను అభివృద్ధి చేసి ప్రజావినియోగంలోకి తీసుకువస్తామని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. గురువారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 1,4,19,21,26 డివిజన్లలో ఉన్న పార్క్ స్థలాలను హెచ్ఎండీఏ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పార్క్ స్థలాలను అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నామని పార్క్ స్థలాలను అభివృద్ధి చేసేందుకు హెచ్ఎండీఏ సహకారం అందించడం సంతోషకరమైన అంశమని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కమీషనర్ జీ.రామలింగం, డీఈ,హెచ్ఎండీఏ అధికారులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో సైనిక్ పురి చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పూలేని ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరిగే అన్యాలను అరికట్టవలసిన అవసరం ఉందని అన్నారు. జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తూనే మహిళల పట్ల జరుగుతున్న అన్యాలను అరికట్టి మహిళలను చైతన్య పరిచి సమాజ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. హ్యూమన్ రైట్స్ ఆల్ ఇండియా తెలంగాణ స్టేట్ అధ్యక్షులు మోమిన్ బాషా, తెలంగాణ స్టేట్ చైర్మెన్ కెఎల్ నారాయణ రెడ్డి, వంశరాజ్ మల్లేష్, ఎన్ కృష్ణ, అంజయ్య, అంకుష్, భాగ్యలక్ష్మి, సంగీత, గంగ, దుర్గ, మల్లిక, ఖయ్యూం, పాషా, తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సైనిక్‌పురి చౌరస్తాలో ఉన్నటువంటి జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర ఆయన 134వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆర్గనైజేషన్ గ్రేటర్ హైదరా బాద్ ఉపాధ్యక్షుడు నంద్యాల కృష్ణ, వీఆర్వో లక్ష్మీనారాయణ, వంశరాజ్ మల్లేష్, దుర్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కాప్రా



గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలు

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-చర్లపల్లి

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాచారం డివిజన్‌లోని ఎర్రకుంటలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంను పునర్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజేన్ శేఖర్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని అన్నారు. నిత్యం గ్రంథాలయానికి వెళ్లడం ద్వారా గల్లీ నుంచి ఢిల్లీ వర కు జరిగే అన్ని రకాలు విశేషాలు అవగతమవుతాయన్నారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమమేందుకు గ్రంథాలయాలు ఉపయోగపడతాయని అన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి...

ముఖ్యంగా యువతకు, విద్యార్థులకు ఉన్నత శిఖరాలను అధిరోహించటానికి గ్రంథాలయాల పాత్ర మరువలేనిదని కార్పొరేటర్ శాంతి సాయిజేన్ శేఖర్ అన్నారు. పుస్తకాన్ని పట్టి విజ్ఞానం పెంచి, ఉద్యోగం పట్టు అనే భావనతో కదలాలి. భవిష్యత్ తీర్చిదిద్దుకోవాలని కార్పొరేటర్ శాంతి సాయిజేన్ శేఖర్ సూచించారు.

సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి మాట్లాడుతూ.. గత పది ఏండ్ల నుంచి వృథాగా ఉన్న గ్రంథాలయమును బస్తీలోని సిటిజన్‌లు మైంటైన్స్ చేయడానికి ముందుకు రావడంతో, కొంతమంది దాతల సహకారంతో గ్రంథాలయమును పునర్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. గ్రంథాలయం ప్రారంభోత్సవానికి ముందుకొచ్చిన దాతలు ప్రజాప్రతి నిధులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బస్తీ పెద్దలకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు రావు, శంకర్, బిక్షపతి, కనకారావు, లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, శ్రీరాములు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూరు ఆధ్వర్యంలో.. ప్రభావతి 60 వ పుట్టిన రోజు పురస్కరించుకుని, స్థానిక ఆల్విన్ కాలనీ.డివిజన్ లోని జన్మభూమి కాలనీలో పేద వృద్ధ మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ తమ సంస్థ ఎల్లప్పుడూ అన్ని శుభప్రదమైన సందర్భాలలో పేదలకు సేవ చేయటానికి ముందుంటా అన్నారు. నిరుపేదలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేస్తుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసూన, గాయత్రి, మనమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, కీర్తి శేషులు నారా రామ్మూర్తి నాయుడు దశదిన కార్యక్రమంలో కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుని, లోకేష్ బాబుని కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు పరామర్శించారు.

బాధిత కుటుంబానికి రూ.45 లక్షలు నష్టపరిహారం



- కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అరోరా ఫార్మా కంపెనీలో ఈనెల 20న బాయిలర్ శుభ్రం చేస్తున్న క్రమంలో సాల్వెంట్ ఫైర్ అవ్వడంతో అనిల్ అనే కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురు కార్మికులు గోపి, శ్రీనివాస్, బలరామ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. అప్రమత్తమైన ఫార్మా సిబ్బంది ఘటన విషయం కుటుంబ సభ్యులకు గానీ, బయటకు రాకుండా..రహస్యంగా క్షతగాత్రులను ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన బలరామ్ కూడా చికిత్స పొందుతూ ఈనెల 23న మరణించారు. బలరామ్ కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్‌ను కలిసి జరిగిన విషయం చెప్పి.. తమకు ఎలాగైనా న్యాయం చేయాలని వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెంటనే మదన్ గౌడ్ అమీర్ పేట్ లోని విల్సేస్ హాస్పిటల్‌కి వెళ్లి.. కార్మికు ని చూసి, కంపెనీ మేనేజ్‌మెంట్‌ను పిలిపించారు. ఈ మధ్య కాలంలో మీ కంపెనీలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. దాన్ని మీద దృష్టి సాధించి, ప్రమాదాలు జరగకుండా కార్మికులకు కావాల్సినటువంటి సేఫ్టీ ప్రికాషన్స్ ఏర్పాటు చేయాలన్నారు. అప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరగవు అని తెలియజేశారు. కార్మికుల ప్రాణాలు పోవు.. చనిపోయిన ప్రాణాలు తిరిగి ఇవ్వలేరు కదా..! అని గట్టిగా మేనేజ్‌మెంట్ వారితో వాదించారు. మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. చనిపోయిన బలరామ్ కార్మిక కుటుంబానికి రూ.45 లక్షలు, హాస్పిటల్ ఖర్చుల కింద రూ.3 లక్షల 40 వేలు, దహన సంస్కారుల కింద రూ.1 లక్ష ఇప్పించారు. బాధిత కార్మిక కుటుంబానికి న్యాయం చేశారు. బాధిత కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేసిన ముద్దాపురం మదన్ గౌడ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కే శుభాష్, కే.రాంబాబు, సుమ్మిత్, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

'సీఎం సహాయనిధి' చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మంజూరు చేయించిన దాదాపు రూ.23 లక్షలు విలువగల 61 మంది "సీఎం సహాయనిధి" లబ్ధిదారులకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరిష్, నిజాంపేట్ కార్పొరేటర్ గాజుల సుజాత, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య, అడ్వకేట్ కమలాకర్, కిషోర్ చారి, ఇస్మాయిల్, మహేష్, వెంకటేష్, అజయ్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'దీక్షా దివస్'ను విజయవంతం చేయాలి



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తపై ఉందని సుభాష్ నగర్ 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. గురువారం 130 కార్పొరేట్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబరు 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు.. కాబట్టి నేడు దీక్షా దివాస్ కార్యక్రమాన్ని గండి మైసమ్మలోని బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్ అధ్యక్షతన, ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు, స్థానిక ఎమ్మెల్యే వివేకనంద గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్య మస్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. దీక్ష దివాస్ విధి విధానాలపై కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు మంగ,ప్రధాన కార్యదర్శి పద్మావతి, బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, మహిళల నాయకురాలు పాల్గొన్నారు.

దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : సతీష్ అరోరా..



కూకట్‌పల్లి : తెలంగాణ తెచ్చుడో ... కేసీఆర్ చచ్చు డో అనే నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమం.. నవంబర్ 2009న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. 9 డిసెంబర్ 2009 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రకటన సాధించుకున్నాం. కొట్లాడి సాధించిన తెలంగా ణ రాష్ట్ర నాలుగు కోట్ల ప్రజల కలల కోసం, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో.. దేశంలో నే ప్రగతి పథంలో భారతదేశంలో అగ్రగామిగా నిలిపి చరిత్రలో నిలిచారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో.. ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు కలిసి, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం దుండిగల్‌లో, దీక్ష దివస్ వేడుకలను జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. కాబట్టి అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కోరారు.

రైతు విజయోత్సవ సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంగా ఈనెల 29, 30 వ తేదీలలో నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సభను విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రోళ్ల సదానంద తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ గండి మైసమ్మ వద్దగల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..రైతు విజయోత్సవ సభ విజయవంతం చేయాలని కోరుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గత ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చెప్పిన వాగ్దానాలన్నీ నెరవేర్చనుందన్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన రైతు రుణమాఫీ త్వరలో పూర్తి చేయనుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లోనే 72,000 వేల కోట్లు కేటాయించి తెలంగాణ అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వ్యవసాయానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దుండిగల్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వంపగూడెం రాజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం, రైతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రైతు విజయోత్సవ సభకు విజయోత్సవ విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.లక్ష్మీనారాయణ, ఎస్.శంకర్, సిహెచ్.మురళి పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి అనుచరుడుగా గొట్టిముక్కల వెంగళరావుకు జన్మదిన సందర్భంగా.. అశోక్ చారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం శాలువాతో శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి సీట్లు పంచారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి



కుత్బుల్లాపూర్‌లో..

- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బడుగు బలహీన వర్గాలకు విద్య నేర్పిన ఆశ జ్యోతి , అణగారిన వర్గాల అక్షర దీపం మహాత్మా జ్యోతిరావు పూలే అని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం షాపూర్ నగర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఈ దేశంలో బ్రాహ్మణ మను స్మృతి స్త్రీలను, దళితులను బహుజనులను బానిసలుగా చేసి.. అక్షరానికి, ఆస్తికి దూరం చేసి అనేక వివక్షలకు గురిచేసిన మనువాదంపై తిరుగుబాటు చేశారన్నారు. ప్రకృతిలో సగభాగమైన స్త్రీని బానిసగాచేసి, ఆ బానిసత్వం నుంచి విముక్తికై ఈ దేశంలో స్త్రీకి చదువు నేర్పాలన్నారు. అది తన ఇంటి నుంచే ప్రారంభం కావాలని తెలిపారు. మొదటగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించారని తెలిపారు. ఆమె ద్వారా అన్ని వర్గాల స్త్రీలకు చదువు చెప్పాలని, అగ్రవర్ణాల నుంచి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎంచుకు న్న మార్గాన్ని వదలలేదన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గాన్ని ముందుకు తీసుకుపోవడానికి మనువాదానికి మనుస్మృతికి వ్యతిరేకంగా పోరాడటమే జ్యోతిరావు పూలేకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ కుత్బుల్లాపూ ర్ మండల కార్యదర్శి, ఈ దేవదానం మండల ఉపాధ్యక్షులు, పసుల అంజయ్య, శ్రీనివాస్ గోపాల్, సిద్ధు, వజీర్ షఫీ, జావేద్, తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో..

జ్యోతి రావు పూలే ఆదర్శంగా యువత ముందుకు సాగాలి : కార్పొరేటర్..

కూకట్‌పల్లి: శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లోని, రిక్షా పుల్లర్స్ కాలనిలో జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా.. కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్పొరేటర్ మాట్లాడు తూ జ్యోతి రావు పూలే ఒక గొప్ప సామాజిక తత్వవేత్త, ఉద్యమ కారుడు, సంఘసంస్కర్త, దిగువ కులాల సమాన హక్కుల కొరకు.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్య కోసం పోరాడిన వ్యక్తి అని, భారత దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన వారు జ్యోతిరావు పూలే దంపతులు అని అన్నారు. నేటితరం జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య, మధు ,మల్లేష్, కృష్ణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, ప్రవీణ్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి : గూడ ఐలయ్య గౌడ్

జగద్గిరిగుట్ట: మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పూలే వర్ధంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దుమ్ నగర్‌లోని మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. మను ధర్మం నాలుగు పాదాల మీద నడుస్తున్న సమయంలో మహిళలకు విద్యతోనే సాధికారిత ఉంటుందని, మహిళలకు పాఠశాల ఏర్పాటు చేసి విద్యనందించిన మహనీయుడని కొనియాడారు. పూలే తన భార్యకు చదువు నేర్పి మహిళలకు ఉపాధ్యాయురాలుగా అవకాశం కల్పించారన్నారు. కుల,మతాలకు వ్యతిరేకంగా మను ధర్మానికి వ్యతిరేకంగా పోరాడరన్నారు. బీసీ లందరూ ఐక్యంగా ఉండి మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వ్యాఖ్యానించారు. బీసీలకు సమన్యాయం జరగాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ కుల గణన జరుపుతుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీల వాటా కోసం పోరాడాలని, చట్టసభలలో జనాభా ప్రాతిపదిక మీద వాటా కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బీసీ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ మహేష్, దళిత నాయకులు యాదగిరి, నాయకులు బాబు, శేఖర్, దరిపెల్లి యాదగిరి, మహిళా నాయకురాళ్లు కళావతి, లక్ష్మి, సులోచన తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్టలో..

కుల వివక్ష అంటరానితనం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే..

బాలానగర్ : కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) పరిశ్రమలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని హెచ్.ఎ.ల్ పరిశ్రమలలో హెచ్ఏఎల్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఏఎల్ డీజీమ్ హెచ్.ఆర్ సూర్య కుమార్ రౌట్ విచ్చేసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం అలుపెరుగని పోరాటం చేసి మహిళలు, బడుగు, బలహీనవర్గాలకు హక్కులు, విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే నేటి యువతకు ఆదర్శంగా తీసుకుని నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చీఫ్ మేనేజర్ ప్రహ్లద్ సత్యనారాయణ, ఓబీసీ లైసన్ ఆఫీసర్ శ్రీహరి, ఓబీసీ రాష్ట్ర నాయకులు జయేందర్ గౌడ్, గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, రాంచందర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో..

ఆర్‌టీసీ డిపోలో వనభోజనాలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కూకట్‌పల్లి డిపోలో కార్తీక వన భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో ఉద్యోగస్తులు, వారి భాగస్వాములతో కలిసి ఆటపాటల కార్యక్రమాలు, నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి డివిజనల్ మేనేజర్ కవిత రూపాల, డిపో మేనేజర్ హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ ఇంజనీర్ రాజేశ్వరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో రేవంత్ సర్కార్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడీపీఎల్ సర్కిల్‌లో గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో.. రేవంత్ సర్కార్ దిష్టిబొమ్మ దహనం చేసి, సుమారు 300 మంది విద్యార్థులతో మహాధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి 48 మంది విద్యార్థుల చావు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిగ్గులేని మంత్రుల తొత్తులకు కాంట్రాక్టులు కట్టబెట్టడం వల్లే వరుస ఫుడ్ పాయిజన్‌కు కారణమవుతుందని విమర్శించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజక వర్గం సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ బండి రమేష్ తెలిపారు. వివిధ డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులు అనారోగ్యానికి గురైన వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా.. అనారోగ్యానికి గురైన 3 ముగ్గురు పేదలు బేగంపేటకు చెందిన గణపతి, కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన దేవి పార్వతి, కూకట్‌పల్లికి చెందిన పురుషోత్తం రెడ్డి తదితర లబ్ధిదారులకు రూ.1 లక్షల 52,500 వేల విలువైన సహాయ నిధి చెక్కులను కూకట్‌పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలానగర్ కార్యాలయంలో గురువారం బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెకులను అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు గొప్ప వరమని, ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. అదేవిధంగా సహాయనిధి నిరంతరం సేవలందిస్తూ ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థికస్తోమత లేక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా నిస్తుందన్నారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. దాన్ని మరింత పెంచేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, ప్రకాష్ ముది రాజ్, సుధాకర్ రెడ్డి, అస్లాం, పిళ్లై అరుణ్, బాలరాజు, కృష్ణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లిలోని మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ తలారి యాదగిరి ముదిరాజ్ కుమారుడు తలారి మధుసూదన్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, బాలాజీ నాయక్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మహేందర్ యాదవ్, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



'రమేష్ అరెస్టును ఖండించండి'

నవతెలంగాణ-ముషీరాబాద్

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పూనెం రమేష్‌ను ఇల్లందు మండలం ఎల్లాపురం గ్రామంలో పోలీసులు నిర్బంధించారని.. ఈ చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. సూర్యం గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. రమేష్ ఆచూకీని పోలీసులు ప్రకటించడం లేదన్నారు. కుటుంబానికి కూడా సమాచారం ఇవ్వడం లేదని చాలా ఆందోళనగా ఉందని చెప్పారు. ఆయనకు ప్రమాదాన్ని తలపెట్టేందుకు పోలీసులు పూనుకుంటారని అనుమానించాల్సిస్తుందన్నారు. ఇలానే జరిగితే.. ఇది వారు గౌరవిస్తున్నారని చెప్పుకుంటున్న రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. పూనెం రమేష్ దశాబ్దాలుగా ఆదివాసీ ప్రజల కోసం, పేదల కోసం ఉద్యమిస్తున్నాడని తెలిపారు. వారి పోడు భూముల పట్టాల కొరకు పోరాడినాడని.. ఆదివాసీలకు, పేదలకు వ్యతిరేకంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న అక్రమాలను ప్రశ్నించాడన్నారు. ప్రజల కోసం అను నిత్యం పోరాడినాడని తెలిపారు. రమేష్ ను మానసిక ఒత్తిడికి, శారీరక దాడికి గురిచేయరాదని.. కేసులు ఉంటే కోర్టుకి తక్షణమే అప్పగించాలన్నారు. రమేష్ ని కోర్టు కు అప్పగించేవరకు నిరసన కార్యక్రమాలు చేయాలని ప్రజలను కోరారు.



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గోపీనాథ్ ఆఫీసులో నిర్వహించిన జ్యోతి రావు పూలే వర్ధంతి కార్యక్రమంలో కార్పొరేటర్లు దేదీప్య రావు, రాజ్ కుమార్ పటేల, నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ





- విద్యార్థులతో కలిసి భోజనం

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దూకుడు పెంచారు. ప్రతిరోజూ ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల డిస్పెన్సరీలు, బస్తీ దవాఖానాలు, అంతకుముందు తిరుమలగిరి ఆర్టీవోలో ఆకస్మిక తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. గురువారం కూడా సిఖ్‌విలేజ్ మడ్‌ఫోర్డ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. టీచర్లు సమయానికి వస్తున్నారా అని రిజిస్టర్ చెక్ చేశారు.అక్కడ విద్యార్థులు, సిబ్బందితో మాట్లాడారు. స్కూల్ పరిసరాలు మొత్తం కలియతిరిగి అక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉందో తెలుసుకోవడం కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం కూడా చేశారు. పాఠశాలలో విద్యార్థులతో పాటు టీచర్లు, సిబ్బంది కూడా మధ్యాహ్న భోజనం చేయాలన్నారు అప్పుడే నాణ్యత ఎలా ఉందో తెలుస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా భరోసా కలుగుతుందని అభిప్రాయపడ్డారు. పాఠశాలలో ఎలాంటి సమస్య ఉన్నా తనకు ఫోన్ చేయాలని విద్యార్థులకు తన ఫోన్ నెంబర్ కూడా ఇచ్చారు.

అనంతరం ఫోన్ ద్వారాజిల్లా కలెక్టర్ తో మాట్లాడి స్కూల్ లో ఉన్న పరిస్థితులను వివరించారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, విద్యాసంస్థలలో, ఆస్పత్రులలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేస్తే ఇంకా మెరుగైన ఫలితాలు ఉంటాయని, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటారని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇకముందు కూడా నియోజకవర్గంలోని ప్రభుత్వ సంస్థలలో తరుచుగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ఎలాంటి నిర్లక్ష్యం చేసినా ఊరుకునేది లేదని హెచ్చరించారు.

వెంగళరావునగర్‌లో పర్యటించిన జోనల్ కమిషనర్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ జితేందర్ రెడ్డి కార్పొరేటర్ దేదీప్య రావు, జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జికియ సుల్తానా, ఈఈ రాజ్ కుమార్, మధురానగర్ ఇంటి యజమానులతో కలిసి గురువారం వెంగళరావు నగర్ డివిజన్‌లో పర్యటించారు. యూసుఫ్ గూడా బస్తీ నుంచి అమీర్‌పేటకు వెళ్లే ప్రధాన రోడ్డు మధుర నగర్ రోడ్డుకు ఇరువైపులా, రోడ్డు వెడల్పులో భాగంగా అనేక ఇండ్లు తొలగించేందుకు గతంలో మార్కు చేశారు. అయితే గత 40 ,50 సంవత్సరాల నుండి మధురానగర్ కాలనీవాసులు ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నారని, ఇప్పుడు ఇండ్లు తొలగిస్తే నివాసాలు కోల్పోతారని ,మరొకసారి రోడ్డు వెడల్పు పనులపై పరిశీలించి, ఇండ్లు కోల్పోకుండా సహాయం చేయవలసిందిగా జోనల్ కమిషనర్‌ను కార్పొరేటర్, మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కోరారు. వారి ఆవేదనను అర్థం చేసుకున్న జోనల్ కమిషనర్ రోడ్డు వెడల్పు వల్ల ఇండ్లు కోల్పోయే వారికి మరొక ప్రత్యామ్నాయ మార్గం పరిశీలిస్తామని, త్వరలో కొత్త ప్రతిపాదనను రూపొందించి రోడ్డు వెడల్పు పనులు చేపడతామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

సంచార జాతులు సంఘటితం కావాలి



- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

సంచార జాతులు సంఘటితం కాకపోతే మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వక్తలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర సంచార జాతుల సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ తిరుప శెట్టి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదన చారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంబీసీ కులాల చైర్మెన్‌లు కృష్ణమోహన్‌రావు, తాడూరి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరన్న, ప్రొఫెసర్లు తిరుమలి, మనోహర్, మురళీధర్,సంఘం అధ్యక్షుడు ఒంటెద్దుల నరేందర్,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌లు హాజరై మాట్లాడారు.

సంచార జాతులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, కేవలం ఓటు హక్కుకి పరిమితం కాకుండా అన్నింటిలో తమ పాత్రను పోషించేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న కుల గణ సర్వేలో సంచార జాతుల వారికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వారి సంఖ్య స్పష్టతనూ ప్రభుత్వం తెలపాని డిమాండ్ చేశారు.అప్పుడే రాజ్యాధికారం ఆ జాతులకు సద్వినియోగం చేసుకోవడం సాధ్యమౌతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.వారు ఇప్పటికీ ఓటు బ్యాంకులుగానే జీవిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే అనేక అభివృద్ధి ఫలాలు వారికి లభించడమే లేదని, వారి సంఖ్య తక్కువగా చూపే కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రస్తుతం జరిగే సర్వేలో పెన్సిళ్లతో రాయటం మానుకోవాలని సూచించారు. ప్రతి కాలంను పెన్నుతోనే రాయాలని ప్రభుత్వం ఎన్యూలరేటర్లకు ఆదేశాల జారీ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు నాగరాజు,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, విశ్వేశ్వరయ్య, ఉపాధ్యక్షులు సమాయ్య, యాదగిరి, రాములు, వంశీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూకు 375 మంది జూనియర్ అసిస్టెంట్స్

- డిసెంబరు మొదటి వారంలో రిపోర్టు చేయనున్న అభ్యర్థులు..
- మనాదిలో కాంట్రాక్టు ఉద్యోగులు
- ఉద్యోగ భద్రతకు డిమాండ్
- ఇంత పెద్ద సంఖ్యలో జేఆర్‌ల సర్దుబాటు ఎలా ?



ఓయూ ఆర్ట్స్ కళాశాల

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 107 ఏండ్ల చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఒకే రోజు 375 మంది జూనియర్ అసిస్టెంట్స్ శాశ్వత ప్రాతిపదికన రావడం విశేషం. డిసెంబర్ నెల మొదటి వారంలో వారు ఓయూలో రిపోర్ట్ చేయనున్న ఈ సందర్భంగా నవ తెలంగాణ ప్రత్యేక కథనం..

375 మంది జె.ఆర్‌లు

ఇటీవల టీఎస్‌పీఎస్సీ గ్రూప్ 4 ద్వారా ఎంపిక చేసిన 375 మంది జూనియర్ అసిస్టెంట్స్ (జేఆర్) లు నూతనంగా డిసెంబర్ నెల మొదటి వారంలో ఓయూ రిజిస్ట్రార్ కు రిపోర్టు చేయనున్నారు. ఇప్పటికే ఈ నెల 22, 23 తేదీల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం పీజీ అడ్మిషన్స్ కార్యాలయంలో జేఆర్ అభ్యర్థుల సర్టిఫికెట్స్ వేరిఫికేషన్స్ పక్రియ ను పూర్తి చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి డిసెంబరు 4న పెద్దపల్లిలో జరిగే సభలో జేఆర్ లకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వనున్నారు. మరుసటి రోజే వీరందరూ ఓయూ రిజిస్ట్రార్‌కు రిపోర్టు చేయనున్నారు.

వారికి సంతోషం.. వీరికి నిరాశ

వస్తున్న జేఆర్‌లలో అతో యువకులే. అందులో ఎక్కువ సంఖ్యలో ఓయూ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు ఉన్నారు. ఇక వీరిలో ఎక్కువ మంది ఉమ్మడి నల్గొండ జిల్లా కు చెందిన వారే వస్తున్నారని సమాచారం. జేఆర్ లు కోటి ఆశలతో కొత్తగా కొలువు కు వస్తుంటే వీరి రాక కాంట్రాక్టు ఉద్యోగుల పాలిట నిరాశ కలిగిస్తున్న వింత పరిస్థితి నెలకొంది.



ఓయూలో ఇటీవల జరిగిన సర్టిఫికెట్స్ వెరిఫికేషన్స్

మనాదిలో కాంట్రాక్టు ఉద్యోగులు..

ఇక ఓయూలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ కళాశాలాలు, కార్యాలయాల్లో , కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఇక కొన్ని కీలకమైన కార్యాలయల్లో కూడా వీరిది కీలమైన పాత్ర ఉంది. ఉదాహరణకు ఓయూ పరీక్షల విభాగం, ప్రొ. జి.రాం రెడ్డి దూరవిద్య కేంద్రం,ఇంజినీరింగ్ కళాశాలలో 90 శాతం వీరే పనిచేస్తున్నారు.

గత కొన్ని సంవత్సరాలు చాలీచాలని వేతనాలతో ఏదో ఒక రోజు రెగ్యులరైజ్ అవుతామం కదా అంటు గుప్పెడు ఆశతో పనిచేస్తున్నారు.కానీ ఎప్పుడయితే ఇంత పెద్ద సంఖ్యలో జూనియర్ అసిస్టెంట్స్ వస్తున్నారని తెలిసిన నాటి నుంచి తమ పరిస్థితి ఏంటి ఉంచుతారా ? లేక వర్క్ లోడు లేదని.. లేక ఇతర కారణాలు, సాకులు చూపుతు కొలువు ఉడకొట్టి ఇంటికి పంపిస్తారా ? అన్న మనాది మీమాంసంలో వారు ఉన్నారు. ఈ విషయంలో వారు లోలోపల ఆవేదన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా ఏకం కాకపోవడం ఓకేతాటికి రాలేక పోతున్నారు. వస్తే ముందే ఎందుకంటు కొందరు, కనీసం మన వాయిస్ వినిపించక పోతే ఎలా అంటూ ఇంకొందరు కాంట్రాక్టు ఉద్యోగులు ఆశ నిరాశల మధ్య కొట్టి మిట్టాడుతున్నారు. వీరిలో కొందరు రిటైర్మెంట్ కాగా ఇంకొందరు రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్నారు. ఇంకొందరికి 10 నుంచి 15 ఏండ్ల సర్వీస్ ఉంది. తమ పరిస్థితి ఏంటి ? తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకుంటున్నారు.

ఇక నూతన యూనివర్సిటీ చట్టం గవర్నర్ ఆమోదం పొందకుండానే స్వయం ప్రతిపత్తి కలిగిన ఓయూకు టీఎస్‌పీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టడం ఎంత వరకు సమంజసం కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. 1978 సంవత్సరం తరువాత ఓపెన్ నోటిఫికేషన్ ద్వారా ఈ నియామకాలు చేపట్టారు.

ఓయూ అధికారుల ముందు సవాల్

ఇక 375 మంది జూనియర్ అసిస్టెంట్స్‌ను ఎక్కడ , ఏఏ స్థానాల్లో నియమిస్తారన్నది కొంత సవాల్ తో కూడిన విషయం.

అందరి ఆప్షన్స్ ఓయూనే.. ఎందుకు ఇక్కడ ?

ప్రస్తుతానికి వస్తున్న జె.ఆర్‌లలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకున్నారు. దానిలో అనేక కారణలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ లాంటి గొప్ప మెట్రోపాలిటన్ సిటీలో ఉండటంతో పాటుగా తమ పిల్లలను విద్యా కోసం, నాన్ ట్రాన్స్‌ఫర్స్ ఉండటంతో పాటు, కాస్త పెద్దల నుండి ఉద్యోగ ఒత్తిడి ఉండదని, టైమ్ టూ టైమ్ ఉండటంతో పాటుగా బదిలీలు ఉండక పోవడంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా శ్రేయస్కరం గా భావించి ఇటు మొగ్గు చూపుతున్నారు. ఉన్నత విద్యా వంతులు, మెరిట్ ర్యాంకింగులతో వచ్చిన వారు ఇటే మొగ్గుచూపారు. ఇక వీరికి ఇప్పుడే ఉద్యోగంపై అనుభవం లేక పోయినా వివిధ స్థాయిలో ఉన్నత విద్యా పూర్తి చేయడంతో భవిష్యత్ వీరు ఓయూ అడ్మినిస్ట్రేషన్‌లో ఉత్తమ సేవాలు అందజేయనున్నారన్న ఉద్దేశ్యం ఓయూలో వినిపిస్తోంది.

సేవా కార్యక్రమాలలో ఎస్ఆర్‌నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆదర్శం

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సేవా కార్యక్రమాల నిర్వహణలో ఎస్సార్ నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశంసించారు. గురువారం సనత్ నగర్ లోని బీకే గూడలో గల సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ లో ఏర్పాటు చేసిన ఐదుగురు కౌన్సిల్ వ్యవస్థాపక సభ్యుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా 2008 సంవత్సరంలో కౌన్సిల్‌ను ఏర్పాటు చేసిన మొట్ట మొదటి అధ్యక్షుడు బలరామ కష్ణమూర్తి, సభ్యులు రాములు, డీవీఎస్ అవధాని, సుభాష్ చంద్రబోస్, నారాయణరెడ్డిలను శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 మంది సభ్యులతో ప్రారంభమైన కౌన్సిల్ లో నేడు సభ్యుల సంఖ్య 140కు చేరుకొని మహావక్షంగా మారడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది కౌన్సిల్‌లోని సభ్యుల సమిష్టి కషితోనే సాధ్యమైందని చెప్పారు. తమ వయసును లెక్క చేయకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని చెప్పారు. ప్రతి సంవత్సరం సుమారు 3 నెలల పాటు ఎంతో నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా వడ్డిస్తూ వేలాది మంది ఆకలి తీరుస్తున్నారు. గుర్తు చేశారు. అలాగే విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, హెల్త్ క్యాంప్‌ల ఏర్పాటు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారని, భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు ఎప్పటి లాగానే తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు భరత్ ప్రసాద్ దూబే, ప్రధాన కార్యదర్శి కష్ణదేవ్ గౌడ్, మాజీ అధ్యక్షులు పార్థసారథి, మాణిక్ రావ్ పాటిల్, ఆర్‌సీ కుమార్, అనంతరెడ్డి, కష్టారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కరుణాకర్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, పీయూష్ గుప్తా, కూతురు నర్సింహ, రాజేష్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.



చేనేతకారులను మరింత ప్రోత్సహించాలి

- తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత గుప్తా

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రతి ఒక్కరూ చేనేతను మరింత ఆదరించి ప్రోత్సహించాలని తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత గుప్తా అన్నారు. శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శన గురువారం వారు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో పట్టు,హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. చేనేత అమ్మ చల్లని ఒడిలా ఆమె అభివర్ణించారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తు లను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. డిసెంబర్ 2వ తేది వరకు కొనసాగనున్న ప్రదర్శనలో దేశం లోని 14 రాష్ట్రాల నుంచి చేనేత కారులు, చేతి పని బందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.



దీక్షా దివస్ విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఈ నెల 29న (నేడు) నిర్వహించే దీక్షా దివస్ విజయవంతం చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ కోరారు. గురువారం నవోదయ కాలనిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం సన్నాహక సమావేశం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్య రావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రాజకుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అపోలో హాస్పిటల్స్ అరుదైన రికార్డు

- 24 రోజుల్లో 25 క్లిష్టమైన స్లీప్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ శస్త్రచికిత్సలు.
- ఒకే రోజు రెండు శస్త్రచికిత్సలు, 24 గంటలలో డిశ్చార్జి..



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అపోలో హాస్పిటల్స్ అరుదైన రికార్డు సృష్టించింది. 24 రోజుల్లో 25 క్లిష్టమైన స్లీప్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ శస్త్రచికిత్సలు చేసింది. ఒకే రోజు రెండు శస్త్రచికిత్సలు చేయడం ప్రపంచంలోనే అరుదైన ఘనతగా చెప్పవచ్చు. అది కూడా 24 గంటలలో డిశ్చార్జి చేశారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ గింజుపల్లి ధనుంజయ రావు మాట్లాడుతూ మూమెంట్ డిసార్డర్స్ వంటి పార్కిన్సన్స్ వ్యాధి, ఎసెన్షియల్ ట్రెమర్స్, డిస్టోనియా లాంటి వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. భారత్‌లో ఈ వ్యాధుల సంఖ్య అధికంగా ఉందన్నారు. పార్కిన్సన్స్ వ్యాధి దేశంలో పది లక్షల మందికి పైగా ప్రభావితం చేస్తుందన్నారు. ఇది భారతదేశాన్ని న్యూరాలజికల్ వ్యాధుల ప్రధాన కేంద్రంగా మార్చుతుందని చెప్పారు. దీనిని నివారించేందుకు అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ఫాస్ట్ ట్రాక్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) శస్త్రచికిత్సను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందులో ప్రత్యేకమైన అస్లీప్ డీబీఎస్ శస్త్రచికిత్స అందుబాటులో ఉందన్నారు. ఇది కచ్చితత్వం, రోగులకు సౌలభ్యంతో విప్లవాత్మకంగా నిలుస్తుందని తెలిపారు.

ఈ స్లీప్ డీబీఎస్ (డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్) శస్త్రచికిత్సకు ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. సాధారణ అనస్థీషియా కింద ఈ శస్త్రచికిత్సను నిర్వహించడం ద్వారా కలిగే అసౌకర్యాలను తొలగించి, మైక్రోఎలక్ట్రోడ్ రికార్డింగ్ వాడిన ఫ్రేమ్-బేస్డ్ పద్ధతులకు సమానమైన కచ్చితత్వాన్ని అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాంకేతికత, బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌లు, రోగికి ప్రత్యేకమైన మైక్రోమెట్రిక్ టార్గెటింగ్‌ను ఉపయోగించడంతో డీబీఎస్ ప్రక్రియలో కచ్చితత్వాన్ని మరింతగా పెంచుతుందని తెలిపారు. ఈ ఆధునిక సాంకేతికత అనేక ప్రయోజనాలను అందిస్తుందన్నారు. అవి సాధారణ అనస్థీషియా కింద నొప్పి లేని పరిస్థితిలో శస్త్రచికిత్స జరుగుతుందన్నారు. ఇది ప్రశాంతమైన అనుభవాన్ని ఇస్తుందన్నారు. అధునాతన వ్యవస్థలు సరైన ఎలక్ట్రోడ్ స్థానాన్ని నిర్ధారించడంలో సహాయపడుతాయని తెలిపారు. ఇది ప్రమాదాలను తగ్గిస్తాయని, ఫలితాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. ఈ శస్త్రచికిత్సను రోగి అవసరాలకు అనుగుణంగా రూపొందించడంతో ఉత్తమ ఫలితాలను పొందడం సాధ్యం అవుతుందని తెలిపారు.

అపోలో హాస్పిటల్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఫాస్ట్ ట్రాక్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ శస్త్రచికిత్స ద్వారా రోగులు 24 గంటలలో డిశ్చార్జ్ కావడానికి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఈ విప్లవాత్మక విధానంతో ప్రపంచ స్థాయి సంరక్షణ అందిస్తూ హాస్పిటల్ వద్ద ఉండే సమయాన్ని తగ్గిస్తుందని చెప్పారు. రమేశ్ ప్రసాద్, నారాయణ ఈ శస్త్రచికిత్స ద్వారా తమ జీవితాలను తిరిగి గడిపే అవకాశాన్ని పొందారన్నారు. వీరి ప్రయాణాలు ఈ వినూత్న శస్త్రచికిత్సకు ఉన్న సామర్థ్యాన్ని తెలియజేస్తున్నాయని తెలిపారు. ఈ అపూర్వమైన విజయంతో వైద్య రంగంలో పురోగతికి అపోలో హాస్పిటల్స్ కట్టుబడి ఉన్నట్టు స్పష్టమవుతుందని చెప్పారు. ప్రపంచ స్థాయి సేవలను అందించి జీవన నాణ్యతను మెరుగుపరచడమే తమ లక్ష్యమన్నారు. అపోలో హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, న్యూరో ఇంటెన్సివిస్ట్ డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్స కచ్చితత్వంతో పాటు అత్యధిక స్థాయిలో భద్రత, సౌలభ్యాన్ని అందిస్తుందని చెప్పారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ రీజియన్ సీఈవో వీ తేజస్వి రావు మాట్లాడుతూ, ఈ ఫాస్ట్ ట్రాక్, స్లీప్ డీబీఎస్ శస్త్రచికిత్సతో అపోలో వైద్యరంగంలో కొత్త ప్రమాణాలను సెట్ చేసిందన్నారు. కచ్చితత్వం, వినూత్నత, దయతో కూడిన పరిష్కారాలు అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. వరల్డ్ మూమెంట్ డిసార్డర్ డేను నవంబర్ 29న జరుపుతారన్నారు. అపోలో హాస్పిటల్స్ ఈ రంగంలో ఆవిష్కరణలకు మార్గదర్శిగా నిలుస్తుందని చెప్పారు. రోగులకు ఆశలను కలిగిస్తూ, చికిత్సా ఫలితాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. అపోలో హాస్పిటల్స్ ఈ రోగులకు అద్భుతమైన సంరక్షణ అందించడంలో ముందు ఉందన్నారు.

డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ఫూలే వర్ధంతి



నవతెలంగాణ-ఓయూ

మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి పురస్కరించుకుని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డిలు డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి అర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఫూలే సేవలు, ఆయన చూపించిన మార్గదర్శకత, ముఖ్యంగా విద్య, సామాజిక సమానత్వం, దళిత, పేద, మహిళల హక్కుల పరిరక్షణలో చేసిన విప్లవాత్మక కషి గురించి వివరించారు. ఫూలే ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు. సమాజంలో సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభివద్ధికి మనం కషి చేయాలని తెలిపారు. అనంతరం టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ "ఫూలే ఆదర్శాలు ఈనాటి యువతకు ప్రేరణగా నిలుస్తాయి. విద్య, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది" అని అన్నారు.

ఓయూలో ఫూలే వర్ధంతి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో యూనివర్సిటీలో జ్యోతిరావు ఫూలే వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల కోసం ఫూలే చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన రచనల గురించి, ఆశయాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాజుల లింగం గౌడ్, కొమ్ము శేఖర్ మాదిగ, జంగిలి దర్శన్, వలిగొండ నరసింహ, ప్రణయ్, భారీఅశోక్, శాగంటి రాజేష్ ,హరినాథ్, దూడపాక సురేష్, శాంతి కుమార్, వేదాంత్ మౌర్య, మంద రాజు మాదిగ, మామిడాల రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో వ్యాపారవేత్త సకారం... నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కిచ్చెనగారి లక్ష్మరెడ్డి పాల్గొన్నారు.మైనార్టీ నాయకులు జహంగీర్ అధ్వర్యంలో జల్ పల్లి మున్సిపాలిటీలో ఆయన పర్యటించి నూతన గృహ ప్రవేశం సందర్భంగా దేవాతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులను ఘనంగా పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. నవతెలంగాణ- బడంగ్‌పేట్



మానికేశ్వరి నగర్ 7 టెంపుల్ కమ్యూనిటీ హాల్‌లో అయ్యప్ప స్వాముల సన్నిధానంలో అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. ముఖ్య అతిథిగా గండికోట విజయ్ కుమార్ హాజరై పడి ముట్టించారు. గురుస్వాములు సహాదేవా, ఆనంద్ కుమార్,ఎల్లయ్య, రవితేజ, లక్ష్మణ్, శ్యామ్, స్వాములు వి.రాజు నరసింహ, పండు (శేఖర్),రాజేష్,పరమేష్ స్వామి, శ్రీను, నాగరాజు, సిద్దు, రమేష్, కిరణ్,శివ,రాజు, స్వాములు పూజలో పాల్గొన్నారు. నవతెలంగాణ-ఓయూ

పిల్లలకు సర్టిఫికెట్లు వారం రోజుల్లోగా ఇవ్వాలి



- 1500 పిల్లలకు 7 క్యాంపులు పెట్టి సర్టిఫికెట్లు జారీ చేయాలి
- క్యాంపు సందర్భంగా పిల్లలకు భోజనం, నీరు అందించాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ- సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని వివిధ ఎన్జీవోస్, శిశు విహార్ సంరక్షణ కేంద్రాలలోని పిల్లలకు బర్త్,క్యాస్ట్, అర్పన్, ఆధార్, ఆధార్ అప్డేషన్ ధ్రువీకరణ పత్రాలను వారం రోజుల్లోగా జారీ చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవెన్యూ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ సీఎంఒ, ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్, డీసీపీఓ, స్వచ్ఛంద సంస్థలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు, శిశువిహార్ సంరక్షణ కేంద్రంలోని 1500 పిల్లల బర్త్, క్యాస్ట్, ఇన్ కం, ఆధార్ కార్డ్, ఆధార్ కార్డు అప్డేట్ మరియు ఇతర ధ్రువీకరణ పత్రాల జారీ కోసం 7ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి వారం రోజుల్లేగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్యాంపు సందర్భంగా పిల్లలకు భోజనం, నీరు, వైద్య అవసరాలను కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి, డిఆర్ఓ ఈ వెంకటాచారి, జిహెచ్ఎంసి సీఎంఓ డాక్టర్ పద్మజ, డిడబ్ల్యుఓ అక్కేశ్వరరావు, డీసీపీఓ శ్రీనివాస్, ఇంచార్జ్ డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్డిఓ సాయిరాం, ఎస్ఇఎం జ్యోతి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రజిత, ఎన్జీవోలు బాలసదనముల అధ్యక్షులు, ఆధార్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో పూలేకు నివాళ్లు

నవతెలంగాణ-ఓయూ

జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు వలమల కష్ణ,బండారి వీరబాబు,మంద సురేష్, పడాల సతీష్,కోఠి విజయ్,రామగల్ల సుందర్,జిల్లా నాగన్న,రవి కిరణ్, నరేష్, మిథున్, రామకృష్ణ, అవినాష్, శ్రీకాంత్ సందీప్ పాల్గొన్నారు.

LOST DOCUMENT: The general public is hereby informed I have Lost the Link Document Original registered Sale Deed . 2022 of 1997, And 2023/1997 Both Are Registered at S.R.O Rajendernagar Ranga Reddy District while Travelling from Attapur to Shivram pally Part Of Residential premises Hno.6-5-166/1, Admeasuring 150.00 Square Yards Equivalent To 125.4 Square Meters, Situate at Katedahan Village GHMC Rajendernagar, Ranga Reddy District If any person finds documents request them to return and finders will be rewarded. Public hereby Caution not to transact with any person(s) on this document, if misused this Document then I will take legal and criminal action against with them.

S.THIMAPPA, S/o Late. S. BALAPPA(LATE) . Aged about: 33 Years, Occ: BUSSINESS, R/o. H.No.11-1-890/A/26, AGHAPURA AFZAL SAGAR,VTC, Hyderabad. TELANGANA STATE. **(CELL No.7386230990).** (Dt.27-11-2024)

IN THE COURT OF THE HON'BLE XXIV ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS; AT; HYDERABAD.
O.P.NO.1313 of 2023

Between:-
Akula Kashamma and others.
...Petitioners,
And
Anothoji Sai Ram and others.
...Respondents.

To:
Respondent No.1
1.Anothoji Sai Ram S/O A.Srinivasa Chary, Age: Major, Occ: Owner of motor cycle bearing No.TS-11EQ-9338, R/O: H.No.18-1-337/219/3, Shankarbagh, Uppuguda, Chandrayangutta, Hyderabad.
Respondent No. 3.
3.Kammari Bharath Kumar S/O Linga Chary, Occ: Rider of motor cycle, R/O: H.No.18-1-337/219/3, Shankarbagh, Uppuguda, Chandrayangutta, Hyderabad.

Please take notice that the above case filed for compensation under motor vehicle act, against you and others by the petitioner and the said case has been posted to 04.12.2024 for your appearance before this Hon'ble court therefore you are here by summoned to appear before the above cited Hon'ble court on 04.12.2024 at 10.30 a.m., either in person or through duly instructed advocate falling which an exparte order will be passed against you.

//BY ORDER OF THE COURT//
A.SREEDAR REDDY
ADVOCATE
H.No. 8-6-882, Christian Colony, Sagar Road, Opp. Naveena School, Hasthinapuram, Hyderabad-70. Cell: 9848512558

PUBLIC NOTICE

Client Mr.K.srinivasa rao has applied for a loan at Piramal finance against a property House No.R/H14 (Municipal No.3-1-57/R/14), Sy.no.9, 10, 11 and 15, situated at Petbasheerabad village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District and for which he has submitted a true copy of document 493/2005. If anyone has any objection, please call us at

Gv.ramreddy ,
advocate, 9989624096

LOST DOCUMENT : The general public is hereby informed I have Lost of the Link Document Original Registered Sale Deed . 910 of 2005, Registered at S.R.O Doodh Bowli Hyderabad, while Travelling from Jali Hnauman Mandir towards Bhoiguda Kaman House bearing Municipal No.14-1-56, admeasuring 85.00 Sq.yards, Situate at S.R.O.Doodh Bowli, If any person finds document request them to return and finders will be rewarded. Public hereby Caution not to transact with any person(s) on this document, if misused this Document then I will take legal and criminal action against with them.

RAMESHWARNANAD S/o Late. Laxman G Anand Aged about: 48 Years, R/o. H.No.14-1-55, Sitarampet, Mangalhat, Hyderabad. Telangana State. **(CELL No.9866240560).** (Dt. 27/11/2024)

ఆర్టీఏ కార్యాలయానికి అక్కినేని నాగార్జున..



- స్వాగతం పలికిన జేటీసీ రమేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

టాలీవుడ్ స్టార్ హీరో అక్కినేని నాగార్జున గురువారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయాన్ని విచ్చేశారు. తన వ్యక్తిగత నూతన వాహనం టాయోటా లెక్సస్ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ఆయనను హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రవాణాశాఖలో వాహనదారులకు అందిస్తున్న ఆర్టీఏ సేవల గురించి ఆయనకు వివరించారు. అనంతరం నాగార్జున కొత్త వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను జేటీసీ దగ్గరుండి నిబంధనలకు మేరకు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారులు ఆయన వాహనానికి టీజీ09డీ 9669 నెంబర్ కేటాయించారు. అక్కినేని నాగార్జున ఆర్టీఏ కార్యాలయానికి రావడంతో ఆయన అభిమానులు ఫోటోలు, సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపడ్డారు.



హైకోర్టు తీర్పుపై సీపీఐ(ఎం) ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-ధూల్‌పేట్

మూసీ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ప్రస్తుత్వాన్ని ఆదేశిస్తూ హైకో ర్టు తీర్పుపై జుమ్మెరత బజార్, దేవి నగర్ బస్తీ కమ్యూనిటీ హాల్ లో ప్రజా అభిప్రాయం సేకరిస్తున్న గోషామహల్ జోన్ సీపీఐ(ఎం) కన్వీనర్ పి.నాగేశ్వర్, జోన్ కమిటీ సభ్యులు కె.జంగయ్య ఎండీ అయూబ్ ఖాన్, నెమ్మది శ్రీరాములు తదితరులు..

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S.NO 112 OF 2022

Between :
Pillapalem Venkata Krishna Reddy & others
....Plaintiffs
AND
K.Vijaya Lakshimi D/o K.Shankaraiah
.....Defendants

To,
6. Ginjipally Venkata Srinivas Rao S/o Late.G.Raghvaiah.R/o Balaji Paramount,Flat No.609,Gandhi Heights,Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad, 9373085525
7. Y.Srinivas Rao, S/o Raja Bapaiah, R/o Siri Pride, Flat No.302, Block D, Opp Bhashyam school,Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad, 9246100709
8. M/s Amogh Realtors Private Limited, Rep by. Managing Partner Dhartik Mahesh Kumar Regd office at 6-3-347/22/2,Flat No 3,IswaryaNilayam, Dwarkapuri Colony, Panjagutta,Hyderabad,
......Defendants

That the above named plaintiff has filed the suit for for Suit for Declaration and Injunction in respect of land in Sy. No.185 admeasuring Ac 2-38 guntas , Survey number 186 admeasuring Ac 3-22 guntas, Survey number 188 admAc 2-20 guntas ,Survey number 189 admeasuring Ac 3-01 guntas , Total admeasuring Ac 12-01 guntas Situated at Khammampally Village, Munipally Mandal, Sangareddy District Under Specific Relief Act, Please take notice that the case is posted for your appearance on 27-12-2024 At 10-30 A.Meither personally or through counsel, if you fail to attend before the Hon'ble Court the matter will be heard and decided against all of you by setting you Ex-parte.

(BY ORDER OF THE COURT)
JOSHI NARAYAN RAO,
HR.ANIL KUMAR
ADVOCATES
Sangareddy

BEFORE THE DISTRICT CONSUMER REDRESSAL COMMSSION: RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
C.C.No.617 OF 2023

TAMBALI. SHIVA LEELA
...Complainant
AND
TOYATA-KIRLOSKAR To
...Accused's

TOYATA-KIRLOSKAR Radha Krishna Automobiles Private Limited Rep: Dealer, Hyderabad Branch address: Door. No.7, Plot No. A7, 2-A5, Sanath Nagar Road, Industrial Estate, Hyderbad-500018.
Head office Address of Dealer, Hyderabad-521108. Accused.No.2 ali, 9155 No.4, 151, NH-5, Prasadampadu, Currency Nagar, Vijayawada,

Please take notice that the above complaint has been filed against you and others before the Hon'ble Consumer Redressal commission, R.R.District At: L.B. Nagar and the same is posted on 2-12-2024, kindly make it convenient to appear either in person or through an advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided in your absence.

// By Order of Court//
SMT.D.MANJU DHANA LAXMI, SAIRAM ANUSHA, ADVOCATES
LIG 154, ABOVE USHODAYA SUPER MARKET, HOUSING BOARD, MOULALI, HYDERBAD.40

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No.848 of 2023

Between:-
Mrs.Veena Jain W/o Mr.N Vimal Kumar Jain Aged about 52 years, Occ: Business, Off at 3-4-874, Flat No.2, Anuradha Apartment. Barkatpura, Hyderabad -27 Rep by her Regd GPA Holder Mr.V.Kushal Kumar Jain S/o Mr. N.Vimal Kumar Jain Aged about 29 years, Occ: Advocate R/o 3-4-218, Flat No.202, Arihant Darshan Apartment, Kachiguda, Hyd-27.
.....Plaintiff
And
1.Mr.Gaddam Babu Rao S/o Mr.Chinna Venkaiah, (Village Address) Aged about 64 years, Occ: Self Employed R/o H No.7-6-32-A, Thulluru Mandalam. Guntur, Andhra Pradesh - 522503.
2.Mr.Gaddam Babu Rao S/o Mr.Chinna Venkaiah, C/o Jashwa R/o Flat No.3225, Second Floor, Block No.3, Janapriya Mahanagar, Meerpet Village, Saroornagar, R R District - 79. (City Address) .....Defendants

This is to inform the general public that the plaintiff have filed the above suit for recovery of Rs. 5,72,753/- (Rupees Five Lakh Seventy Two Thousand Seven Hundred and Fifty Three Only) filed under order VII rule 1 read with section 26 of civil procedure code suit filed under order XXXIV rule 2, 3, 4, 5 and 15 of C.P.C for foreclosure and sale of mortgage property r/w section 58 and 100 of transfer of property act 1882. Any person having any objection may appear before the above Honorable Court on 25-02-2025 at 10.30 am either in person or through your counsel with material papers if any.

//BY ORDER OF THE COURT//
N.VIMAL KUMAR (JAIN)
Advocate
Off: 3-4-218, Kachiguda, Hyderabad, Mobile: 09396537756



దీక్షా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి నివేదిత సాయన్న

నవతెలంగాణ-కంటోన్మెంట్

దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో జరిగే వేడుకలకు కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి నివేదిత సాయన్న కోరారు. గురువారం ఇంపీరియల్ గార్డెన్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 29న కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని, కావున ఆ దినాన్ని ఘనంగా జరుపుకుంటూ వస్తున్న ఆనవాయితీ ఉందని తెలిపారు. ఈసారి కూడా ఘనంగా నిర్వహిస్తామని, కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కంటోన్మెంట్ దోబీఘాట్ నుంచి తెలంగాణ భవన్ వరకు పెద్ద ర్యాలీతో వెళ్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పూర్తిగా విస్మరించిందని, సంక్షేమ పథకాలు కూడా రావడంలేదని ఆమె తెలిపారు. మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ టీఎస్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరికష్ణ, మాజీ సభ్యులు నళిని వెంకట్రావు, లోకనాథం, అనిత, ప్రభాకర్‌తో పాటు పలు డివిజన్‌ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు విడుదల

- కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

నవతెలంగాణ-కంటోన్మెంట్



న్యూ బోయినపల్లి లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు గాను ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు సీఈవో మధుకర్ నిధులు మంజూరు చేయించారని ఉపాధ్యక్షుడు జంపాన ప్రతాప్ కాలనీ వాసులకు చెప్పారు. గురువారం పవన్ విహార్ కాలనీ ఆకాష్ కాలనీలో పార్కులను ఆయన పరిశీలించారు. అనంతరం కాలనీవాసులను కలిసి మాట్లాడుతూ పవన్ విహార్ కాలనీలోని పార్కులో రూ. 11 లక్షలతో వాకింగ్ ట్రాక్, అలాగే ఆకాష్ నగర్ లో టాయిలెట్స్, గేట్ పనులు, అలాగే ఆకాశనగర్‌లో రూ.3.5 లక్షలతో పార్క్ చుట్టూ ఇనుప కంచె, షటిల్ కోర్టు, చిన్నారుల క్రికెట్ గ్రౌండ్ అభివద్ధికి బోర్డు నిధులు విడుదల చేసిందని చెప్పారు త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గ అభివద్ధికి రూ. 10 లక్షల నిధులతో పవన్ విహార్ కాలనీలో పవర్ బోర్ వెల్ లైన్, ఆకాష్ నగర్ కాలనీలో రూ. 15 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు వచ్చే నెల నిధులు విడుదలవుతాయన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు, బోర్డు సీఈఓకు, నామినేటెడ్ సభ్యులు రామకృష్ణకు బోర్డు చీఫ్ టౌన్ ప్లానింగ్ అధికారి ఫణి కుమార్‌కు, ప్రతాప్ కు కాలనీ వాసులు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పీ.బి రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రదీప్ రావు, కె.యెన్ రెడ్డి పాల్గొన్నారు.



డిసెంబరు 1న హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-ఓయూ

చిలకలా గూడ దూది బావి ప్రభుత్వ బాలికల పాఠశాలలో రోటరీ క్లబ్ అఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకుకంటి, చెవి, ముక్కు, గొంతు వైద్య పరీక్షల ఉచిత శిబిరం నిర్వహించనున్నారు. గురువారం హెల్త్ క్యాంప్ గోడ పత్రికలను, కరపత్రములను దూది బావి బస్తి కమిటీ నాయకులు టి. మల్లేష్ యం. మల్లేష్ , నరసింహ, కుమార్ , కష్ణ , శివా , వెంకటయ్య టి. సోమయ్య యచ్ యం. మల్లికార్జున్ రెడ్డి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ. ఈ ఉచిత వైద్య శిబిర అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వనున్నట్టు చెప్పారు. పేద దరిద్ర రేఖ దిగువ ఉన్న పేదవారికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయనున్నట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరం పుష్ప గిరి విట్రియో రేటిన ఇన్స్టిట్యూట్, మా ఈఎన్‌టీ హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. 9618563924, 9603880029, 9912057675 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.



ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

- పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్

నవతెలంగాణ-ఓయూ

విద్యార్థుల ఫుడ్ పాయిజన్ మరణాలపై ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట గురువారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ నాయకులు నవీన్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా ఏది? అని ప్రశ్నించారు. గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థకు గురవుతున్నారని తెలిపారు. ఒకే ఉన్నత పాఠశాలలో మూడు సార్లు ఫుడ్ పాయిజన్ అయినా అధికారుల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. గురుకులాల్లో ఫుడ్ నాణ్యతలేని కారణంగా విద్యార్థులు చనిపోతున్నారని, గురుకులల్లో మౌలిక వసతులు లేక సమస్యలతో కొట్టుమిట్టడుతున్నారన్నారు. భవిష్యత్తులో ఇదే పునరావృతమవుతే రాష్ట్ర వ్యాపితంగా మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లను విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుదాం

- బీసీఎఫ్ ఆవిర్భావ సభలో వక్తలు

నవతెలంగాణ-బంజారాహిల్స్



దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలం రాజ్యాధికారం చేజిక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని బ్యాక్ వర్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ (బీసీఎఫ్) ఆవిర్భావ సభలో వక్తలు పేర్కొన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జ్యోతిబా పూలే వర్ధంతిని పురస్కరించుకొని బీసీఎఫ్ ఆవిర్భావ సభను ఏర్పాటు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు రాములు ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ నేత, నటుడు జై హింద్ గౌడ్‌తో పాటు వివిధ జిల్లాలకు చెందిన బీసీ నాయకులు హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏండ్లు పూర్తయినా అధిక జనాభా కలిగిన బీసీలు పాలితులుగానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే ఆశయాల సాధన కోసం బీసీఎఫ్ ఆవిర్భవించిందన్నారు. అగ్రవర్ణాలను యాచించే స్థితి నుంచి శాసించే స్థితికి బీసీలు ఎదిగేందుకు బీసీఎఫ్ పాటుపడుతుందన్నారు. జిల్లా,మండల, గ్రామీణ స్థాయి వరకు బీసీఎఫ్‌ను ఏర్పాటు చేసి బలమైన పోరాటాలు చేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిట్టల భూమేష్, ప్రధాన కార్యదర్శిగా మహతి రమేష్ నాయి,కార్యదర్శిగా ప్రశాంతి యాదవ్,మహిళా అధ్యక్షురాలుగా సీతా మహాలక్ష్మి,గౌరవ అధ్యక్షురాలిగా కొండ లతా బాయ్, ప్రధాన కార్యదర్శిగా అచ్చమ్మలను ఎన్నుకొని నియామక పత్రాలు అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. FAMILY JUDGE, Integrated Family Court, Hyderabad CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.NO.159 OF 2024

Between:
R.Saritha, W/o.D.Laxman Babu, R/o Flat No: 403, 7-1-35, Sridevi Apartments, D.K Road, Opp: Sister Nivedita School, VTC: Ameerpet, Hyderaad-500016.
...PETITIONER
AND
Doranala Laxman Babu, S/o Doranala Yadagiri Sharma R/o H-No:2-1-390/C/2, Shivananda Nagar Colony, Nallakunta Musheerabad-500044.
...RESPONDENT

Please take notice that the above named Petitioner filed an Original Petition Vide O.P.No: 159 of 2024, Before the Hon'ble II Addl. Family Court, Integrated Family Court, City Civil Court, At Hyderabad, the notice issued to you through the Court as well as by post was returned un-served.
Hence the Hon'ble II Addl. Family Court, Integrated Family Court, City Civil Court, At Hyderabad ordered substitute service by way of paper publication vide orders Date. 25-11-2024, the case is now posted on dated: 10-12-2024 for your appearance. You are therefore, called upon to appear in the O.P. No 159 of 2024 at the Hon'ble II Addl. Family Court, Integrated Family Court, City Civil Court, At Hyderabad on dated: 10-12-2024 at 10.30 a.m. either in person or through an advocate. Otherwise the case will be heard and decided as ex-parte in your absence.

// BY ORDER OF THE COURT //
P.ACHUT RAMA SHASTRY,
Advocate
Office at: H.No: 10-389/2A, Satyaraghavendra Colony, Malkajgiri, Hyderabad
LANDLINE: 040-2

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGAR.
O.S.NO.617 OF 2024

Between:
1.Smt.Seema Sharma, W/o Late Ashok Sharma, Aged about 58 yrs, Occ: Housewife,
2.Varun Sharma, D/o Late Ashok Sharma, Aged about 38 years, Occ: Pvt. Service. Both are R/o H.No: 2-4-73/A/28, Ashok Vihar Colony, Upparpally, Attapur, Rajendranagar, R.R. District.
3.Smt.Priyanka Sharma, W/o Rajan Sharma, D/o Late Ashok Sharma, Aged about 37 years, Occ: Pvt.Service, R/o E-41, Second Floor, South Anarkali, Krishna Nagar, East Delhi,DELHI.
4.Sonia Sharma, D/o Late Ashok Sharma, Aged about 33 years, Occ: Pvt. Service, R/o 11-4-169/1, Flat No.506,A N H Apartments, A Block, Beside Frobel High school, Red Hills, Hyderabad.
...PLAINTIFFS
AND
1.The Tahasildar/M.R.O Rajendranagar Mandal, Ranga Reddy District.
2.All Concerned.
...DEFENDANTS

To
All Concerned
That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of deceased Late Ashok Sharma, who died on 03-03-2008.
That the above suit posted on 18.12.2024 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court at 10: 30 AM on 18.12.2024 either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

//By Order of the Court//
V.NISHANTH REDDY
Advocate
H.NO.6-2-68/1, Shivarampally, Rajendranagar Mandal, Ranga Reddy District.
Cell No.9700263873.

IN THE COURT OF THE II SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURT; HYDERABAD
O.S.No.440 OF 2024

Between:
Smt.Kursheed Begum
Sri Monzoor Khan
Smt. Hajra Khatoon
Ms. Amina Khatoon
Sri Asif Khan
All R/o.7-1-277/59/87, B.K.Guda S.R.Nagar, Ameerpet, Hyd-500 038.
...Plaintiffs
AND
The Tahsildar, Ameerpet mandal, Hyderabad & another
...Defendants

To
All Concerned
..Defendant No.2

Whereas the plaintiffs have instituted above suit to declare them as only surviving legal heirs of late Sri Mahaboob Khan and Sri Naseer Khan, who died intestate on 06-10-2007 and 13-09-2021 respectively in respect of suit schedule property i.e., all that the property bearing house No.10/LIG-I (M.C.H./H.No.7-1-27 7/59/87), situated at B.K.Guda, Hyderabad, admeasuring 140 square yards and bounded by North : House No.11/LIG-I, South : House No.9/LIG-I, East : 30 feet wide road, West : House No.13/LIG-1.
You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to suit or who shall be accompanied by some person able to answer all such questions on the 18th day of December, 2024 at 10.30 a.m. in the forenoon to answer claim and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on said day all documents in your possession or power upon which you base your defence.
Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as exparte.

(BY ORDER OF THE COURT)
M/s. SHYAM S.AGRAWAL,
L.Praveen Kumar
L. Pradhan Kumar,
advocates,
office at # 101, R.K.Residency, office, 3-6-237/1, Street No.15, Himayatnagar, Hyd – 500 029, Phone: 2322-2700, Mobile No.988 567 3168.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY
IA NO 680 OF 2022
IN
O.S.NO 112 0F 2022

Between:
Pillapalem Venkata Krishna Reddy and others
....Petitioners/Plaintiffs
And
K.Vijaya Lakshimi D/o K.Shankaraiah
...Respondent / Defendants

To,
6. Ginjipally Venkata Srinivas Rao S/o Late, G.Raghvaiah.R/o Balaji Paramount ,Flat No.609,Gandhi Heights,Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad, 9373085525
7. Y.Srinivas Rao, S/o Raja Bapaiah, R/o Siri Pride ,Flat No.302, Block D, Opp Bhashyam school, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad, 9246100709
8. M/s Amogh Realtors Private Limited, Rep by. Managing Partner Dhartik Mahesh Kumar, Regd office at 6-3-347/22/2,Flat No 3,IswaryaNilayam,Dwarkapuri Colony, Panjagutta, Hyderabad,
.....Respondents/ Defendants

That the above named plaintiff has filed the suit for for Suit for Declaration and Injunction in respect of land in Sy. No.185 admeasuring Ac 2-38 guntas , Survey number 186 admeasuring Ac 3-22 guntas, Survey number 188 admAc 2-20 guntas ,Survey number 189 admeasuring Ac 3-01 guntas , Total admeasuring Ac 12-01 guntas Situated at Khammampally Village, Munipally Mandal, Sangareddy District Under Specific Relief Actand above IA to grant Ad-interim injunction restraining the respondents No 1 to 4 and their agents and henchmen from illegal interference over the petition schedule properties, Please take notice that the case is posted for your appearance on 27-12-2024 At 10-30 A.M., either personally or through counsel, if you fail to attend before the Hon'ble Court the matter will be heard and decided against all of you by setting you Ex-parte.

(BY ORDER OF THE COURT)
JOSHI NARAYAN RAO,
HR.ANIL KUMAR
ADVOCATES
Sangareddy

నవతెలంగాణ
సమస్త తెలుగు వేదిక
హైదరాబాద్
శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

ఫూలే అందరికీ స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-ధూల్‌పేట్

జ్యోతిరావు ఫూలే అందరికీ స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్. కిషన్, ఏ. కృష్ణ, వి.రాంకుమార్‌లు అన్నారు. సీపీఐ (ఎం) చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి సందర్భంగా రవీంద్ర నాయక్ నగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫూలే గొప్ప సంఘ సేవకుడు అని కొనియాడారు. దళితులు, గిరిజనులు, మహిళల అభివృద్ధికి ఉద్యమాలు, పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వారి పోరాట ఫలితంగానే ఈనాడు మన అందరం చదువుకొంటున్నామన్నారు. ఫూలే లాంటి వారిని స్మరించుకుంటూ వారి బాటలో మనం నడవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొమ్మన్న, వీరన్న, రంగస్వామి, చిన్న, మహేష్, బి.శ్రీను, ముకేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

యువతకు సెట్విన్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ కోర్సులలో శిక్షణ



నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా వివిధ కంప్యూటర్ కోర్సులలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆ సంస్థ చైర్మెన్ ఎన్.గిరిధర్ రెడ్డి వివరించారు. పురానీహవేలీలోని సెట్విన్ ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణు గోపాల్ రావుతో కలిసి మాట్లా డారు. నిరుద్యోగ యువతీ,యువకుల కోసం 46 కోర్సులలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. సెట్విన్ ఆ న్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుని శిక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. ఎంఎస్ ఆఫీస్, డీటీపీ, జావా, పైథాన్, డాట్ నెట్ తో పాటు మరికొన్ని కోర్సులను ఫీజుతో ఆన్‌లైన్ ద్వారా ఆడియో, వీడియో, త్రీడి, 2డి యానిమేషన్ ద్వారా స్వల్ప నిడివితో గల వీడియోలను రూపొం దించి శిక్షణ పొందే అవకాశం కల్పిస్తోం దన్నారు. ఆన్‌లైన్ ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులు setwin.online వెబ్‌సైటు ద్వారా లాగిన్ అయి కోర్సులలో శిక్షణ పొందవచ్చున్నారు. కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఆన్‌లైన్ ద్వారానే పరీక్షలను రాయవచ్చని, సర్టిఫికెట్ కూడా పొందవచ్చని తెలిపారు.

రెండో దశ మెట్రోతో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- ఎల్అండ్‌టీ సహకారంతో నగరానికి వరంగా మారిన మెట్రో రైలు
- ఏడేండ్లలో ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో మెట్రో అందుబాటులోకి..
- పర్యావరణ, ట్రాఫిక్ సమస్యలకు మెట్రో ఒక్కటే పరిష్కారం : హెచ్ఏఎంఎల్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి
- అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఘనంగా హైదరాబాద్ మెట్రో 7వ వార్షికోత్సవం
- వినియోగదారుల కోసం గ్రీన్‌మైల్స్ లాయల్టీ క్లబ్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెట్రో రెండో దశ వల్ల హైదరాబాద్ ప్రపంచంలోనే ఉన్నత నగరాల సరసన చేరుతుందని, గ్లోబల్ సిటీగా అవతరించనుందని హెచ్ఏఎంఎల్, హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రారంభించి ఏడేండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎల్అండ్‌టీ మెట్రో రైల్ ఆధ్వర్యంలో గురువారం అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎల్అండ్‌టీ మెట్రో రైలు ఎండీ కేవీబీరెడ్డితో పాటు సంబంధిత అధికారులు హాజరై ఏడేండ్ల అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యువచిత్రకారులు బృందం మెట్రో ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. గీసిన చిత్రం అందరిని ఆకట్టుకున్నది. అనంతరం మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ ఎల్అండ్‌టీ మెట్రో రైల్ సంస్థ సహకారంతో మెట్రో రైల్ నగరానికి ఒక వరంగా ఆవిష్కృతమైందన్నారు. ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ ఏడేండ్లలో ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో మెట్రో రైల్‌ని అందుబాటులోకి తేగలిగామని ఆయన చెప్పారు. 90 లక్షల వాహనాలతో హైదరాబాద్ రవాణా విపరీతంగా పెరిగిపోయిందనీ, ఇటువంటి పరిస్థితుల్లో మెట్రో రైల్ ఒక్కటే ఈ సమస్యకు ప్రధానమైన పరిష్కారమని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. నగర ప్రజా రవాణా వ్యవస్థలో హైదరాబాద్ మెట్రో రైలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. రెండో దశ మెట్రో విస్తరణతో ప్రజలకు మరింత మేలు చేకూరుతుందన్నారు. ఓల్డ్‌సిటీ మెట్రోకు ఇప్పటికే భూసేకరణ ప్రారంభమైందని ప్రాథమిక పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఇందుకు నిధులు కొరత ఉండదని, సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును విజయవంతంగా చేపట్టడానికి తగు ఆదేశాలు ఇచ్చారన్నారు. రెండవ దశ మెట్రోకు కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించిన తర్వాత పెట్టుబడి పెట్టడానికి అనేక మల్టీ లేటరల్ డెవలప్‌మెంట్ బ్యాంకులు సుముఖత చూపిస్తున్నాయని మెట్రో ఎండీ వెల్లడించారు. ఎల్అండ్‌టీ మెట్రో రైల్ సీఎండీ కేవీబీ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడేండ్ల మెట్రో ప్రస్థానంలో ప్రజలకు గొప్ప సౌకర్యాలతో సేవలు అందించగలిగామన్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని గణనీ యంగా తగ్గించడంతోపాటు వాయు నాణ్యత మెరుగుపర్చ డంలో మెట్రో రైలు దోహదపడిందన్నారు. సామాజిక అభివృద్ధి, సుస్థిర పర్యావరణానికి మెట్రో రైలు ఉత్ప్రేరకంగా పని చేస్తుందన్నారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా ఒక ప్రణాళికాబద్ధంగా మెట్రో రైళ్ల ఆపరేషన్‌ని మరింత సమర్థవంతంగా చేపట్టనున్నామని, కొత్త కోచ్‌లను తెప్పించే ప్రయత్నాన్ని ముమ్మరంగా చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎల్అండ్ టీ చేపట్టిన ప్రతీ ప్రాజెక్టు విజయవంతమైందనీ, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు మంచి సహకారాన్ని అందిస్తోందన్నారు. రానున్న మూడు నాలుగేండ్లలో హైదరాబాద్ మెట్రో రైలు లాభాల బాట పడుతుందని కేవీబీరెడ్డి తెలిపారు. మెట్రో ప్రయాణికుల కోసం గ్రీన్ మైల్స్ లాయల్టీ క్లబ్‌ను ఆవిష్కరించామనీ, ప్రయాణికుల ప్రయోజనం కల్పించేలా, వారితో సానుకూల బంధాన్ని పెంపొందించుకోవడమే దీని లక్ష్యమని ఆయన తెలిపారు.

మెట్రో రైల్ ముఖ్యమైన అంశాలు

- గడచిన ఏడేండ్లలో మొత్తం ప్రయాణీకులు 63.40 కోట్ల మంది జర్నీ
- 13.40 కోట్ల లీటర్ల ఇంధనం ఆదా కాగా.. 0.35 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గింపు.
- ప్రయాణ సమయం 50శాతం తగ్గింపు (రోడ్డు ప్రయాణంతో పోలిస్తే).
- సౌర శక్తి.. సంవత్సరానికి 8.35 ఎండబ్ల్యూపీ ఉత్పత్తి కాగా మెట్రో 12శాతం విద్యుత్ అవసరాలు ఈ సౌరశక్తి ద్వారా భర్తీ చేసుకుంటోంది.
- రీజెనరేటివ్ బ్రేకింగ్ సిస్టమ్ ద్వారా 35శాతం విద్యుత్‌ని పునరుత్పత్తి చేయగలుగుతున్నది.
- టీ-సవారీ యాప్.., క్యూఆర్ కోడ్ ఆధారిత టికెటింగ్ (మేక్‌మై ట్రిప్, గోఐబీబో, పేటీఎమ్, ఫోన్‌పే, గూగుల్ పే మొదలైనవి).
- వాట్సాప్ అండ్ గూగుల్ వాలెట్ ఆధారిత టికెటింగ్ దేశంలోనే డిజిటలైజేషన్‌లో అద్భుతమైన ప్రగతి సాధింపు.

బడుగు జీవుల యుద్ధ పిడికిలి జ్యోతి బాపూలే

- తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

బడుగు జీవుల యుద్ధ పిడికిలి జ్యోతి బాపూలే తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్‌లు అన్నారు. మహాత్మ జ్యోతిబా ఫూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మెన్, యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మ బంధువు, సంఘసంస్కర్త, మహిళా దినోద్ధారకుడు, హక్కుల కోసం 'గులాం గిరి' చేయొద్దన్న సమసమాజ స్థాపకుడు మహాత్మా జ్యోతి బా ఫూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు పోతగాని ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న పద్మశాలి సంఘం కార్తీకమాస వన భోజనాలు

- పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 1న ఆదివారం సంఘం 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్శిటీలోని ఫ్యాకల్టీ క్లబ్‌లో కార్తీకమాస వన భోజనాలు, పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శికకుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్‌కుమార్, తెలంగాణ బీసీ కమిషన్ తొలి చైర్మెన్ బి.ఎస్. రాములు తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పద్మశాలి సంఘం కులబంధువులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు 93913 96698లో సంప్రదించాలని కోరారు.

'సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ'

- నేషనల్ స్కిల్ అకాడమీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సాయి శ్రీమాన్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ ఆమోదిత ఏఐ డేటా సైన్స్, బిగ్ డేటా కోర్సులతో పాటు 100కు పైగా కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని అకాడమీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సాయి శ్రీమాన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తుందన్నారు. ఈ ప్రోగ్రాం ఇంటర్ పాస్, ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు సరికొత్త సాఫ్ట్ వేర్ టెక్నాలజీతో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుందన్నారు. దరఖాస్తుదారులు 100కు పైగా కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చునని, సైబర్ సెక్యూరిటీ, ఏఐ డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, ఎథికల్ హ్యాకింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ వంటి తదితర కోర్సులు ఉన్నాయన్నారు. అదనపు కోర్సుల్లో ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్ చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్ కోర్సులతో పాటు కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చునన్నారు. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్ లైన్‌లో శిక్షణ అందించబడుతుందని, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారని, పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారని, కోర్సు వ్యవధి 2 నెలల నుండి 6 నెలల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాం ప్రత్యేకత వెనకబడిన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ఓబీసీ, మైనార్టీలకు చెందిన వ్యక్తులు, వికలాంగులు, మహిళా అభ్యర్థులు, మాజీ సైనికులు, వారి పిల్లలు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80 శాతం ఫీజు తగ్గింపునకు అర్హులని, అప్లికేషన్ సమాచారం కోసం ఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.in లో ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. పూర్తి వివరాలకు ఫోన్: 9505800050, 9505800047 నెంబర్లను సంప్రదించగలరని ఆయన కోరారు.

సామాజిక చైతన్యానికి స్ఫూర్తి ప్రదాత జ్యోతి బా ఫూలే

- కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

సామాజిక చైతన్యానికి స్ఫూర్తి ప్రదాత మహాత్మజ్యోతిరావు ఫూలే అని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహా రాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తెలిపారు. గురువారం అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలోని మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో జ్యోతిరావు ఫూలే వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరై చౌరస్తా లో ఉన్న ఫూలే విగ్రహానికి పూలమాల వేసి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిన్‌రెడ్డి, నాయకులు మెట్టుసాయి, ఆర్. లక్ష్మణ్ యాదవ్, బొల్లు కిషన్, లక్పతి యాదగిరి గౌడ్, శంభూల శ్రీకాంత్‌గౌడ్, పులి జగన్, నారా యణ స్వామి, దిడ్డి రాంబాబు, గరిగంటి రమేశ్, రాంమోహన్, గడ్డం శ్రీధర్ గౌడ్, తొలుపునూరి కృష్ణగౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'లుమినస్ సోలార్ స్పెక్ట్రమ్ ఆఫ్ న్యూ ఇండియా సర్వే'

- లుమినస్ పవర్ టెక్నాలజీస్ సీఈఓ ప్రీతి బజాజ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రముఖ ఇంధన పరిష్కారాల ప్రదాత అయిన లుమినస్ పవర్ టెక్నాలజీస్, హైదరాబాద్‌లో సౌర శక్తిని స్వీకరించడంపై దృష్టి సారించి తన తాజా సోలార్ స్పెక్ట్రమ్ ఆఫ్ న్యూ ఇండియా సర్వే నుండి కీలక అంశాలను వెల్లడించిందని టెక్నాలజీస్ సీఈఓ ప్రీతి బజాజ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోలార్ రూఫ్టాప్ సిస్టమ్ ప్రస్తుత స్థితి, ప్రజల అవగాహన నగరంలో సౌరశక్తి విస్తరణను పరిమితం చేసే కీలక సవాళ్లపై సర్వే అవగాహన కల్పించే ప్రయత్నం చేసిందన్నారు. హైదరాబాద్‌లో సౌరశక్తికి అనుకూలమైన వాతావరణం ఉన్నప్పటికీ 80.79 శాతం మంది స్పందనదారులు రూఫ్టాప్ సిస్టమ్లకు అనుకూలమని అంగీకరించారని, సర్వేలో పాల్గొన్న వారిలో కేవలం 4.74 శాతం మంది మాత్రమే సోలార్ సొల్యూషన్స్ ఇన్స్టాల్ చేశారని వెల్లడైందన్నారు. ఇది సౌర శక్తిని స్వీకరించడానికి దాని ప్రస్తుత అమలుకు మధ్య ఉన్న ముఖ్యమైన అంతరాన్ని వెల్లడిస్తుందన్నారు. వాతావరణం సోలార్ సొల్యూషన్స్ ప్రయోజనాలను గుర్తించడం ద్వారా స్పష్టంగా కనిపిస్తుందని, ఈ సర్వే సౌర విద్యుత్ స్వీకరణను వేగవంతం చేయడానికి అవగాహన, పరిష్కారాలు, నైపుణ్యం కలిగిన కార్మికుల అభివృద్ధి అవసరాన్ని నొక్కి చెబుతుందని, లూమినస్ వద్ద వినూత్న పరిష్కారాలు, భాగస్వామ్యాలు సౌరశక్తిని మరింత అందుబాటులోకి తెచ్చే విద్యా కార్యక మాల ద్వారా ఈ సవాళ్లను పరిష్కరించడం కోసం కట్టుబడి ఉన్నామని తెలిపారు.

సమ సమాజంలో గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు ఫూలే

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతి బా ఫూలే అని గాంధీనగర్ డివిజన్ కార్పొరేట ర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. మహనీయుని వర్ధంతి సందర్భంగా గాంధీనగర్ డివిజన్, అరుంధతి నగర్ బస్తీలో మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు ఫూలే ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, సీనియర్ నాయకులు ఆనంద్(నందు) శ్రీకాంత్, పి. నర్సింగ్ రావు, సురేష్, లక్ష్మణ్ యాదవ్, సత్యం దోనేటి, నర్సింహ, బద్రి నారాయణ, రమేష్ గౌడ్, డి.శ్రీనివాస్ ముదిరాజ్, రాజశేఖర్ రవి, కనకేష్, రాజు, నీరజ్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై కవిత మాట్లాడడం విడ్డూరం

- కేటీఆర్, కవితలు బీసీలపై కొత్త డ్రామాలకు తెర లేపారు
- బీసీ సంక్షేమ సంఘం గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు భూపేష్ సాగర్



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీ రిజర్వేషన్‌ల అంశంపై మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలు మాట్లాడడం విడ్డూరంగా ఉందని వీరు కొత్త డ్రామాలకు తెరలేపారని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు భూపేష్ సాగర్ అన్నారు. ఈ మేరకు గురువారం విద్యానగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్‌లపై కల్వకుంట్ల కవితకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కేటీఆర్‌నీ స్కామ్‌లు బయట పడుతాయని బీసీల పైన గురుకులాల బాట అని కొత్త డ్రామాలకు తెర లేపారని నిన్ను బీసీలు నమ్మే పరిస్థితుల లో లేరని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ తగ్గించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కులగణనపై ఇప్పటివరకు కేసీఆర్ స్పందించింది లేదని 2014లో రాష్ట్రంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఏమైందో కవిత వారి తండ్రిని అడగాలని, సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు బయట పెట్టకుండా పది సంవత్సరాలు మోసం చేసి ఇప్పుడు కులగననపై మాట్లాడడం వింతగా ఉందన్నారు. నిజంగా బీఆర్ఎస్‌కు, కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా బీసీలకు అవకాశం ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బీసీని సీఎంని చేస్తామని ప్రకటించాలని కోరారు. 90 శాతం మంది గ్రామీణ ప్రాంత ప్రజలు సమగ్ర కులగణలో ఇప్పటికే పాల్గొనడం చాలా అభినందనీయం పట్టణ ప్రాంతాలలో ముఖ్యంగా హైదరాబాద్‌లో రిజర్వేషన్ వ్యతిరేకులు కులగణన వ్యతిరేకులు కులగణనకు సహకరించకుండా ఎన్యుమరేటర్ లను అడ్డుకోవడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిని ప్రభుత్వం తక్షణమే గుర్తించి చట్టపరంగా శిక్షించాలన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లు గురుకుల బాటకు వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.

పథకం ప్రకారం ఈవీఎంల ద్వారా ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం

- ఎంపిజే రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ అజీజ్



నవతెలంగాణ-ధూల్‌పేట్

పథకం ప్రకారం ఈవీఎంల ద్వారా ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం చేశారని మూవ్మెం ట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ అజీజ్ ఓ ప్రకటనలో తెలిపారు. గత పదేండ్లుగా తమ సంస్థ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యా న్ని కలిగించి సభలు, సమావేశాల ద్వారా నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు తన వంతు సహకారం అందజేస్తోందని తెలిపారు. సందేహాస్పదంగా తయారైన ఈవీఎంలను తొలగించి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలన్న తమ పిలుపు బధిర శంఖారావమే అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీజే లాంటి అనేక సామాజిక, ప్రజా స్వామిక, రాజకీయ సంస్థలు ఈవీ ఎంలకు వ్యతిరేకంగా తమ గళం విప్పిన సం గతిని ఆయన గుర్తుచేశారు. నిష్పక్షపాతంగా జరిగే ఎన్నిక లు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఊపిరి అని అన్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పటికైనా కండ్లు తెరిచి భారత ప్రజా స్వామ్యం పట్ల ప్రజల నమ్మకాలు వమ్ము కాకుండా చూడాలని ఆయన కోరారు.

నవతెలంగాణ-ధూల్‌పేట్

చుడీ బజార్ డాక్టర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్‌లో జ్యోతి బా ఫూలేకు నివాలు అర్పించిన బంధు మిత్ర సంఘం నాయకులు..



'ఆటో చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్'

- ఏసీపీ శంకర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఆటో చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను ప్రత్యేక టీం ద్వారా నిందితులను నారాయణగూడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు గురువారం నారాయణగూడ పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణగూడ సీఐ యు.చంద్రశేఖర్, డీఎస్ఐ వెంకటేష్‌లతో కలిసి సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్ మాట్లాడుతూ ఆటో అపహరించిన నిందితులను అరెస్టు చేసి ఆటోను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పింటూ విశ్వకర్మ (29) జార్ఖండ్ నుండి వచ్చి హైదరాబాద్ రాంకోఠిలో నివసిస్తూ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న తన నివాసం వద్ద టీఎస్11యుడి0018 నెంబర్ కలిగిన ఆటో అపహరణకు గురైందని పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఏసీపీ పర్యవేక్షణలో నారాయణగూడ సీఐ యు.చంద్రశేఖర్, డీఎస్ వెంకటేష్ లు కేసు నమోదు చేసుకుని ప్రత్యేక టీం ఏర్పాటు చేసి దొంగను పట్టుకునే ప్రయత్నం చేశారు. దర్యాప్తు కొనసాగుతుండగా గురువారం ఉదయం తిలక్‌నగర్ రాంకోఠి ప్రాంతంలోని అతని గది వద్ద నిందితుడు ఏ1 జితేందర్ యాదవ్ ను నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఏ2 బబ్లూ కుమార్ ను పట్టుకున్నారు. పోలీసులు నిందితులు ఇద్దరిని విచారించగా ఆటో చోరీ విషయాన్ని వెల్లడించారని తెలిపారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఏసీపీ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులు తమ వాహనాలకు హ్యాండ్ లాక్ చేయాలని సూచించారు. కేసు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ టీంను ఏసీపీ అభినందించారు.

బడుగుల ఆశాజ్యోతి.. జ్యోతిరావు ఫూలే..













నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశంలో అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే చేసిన కృషి నేటికీ మరువలేనిదని నిజాం కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఏవీ.రాజశేఖర్ కొనియాడారు. బీసీ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిజాం కళాశాలలో మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సామాజిక న్యాయంతో పాటు అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధి, రాజ్యాధికారం కోసం మహాత్మా జ్యోతిరావు ఫూలే చూపిన మార్గం నేటికీ అనుసరణీయమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్-ప్రిన్సిపాల్ ఉపేందర్, బీసీ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ కవిత షిండే, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

మహాత్మ జ్యోతిరావు ఫూలే వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం అంబర్‌పేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎడెల్లి భాను ప్రకాష్, ఎడెల్లి సత్యనారాయణ, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో

ఫూలే వర్ధంతి కార్యక్రమానికి సీపీఐ(ఎం) నాయకులు హాజరై నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్, రాములు, ఆంజనేయులు, కాశీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో

మహాత్మ జ్యోతిరావు ఫూలే విగ్రహానికి పులమాలవేసి నివాళులర్పించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, నాయకులుకృష్ణ, తిరుపతి గుప్తా, మనోజ్ యాదవ్, ఈశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా డివిజన్‌లోని బీజేపీ అభివృద్ధి కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన కాచిగూడ కార్పొరేటర్ శ్రీమతి కన్నె ఉమా రమేష్ యాదవ్ , బీజేపీ ఉపాధ్యక్షులు కన్నె రమేష్ యాదవ్ పుట్టి యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

మహాత్మ జ్యోతి బాపూలే 134వ వర్ధంతి సందర్భంగా అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి జ్యోతిబా ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో

మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా రామ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ముషీరాబాద్ అడిక్ మెట్ ఫ్లైఓవర్ క్రింద గల జ్యోతిబా ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సంఘసంస్కర్త అభ్యుదయవాది మహాత్మ జ్యోతిబా ఫూలే అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ బల్ల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నేత శ్రీనివాస్, సిరిగిరి శ్యామ్, రోహిత్ కుమార్, టక్కర్ శ్రీను, మేడి సత్యనారాయణ, అస్లాం ప్రభాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిలో ఏ జీవీ కారణం లేకుండా మరొక జీవిపై దాడి చేయదు. క్రూర మృగాలు కూడా ఆకలి తీర్చుకోవడం కోసం మాత్రమే వెంటాడతాయి. ఆకలి లేనప్పుడు పక్కనుండి పోతున్న చిన్న చిన్న జంతువులను కూడా ఏమీ చేయవు. కానీ మెదడు బాగా అభివృద్ధి చెంది, జ్ఞానం పొందిన మనిషి మాత్రం తన స్వార్థం కోసం, తాత్కాలిక సంతోషం కోసం ఎంతటి హింసకైనా సిద్ధంగా ఉంటాడు. ఎదుటి వారి ప్రాణాలు అంతే అవలీలగా తీయగలడు. మరీ ముఖ్యంగా మహిళలంటే మగాడికి మరింత అలుసు. నేనేం చేసినా చెల్లుతుంది అనే ఆధిపత్య ధోరణి. దీనికి తోడు రాజకీయ, సామాజిక, ఆర్థిక కారణాలు కూడా కలిసి నేడు మహిళలపై హింస మరింత ఎక్కువవుతోంది.



మహిళలపై హింస ప్రభావం

ఒక్కోసారి అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం, అత్యాచారం, యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాల వంటివి జరిగినప్పుడు షాక్‌కి గురై మనసు కొంతసేపు మొద్దుబారిపోతుంది. కొంత మంది వెంటనే జరుగుతున్నది తెలుసుకుని తప్పించుకునే ప్రయత్నం చేస్తారు. చాలాసార్లు మహిళపై పురుషుడు చేసే దాడుల నుండి తప్పించుకునే అవకాశం ఉండదు. ఒక్కోసారి ఆ షాక్ నుండి బయటకు రావడానికి కొన్ని వారాలు, నెలలు కూడా పట్టొచ్చు. గాయాల వలన అసలు మామూలు స్థితికి రాలేక పోవడం, ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది.

ఆమె ఒక్కతే కాదు...

ప్రపంచం అభివృద్ధి వైపు దూసుకుపోతున్న నేటి హైటెక్ యుగంలోనూ మహిళ తన జీవితంలో ప్రతి దశలోనూ ఏదో ఒక రూపంలో హింసను ఎదుర్కుంటూనే ఉంది. ఐక్య రాజ్య సమితికి చెందిన రెండు సంస్థలు రోజుకు సగటున 140 మంది బాలికలు, మహిళలు బంధువులు లేదా భర్త చేతుల్లో మరణిస్తున్నారని, 2023లో 51300 మంది మరణానికి వారి కుటుంబ సభ్యులే కారణమని చెప్పాయి. అంటే కాలంతో పాటే మహిళపై హింసకూడా పెరుగుతుంది. దీనికి కుటుంబంతో పాటు సమాజం, రాజ్యం కూడా కారణమే. మహిళలు ఎదుర్కొనే హింస లో లైంగికదాడి మరింత ప్రమాదకరమైనది. ఎక్కువగా భర్త లేదా సన్నిహిత భాగస్వామి, తెలిసిన వారే ప్రధాన నిందితులుగా ఉంటున్నారు. వీటివలన బాధితురాలు మానసికంగా, శారీరకంగా దీర్ఘకాలం ఆరోగ్య సమస్యలను భరించాలి. పని శ్రద్ధగా చేయలేని అశక్తత వల్ల ఉపాధి పోయి ఒక్కోసారి కుటుంబం రోడ్డున పడుతుంది. దాడికి గురైన ఆమె ఒక్కతే కాదు పిల్లలు, కుటుంబ సభ్యులు, చుట్టూ ఉన్న సమాజం కూడా భరించాలి.

మన అనుకున్న వారితోనే

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం జనాభాలోని ప్రతి ముగ్గురు 15-49 ఏండ్ల వయసు మహిళల్లో ఒకరు అంటే 30% ఏదో ఒక రకంగా లైంగిక హింసకు గురవుతున్నారు. వీటిలో దాదాపు 40% బాగా తెలిసిన వాళ్ళ వల్ల, 6% మంది మాత్రమే బయటవాళ్ళ మూలంగా జరుగుతున్నాయి. నిజం మాట్లాడితే ప్రతి మహిళా తన జీవితంలో ఒక్కసారైనా ఏదో ఒక రకంగా లైంగిక వేధింపులకు గురయ్యే ఉంటుంది. మన అనుకున్న వారితోనే ప్రమాదం అంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కోవిడ్ లాక్ డౌన్ సమయంలో బయిటకు వెళ్ళే అవకాశం లేకపోవడంతో ఈ హింస దాదాపు రెట్టింపు అయిందని నివేదికలు చెబుతున్నాయి. Child Abuse Act కింద లైంగికత గురించి ఏ మాత్రం అవగాహన, గ్రహింపు లేని వయసు వారితో వారి సమ్మతి లేకుండా లైంగిక కోర్కెలు తీర్చుకోవడం నేరం. 18 ఏండ్ల లోపు పిల్లల శరీర భాగాలను తాకినా, లైంగిక చర్యను సూచించే



మాటలు, సైగలు, అశ్లీల చిత్రాలు చూపించడం పోక్సో చట్టం కింద నేరం. ఈ చట్టాలేవీ నెలల పసికందులపై జరిగే అత్యాచారాలను ఆపలేకపోతున్నాయి. ఓ సర్వే ప్రకారం దాదాపు 50% కన్నా ఎక్కువ మంది పిల్లలు మానసిక, లైంగిక వేధింపులకు గురవుతున్నారు. చాలామంది తల్లి తండ్రులు రిపోర్ట్ చేయడానికి బయటకు రావడం లేరు. సున్నితమైన విషయం కాబట్టి పరువు, మర్యాద పోతుందని వారి భయం.

మనుస్మృతి బోధనలవల్లే...

నిర్భయ, హత్రాస్, కథువా, ఆర్జికార్ సంఘటనల గురించి విన్నప్పుడు మనుషులు ఇంత దారుణంగా ప్రవర్తిస్తారా అనే అనుమానం వస్తుంది. శత్రువు మీద కూడా అంత పైశాచికంగా దాడి చేయరు. దాదాపు అన్ని అవయవాలను ప్రమాదకరంగా గాయపరిచి, ఎముకలు విరిచేశారు. అటువంటి దాడిలో బాధితులు బతికే అవకాశం తక్కువే. ఓ అమ్మాయి జీవితాన్ని అర్ధాంతరంగా ముగించే అధికారం వాళ్ళకు ఎవరిచ్చారు? మనదేశంలో అప్రకటిత రాజ్యాంగంగా చెలామణి అవుతున్న మనుస్మృతి బోధించిన పురుషాధిక్య భావజాలం నేర్పుతున్నదే ఇదంతా. ఈ లైంగిక దాడులకు అసాంఘిక వ్యక్తిత్వం, మద్యం, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లు, నిందితులకు అండగా నిలబడే రాజకీయ నాయకులు, కామాంధులను కాపాడే నేటి న్యాయ వ్యవస్థ అన్నీ కారణాలే. అఘాయిత్యాలు ఎన్నిచేసినా తప్పులేదు అనే భరోసా ఉండబట్టే కదా ఇంత ధైర్యం. స్త్రీని లైంగిక వస్తువుగా చూసినంత కాలం హింస తగ్గదు.

అనారోగ్య సమస్యలు

లైంగిక హింసకు గురైన మహిళలు బ్లీడింగ్, కడుపునొప్పి వంటి తీవ్ర సమస్యలే కాకుండా దీర్ఘకాలిక శారీరక, మానసిక, భావోద్వేగ పరమైన సమస్యలనూ ఎదుర్కొంటారు. గర్భధారణ, అబార్షన్, కడుపులోని శిశువు ఎదగడంలో లోపాలు, బరువు తక్కువగా పుట్టడం, ముందే డెలివరీ కావడం, బిడ్డ చనిపోయి పుట్టడం వంటివి జరుగుతాయి. కుటుంబ సభ్యులతో గొడవలు, ఒత్తిడి, మైగ్రేన్ తలనొప్పి, నిద్రలేమి, ఆకలి లేకపోవడం డిప్రెషన్, హత్య లేదా ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేస్తారు. హెచ్ఐవీ వంటి లైంగిక వ్యాధులు సోకే ప్రమాదమూ ఉంది. ఇక పసిపిల్లలైతే తమపై దాడి జరిగిందని కూడా తెలుసుకోలేరు. కనీసం డాక్టర్లు కూడా గుర్తు పట్టలేకపోవచ్చు. నొప్పితో ఏడ్వడం, సరిగా తినకపోవడం వల్ల పోషకాహార లోపం, పెరుగుదల లేకపోవడం, చదువులో వెనక పడడం వంటివి ఎదురవుతాయి. అసహజ ప్రవర్తన, కారణం లేని కోపం, ఒత్తిడి, ఇంట్లో, బడిలో కూడా స్నేహితులతో కలవలేక పోవడం, అందరితో గొడవలు పెట్టుకోవడం చేస్తుంటారు. నిద్రలో భయపడడం, ఏడ్వడం వంటివి చూసినప్పుడు తల్లి తండ్రులు ఓపికగా కారణం తెలుసుకునే ప్రయత్నం చేయాలి. పెద్ద పిల్లలు అయితే అసాధారణ లైంగిక ప్రవర్తన, చెడు అలవాట్లవైపు వెళ్ళడం, హింసకు దారి తీసే పనులు చేస్తారు. ఇలా ఎవరో చేసిన తప్పును పసి బిడ్డలు, కుటుంబ సభ్యులు, సమాజం కూడా భరించ వలసి ఉంటుంది.

మన దగ్గరే ఎక్కువ

అభివృద్ధి చెందిన దేశాలతో కన్నా మహిళను దేవతగా పూజించే మనదేశంలోనే హింస, మరణాల శాతం చాలా ఎక్కువ. మహిళలు ఎంత గొప్ప స్థాయికి వెళ్ళినా కట్టుబాట్లు, సాంప్రదాయాలు, మగవారికి ఎదురు చెప్పకూడదనే భావజాలాన్ని పాటించక తప్పడం లేదు. మహిళాభివృద్ధి, సమానత్వం, సాధికారత అని నాయకులు చెబుతున్న మాటల్లోని డొల్లతనాన్ని అర్థం చేసుకోవాలి. కుటుంబంలో మహిళకు ప్రత్యేక గౌరవం అవసరం లేదు, సాటి మనిషిగా చూసుకుంటే చాలు. చివరగా.. ఎవరు లైంగిక వేధింపులకు గురైనా సమస్యను అర్థం చేసుకోవడం, వారిపట్ల సానుభూతి చూపడం, కనీస మద్దతు తెలియచేయడం నాగరికులుగా మన కనీస బాధ్యత.

- డా॥ సిహెచ్.శారద





ప్రధాని మోడీ నోరు విప్పాలి

(మొదటిపేజి తరువాయి)

ప్రారంభమయ్యాయి. లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవలే జరిగిన ఉప ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సభా కార్యకలాపాల్లో భాగంగా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. దీంతో వెంటనే ప్రతిపక్ష పార్టీల సభ్యులు తమ స్థానాల్లో నుంచి లేచి నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. అదానీ వ్యవహారంపై చర్చ జరపాలని, ఈ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)తో విచారణ జరపాలని, ప్రధాని మోడీ నోరు విప్పాలని, ప్రభుత్వం వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వెంటనే సభను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ పున్ణప్రారంభమైన తరువాత కూడా ఎటువంటి మార్పు రాలేదు. దీంతో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది. మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. చైర్మెన్ జగదీప్ ధన్కర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పున్ణప్రారంభమైన తర్వాత కూడా సభలో మార్పు రాలేదు. దీంతో సభను నేటికి వాయిదా వేశారు.

వక్ఫ్‌బోర్డు బిల్లుపై జేపీసీ కాల పరిమితి పెంపు
వచ్చే బడ్జెట్ సమావేశాల చివరిరోజు వరకు పొడిగింపు

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కాల పరిమితిని 2025 బడ్జెట్ సమావేశాల చివరి రోజు వరకు పొడిగించారు. గురువారం లోక్‌సభలో జేపీసీ చైర్మెన్ జగదాంబికా పాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విషయంపై చర్చించి, వీలైనంత ఎక్కువ మంది భాగస్వామ్యులతో ఏకాభిప్రాయం పొందాలనుకుంటుం దని, అందుకు పొడిగింపు డిమాండ్ తగిన నిదర్శనమని అన్నారు. ఒక్క ఢిల్లీలోనే 147 మంది ప్రతినిధులతో జేపీసీ 29 సమావేశాలు నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశంలో మోజువాణి ఓటింగ్‌తో వక్ఫ్ బిల్లుపై జేపీసీ కాలపరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

వాయనాడ్ ఎంపీగా ప్రియాంకా గాంధీ ప్రమాణం

న్యూ ఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వాయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. పోడియం వద్దకు వెళ్లి ముందుగా తన చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించారు. ఆ తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు.

సీఎం ఇంట్లో కుల గణన సర్వే

నవతెలంగాణ-సిటీబ్యూరో

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్లో గురువారం అధికారులు, ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేశారు. అలాగే, సర్వే పురోగతిపై అధికారులను సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురువారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్‌రెడ్డితో పాటు ఎన్యూమరేటర్, అధికారులు జూబ్లీహిల్స్‌లోని సీఎం ఇంటికి వెళ్లారు. ముఖ్యమంత్రి ఇంట్లో పూర్తి వివరాలను సర్వే ఫారంలో నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఎం.. సర్వేపై ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని సీఎం అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా కుల గణన సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్

న్యూఢిల్లీ : జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ సంతోశ్ కుమార్ గంగ్వార్ ఆయన చేత ప్రమాణం చేయించారు. నాలుగోసారి ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర రాజధాని రాంచీలోని మొరాబాదీ మైదానంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతపక్షనేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునీత కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్, ఆర్జేడీ నాయకులు తేజస్వీ యాదవ్ సహా పలువురు ఇండియా బ్లాక్ నేతలు హాజరయ్యారు. జార్ఖండ్‌లో వరుసగా రెండో సారి సీఎంగా గెలిచి, బాధ్యతలు చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కావటం గమనార్హం.

సీఎం ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా వీవీఐపీల రాకను దృష్టిలో ఉంచుకొని అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించిన గిరిజన బృందాలు వేదిక వద్ద పాటలకు నృత్యాలు చేశాయి. రాంచీలోని స్కూళ్లకు సెలవు ప్రకటించారు. ప్రమాణస్వీకారోత్సవానికి ముందు ఎక్స్ వేదికగా ఆయన బీజేపీని విమర్శించారు. ఐకమత్యమే మన ఆయుధం. ఇందులో ఎలాంటి సందేహమూ లేదు. మనల్ని ఎవరూ విభజించలేరు. మౌనంగా ఉంచలేరు. వారు(బీజేపీ) మనల్ని వెనక్కి లాగితే, మనం ముందుకు వెళ్తాం. వారు మనల్ని మౌనంగా ఉంచే ప్రయత్నం చేస్తే, మన తిరుగుబాటు స్వరం మరింత పెద్దదవుతుంది. ఎందుకంటే, మనం జార్ఖండ్‌వాసులం. జార్ఖండ్‌వాసులు తలవంచరు" అని హిందీలో రాసుకొచ్చారు. "మన పోరాటం ధృఢమైనది. ఎడతెగనిది. పోరాటం తుది శ్వాస వరకు కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.

జేఎంఎం కార్యనిర్వాహక అధ్యక్షుడు కూడా అయిన హేమంత్ సోరెన్.. సీఎంగా ఉన్న సమయంలో ఈ ఏడాది జనవరి 31న భూ కుంభకోణానికి సంబంధించిన కేసులో ఈడీ ఆయనను అరెస్టు చేసింది. ఆ తర్వాత ఆయన జైలుకు వెళ్లటం, ఆ తర్వాత విడుదలై మళ్లీ ముఖ్యమంత్రి పదవి చేపట్టటం జరిగాయి. అసెంబ్లీ ఎన్నికలను సవాలుగా తీసుకున్న ఆయన రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని మట్టికరిపించారు. రాష్ట్రంలో జేఎంఎం నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ కూటమిని అధికారంలోకి తీసుకురాగలిగారు.

రాష్ట్రంలోని 81 అసెంబ్లీ స్థానాల్లో.. జేఎంఎం 34 స్థానాల్లో విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. మహాఘట్‌బంధన్‌లోని పార్టీలై కాంగ్రెస్ 16, ఆర్జేడీ నాలుగు, సీపీఐ(ఎంఎల్)(ఎల్) రెండు స్థానాల్లో విజయం సాధించాయి. బీజేపీ 21 సీట్లకే పరిమితమైంది. దీంతో రాష్ట్రంలో అధికారంలోకి వద్దామనుకున్న కాషాయపార్టీ ఆశలు అడియాశలయ్యాయి.

రూ.10 లక్షల కోట్ల మొండి బాకీల రద్దు

న్యూఢిల్లీ : భారత బ్యాంకింగ్ రంగంలో ప్రతీ ఏడాది సగటున రూ.2 లక్షల కోట్ల చొప్పున మొండి బాకీలు రద్దు అవుతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2019-20 నుంచి 2023-24 మధ్య రూ.9.90 లక్షల కోట్ల పారు బకాయిలను బ్యాంకులు రద్దు చేశాయి. "2019-20లో రూ.2.34 లక్షల కోట్లు, 2020-21లో 2.03 లక్షల కోట్లు, 2021-22లో 1.75 లక్షల కోట్లు, 2022-23లో రూ.2.08 లక్షల కోట్లు, 2023-24లో రూ.1.70 లక్షల కోట్ల చొప్పున ఎన్‌పిఎలను కొట్టిపారేశాయి." అని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అత్యధిక మొత్తంలో రుణాలు రద్దు చేయబడిన మొదటి పది బ్యాంకుల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లు ఉన్నాయి. ఎన్‌పీఏలను రద్దు చేసినప్పటికీ.. రికవరీ చర్యలు కొనసాగుతాయని మంత్రి పంకజ్ చౌదరీ పేర్కొన్నారు 2024 మార్చి 31 నాటికి భారత్‌లోని మొత్తం బ్యాంక్‌ల స్థూల ఎన్‌పిఎలు రూ.4.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందులో అత్యధికంగా ఎస్‌బీఐకి చెందిన రూ.84,276 కోట్ల ఎన్‌పీఏలు, తర్వాత స్థానంలో పీఎస్‌బీ ఎన్‌పీఏలు రూ. 56,343 కోట్లుగా ఉన్నాయి.

కాజీపేట్‌లో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అప్‌గ్రేడ్‌కు కేంద్రం అంగీకారం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏపీ విభజన చట్టంలోని హామీల అమలుపై మరో ముందడుగు పడింది. సీఎం రేవంత్ రెడ్డి నిరంతర ప్రయత్నాలతో పెండింగ్ సమస్యల పరిష్కారానికి కేంద్రం ముందుకొచ్చింది. ప్రధానంగా షెడ్యూల్ 13లోని కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ట్రైబర్ యూనివర్సిటీ, హార్టికల్చర్ వర్సిటీ, ఇతర సంస్థల ఏర్పాటు విషయంలో సీఎం చేసిన విజ్ఞప్తులపై కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ దిశలో కాజీపేట్‌లోని రైల్ వ్యాగన్ రిపేర్ ఫ్యాక్టరీని ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీగా అప్‌గ్రేడ్ చేస్తూ కేంద్ర నిర్ణయం తీసుకుంది. ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్-2014లో తెలంగాణకు ఇచ్చిన హామీల అమలుపై గురువారం ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో కీలక భేటీ జరిగింది. కేంద్ర హోం శాఖ సెక్రెటరీ గోవింద్ మోహన్ నేతత్వంలో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ సీఎస్ శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఫైనాన్స్ కే రామకష్ణా రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, పంచాయితీ రాజ్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, అగ్రికల్చర్ సెక్రెటరీ సురెందర్ మోహన్, గనుల శాఖ సెక్రెటరీ ఏ శరత్, కో ఆర్డినేషన్ - గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ సెక్రెటరీ(తెలంగాణ భవన్ ఆర్సీ) డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే కేంద్రం నుంచి సైతం ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధి కారులు హాజరయ్యారు. మధ్యాహ్నం 12:15 నిమిషాలకు ప్రారంభమైన సమావేశం ఒంటి గంట వరకు సాగింది. ఈ భేటీలో ప్రధానంగా షెడ్యూల్ 13లోని ట్రైబల్, హార్టికల్చర్ యూనివర్సిటీల ఏర్పాటు, కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, ఎన్టీపీసీ సెకండ్ ఫేజ్ లో 4 వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ వంటి అంశాలపై కీలకంగా చర్చించారు.

కాజీపేట్‌లో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీగా అప్‌గ్రేడ్

విభజన చట్టంలోని హామీల అమలుకు సంబంధించి కేంద్ర హోం శాఖ నోడల్ ఆఫీసుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే పలుమార్లు సమావేశం జరిగినా షెడ్యూల్ 13లోని హామీలపై ముందడుగు పడలేదు. అయితే కొత్త ప్రభుత్వం కొలువుదీరాక... హామీల విషయంలో నిరంతరం మానిటరింగ్ చేస్తోంది. ఈ దిశలో కాజీపేటలోని రైల్ వ్యాగన్ రిపేర్ ఫ్యాక్టరీని ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీగా అప్ గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్టు గురువారం జరిగిన భేటీలో కేంద్ర హోం శాఖ సెక్రెటరీ తెలంగాణ అధికారులకు వెల్లడించారు. అలాగే ఎన్టీపీసీ 4వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఫస్ట్ ఫేజ్ పూర్తి కాగా... సెకండ్ ఫేజ్ ను త్వరలో ప్రారంభించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. అయితే బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఫీజిబులిటి లేని కారణంగా ఈ విషయంలో మరింత స్టడీ చేస్తున్నట్టు పేర్కొంది. ములుగులో సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీకి సంబంధించి వీసీ, సిబ్బంది విషయంలో పర్మినెంట్ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ అధికారులు కేంద్రాన్ని కోరారు. సాధ్యమైనంత త్వరగా ట్రైబల్ వర్సిటీ పూర్తి స్థాయిలో నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మిగిలిన హామీలను స్పీడ్ చేయాలని సీఎస్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు కోరగా... ఇందుకు హోం శాఖ సెక్రెటరీ సానుకూలంగా స్పందించారు.

సీఎం రేవంత్ రెడ్డి కృషితో

గతేడాది రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిన తర్వాత సీఎంగా రేవంత్ రెడ్డి ప్రధాని మోడీ ని రెండు సార్లు కలిశారు. గతేడాది డిసెంబర్ 26, ఈ ఏడాది జులై 4న ఆయన ప్రధానిని కలిసి రాష్ట్రాభివద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా విభజన చట్టంలోని పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కోరారు.

మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సినీ నటి సమంత వ్యక్తిగత జీవితానికి సంబంధించి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు ఆమెకు సమన్లు జారీ చేసింది. ఇందుకు సంబంధించి నటుడు అక్కినేని నాగార్జున కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి విదితమే. గురువారం ఆ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబరు 12కు వాయిదా వేసింది. ఆ రోజు విచారణకు హాజరు కావాలంటూ మంత్రిని ఆదేశించింది.

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం

(మొదటిపేజి తరువాయి)

సంబురాలలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులందరూ కొత్తకొత్త పంటల సాగుకు ముందుకు రావాలని సూచించారు. ఎక్కువ ఆదాయం వచ్చే వ్యాపార పంటల వైపు దృష్టిసారించాలని చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి మళ్లీ ముఖ్యమంత్రి కావడం అదృష్టమన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి బతుకు జీవనం కోసం వలసలు పోయే ప్రజలు ఈ జిల్లాకే వలసలు వచ్చేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా.. ఆర్థిక వనరులు సమృద్ధిగా లేకపోయినా ఇప్పటికే ఎక్కువ మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. మిగిలిన రుణమాఫీ, రైతు భరోసా వంటి అంశాలపై 30వ తేదీన జరిగే రైతుల సభలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేస్తారని తెలిపారు. మేము చేయలేకపోతే రైతుల కాళ్లు పట్టుకొని క్షమాపణ కోరుతామని, మీరిచ్చిన అధికారం మీ కోసమే వినియోగిస్తామని అన్నారు.

అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాం : ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

రాష్ట్రంలో రూ.60 వేల కోట్ల అప్పులు ఉన్నా.. ప్రతి నెలా రూ.6 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నా సంక్షేమం ఆపలేదని, అభివృద్ధికి ఆటంకం లేకుండా ముందుకు సాగుతున్నామని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి.. చిప్ప చేతికి ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా, ఆటంకాలను అధిగమిస్తూ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దుర్భరంగా ఉన్నా రైతుల అవసరాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందన్నారు.

వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం : ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

ముఖ్యమంత్రి సొంత జిల్లాలో జరుగుతున్న రైతుల పండుగకు హాజరైన రైతులను చూస్తుంటే ఆనంద భాష్పాలు వస్తున్నాయని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. పేదలకు వైద్యం ఎంత ముఖ్యమో.. మనం తినే తిండి కూడా అంతే ముఖ్యమని అన్నారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, తమ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తోందని చెప్పారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, పర్ణిక రెడ్డి, వాకటి శ్రీహరి, మేఘారెడ్డి అన్నారు. రైతులను గత ప్రభుత్వం నిలువునా ముంచిందన్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో కడుపులో విషాన్ని నింపుకొని.. మనసులో ద్వేషం పెంచుకొని, ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా 'కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చింది' అని దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని, కానీ మంచి మనసున్న రేవంత్‌రెడ్డి ఆలోచన, మంచి సంకల్పం వల్ల ప్రజాపాలనలో ప్రకృతి సైతం సహకరించి వర్షాలు బాగా కురిసి చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు పూర్తిగా నిండాయని, రైతులు సంతోషంగా పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంకల్పాన్ని అర్థం చేసుకొని రైతులు సన్నవడ్లను పండించారని అభినందించారు. ఈ రైతుల పండుగ సంబరాలలో వివిధ కంపెనీల కొత్త వంగడాలు, ఆయా కంపెనీల యంత్రాలు, పశువుల ఉత్పత్తి తదితర అంశాలపై 150 స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, వ్యవసాయ చైర్మెన్ కోదండ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అత్తర్, ముడా చైర్మెన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మెన్ పెద్ద విజయ్ కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, పద్మశ్రీ వెంకటరెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



టీమ్ ఇండియాకు ఆసీస్ ప్రధాని విందు

- పార్లమెంట్ హౌస్‌లో మాట్లాడిన రోహిత్
- కోహ్లి, బుమ్రాతో సరదాగా ముచ్చటించిన ఆంటోని

నవతెలంగాణ-కాన్‌బెర్రా

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో 295 పరుగుల భారీ విజయాన్ని భారత క్రికెటర్లు ఆస్వాదిస్తున్నారు. పెర్త్ టెస్టులో అద్భుత విజయం అందుకున్న టీమ్ ఇండియా.. పింక్ బాల్ వార్మప్ కోసం ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాకు చేరుకుంది. ఇక్కడ రెండు రోజుల పింక్ బాల్ వార్మప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఎలెవన్‌తో భారత జట్టు తలపడనుంది. శనివారం, ఆదివారం పింక్ బాల్ వార్మప్ మ్యాచ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో కాన్‌బెర్రాకు వచ్చిన టీమ్ ఇండియాకు ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంటోని అల్బానీస్ ఆత్మీయ విందు అందించారు. ఆస్ట్రేలియా పార్లమెంట్ హౌస్‌లో గురువారం భారత క్రికెటర్లను ఆయన కలిశారు. ఈ విందులో ప్రధానమంత్రి ఎలెవన్ క్రికెటర్లు సైతం పాల్గొన్నారు. భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్టు అడిలైడ్‌లో డిసెంబర్ 6 నుంచి ఆరంభం కానుంది.

ప్రధాని ముచ్చట : భారత క్రికెటర్లను కలిసిన ఫొటోలను ఆస్ట్రేలియా ప్రధానమంత్రి తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకున్నారు. పార్లమెంట్ హౌస్‌లో జరిగిన ఈ విందు భేటిలో కెప్టెన్ రోహిత్ శర్మ భారత క్రికెటర్లను ఆంటోనికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జశ్‌ప్రీత్ బుమ్రా, విరాట్ కోహ్లితో ఆంటోని సరదాగా ముచ్చటించాడు. పెర్త్ టెస్టులో కోహ్లి జోరు గురించి మాట్లాడిన ఆంటోని.. బుమ్రాతో అతడి బౌలింగ్ శైలిని ప్రశంసించాడు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడికి చేరవేయాల్సిన సందేశాన్ని ఆంటోని క్రికెటర్లతో పంచుకున్నాడు.

మనది బలమైన బంధం : భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియా పార్లమెంట్‌హౌస్‌లో మాట్లాడారు. ఇరు దేశాల క్రికెట్ సంబంధాల గురించి రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'క్రీడలు, వాణిజ్యంలో భారత్, ఆస్ట్రేలియాలది సుదీర్ఘ బంధం. క్రికెట్‌లో ఆస్ట్రేలియా సవాల్‌తో కూడుకున్న జట్టు. ఇక్కడి అభిమానులు, పోటీతత్వంతో కూడిన ఆటగాళ్లు ప్రత్యేకం. ప్రపంచంలోనే ఉత్తమ జట్లలో ఒకటైన ఆసీస్‌తో తలపడటం ఎప్పుడూ బాగుంటుంది. ఆసీస్ నేలపై విజయం సాధించాం. ఇటీవల పెర్త్ టెస్టులోనూ గెలుపొందాం. ఇదే జోరు సిరీస్ ఆసాంతం కొనసాగించాలని అనుకుంటున్నాం. మమ్మల్ని ఆహ్వానించి, విందు అందించిన ప్రధాని ఆంటోనికి ధన్యవాదాలు' అని రోహిత్ శర్మ అన్నాడు.



హైదరాబాద్ వేదికగా ఖేలో ఇండియా గేమ్స్!

2026 ఆతిథ్య హక్కులపై కేంద్ర మంత్రి హామీ

న్యూఢిల్లీ : జాతీయ క్రీడలు, ఆఫ్రో ఆసియా క్రీడలు సహా మిలటరీ గేమ్స్‌కు సైతం ఆతిథ్యం అందించిన హైదరాబాద్.. తొలిసారి ఖేలో ఇండియా గేమ్స్‌కు సైతం వేదికగా నిలువబోతుంది. 2026 ఖేలో ఇండియా గేమ్స్ హైదరాబాద్‌లో జరిగే అవకాశం ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసిన లేఖతో కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి గురువారం కలిశారు. 2025 ఖేలో ఇండియా గేమ్స్ బీహార్‌లో జరుగనున్నాయి. దీంతో 2026 ఖేలో ఇండియా గేమ్స్ ఆతిథ్య హక్కులను హైదరాబాద్‌కు ఇస్తామని మాండవీయ హామీ ఇచ్చినట్టు జితేందర్ రెడ్డి తెలిపారు. మాండవీయను కలిసిన వారిలో ఎంపీలు మల్లురవి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఏం తేల్చుతారో?

చాంపియన్స్ ట్రోఫీపై ఐసీసీ భేటీ నేడు



దుబాయ్ : 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ వేదిక వ్యవహారం మరింత ముదిరింది. పాకిస్థాన్‌లో పర్యటించలేమని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఐసీసీకి రాసిన లేఖను.. తాజాగా పీసీబీకి అందజేశారు. భారత్ నిర్ణయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మోషిన్ నక్వీ స్పందించారు. 'భారత్‌లో ఐసీసీ టోర్నీలకు పాకిస్థాన్ జట్టు అక్కడికి వెళ్లింది. కానీ పాక్‌లో ఐసీసీ టోర్నీకి భారత్ ఇక్కడకు రావటం లేదు. ఇటువంటి అసమాన వైఖరిని అంగీకరించం. భవిష్యత్‌లో భారత్‌లో జరిగే టోర్నీలకు సైతం పాక్ జట్టును పంపబోమని' నక్వీ అన్నారు.

నేడు కీలక సమావేశం : చాంపియన్స్ ట్రోఫీ వేదిక, నిర్వహణ మోడల్‌పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నేడు నిర్ణయం తీసుకోనుంది. భారత్ కోరుతున్నట్టుగా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలా? లేదంటే పీసీబీ డిమాండ్ చేస్తున్నట్టు పూర్తి టోర్నమెంట్ పాక్‌లోనే జరపాలా? అనే అంశంపై ఐసీసీ బోర్డు సమావేశంలో తేల్చనున్నారు. అవసరమైతే ఈ అంశంలో సభ్య దేశాలను ఐసీసీ ఓటింగ్‌కు కోరే అవకాశం ఉంది. మరో వారంలో జై షా ఐసీసీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలో సహజంగానే ఇతర దేశాల క్రికెట్ బోర్డులు బీసీసీఐకి అనుకూలంగా ఓటు వేసే అవకాశం ఎక్కువ. ఐసీసీ బోర్డు సమావేశంలో హైబ్రిడ్ మోడల్‌కు మొగ్గుచూపితే.. పాకిస్థాన్‌కు మరో గత్యంతరం ఉండదు. దీంతో సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని పాక్ ప్రభుత్వంతో చర్చించి క్రికెట్ అభిమానులకు శుభ వార్త చెప్పేందుకు ప్రయత్నిస్తామని నక్వీ అన్నారు. ఐసీసీ బోర్డు నేడు వర్చువల్ సమావేశం కానుంది.

టార్గెట్ టాప్-50

భారత్ ఫుట్‌బాల్‌పై క్రీడా మంత్రి మాండవీయ



న్యూఢిల్లీ : భారత ఫుట్‌బాల్ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకుని, క్షేత్ర స్థాయి నుంచి నిజాయితీగా పనిచేస్తూ రానున్న పదేండ్లలో ఫిఫా ర్యాంకింగ్స్‌లో టాప్-50లో ఉండగలమని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు. ఫిఫా టీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జెడ్ రాడీతో కలిసి ఎఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడు కళ్యాణ్ చౌబే గురువారం కేంద్ర మంత్రిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా భారత్‌లో మరో నాలుగు ఫిఫా-ఏఐఎఫ్ఎఫ్ అకాడమీలను ఏర్పాటుపై నివేదికను మాండవీయకు అందజేశారు. ప్రస్తుతం భువనేశ్వర్‌లో ఫిఫా ఏఐఎఫ్ఎఫ్ అకాడమీ ఉంది. 32 మంది యువ ఆటగాళ్లు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. ప్రాజెక్టు పురోగతి తెలుసుకునేందుకు జెడ్ రాడీ ఇక్కడికి వచ్చారు. 'భారత్‌లో ఫుట్‌బాల్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలి. రానున్న పదేండ్లలో ఫిఫా ర్యాంకింగ్స్‌లో భారత్ టాప్-50లో ఉండేలా కార్యాచరణ ఉండాలి. తల్లిదండ్రులు సైతం పిల్లలను క్రీడల దిశగా ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వం ఫుట్‌బాల్ అభివృద్ధికి కట్టుబడి ఉంది. కొత్త శిక్షణ కేంద్రాలు, అకాడమీలు, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యంతో పురోగతి వేగవంతం అవుతుంది. కొత్త అకాడమీల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని' మాండవీయ తెలిపారు. చిన్నారులకు ఫిఫా ఏఐఎఫ్ఎఫ్ అకాడమీల్లో శిక్షణ అందించి అండర్-17 ఫిఫా ప్రపంచకప్‌కు భారత్‌కు సొంతంగా అర్హత సాధిస్తే.. ఈ ప్రాజెక్ట్ విజయవంతం అయినట్టేనని కళ్యాణ్ చౌబే తెలిపారు.

బెంగళూర్‌లో డబ్ల్యూపీఎల్ వేలం

డిసెంబర్ 15న మళ్లీ కాసులవర్షం



ముంబయి : మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) మినీ వేలం డిసెంబర్ 15న జరుగనుంది. బెంగళూర్ వేదికగా జరుగున్న ఈ వేలంలో ఐదు ఫ్రాంచైజీలు రూ.15 కోట్ల పర్సుతో మహిళా క్రికెటర్ల కోసం పోటీపడనున్నాయి. ఐపీఎల్ 2025 వేలం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో ఇటీవల ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్ వేలంలో ఇంగ్లాండ్ కెప్టెన్ హీథర్ నైట్, కివీస్ ఫాస్ట్ బౌలర్ లీ తహుహు, వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డాటిన్ సహా భారత క్రికెటర్లు స్నేహ్ రానా, పూనమ్ యాదవ్, వేద కృష్ణమూర్తిలు ప్రధాన ఆకర్షణగా నిలువనున్నారు. డబ్ల్యూపీఎల్ మూడో సీజన్ వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో జరుగనుంది.

సిరీస్ పాక్ వశం

మూడో వన్డేలో జింబాబ్వేపై గెలుపు



బులవయో (జింబాబ్వే) : నిర్ణయాత్మక మూడో వన్డేలో ఆతిథ్య జింబాబ్వేపై 99 పరుగుల తేడాతో విజయం సాధించిన పాకిస్థాన్ వన్డే సిరీస్‌ను 2-1తో సొంతం చేసుకుంది. 304 పరుగుల ఛేదనలో జింబాబ్వే 204 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ (51, 63 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ రాణించినా.. ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. మారుమని (24), బెనెట్ (37), విలియమ్స్ (24), క్లైవ్ (20), రిచర్డ్ (17) జింబాబ్వే స్కోరు 200 దాటించగలిగారు. 40.1 ఓవర్లలో 204 పరుగులకే కుప్పకూలిన జింబాబ్వే 99 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. అంతకుముందు, కమ్రాన్ గులామ్ (103, 99 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లు) కెరీర్ తొలి సెంచరీతో మెరువగా.. పాకిస్థాన్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 303 పరుగులు చేసింది. అబ్దుల్లా (50), రిజ్వాన్ (37), సల్మాన్ (30), ఆయుబ్(31), తహిర్ (29) రాణించారు. కమ్రాన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా.. 2-1తో వన్డే సిరీస్ పాకిస్థాన్ వశమైంది.

క్వార్టర్స్‌లో సింధు

సయ్యద్ మోడీ ఇండియా ఓపెన్



లక్నో : భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు సయ్యద్ మోడీ ఇండియా ఇంటర్నేషనల్ 2024 టోర్నమెంట్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్ మ్యాచ్‌లో సహచర భారత షట్లర్ ఐరా శర్మపై మూడు గేముల మ్యాచ్‌లో సింధు విజయం సాధించింది. తొలి గేమ్ 21-10తో నెగ్గిన సింధుకు రెండో గేమ్‌లో ప్రతిఘటన ఎదురైంది. 21-12తో ఐరా శర్మ లెక్క సమం చేసింది. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. 21-15తో యువ షట్లర్‌పై పైచేయి సాధించిన సింధు క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. నేడు సెమీస్ బెర్త్ కోసం చైనా షట్లర్ వాంగ్‌తో సింధు తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ లక్ష్యసేన్ సైతం క్వార్టర్స్‌లో కాలుమోపాడు. 21-14, 21-13తో డానిల్ (ఇజ్రాయెల్)పై లక్ష్యసేన్ గెలుపొందాడు.

నవచిత్రం

నానా.. హైరానా



కియారా అద్వానీ, రామ్‌చరణ్

రామ్ చరణ్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విడుదల వుతుంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నా..నా...హైరానా..' అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ని విడుదల చేశారు.

తెలుగులో 'నానా హైరానా', హిందీలో 'జానా హైరాన్ సా', తమిళంలో 'లై రానా' అంటూ మెలోడీ ఆఫ్ ది ఇయర్‌గా ఈ పాట ప్రేక్షకులను సమ్మోహనపరుస్తోంది. ఈ పాటను తెలుగులో రామజోగయ్యశాస్త్రి రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కౌశర్ మునీర్ రాశారు.

ఈ పాటకు సంబంధించిన బీటీఎస్‌కు కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఇక రామ్‌చరణ్, కియారా అద్వానీ జోడీ పాటలోని స్వచ్ఛతను హావభావాల రూపంలో పలికించారు. పాట విడుదల కాగానే ఆడియెన్స్ నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వస్తోంది. ప్రేమలో ఉన్న హీరో హీరోయిన్లు ఒకరిపై ఒకరికి మనసులోని ప్రేమ భావాలు పదాల రూపంలో అందంగా అమర్చినట్లు కుదిరాయి.

మేకింగ్ విషయానికి వస్తే శంకర్ మరోసారి పాటలను చిత్రీకరించటంలో తనకు తానే సాటి అని ఈ పాటతో నిరూపించుకున్నారు. మళ్లీ మళ్లీ చూడాలనుకునేంత గొప్పగా పాటలోని ప్రతీ ఫ్రేమ్ ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ పాటను ఫ్యూజన్ మెలోడీ (వెస్ట్రన్, కర్నాటిక్ కాంబో)గా ట్యూన్ చేశారు.

సారెగమ మ్యూజిక్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోన్నఈ సినిమాలోని ఈ పాటను శ్రేయా ఘోషల్, కార్తీక్ పాడారు. బాస్కో మార్టిస్ కొరియోగ్రఫీని అందించారు అని చిత్ర బృందం తెలిపింది.

సరిదిద్దుకోలేని తప్పు చేస్తే?



అల్లరి నరేష్, అమృత అయ్యర్

హీరో అల్లరి నరేష్ నటిస్తున్న కొత్త చిత్రం 'బచ్చల మల్లి'.

'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకుడు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవ కోన' బ్లాక్‌బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. గురువారం ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు.


ఈ సందర్భంగా హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, 'డైరెక్టర్ సుబ్బు కథ ఎంత అద్భుతంగా చెప్పారో అంతకంటే అద్భుతంగా సినిమా తీశారు. సినిమా చూశాను కాబట్టి అంత కాన్ఫిడెంట్‌గా చెప్తున్నాను. ఈ సినిమాలో సాంగ్స్ చాలా స్పెషల్‌గా ఉండబోతున్నాయి. విశాల్, డైరెక్టర్ సుబ్బు దాదాపు 6 నెలలు కూర్చుని ఈ సినిమా కోసం పాటల్ని సిద్ధం చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత ప్రతి ఆర్టిస్టు, టెక్నీషియన్ గురించి మాట్లాడతారు. గమ్యం, నాందిలా ప్రేక్షకుల మనసులో నిలిచిపోయే సినిమా అవుతుంది. డిసెంబర్ 20 తేదీన మీ ముందుకు వస్తుంది' అని తెలిపారు.

'టీజర్ రెస్పాన్స్ చూసినప్పుడు డిసెంబర్ 20 బిగ్ హిట్ అనే కాన్ఫిడెన్స్ వచ్చేసింది. ఈ సినిమాకి వర్క్ చేయడం అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్. నరేష్ చాలా అగ్రెసివ్ క్యారెక్టర్ చేశారు. అంత మంచి క్యారెక్టర్ రాసిన డైరెక్టర్‌కి థ్యాంక్స్' అని హీరోయిన్ అమృత అయ్యర్ చెప్పారు.

డైరెక్టర్ సుబ్బు మంగదేవి మాట్లాడుతూ, 'కరోనా సమయంలో హాస్పిటల్లో ఉన్న మా అమ్మని చూడ్డానికి సరైన సమయంలో వెళ్లలేక పోయాను. నేను వెళ్లేటప్పుడు అదే చివరి చూపు అయింది. అప్పుడు నాకు అర్థమైంది జీవితంలో ఏ విషయాన్ని కూడా టేక్ ఇట్ ఫర్ గ్రాంటెడ్‌గా తీసుకోకూడదు. లైఫ్‌లో వెనక్కి వెళ్లి సరిదిద్దుకోలేని తప్పు చేయకూడదు కదా అనిపించింది. అది నాకు చాలా బలంగా తాకింది. ఇలాంటి పాయింట్ మీద ఒక కథ చెప్పాలనిపించింది. ప్రతి ఒక్కరూ ఏదో మూమెంట్లో ఒక తప్పు చేస్తారు. అలాంటి ఒక పాయింట్‌ని జెన్యూన్‌గా చెప్పాలనిపించింది' అని అన్నారు.

> టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. డిసెంబర్ 20 వస్తున్నాం. కొడుతున్నాం. రాసి పెట్టుకోండి. ఈ సినిమా కథ విన్నప్పుడు కళ్ళలో నీళ్ళు వచ్చాయి. చాలా ఇష్టపడి, ప్రేమించి చేసిన సినిమా ఇది. నరేష్ కెరీర్‌లో ఇది బెస్ట్ మూవీ అని గర్వంగా చెప్తున్నాను. మీరందరూ మా సినిమాని బ్లెస్ చేయాలి.
>
> \- నిర్మాత రాజేష్ దండా

చివరి షెడ్యూల్‌లో 'వీరమల్లు'..



పవన్ కళ్యాణ్

పవన్ కళ్యాణ్ తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రేక్షకులకు ప్రత్యేకమైన, మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్ర బృందం ఇటీవల చిత్రీకరించింది. పవన్ కళ్యాణ్‌తో పాటు దాదాపు 500 మంది పాల్గొన్న ఈ భారీ యుద్ధ సన్నివేశం కోసం యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్‌ని ప్రత్యేకంగా నియమించారు. ఈ యుద్ధ సన్నివేశం అద్భుతంగా రావడంతో చిత్ర బృందం ఎంతో సంతోషంగా ఉంది.

ఈ చిత్రానికి సంబంధించి తాజాగా నిర్మాతలు కీలక విషయాన్ని పంచుకున్నారు. సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ వారాంతంలో విజయవాడలో ఆఖరి షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో అత్యంత కీలకమైన భారీ సన్నివేశాలను చిత్రీకరించబోతున్నారు. ఈ సన్నివేశాల చిత్రీకరణలో పవన్ కళ్యాణ్‌తో పాటు 200 మంది ఆర్టిస్టులు పాల్గొనబోతున్నారు. ఈ షెడ్యూల్‌తో చిత్రీకరణ మొత్తం పూర్తి కానుంది.

బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుండగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నారు.

అనుపమ్ ఖేర్, నాజర్, రఘుబాబు తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానుల అంచనాలను దృష్టిలో ఉంచుకుని యువ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. నిర్మాత ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది అని చిత్రయూనిట్ తెలిపింది.

అంతకుమించి..



'పుష్ప-2 ది రూల్' పాన్ ఇండియా సినిమాతో అల్లు అర్జున్ డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

అల్లుఅర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో మైత్రిమూవీ మేకర్స్ నిర్మించిన చిత్రం 'పుష్ప1'. ఈ సినిమా విశేష ప్రేక్షకాదరణతో కలెక్షన్ల వర్షం కురిపించింది. అలాగే ఈ సినిమాలోని నటనకి అల్లుఅర్జున్ జాతీయ ఉత్తమ నటుడి అవార్డును సొంతం చేసుకున్నారు. దీనికి సీక్వెల్‌గా 'పుష్ప 2'ని సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది.

సినిమా విడుదల నేపథ్యంలో ఈ చిత్ర ఈవెంట్‌ను కొచ్చిలో ఎంతో ఘనంగా నిర్వహించారు. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది.

ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ, 'గత 20 ఏండ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్‌తో పని చేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో ఆయన నటన చూసి మీరంతా గర్వపడతారు. అలాగే రష్మిక తన నటనతో మెప్పిస్తుంది. సుకుమార్ నా కెరీర్‌లో 'ఆర్య'ను ఇచ్చాడు. ఆ చిత్రంతోనే నా మార్కెట్ కేరళలో స్టార్ట్ అయ్యింది. నేను మీకు ఇంత దగ్గరయ్యానంటే సుకుమారే కారణం. నా కెరీర్‌లో దేవి శ్రీ ప్రసాద్ ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చాడు. మైత్రీ నవీన్, రవి, చెర్రీ సపోర్ట్ వల్ల ఈ సినిమా సాధ్యమైంది. డిసెంబరు 5న పదకొండు వేలకు పైగా థియేటర్లలో విడుదలవుతోంది. వైల్డ్ ఫైర్‌తో సినిమా ఉంటుంది. ఎంజాయ్ చేయండి. ఇకపై త్వరగా సినిమాలు చేస్తాను' అన్నారు.

'మీ ప్రేమకు ఫిదా అయిపోయాను. అల్లు అర్జున్ మీద ఉన్న మీ ప్రేమ వెలకట్టలేనిది. అల్లుఅర్జున్ నా జీవితంలో ఓ ప్రత్యేకమైన పర్సన్. ఈ సినిమాలో ప్రతి బిట్‌ను అందరూ ఎంజాయ్ చేస్తారు. వీలుంటే మీతో కలసి సినిమా చూస్తా' అని రష్మిక మందన్నా చెప్పారు.

> ఓ రోజు దేవిశ్రీప్రసాద్‌కి ఫోన్ చేసి, నా కేరళ అభిమానులకు ప్రేమ చూపించాలి అన్నాను. ఈ సినిమాలో మలయాళ లిరిక్స్‌తో ఓ సాంగ్ చేశాం. అన్ని భాషల్లో మలయాళం లిరిక్స్ ఉంటాయి. మలయాళ ప్రేక్షకులకు ఈ రూపంలో ప్రేమ చూపిస్తున్నాను. మలయాళీ ఫ్యాన్స్ ఆర్మీ అనే పదాన్ని స్టార్ట్ చేశారు. ఈ పాటలో వింటేజ్ బన్నీని చూస్తారు. పుష్ప పాత్రలో 'పుష్ప-1'లో డ్యాన్సులు చేయడం కుదరలేదు. ఆరు లాంగ్వేజ్‌ల్లో ఈ పాట మలయాళంలోనే హుక్ లైన్ ఉంటుంది.
>
> \- అల్లు అర్జున్

క్రిస్మస్‌కి రిలీజ్



అనన్య నాగళ్ళ, రవితేజ మహాదాస్యం

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న మూవీ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'.

ఈ క్రైమ్ థ్రిల్లర్‌కి రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు. గురువారం ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు.

దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ,'వంశీ నందిపాటి మంచి సినిమాలని సపోర్ట్ చేస్తున్నారు. ఆయన రిలీజ్ చేసిన '2018, కమిటీ కుర్రాళ్ళు, క..' అద్భుతమైన విజయాలతో అలరించాయి. 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' టైటిల్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. చంటబ్బాయి గారి తాలూకా అనే ట్యాగ్ పెట్టడం చాలా బాగుంది. ఇలాంటి ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్ తెలుగులో చాలా తక్కువగా వస్తుంటాయి. రైటర్ మోహన్ చాలా మంది లెజెండరీస్ దగ్గర వర్క్ చేశారు. తప్పకుండా ఈ సినిమాతో ఆయనకు మంచి సక్సెస్ వస్తుంది' అని తెలిపారు.'రెండు నెలల క్రితం ఈ సినిమాని చూశాను. సినిమా చూస్తూ ఆద్యంతం మెస్మరైజ్ అయ్యాను. సినిమా అయిపోయిన తర్వాత డైరెక్టర్ ఇరగదీసేసాడు అనిపించింది. అప్పుడే ఈ సినిమా బ్లాక్ బస్టర్ అని ప్రొడ్యూసర్‌కి చెప్పాను. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ చేసినా దూసుకెళ్లిపోతుందని కాన్ఫిడెంట్‌గా చెప్పాను. టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. క్రిస్మస్‌కి వస్తున్నాం' అని నిర్మాత వంశీ నందిపాటి చెప్పారు.

డైరెక్టర్, రైటర్ మోహన్ మాట్లాడుతూ, 'వంశీ ఈ సినిమా తీసుకోవడంతో మాకు చాలా ధైర్యం వచ్చింది. ఆయన కంటెంట్ ఉంటేనే తీసుకుంటారు. ఆయన సినిమా తీసుకున్న తర్వాత మాకు ఇచ్చిన గైడెన్స్, ఫస్ట్ కాపీ చూసిన తర్వాత ఆయన చెప్పిన మార్పులు మాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చాయి. మా నిర్మాత రమణారెడ్డికి థ్యాంక్స్' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నాడు అయోధ్య.. నేడు సంభాల్

• రెండు ఘటనలకూ సారుప్యతలు • మసీదు ప్రాంతాన్ని చేజిక్కించుకోవటానికి హిందూత్వ శక్తుల ప్రయత్నాలు





లక్నో : యూపీలోని సంభాల్.. హింసాత్మక ఘటనలతో ఇప్పుడు వార్తల్లోకెక్కింది. ఇక్కడి ప్రస్తుత పరిస్థితులు అదే రాష్ట్రంలోని 'అయోధ్య'లో గతంలో చోటు చేసుకున్న హింసను, ఘటనలను గుర్తు చేస్తున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. రామ మందిర నిర్మాణం పేరుతో బాబ్రీ మసీదును కూల్చివేసిన హిందూత్వ శక్తులు.. ఇప్పుడు సంభాల్‌లోని షాహీ జామా మసీదును టార్గెట్ చేస్తున్నాయని అంటున్నారు. ఇందులో భాగంగానే అయోధ్యలోని ఫార్ములాను హిందూత్వ శక్తులు పాటిస్తున్నాయని చెప్తున్నారు. వారణాసిలోని జ్ఞాన్‌వాపీ, మథురలోని షాహీ ఈద్గా కేసుల్లోనూ ఇదే సారుప్యతను చూడొచ్చని వారు అంటున్నారు. మసీదు ఉన్న ప్రాంతంలో ఆలయం ఉండేదంటూ మొదట కోర్టును ఆశ్రయించటం, ఆ తర్వాత సర్వేలకు న్యాయస్థానాలు ఆదేశించిటం వంటివి ఇందులో కనిపిస్తాయని అంటున్నారు. ఇప్పుడు సంభాల్ మసీదు విషయంలోనూ ఇదే జరుగుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

'అయోధ్య అంశంతో రాజకీయంగా లబ్ది పొందిన బీజేపీ'

రామ జన్మభూమిలో ఆలయ నిర్మాణం పేరుతో హిందూత్వ శక్తులు 1990 దశకంలో తీవ్ర ప్రయత్నాలనే చేశాయి. అయోధ్యలోని బాబ్రీ మసీదు ప్రాంతంలో రామ మందిర నిర్మాణం జరపాలంటూ ఆరెస్సెస్, వీహెచ్‌పీ, శివసేన, బీజేపీ వంటి రాజకీయ పార్టీలు, హిందూత్వ సంస్థలు సృష్టించిన అలజడి, విధ్వంసం అంతా, ఇంతా కాదు. చివరకు అది, 1992లో బాబ్రీ మసీదు కూల్చివేతకు దారి తీసి, పోలీసుల కాల్పులు, మత అల్లర్లతో తీవ్ర హింసాత్మక పరిస్థితులకు కారణమైంది. అనంతరం ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరటం.. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత సర్వోన్నత న్యాయస్థానంరామ మందిర నిర్మాణానికి మార్గం సుగమం చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. అయితే, ఈ రామ మందిర నిర్మాణ అంశం.. బీజేపీకి రాజకీయంగా ఎదగటానికి తీవ్రంగా దోహదం చేసిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

అప్పటి అయోధ్య, ప్రస్తుతం సంభాల్ ల మధ్య సారుప్యతలు ఉన్నాయని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. అయోధ్యలో బాబ్రీ మసీదును టార్గెట్ చేసిన హిందూత్వ శక్తులు, చివరకు తమ పంతం నెగ్గించుకున్నాయనీ.. అదే రీతిలో సంభాల్‌లోని షాహీ జామా మసీదును లక్ష్యంగా చేసుకొనే ప్రయత్నాలు ఇప్పుడక్కడ జరుగుతున్నాయని అంటున్నారు. దీనికి తోడు రాష్ట్రంలోని యోగి సర్కారు.. ఒక వర్గం ప్రజలను పట్ల వ్యవహరిస్తున్న కఠిన తీరు కూడా సంభాల్‌లోని హింసలో ప్రతిబింబిస్తున్నదని చెప్తున్నారు.

రెండో సర్వేతో చెలరేగిన హింస

ఈనెల 24న అక్కడి షాహీ జామా మసీదులో అధికారుల సర్వే విషయమై అక్కడి స్థానికులు వ్యతిరేకించటం, ఆ తర్వాత పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర ఘర్షణ పరిస్థితులు తలెత్తిన విషయం విదితమే. ఆందోళన చేస్తున్న స్థానికులను కట్టడి చేయటానికి పోలీసులు భాష్పవాయువును ప్రయోగించటమే గాక కాల్పులు సైతం జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురు ముస్లింలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు, పోలీసులతో మొత్తం 30 మందికి పైగా గాయాలైనట్టు సమాచారం.

ఆ తర్వాత ఈ అంశం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. రాజకీయంగానూ విమర్శలకు దారి తీసింది. ఈ హింసాత్మక ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ.. బీజేపీ బాధ్యత తీసుకోవాలని అన్నారు. యూపీలోని యోగి ప్రభుత్వంపై అక్కడి ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అసలు ఘటనతోనే సంబంధం లేని తమ పార్టీ ఎంపీ జియాఉర్ రహ్మాన్, స్థానిక ఎమ్మెల్యే కుమారుడిపై కేసులు పెట్టటాన్ని తప్పుబట్టారు. కుట్రతో ఒక ప్రణాళిక ప్రకారం అల్లర్లు జరిగేలా చేసి, వారిపై కేసులు నమోదు అయ్యేలా చేసిందని యోగి సర్కారుపై ఎస్పీ ఆరోపణ.

యూపీలోని అయోధ్య అంశంలోనూ ఇదే విధమైన హింస చెలరేగి, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిందనీ, ఇప్పుడు సంభాల్ కూడా అవే పరిస్థితులను ఎదురు చూస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ విషయంలో పాలక యంత్రాంగాలు తటస్థంగా వ్యవహరించి అందరి మనోభావాలను గౌరవించాలని వారు సూచిస్తున్నారు.

జిల్లా యంత్రాంగం, పోలీసులుపై మృతుల కుటుంబాలు ఆగ్రహం

అల్లర్ల సమయంలో స్థానిక జిల్లా యంత్రాంగం, పోలీసులు వ్యవహరించిన తీరుపై మృతుల కుటుంబీకులు, స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సర్వేకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న గుంపుపై పోలీసులు కాల్పులు జరిపారని అంటున్నారు. మసీదు మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మెన్, లాయర్ జాఫర్ అలీ సైతం అధికారులు వ్యవహరించిన తీరును ఎత్తి చూపారు. మసీదులోని వాటర్ ట్యాంకును సబ్-డివిజనల్ మేజిస్ట్రేటు ఖాళీ చేయించి, దానిని తనిఖీ చేయాలని చెప్పటంతో నిరసనకారుల్లో ఆందోళన వ్యక్తమైందని తెలిపారు. మసీదుల్లో తవ్వకాలు జరుపుతారేమోనని స్థానికులు భావించారని చెప్పారు.

'టియర్‌గ్యాస్.. రబ్బర్ బుల్లెట్లే ప్రయోగించాం'

మొరాదాబాద్ డివిజనల్ కమిషనర్ అంజనేయ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. పోలీసుల మీదకు రాళ్లు విసిరిన నిరసనకారులను చెదరగొట్టటానికే పోలీసులు కేవలం టియర్ గ్యాస్, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారని అన్నారు. చనిపోయినవారి శరీర భాగాలకు అయిన గాయాలు పోలీసులు ఉపయోగించే ఆయుధాల వల్ల కాలేదని శవపరీక్ష నివేదికలు చెప్తున్నాయని బుధవారం ఆయన తెలిపారు. వారి శరీరంలో ఎలాంటి బుల్లెట్లూ కనిపించలేదని చెప్పారు.

సామాజిక మాధ్యమాల్లో పోలీసు కాల్పుల వీడియో వైరల్

అధికారుల వాదన ఇలా ఉంటే.. పోలీసులు తుపాకులతో కాల్పులు జరుపుతున్నటువంటి కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావటం గమనార్హం. దీంతో, అధికారులు, పోలీసుల వాదనల పట్ల అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. అయితే, ఈ వీడియోకు సంబంధించి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉన్నది.

రెండోసారి సర్వేపై మాకు సమాచారం లేదు : స్థానికులు

అయితే, రెండో సర్వే కోసం నవంబర్ 24న అధికారులు మసీదు వద్దకు చేరుకోవటంతో సంభాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అది తీవ్ర హింసకు దారి తీసింది. అయితే, తమకు ఈ సర్వే గురించి సమాచారం లేదని స్థానికులు చెప్పారు. రెండోసారి సర్వే విషయంలో పోలీసులు, జిల్లా యంత్రాంగం అత్యుత్సాహం ప్రదర్శించాయనీ, నవంబర్ 19 నాటి సర్వే కంటే పెద్ద మొత్తంలో పోలీసులు మసీదు వద్ద మోహరించారని మసీదుకు దగ్గరలో నివసించే స్థానికుడు ఇష్తియాక్ హుస్సేన్ తెలిపాడు. మమ్మల్ని ఇండ్లల్లోనే ఉండాలనీ, కిటికీలు కూడా తెరవొద్దంటూ అధికారులు, పోలీసులు ఆదేశించారని చెప్పాడు. రెండో సారి జరిపిన సర్వే గురించి తమకెవరికీ సమాచారం లేకపోవటంతో, ఏదో జరగబోతున్నదన్న ఆందోళన, భయం అందరిలో నెలకొన్నదనీ, దీంతో మసీదుకు వెళ్లే దారి పెద్ద జనంతో నిండిపోయిందని స్థానికులు తెలిపారు. రెండోసారి జరిపిన సర్వే సమయంలో హిందూ పిటిషనర్ల తరఫున 20 మంది మసీదులోకి వెళ్లారనీ, ముస్లిం సమాజం నుంచి జాఫర్ అలీ ఒక్కడే ఉన్నాడని చెప్పారు. హింసలో చనిపోయిన మృతుల కుటుంబీకులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమ,తమ పిల్లలు, తల్లిదండ్రుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నిస్తున్నారు.

'కాల్పులు జరపటంపై చర్చించుకున్న అధికారులు'

గుంపుపై కాల్పులు జరపాలని పోలీసు అధికారులు, జిల్లా మేజిస్ట్రేటు చర్చించుకుంటున్న సమయంలో తాను ఉన్నానని జాఫర్ అలీ చెప్పారు. ఈ వ్యాఖ్యలు చేసిన కొన్ని గంటలకే పోలీసులు జాఫర్ అలీని కస్టడీలోకి తీసుకోవటం గమనార్హం. గుంపు కాల్పులు జరిపిందని పోలీసులు చెప్తున్నారనీ, అయితే నిరసనకారులు ఒకరినొకరు చంపుకుంటారని ఆయన అన్నారు. హింసాత్మక ఘటనల అనంతరం ఇప్పుడు ఈ వాదన సంభాల్‌లోని ముస్లిం సమాజంలో వినిపిస్తున్నది. పోలీసు వాదనల్లో లాజిక్ లేదనీ, తొందరపాటుగా సర్వేకు ఆదేశించి, నిర్వహించిన విధానం ముస్లిం సమాజాన్ని టార్గెట్ చేస్తున్నదనటానికి ఒక రుజువని అక్కడి స్థానికులు అంటున్నారు.

హింసకు ఎలా దారి తీసింది?

ప్రస్తుతం మసీదు ఉన్న ప్రాంతంలో హిందూ ఆలయం ఉండేదని హిందూ వర్గం వాదన. 1526 ప్రాంతంలో మొఘల్ పాలకుడు బాబర్ ఈ ప్రాంతంలో మసీదును కట్టాడని అంటున్నారు. మసీదులోకి హిందువులకు అనుమతివ్వాలంటూ సంభాల్ జిల్లా సెషన్స్ కోర్టులో పిటిషన్ వేశారు. సివిల్ జడ్జి ఆ పిటిషన్ విచారణకు ఆమోదించారు. అయితే, ఈ కేసు కూడా వారణాసిలోని జ్ఞాన్‌వాపీ, మథురలోని షాహీ ఈద్గా నమోదైన పిటిషన్ల వంటివేనని పరిశీలకులు చెప్తున్నారు. సంభాల్ కేసులోని ఎనిమిది మంది పిటషనర్లలో హరి శంకర్ జైన్ కూడా ఒకరు. వారణాసి వివాదంలో ఈయన కూడా ఒక పిటిషనర్, లాయర్ కావటం గమనార్హం.

నవంబర్ 19న పిటిషన్ దాఖలు కాగానే, పరిస్థితులు చకచకా మారిపోయాయి. మసీదు సర్వేకు కోర్టు ఆదేశాలిచ్చింది. నవంబర్ 29 లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాల అనంతరం కొన్ని గంటల తర్వాత అదే రోజు(నవంబర్ 19న) అధికారులు మొదటి సర్వేను జరిపారు. అయితే, ముస్లింలకు అప్పీలుకు అవకాశం లేకుండా న్యాయస్థానం ఈ ఉత్తర్వును హడావుడిగా జారీ చేసిందని జాఫర్ అలీ అన్నారు.

ఫాసిజాన్ని నిర్మూలించాలి

• వెనిజులా పిలుపు

• అంతర్జాతీయంగా ఫాసిస్ట్ వ్యతిరేక భావజాలాన్ని పెంపొందించేందుకు కమిటీ ఏర్పాటు

కారకస్ : ఫాసిస్ట్ వ్యతిరేక, వలసవాద, సామ్రాజ్యవాద వ్యతిరేక విలువలకు రక్షణగా ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలను ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు వెనిజులా ప్రభుత్వం అంతర్జాతీయ ఫాసిస్ట్ వ్యతిరేక భావజాలాన్ని పెంపొందించే కమిటీని ఏర్పాటు చేసింది. ఫాసిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు ఈ కమిటీ పనిచేస్తుందని పేర్కొంది. అధ్యక్షుడు నికొలస్ మదురో చేసిన ప్రతిపాదనతో ఈ చొరవను చేపట్టారు. కమిటీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వెనిజులా విదేశాంగ మంత్రి యాన్ గిల్ మాట్లాడుతూ, ఈ విలువల కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరినీ సమీకరించాలని, ఫాసిజాన్ని కచ్చితంగా ఓడించే లక్ష్యంతో అంతర్జాతీయ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని పిలుపిచ్చారు. పశ్చిమ దేశాల్లో ఫాసిజం ముప్పు బాగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ఫాసిస్ట్ వ్యతిరేక, వలసవాద వ్యతిరేక ప్రయోజనాల కోసం పనిచేయాలని కోరారు. 75 దేశాలకు చెందిన దాదాపు 1000మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మికులపై తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు సామ్రాజ్యవాదం ఈ ఫాసిజాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తోందని గిల్ విమర్శించారు. అదే రీతిలో భయానకతను నిర్మూలించడానికి సోషలిజం ఒక్కటే మార్గమని ఉద్బోధించారు. సామ్రాజ్యవాదం సేవలో ఈ ఫాసిజం భావజాలం తరిస్తున్నదని వ్యాఖ్యానించారు. ప్రజలపై ఆధిపత్యాన్ని చెలాయించడానికి, వారి వనరులను కొల్లగొట్టడానికి ఇది ప్రయత్నిస్తోందన్నారు. ప్రపంచం నేడు కీలకమైన మలుపులో వుందని, మానవుని మనుగడ స్వేచ్ఛగా వుందని అన్నారు. మానవులపై గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు, సుదీర్ఘ కాలం సాగించేందుకు, దేశాల సహజ వనరునుల లూటీ చేసేందుకు, కేవలం కొద్దిమంది ప్రయోజనాల కోసం అందరినీ దోపిడీ చేసేందుకు ఫాసిజం దోహదపడుతోందని విమర్శించారు. మన ప్రజల కష్టాలకు, రుగ్మతలకు మూల కారణం వలసవాదమేనని స్పష్టం చేశారు. 1945లో ఫాసిజాన్ని దాదాపుగా ఓడించినా, ఆనాటి బూర్జువా వ్యవస్థలు, పెత్తందారుల్లో అది విలీనమై పోయిందని అన్నారు. తిరిగి ప్రజలపై ఆధిపత్యం చెలాయించేందుకు ఆవిర్భవిస్తోందన్నారు. ఈ సందర్భంగా గాజాపై ఇజ్రాయిల్ దాడులు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం గురించి గిల్ ప్రస్తావించారు. నాజీవాదానికి అవశేసంగా ఉక్రెయిన్ మిగిలిందని వ్యాఖ్యానించారు. ఆ దేశానికి అమెరికా మద్దతునివ్వడం సిగ్గుచేటన్నారు. సామ్రాజ్యవాదం, విద్వేషాలు లేని మెరుగైన ప్రపంచం కోసం పోరాడాలని, ఇది సుదీర్ఘమైన పోరాటమే అయినా మానవుడు కోసం, న్యాయం, శాంతి కోసం చేసే పోరాటం కాబట్టి అందమైన పోరాటమని వ్యాఖ్యానించారు.

ట్రంప్ హెచ్చరికల వల్ల అమెరికాకూ నష్టమే !

4లక్షల ఉద్యోగాలకు కోత పడుతుందని మెక్సికో హెచ్చరిక

మెక్సికో సిటీ : తాను అధికారంలోకి వచ్చిన వెంటనే టారిఫ్‌లను భారీగా పెంచుతామని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో మెక్సికో కూడా దీటుగానే స్పందించింది. అమెరికా టారిఫ్‌లు పెరిగితే మెక్సికో కూడా టారిఫ్‌లను పెంచుతుందని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెన్‌బామ్ చెప్పారు. బుధవారం ఒక పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో ప్రాంతీయ వాణిజ్య యుద్ధం ఆరంభమైందని ఆర్థిక శాఖ మంత్రి మార్సెలో ఎబ్రార్డ్ హెచ్చరించారు. దీనివల్ల పెద్ద సంఖ్యలో అమెరికన్ కార్మికులు నష్టపోతారని, అమెరికాలో దాదాపు 4లక్షల ఉద్యోగాలను మూల్యంగా చెల్లించాల్సి వస్తుందని అన్నారు. మెక్సికోలో అమెరికా కార్ల తయారీ ప్లాంట్ల నుండి అందిన గణాంకాలపై చేసిన అధ్యయనం వివరాలను ఈ సందర్భంగా వివరించారు. కేవలం కార్మికులే కాదని, అమెరికా వినియోగదారులు కూడా దీనివల్ల ప్రభావితమవుతారని హెచ్చరించారు. అమెరికాలో బాగా ప్రజాదరణలో వుండే ట్రక్కులు మెక్సికోలో తయారవుతాయని చెప్పారు. ట్రంప్ టారిఫ్‌లను పెంచితే ఒక్కో కొత్త వాహనానికి 3వేల డాలర్లు అదనంగా ఖర్చవుతుందన్నారు. ఇటువంటి బెదిరింపులన్నీ ఆమోదయోగ్యం కానివని షెన్‌బామ్ వ్యాఖ్యానించారు. ట్రంప్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ఆమె సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. అమెరికా-మెక్సికో సరిహద్దు పొడవునా జరిగే వలసలపై చర్చించినట్లు చెప్పారు. ట్రంప్ భయాందోళనలను పోగొట్టేందుకు తాను ప్రయత్నించానని ఆమె తెలిపారు.

పెరూ ఎడారిలో 1.2కోట్ల సంవత్సరాల నాటి మొసలి శిలాజం

లిమా : శిలాజ మొక్కలు, జంతువులపై పరిశోధనలు చేసే శాస్త్రవేత్తలు పెరూ దీవిలో 1.2కోట్ల సంవత్సరాల నాటి మొసలి శిలాజాన్ని బుధవారం కనుగొన్నారు. చేపలను తినే ఈ మొసలి దాదాపు మూడు మీటర్లు అంటే దాదాపు 10 అడుగుల పొడవుంది. పెరూ రాజధాని లిమాకు 350కిలోమీటర్ల దూరంలో గల ఒకూకేజ్ ఎడారిలో దీన్ని 2023 చివరిలో కనుగొన్నారు. ఇది పూర్తిగా ఎదగని మొసలి అని, ఎదగకుండానే ముందే చనిపోయిందని, ఇటువంటి దాన్ని మొదటిసారిగా కనుగొన్నామని మారియో గామర్రా ఒక పత్రికా సమావేశంలో చెప్పారు. ఈనాటి మొసళ్ళకు పూర్తి భిన్నమైన రూపంలో దీని కపాలం, దవడలు వున్నాయన్నారు. దీనికి దాదాపుగా దగ్గరగా వచ్చే బంధువు అంటే భారతీయ ఘరియల్ అని చెప్పుకోవచ్చునని ఆయన తెలిపారు. పెరూలోని ఈ ఎడారిలో శిలజాలు ఎక్కువగా వుంటాయి. 5 నుండి 23 మిలియన్ల సంవత్సరాల నాటి కాలానికి చెందిన నాలుగు కాళ్ల పొట్టి వేల్స్, డాల్ఫిన్లు, షార్క్‌లు , ఇతర జంతువుల శిలాజాలు గతంలో ఇక్కడ లభ్యమయ్యాయి.

న్యాయస్థానాల్లో 5 వేలకు పైగా ఖాళీలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

న్యాయస్థానాల్లో 5 వేలకు పైగా ఖాళీలు ఉన్నట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సబార్డినేట్, జిల్లా కోర్టులు 5,000 మందికి పైగా న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయాల్సివుందన్నారు. అలాగే 25 హైకోర్టుల్లో 360 కంటే ఎక్కువ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లి పదవీ విరమణ చేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టులో రెండు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాలు, హైకోర్టుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్న కారణంగా.. అఖిల భారత న్యాయ సేవ (ఎఐజెఎస్) ఏర్పాటు ముందుకు సాగడం లేదని ఆయన తెలిపారు.

11 నెలల్లోనే 9 లక్షలపైగా కేసులు పెండింగ్ : దిగువ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య 11 నెలల్లో 9 లక్షలకు పైగా పెరిగిందని తెలిపారు. 2024 జనవరి 1 నాటికి వివిధ దిగువ కోర్టుల్లో 4.44 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉండగా, ఇవి నవంబర్ 1 నాటికి 9.22 లక్షలకు పెరిగియాని తెలిపారు.

పురోభివృద్ధిలో దేశ రక్షణ రంగం

• రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఉదకమండలం : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యాక్రమం కారణంగా దేశం వేగంగా వృద్ధి చెందుతోందని, ప్రత్యేకించి రక్షణ సాంకేతికత విషయాల్లో పురోభివృద్ధి చెందుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం పేర్కొన్నారు. తమిళనాడులో నీలగిరి సమీపాన కూనూర్‌లోని వెల్లింగ్టన్‌లో డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ (డిఎస్ఎస్‌సి) జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. డిఎస్ఎస్‌సిలో 28 దేశాలకు చెందిన 38 మంది అంతర్జాతీయ స్టూడెంట్ ఆఫీసర్లు కూడా వున్నారు. రక్షణ తయారీ కేంద్రంగా భారత్ అభివృద్ధి చెందుతోందని, ఈ విషయాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాయని ఆమె అన్నారు. రక్షణ ఎగుమతుల్లో అగ్రగామిగా వుంటూ విశ్వసనీయమైన రక్షణ భాగస్వామిగా మారుతోందన్నారు. హెచ్ఎఎల్, డిఆర్‌డిఓ వంటి సంస్థలు కొత్త ప్రామాణికాలను రూపొందిస్తున్నాయన్నారు. ప్రస్తుతం వందకు పైగా దేశాలకు భారత్ రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోందన్నారు. త్రివిధ బలగాల్లో మరింత ఎక్కువ మంది మహిళా అధికారులు ప్రవేశించాలని ఆమె ఆకాంక్షించారు. అంతకుముందు వెల్లింగ్టన్‌లోని యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛాలుంచి ఆమె నివాళులు అర్పించారు.

అణు జలాంతర్గామి నుండి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం

భారత నావికాదళంలోకి కొత్తగా తీసుకున్న అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుండి 3500 కిలోమీటర్ల దూరంలో లక్ష్యాన్ని ఛేదించగల కె-4 బాలిస్టిక్ క్షిపణిని గురువారం నేవీ ప్రయోగించింది. ఈ పరీక్షా ఫలితాలను విశ్లేషిస్తున్నట్లు రక్షణ వర్గాలు తెలిపాయి. ఆగస్టులో విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ జలాంతర్గామిని నేవీలోకి తీసుకున్నారు. పూర్తి స్థాయిలో క్షిపణి ప్రయోగాన్ని చేపట్టడానికి ముందుగా నీటి అడుగున వేదికలపై నుండి క్షిపణిని ప్రయోగించే ట్రయల్స్‌ను కూడా డిఆర్‌డిఓ విస్తృతంగా చేపట్టింది.

తెలుగు రాష్ట్రాల్లో రెట్టింపు వ్యాపారం లక్ష్యం

•వైద్య బీమాలో స్టార్ హెల్త్‌కు 33 శాతం వాటా •ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ వెల్లడి

బిజినెస్

నవ తెలంగాణ - హైదరాబాద్

వైద్య బీమా రంగంలో స్టార్ హెల్త్ 33 శాతం మార్కెట్ వాటాతో లీడర్‌గా ఉందని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆ సంస్థ సీనియర్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ కెబిబి శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. గడిచిన ఐదేండ్లలో తెలుగు రాష్ట్రాల్లో రూ. 3,330 కోట్ల క్లెయిమ్‌లను పరిష్కరిం చామన్నారు. తెలంగాణ, ఏపీలో 100 శాఖలతో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఇక్కడ వచ్చే నాలుగేళ్లలో రెట్టింపు వ్యాపారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. దేశంలో ప్రతీ సెకన్‌కు 10 క్లెయిమ్‌లను పరిష్కరిస్తున్నా మన్నారు. సంస్థ ఏర్పడినప్పటి నుంచి కోటి పైగా క్లెయింలను సెటిల్ చేశామన్నారు. ఇందులో 74 శాతం క్యాష్‌లెస్ అన్నారు. ఆరు లక్షల ఏజెంట్లతో గతేడాది రూ.15,254 కోట్ల స్థూల ప్రీమియం వసూలు చేశామని.. ఈ ఏడాది రూ.18వేల కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. "వ్యా పార కార్యకలాపాల రీత్యా తెలుగు రాష్ట్రాలు స్టార్ హెల్త్‌కు చాలా కీలకమైనవి. బీమా విస్తృతిని పెంచడానికి ఎపిని దత్తత తీసుకున్నాము.



వైవిధ్యమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన, సరళమైన బీమా సొల్యూషన్స్‌ను అందించడం లో స్టార్ హెల్త్ నిబద్ధతను కలిగి ఉంది. తెలుగు రాష్ట్రాల్లో 1848 హాస్పిటల్స్ నెట్‌వర్క్ ను కలిగి ఉన్నాము." అని శ్రీనివాస్ తెలిపారు.

వైద్య బీమాలోకి ఎల్ఐసీ..!


ముంబయి : దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఆరోగ్య బీమా రంగంలోకి ప్రవేశించడానికి కసరత్తు చేస్తోంది. ఇందుకోసం మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో 50 శాతం వాటా కొనుగోలుకు చర్చలు జరుపు తోంది. ప్రస్తుతం మణిపాల్ సిగ్నా హెల్త్ అనేది మణిపాల్ ఎడ్యుకేషన్, మెడికల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్ సం యుక్త భాగస్వామ్యంలో నడుస్తోంది. ఇందులో మణిపాల్ గ్రూపునకు 51 శాతం, సిగ్నాకు 49 శాతం చొప్పున వాటా ఉంది. ఎల్ఐసీ వాటా కొనుగోలు చేయాల్సి వస్తే.. ఆ రెండు సంస్థలు సమానంగా తమ వాటాను తగ్గించుకోను న్నాయి. ఇందులో రూ.2,000 కోట్ల వరకు ఎల్ఐసీ పెట్టుబడి పెట్టనుందని అంచనా. ప్రస్తుతం ఈ చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని సమాచారం.

ట్రేడింగ్ తేలిక కోసం షేర్.మార్కెట్ 'షీట్స్'

ముంబయి : ట్రేడింగ్ అనుభవాన్ని మరింత తేలిక చేసే రీతిలో డిస్కౌంట్ బ్రోకింగ్ కోసం షీట్స్‌ను ప్రవేశపెట్టినట్టు షేర్.మార్కెట్ తెలిపింది. ట్రేడింగ్ అనుభవాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లి, అవగాహనతో కూడిన పెట్టుబడి నిర్ణయాలు తీసుకునేందుకు షీట్స్ యూజర్లకు వీలు కల్పిస్తుందని ఫోన్‌పేకు చెందిన ఈ సంస్థ పేర్కొంది. బ్రోకింగ్ రంగంలోనే మొదటిసారిగా షీట్స్‌ను ఆవిష్కరిస్తున్నామని తెలిపింది. రాబోయే రోజుల్లో మరిన్ని అత్యాధునిక ఫీచర్లను ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించింది.

ఒప్పో కె12ఎక్స్‌లో 5లక్షల యూనిట్ల విక్రయం

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ ఒప్పో తన కె12ఎక్స్ 5జి మోడల్‌లో 5 లక్షల యూనిట్లను విక్రయించినట్లు వెల్లడించింది. రూ.15లోపు విలువ కలిగిన ఈ ఫోన్లను గడిచిన సెప్టెంబర్, అక్టోబర్‌లోనే ఈ స్థాయి అమ్మకాలు జరిపినట్టు పేర్కొంది. ఇందులో 32 ఎంపి ఎఐ డ్యూయల్ కెమెరాను ఉపయోగించింది. 6జిబి ర్యామ్, 128జిబి ధరను రూ.12,999గా, 8జిబి ర్యామ్, 256జిబి ధరను రూ.15,999గా నిర్ణయించింది.



హైటెక్స్‌లో ఘనంగా పౌల్ట్రీ ప్రదర్శన

నవ తెలంగాణ - హైదరాబాద్

దక్షిణాసియాలోనే అతిపెద్ద అంతర్జాతీయ పౌల్ట్రీ ప్రదర్శన హైదరాబాద్‌లో జరుగుతోంది. హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన 16వ ఎడిషన్ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో నవంబర్ 29 వరకు కొనసాగనుందని ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపిఇఎంఎ), పౌల్ట్రీ ఇండియా వెల్లడించాయి. దీనికి అనుబంధంగా మంగళవారం నాలెడ్జ్ డే టెక్నికల్ సెమినార్ జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

"అన్‌లాకింగ్ పౌల్ట్రీ పొటెన్షియల్" అనే అంశంపై నెట్‌వర్కింగ్, విజ్ఞానాన్ని పంచుకునేందుకు, అంతర్జాతీయ పౌల్ట్రీ పరిశ్రమలో వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించడానికి ఈ అంతర్జాతీయ పౌల్ట్రీ పరిశ్రమ ఒక వేదిక కానుంది.

50కి పైగా దేశాల నుంచి సుమారు 400 మంది ప్రదర్శకులు ఇందులో పాల్గొన్నారు. కోళ్ళ పరిశ్రమ రైతులు, ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ఇంటిగ్రేటర్లు, ప్రపంచ పౌల్ట్రీ నిపుణులు సహా దాదాపు 40,000 మంది సందర్శకులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. కోళ్ళ పరిశ్రమ నిర్వహణ, ఆరోగ్యం, పోషణ, ఉత్పత్తి సాంకేతికతలలో తమ ఆవిష్కరణలను ప్రదర్శించడానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ ఉత్పత్తులను ప్రదర్శించాయని ఐపిఇఎంఎ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ తెలిపారు.

సంక్షోభ హాస్టళ్లుగా సంక్షేమ హాస్టళ్లు

- విద్యాశాఖ గాలికి..ఢిల్లీ చుట్టూ సీఎం చక్కర్లు : డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తన దగ్గర హోం, సాంఘిక సంక్షేమం, విద్య, మున్సిపల్ లాంటి ముఖ్యమైన శాఖలను తన దగ్గర పెట్టుకుని పాలనను గాలికొదిలేసి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై హైకోర్టు మొట్టికాయలు వేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారు వచ్చిన తర్వాత గురుకుల పాఠశాలల్లో 51 మంది విద్యార్థులు చనిపోయారనీ, 23 మంది చిన్నారులు బలవన్మరణానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పది మంది విద్యార్థులు అనుమానాస్పద రీతిలో మరణించారని తెలిపారు. నలుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో, 14 మంది అనారోగ్యంతో చనిపోయారని వివరించారు. సంక్షేమ హాస్టళ్లలో ప్రతిపక్షాలు కుట్రచేసి పిల్లల్ని చంపేస్తున్నరంటూ మంత్రి సీతక్క మాట్లాడటాన్ని తప్పుబట్టారు. ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థులు అవస్థలు పడుతుంటే ఆకునూరి మురళి, కోదండరాం వంటి విద్యావేత్తలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ దారిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది దూప్ ఫైట్ అన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి శిక్ష పడకుండా బీఆర్ఎస్ పార్టీ కాపాడితే కాంగ్రెస్ కేసీఆర్ కుటుంబాన్ని రక్షిస్తున్నదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ధరణి పోర్టల్, టీఎస్ పీఎస్సీ నియామకాల్లో అవినీతికి పాల్పడితే..ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా, మూసీ, పాలమూరు-రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టు అంచనాల పెంపు, ధాన్యం కొనుగోళ్లలో అవినీతికి తెరలేపిందని విమర్శించారు. మీడియా సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన భద్రతకు 'సంరక్ష'

- రైల్వేలో మొబైల్ అప్లికేషన్ ప్రారంభం

నవతెలంగాణ -హైదరాబాద్

ప్రయాణికుల భద్రత కోసం తీసుకొంటున్న చర్యలలో భాగంగా గురువారం పాన్-ఇండియా 'సంరక్ష' మొబైల్ అప్లికేషన్ ప్రారంభించారు. భారతీయ రైల్వేలోని ఫ్రంట్‌లైన్ భద్రతా కేటగిరీ సిబ్బంది సామర్థ్యాన్ని పెంచడం ద్వారా రైల్వే భద్రతను మెరుగుపరచడం ఈ మొబైల్ అప్లికేషన్ యొక్క ముఖ్య ఉద్దేశంగా దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

ఆపరేషన్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ సభ్యులు రవీందర్ గోయల్ భారతీయ రైల్వేలోగల అన్నిప్రధాన కార్యాలయాలకు సంబంధించిన ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్లు, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్లు, డివిజనల్ రైల్వేమేనేజర్లు ఇతర అధికారుల సమక్షంలో న్యూఢిల్లీ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సంరక్ష మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించారు. ఈ అప్లికేషన్‌ను 2013 బ్యాచ్ ఐఆర్‌టీఎస్ ఆఫీసర్ దిలీప్‌సింగ్ రూపొందించారు. ఈ సందర్భంగా నాగ్‌పూర్ డివిజన్ రైల్వే మేనేజర్ నమితా త్రిపాఠి పైలట్ ప్రాజెక్ట్‌ను నాగ్‌పూర్ డివిజన్‌లో అమలు చేస్తూ ఈ ప్రాజెక్టు పనితీరుపై మిగతా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ ప్రాజెక్టును ప్రస్తుతం రైల్వే బోర్డు భారతీయ రైల్వేలోని అన్నిజోన్లల్లో మొదట ఎంపిక చేసిన 16 డివిజన్లల్లో ఈ యాప్‌ను ప్రారంభించాలని నిర్ణయించింది. దక్షిణ మధ్య రైల్వేలో ఈ సంరక్ష మొబైల్ అప్లికేషన్ ఉపయోగించి భద్రతా కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయడానికి హైదరాబాద్ డివిజన్ ఎంపిక చేశారు. ఈ అప్లికేషన్ సమాచార సాంకేతికత మేళవింపుతో భవిష్యత్తులో రైల్వే ఉద్యోగుల శిక్షణ, సామర్థ్యం పెంపునకు సమర్థవంతమైన కృత్రిమ మేధస్సు(ఏఐ) డేటా అనలిటిక్స్ భారతీయ రైల్వే యొక్క డొమైన్ పరిజ్ఞానాన్ని అనుసంధానిస్తుంది. ఇది స్మార్ట్ లెర్నింగ్, ఫీడ్‌బ్యాక్ మెకానిజంను కలిగి ఉంటుందని అధికారులు తెలిపారు.

విభజన హామీల కోసం అలుపెరుగని పోరాటం

- హక్కుల సాధన దిశగా ప్రజాప్రభుత్వ కార్యాచరణ
- తయారీ యూనిట్‌గా అప్‌గ్రేడ్ అయిన కాజీపేట ఓవర్‌హాలింగ్ వర్క్‌షాపు
- సాకారమవుతున్న కాజీపేట రైల్వే డివిజన్
- ఇప్పటికే టెక్నికల్ సెంటర్, మామునూరు ఎయిర్ పోర్టులతో ఇనుమడించిన వరంగల్ ఖ్యాతి : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని ఒక్కో హామీని పోరాడి సాధించుకుంటున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కాంగ్రెస్ పోరాట ఫలితంగానే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో భాగంగా తయారీ యూనిట్‌ను కేంద్రం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కాజీపేట రైల్వేస్టేషన్‌కు డివిజన్ హోదాను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణను ప్రారంభించడం యావత్ తెలంగాణ ప్రజలకు గర్వకారణమన్నారు. మానుఫాక్చరింగ్ యూనిట్, రైల్వే డివిజన్ లతో ఉమ్మడి వరంగల్ జిల్లా మాత్రమే కాకుండా యావత్ తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోవడానికి జవసత్వాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సంకల్పంతో విభజన చట్టంలోని మిగతా హామీల అమలుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అలుపెరగని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్టును సాకారం చేసుకోవడం అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. ఖిలా వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న టెక్నికల్ సెంటర్, ఎంజీఎండీ అడిక్షన్ సెంటర్ ఓరుగల్లు ఖ్యాతిని ఇనుమడింపజేశాయని తెలిపారు. 2041 మాస్టర్ ప్లాన్ లో భాగంగా వరంగల్ సమగ్రాభివృద్ధికి మంజూరు చేసిన రూ. 4,962.47 కోట్లతో అమలు చేస్తున్న ప్రణాళికలు ఓరుగల్లు నగర రూపురేఖల్ని మార్చుతాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ నగరం ఆవిర్భవించే రోజు మరెంతో దూరంలో లేదని స్పష్టం చేశారు.

పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల్లో పలు సబ్జెక్టులకు అభ్యర్థుల ఎంపిక


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని సాంకేతిక విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులకు సంబంధించి పలు సబ్జెక్టులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) అభ్యర్థులను ఎంపిక చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్, లెటర్ ప్రెస్ లెక్చరర్ (ప్రింటింగ్ టెక్నాలజీ), ఆర్కిటెక్చర్ ఇంజినీరింగ్, జియాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టులకు సంబంధించిన పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలను www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో 247 లెక్చరర్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ ఏడో తేదీన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

పెద్దల అవసరాలకు పేదల భూములు

ఇప్పటికే నాలుగెకరాల్లో డంపింగ్ యార్డ్

- పోలీసులకంటూ మరో నాలుగెకరాలు
- 70 ఏండ్ల క్రితం పేదలకు పంచిన భూములు
- విలువ పెరగగానే ప్రభుత్వం సాగు భూముల్ని లాక్కుంటున్న వైనం






నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పెద్దల అవసరాల పేర పేదల భూముల్ని లాక్కోవడం పరిపాటిగా మారింది. ఇప్పటికే ప్రకృతి వనాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, క్రీడా ప్రాంగణాలంటూ పేదలకిచ్చిన అసైన్డ్ భూముల్ని లాక్కున్నారు. తాజాగా డంపింగ్ యార్డుల పేరిట కూడా పేదలు సాగు చేసుకునే భూముల్ని గుంజుకుంటున్నారు. డంపింగ్ యార్డు పోలీసులు, జర్నలిస్టులు, ప్రభుత్వ అవసరాలంటూ దళితులు, బీసీలకున్న కొద్దిపాటి భూముల్ని ప్రభుత్వం లాక్కుంటోంది. సంగారెడ్డి జిల్లా కేంద్రానికి కూతవెట్టు దూరంలో ఉన్న పసల్వాది గ్రామంలో డంపింగ్ యార్డు, పోలీసులు, జర్నలిస్టుల కోసమని పేద కుటుంబాలకున్న కొద్దిపాటి భూముల్ని అధికారులు అప్పనంగా లాగేసుంటున్నారు. పంటలు పండే భూముల్ని తీసుకుని రోడ్డున పడేస్తే తాము బతికేదెట్ల అంటూ బాధిత కుటుంబాలు బోరున విలపిస్తున్నాయి.

సంగారెడ్డి మండలంలోని పసల్వాది గ్రామంలోని 38 కుటుంబాలకు చెందిన భూమిలేని నిరుపేద దళితులు, బీసీలు, పేద ఓసీలకు 1954లో అప్పటి ప్రభుత్వం 599 సర్వే నెంబర్‌లో ఉన్న 48 ఎకరాల్ని (ఖరీజ్ ఖాతా భూములుగా) పంపిణీ చేసింది. లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్లను అందజేసింది. వాటి ఆధారంగా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారు. ఈ 70 ఏండ్ల పాటు అట్టి భూముల్ని చదువును చేసుకుని మెట్ట పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నారు. ధరణి పోర్టల్ వచ్చాక కూడా రైతుల పేరిట కొత్త పట్టాదారు పాసుపుస్తకాలిచ్చారు. భూములున్న రైతులకు ప్రభుత్వం రైతు బంధు కింద పెట్టుబడి సాయం కూడా అందజేసింది. కాగా, పసల్వాదీ గ్రామంలో గణపతి చక్కర పరిశ్రమ, ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల, ఇతర ఆస్పత్రులు, పక్కనే ఐఐటీ, వివిధ కంపెనీలు విస్తరించాయి. ఊరికి ఆనుకునే హైదరాబాద్-నాందేడ్ జాతీయ రహదారి ఇటీవలే నిర్మాణమవడంతో ఆ గ్రామంలోని భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దాంతో అక్కడ ఉన్న భూముల్ని కాజేసే తంతు మొదలైంది. ఇప్పటికే కొందరు రాజకీయ నాయకులు పేదలకు చెందిన అసైన్డ్ భూముల్ని అప్పనంగా కాజేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. మరో పక్క ప్రభుత్వ అధికార యంత్రాంగం సైతం పేద కుటుంబాలకు గతంలో అసైన్డ్ చేయబడిన భూముల్ని తిరిగి లాక్కునే పనిలో పడింది. ఎకరం ధర కోటిన్నర వరకు పలుకుతుండటంతో అక్కడి భూములపై అందరి దృష్టి పడింది.

ఉన్న భూమి గుంజుకుంటే బతికేదెట్ల



70 ఏండ్ల క్రితం అప్పటి సర్కార్ మాబోటి భూమిలేని పేదలకు కొంత భూమినిచ్చింది. నాకు ఎకరం భూమి ఉన్నది. దాన్ని నమ్ముకుని బతుకుతున్నాం. పత్తి, కంది వంటి మెట్ట పంటలేసుకుని పొట్టపోసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. చుట్టుపక్కల కంపెనీలు, ఆస్పత్రులు, భవంతులు వచ్చాక మా పేదల భూములపైన కన్ను పడింది. ఒక్కొక్కరుగా ఏదో పేరు చెప్పి మా భూముల్ని లాగేసుకుంటున్నారు. ఎందుకు తీసుకుంటున్నారనే విషయాన్ని సైతం మాకు చెప్పలేదు. కనీసం మాటనైనా చెప్పకుండా మా భూముల్ని లాక్కుంటే మాబోటి పేదలు ఏం కావాలి. అప్పట్లో భూమిలిచ్చామని చెప్పి మాకు మాట కూడా చెప్పకుండా గుంజుకుంటున్నారు. అదే కంపెనీలు, పేదోళ్లకు కేటాయించిన భూముల్ని కూడా ప్రభుత్వ అవసరాలున్నాయని గుంజుకునే దమ్ము ఉందా..? మా భూముల్ని తీసుకుని మాకు అన్యాయం చేయొద్దు.

- బేగరి రామచంద్రం, బాధితుడు

ప్రభుత్వ అవసరాల రీత్యా.. : దేవిడ్‌రాజు, తహసీల్దారు, సంగారెడ్డి

ప్రభుత్వ అవసరాల మేరకు స్థానికంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్ని సేకరిస్తాం. పసల్వాదీలో కూడా డంపింగ్ యార్డు, ఇతర అవసరాల కోసమనే అసైన్డ్ చేయబడిన భూముల్ని సేకరించాల్సి వస్తోంది. అసైన్డ్ భూముల్ని ప్రజా ప్రయోజనాల రీత్యా తీసుకునే వీలుంటది.

పేదల భూములు కాజేసే వైనం

పసల్వాదీ గ్రామంలో 599 సర్వే నెంబర్‌లో ఉన్న 48 ఎకరాల భూముల్లో ఎస్సీలకు 16 ఎకరాలుంది. కుమ్మరి, ముదిరాజ్‌తో పాటు ఓసీలోని రెడ్డి కులస్తులకు సైతం అదే సర్వే నెంబర్‌లో భూములిచ్చారు. అయితే భూముల విలువ పెరగడంతో ఆ భూముల్ని కాజేసే ప్రయత్నాలు మెల్లమెల్లగా కొనసాగుతూ వస్తున్నాయి. బేగరి పార్వతమ్మ, రాములు, రామచంద్రం అనే వ్యక్తులకు ఉన్న 4 ఎకరాల భూముల్ని ముందు తీసుకున్నారు. ఆ తర్వాత డంపింగ్ యార్డ్ పేరిట నలుగురు ఓసీ లబ్దిదారులకు చెందిన 4.20 ఎకరాల్ని సైతం తీసుకుని చెత్త పోస్తున్నారు. తాజాగా మరో 4 ఎకరాల్ని లాక్కొని పోలీసుల అవసరాలకు కేటాయించాలని చూస్తున్నారు. ఇటీవలే పేదలకు చెందిన భూముల్లో చెట్లను తొలగించి భూమిని స్వాధీనం చేసుకునేందుకు తహసీల్దార్ సిద్ధమైనట్టు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పేరుతో పేదలకు పంపిణీ చేయబడిన భూముల్లోంచి కొంత బలవంతంగా గుంజుకునేందుకు అప్పటి ప్రభుత్వంలోని పెద్దలు ప్రయత్నాలు చేశారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమి తమదంటూ పేదలు కొట్లాడి కోర్టును ఆశ్రయించడంతో స్టే వచ్చి ఆగింది. ఇలా పసల్వాదీలో పేద కుటుంబాలకు చెందిన భూముల్ని ఏదో ఒక పేరు చెప్పి కాజేసే తంతూ కొనసాగుతూ ఉందని పేదలు ఆవేదన చెందుతున్నారు.

గమ్యం చేరని 'చేప'

రాష్ట్రవ్యాప్తంగా 37.7 కోట్ల చేప పిల్లలకు 26.5 కోట్లే విడుదల

- నాలుగు జిల్లాల్లో నిలిపివేత
- 15 జిల్లాల్లో 85శాతం పంపిణీ
- సంఘాల మధ్య విపరీతమైన రాజకీయ పోరు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఉచిత చేపపిల్లల పంపిణీ పథకం కింద చేపపిల్లల పంపిణీ లక్ష్యం మేరకు సాగడం లేదు. దాంతో మత్స్య సొసైటీలు ఇబ్బంది పడుతున్నాయి. జులైలో సరఫరా చేయాల్సిన పిల్లలను అక్టోబర్‌లో అందించారు. ఈ ఏడాది రూ.114 కోట్ల విలువైన 37.7 కోట్ల చేపపిల్లలను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 26.5 కోట్ల చేపపిల్లలు మాత్రమే పంపిణీ జరిగింది.

26.5 కోట్లు పంపిణీ

రాష్ట్రవ్యాప్తంగా 37.7 కోట్లు లక్ష్యంగా నిర్ధారించగా ఇప్పటివరకు 26.5 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేశారు. వీటిలో 30-40 మి.మీ సైజులో ఉన్న చేప పిల్లలు 20 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు 12.5 కోట్లు, 80-100 మి.మీలు పెద్ద సైజు చేప పిల్లలు 17 కోట్లగాను ఇప్పటివరకు 14 కోట్లు పంపిణీ చేశారు. మహబూబ్‌నగర్, ములుగు, వరంగల్ తదితర 15 జిల్లాల్లో 85శాతం లక్ష్యాన్ని పూర్తి చేశారు. రాజకీయ, ఇతరత్రా కారణాలతో పెద్దపల్లి, సిద్దిపేట, మంచిర్యాల, కొమరం భీం జిల్లాల్లో పంపిణీ నిలిపివేశారు. ఆయా జిల్లాల్లో సప్లయర్స్ ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం. ఖమ్మం జిల్లాలో 214 సంఘాలు ఉండగా 2.8 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 2.4 కోట్లు పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 88.50 లక్షల టార్గెట్‌కు గాను ఇప్పటివరకు 64.2 లక్షల పిల్లలను పంపిణీ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ.96.52 కోట్ల చేపపిల్లల పంపిణీ బిల్లులను పెండింగ్‌లో ఉంచింది.

సీడ్ కొరత కూడా పంపిణీ ఆలస్యానికి కారణం

మత్స్యశాఖ సీడ్ స్వల్పంగా ఉన్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. దాంతో ఈసారి కూడా గతేడాది లాగా ఆలస్యమవుతోంది. అక్టోబర్‌లో పంపిణీ పూర్తవ్వాల్సి ఉండగా డిసెంబర్ వస్తున్నా లక్ష్యం చేరలేదు. రాష్ట్రంలో అధికమొత్తం దాదాపు 80శాతం చేప విత్తనాలను ఆరేడేండ్లుగా ఆంధ్రప్రదేశ్ నుంచి దిగుమతి చేసుకుంటున్నా కేవలం 20శాతం చేపపిల్లలు మాత్రమే మత్స్యశాఖకు స్థానికంగా అందుబాటులో ఉన్నాయి. మత్స్యశాఖ స్వతహాగా సీడ్ తయారు చేసుకునే అంశంపై దృష్టి సారించకుండా కొనుగోలుపైనే ఆధారపడటం కూడా విమర్శలకు తావిస్తోంది. ఈ క్రమంలోనే గతేడాది పెద్ద ఎత్తున కొనుగోళ్లలో గోల్‌మాల్ జరిగింది. దిగుమతి చేసుకున్న ప్యాకెట్లలో సీడ్ తగిన సంఖ్యలో లేదని మత్స్యకారులు పలుచోట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

దిగుమతితో ఇబ్బందులు

రాష్ట్రవ్యాప్తంగా 86 కోట్ల చేపపిల్లల అవసరం ఉంటే వీటిలో కనీసం పదిశాతం కూడా మత్స్యశాఖ ఆధ్వర్యంలోని నీటివనరుల్లో పెంచట్లేదు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల జలాశయాల్లో చేపపిల్లలు పెంచుకునే వెసులుబాటు ఉన్నా ఆంధ్రప్రదేశ్ నుంచి దిగుమతి చేసుకోవడంలో అవినీతి దాగుందనే ఆరోపణలున్నాయి. గతేడాది పంపిణీ చేసిన చేపపిల్లల్లో 60శాతం తెలంగాణలోని వరంగల్, జగిత్యాల, కరీంనగర్, నల్లగొండ, గద్వాల, వనపర్తి, నారాయణపేట్ ఉత్పత్తి కేంద్రాల నుంచి పంపిణీ చేశామని అధికారులు చెబుతున్నారు. ఖమ్మం జిల్లా వైరాలో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న విత్తన ఉత్పత్తి కేంద్రంలో 30 లక్షల చేప పిల్లలను ఉత్పత్తి చేస్తున్నారు. కొందరు వ్యాపారులు తెలంగాణ కేంద్రాల పేరిటే టెండర్లు దక్కించుకున్నా సీడ్‌ను మాత్రం ఏపీలోని ఏలూరు, కైకలూరు, భీమవరం తదితర ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్టు సమాచారం. చేప పిల్లల పంపిణీ ఆలస్యమైతే వాటి పరిమాణంపై ప్రభావం పడుతుంది. కాబట్టి ఒక ఏడాది ఆలస్యంగా దిగుబడి వస్తుంది. తద్వారా మత్స్యసొసైటీలు నష్టపోతున్నాయి.

చట్టసభలో ఆ ఎమ్మెల్యేలను అడ్డుకోలేం

- ఫిరాయింపులపై కేఏ పాల్ పిల్
- మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నో

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో జరిగే కార్యకలాపాల్లో జోక్యం పాల్గొనకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ వేసిన మధ్యంతర పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను తగిన సమయంలోగా విచారణ పూర్తి చేయాలన్న తమ ఉత్తర్వులను స్పీకర్ అమలు చేయాల్సివుందని చెప్పింది. కాబట్టి వారు అసెంబ్లీ కార్యకలాపాల్లో పాల్గొనకుండా, అసెంబ్లీకి హాజరుకాకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలన్న పిటిషన్‌ను కొట్టేస్తున్నట్టు తెలిపింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే మధ్యంతర ఆదేశాల జారీ సాధ్యం కాదని చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావులతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం జడ్జిమెంట్ ఇచ్చింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యేలపై పాల్ వేసిన పిల్‌లో మధ్యంతర పిటిషన్‌ను కొట్టేసింది.

శ్రవణ్ కుమార్ ముందస్తు బెయిల్‌పై తీర్పు వాయిదా

ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు, ఓ తెలుగు టీవీ చానల్ ఎండీ శ్రవణ్ కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. ఇరుపక్షాల వాదనలు గురువారం పూర్తి కావడంతో తీర్పును తర్వాత వెలువరిస్తామని ప్రకటించింది. ఎస్ఐబీ అధికారులతో కలిసి ఫోన్ ట్యాపింగ్ చేయించారనీ, తన కార్యాలయంలోనే ఫోన్ ట్యాపింగ్ పరికరాలను ఉంచుకున్నారంటూ శ్రవణ్‌కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ఆయనకు నాంపల్లి కోర్టు నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేసింది. ఈనేపథ్యంలో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి గురువారం విచారణను పూర్తి చేశారు. విచారణకు సహకరిస్తామనీ, ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషనర్ తరుపు న్యాయవాది కోరారు. ముందస్తు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున అది ఇవ్వరాదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతివాదన చేశారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఇదిలా ఉండగా ఇదే కేసులో మరో నిందితుడైన అడిషనల్ మాజీ ఎస్పీ భుజంగరావుకు గతంలో ఇచ్చిన మధ్యంతర బెయిల్ ఉత్తర్వులను డిసెంబర్ నాలుగు వరకు హైకోర్టు పొడిగించింది. వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సల నిమిత్తం ఆగస్టులో నాంపల్లి కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 14 తర్వాత ఆ బెయిల్ పొడిగింపునకు ట్రయల్ కోర్టు నిరాకరించడంతో హైకోర్టుకు వచ్చారు.

లా అడ్మిషన్లపై హైకోర్టు ఆదేశాలు

న్యాయ విద్య కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ), బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) ఇచ్చిన గైడ్‌లైన్స్ మేరకు సీట్ల భర్తీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో కౌన్సిలింగ్ ప్రక్రియను జూలైలోపు పూర్తి కాకపోవడంపై లాయర్ భాస్కర్‌రెడ్డి పిల్ దాఖలు చేశారు. దీనిని చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే ఆధ్వర్యంలోని బెంచ్ విచారించింది. ఈ ఏడాదికి న్యాయ విద్య కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియ ముగియడంతో వచ్చే ఏడాది నుంచి యూజీసీ, బీసీఐ ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం లా అడ్మిషన్లు ఉండాలని సూచించింది. పిటిషన్‌ను క్లోజ్ చేసింది.

పూలేకు భారతరత్న ఇవ్వాలి

- బీసీ రాజ్యాధికార సమితి డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మన దేశానికి ఆత్మగౌరవ ఉద్యమాన్ని పరిచయం చేసి, మహిళలకు విద్యనందించాలని నినదించిన మహాత్మ జ్యోతిబా పూలే నేటి తరానికి ఆదర్శప్రాయుడని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ తెలిపారు. ఆయనకు వెంటనే కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాద్ సచివాలయం సమీపంలో అంబేద్కర్ విగ్రహం మాదిరిగా వంద అడుగుల పూలే విగ్రహాన్ని వెంటనే ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే బీసీలను అణగదొక్కుతోందనీ, అందుకే కుల గణనను చేపట్టటం లేదని ఆయన విమర్శించారు.

రష్యా అణు దాడి 'అసంభవం' అని
అమెరికా విశ్వసిస్తోంది

- రాయిటర్స్



పాశ్చాత్య దేశాలు సరఫరా చేసిన క్షిపణులతో ఉక్రెయిన్ తన భూభాగంలోకి లోతుగా జరిపిన దాడులకు ప్రతిస్పందనగా రష్యా అణ్వాయుధాలను ఉపయోగించే అవకాశం లేదని అమెరికా విశ్వసిస్తోంది. అమెరికన్ ఇంటెలిజెన్స్ గురించి తెలిసిన ఐదుగురు వ్యక్తులను ఉటంకిస్తూ గురువారంనాడు రాయిటర్స్ రాసింది. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, పదవీకాలం ముగియనున్న ప్రెసిడెంట్ జో బైడెన్ చివరకు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్యన్ భూభాగాన్ని అమెరికన్-నిర్మిత ఏటీఏసీఎంఎస్ క్షిపణులతో దాడి చేయడానికి కీవ్‌కు అధికారం ఇవ్వాలా, వద్దా అనే విషయంపై అనేక నెలలుగా అమెరికా అధికారులు చర్చలో మునిగితేలుతున్నారు.

వైట్ హౌస్, పెంటగాన్, స్టేట్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు మొదట్లో అమెరికన్ లేదా అనుబంధ సైనిక స్థావరాలు, దౌత్యవేత్తలకు వ్యతిరేకంగా "ప్రాణాంతకమైన ప్రతీకారం తీర్చుకుంటారని" భయపడ్డారు. సదరు అధికారులు రాయిటర్స్‌తో మాట్లాడుతూ "అణు భయాలతో సహా తీవ్రమైన ఆందోళనలు అధికంగా ఉన్నాయి" అని చెప్పారు. "అంచనాలు స్థిరంగా ఉన్నాయి: దీరశ్రేణి క్షిపణులు రష్యా అణు కాలిక్యులస్‌ను మార్చబోవడం లేదు" అని ఇంటెలిజెన్స్ గురించి వివరించిన పేరులేని కాంగ్రెస్ సహాయకుడు వార్తా సంస్థతో చెప్పారు. ఇంటెలిజెన్స్ నివేదికలు "అణు తీవ్రత పెరగడం అసంభవం" అని నిర్ధారించాయని, ఉక్రెయిన్ దీరశ్రేణి క్షిపణుల వాడకంపై ఆంక్షలను ఎత్తివేయాలని బైడెన్ తీసుకున్న నిర్ణయం తరువాత అంచనా "మారలేదు" అని ఇతర వర్గాలు పేర్కొన్నాయి.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పాశ్చాత్య దేశాలు సరఫరా చేసిన సుదూర క్షిపణుల ప్రయోగం సంఘర్షణ "స్వభావాన్ని తీవ్రంగా మారుస్తుంది" అని హెచ్చరించారు. నాటో కూటమి సిబ్బంది ప్రత్యక్ష ప్రమేయం లేకుండా అటువంటి అధునాతన ఆయుధ వ్యవస్థలను ఆపరేట్ చేయలేమని ఆయన అన్నాడు. నవంబరు 21న తన వీడియో ప్రసంగంలో, ఉక్రెయిన్ వెలుపల సైనిక లక్ష్యాలను ఛేదించే హక్కు రష్యాకు ఉంది. "దూకుడు చర్యలను తీవ్రతరం చేసే విషయంలో నిర్ణయాత్మకంగా స్పందిస్తుంది" అని పుతిన్ అన్నారు. రష్యా తన కొత్త ఒరెష్నిక్ బాలిస్టిక్ క్షిపణితో ఉక్రెయిన్ నగరమైన డ్నెపర్‌లోని ఆయుధ కర్మాగారంపై దాడి చేసిన కొన్ని గంటల తర్వాత పుతిన్ తన హెచ్చరికను అందించాడు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తదుపరి ఉక్రేనియన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేసింది. ఈ నెల ప్రారంభంలో, రష్యా తన అణు సిద్ధాంతాన్ని అధికారికంగా సవరించింది.

అణ్వాయుధాలను ఉపయోగించడం కోసం పరిమితిని తగ్గించింది. నవీకరించబడిన పత్రం ప్రకారం, "దాని సార్వభౌమాధికారానికి, ప్రాదేశిక సమగ్రతకు క్లిష్టమైన ముప్పు" కలిగించే అణు లేదా సాంప్రదాయిక దాడికి వ్యతిరేకంగా మాస్కో తన అణు ఆయుధాగారాన్ని మోహరించే హక్కును కలిగి ఉంది.

రష్యాతో 'యుద్ధంలో' పశ్చిమ ఐరోపా

- ఎంఐ6 మాజీ అధినేత



బ్రిటీష్ ప్రభుత్వం ఉక్రెయిన్ సంఘర్షణను రష్యాతో "వాస్తవ యుద్ధం"గా పరిగణించాలని ఎమ్ ఐ 6(బ్రిటీష్ గూఢచార సంస్థ) మాజీ చీఫ్ రిచర్డ్ డియర్‌లోవ్ అన్నారు. 1999 నుంచి 2004 వరకు సీక్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌కు నాయకత్వం వహించిన డియర్‌లోవ్ స్కై న్యూస్‌లో జర్నలిస్ట్ సోఫీ రిడ్జ్‌తో జరిపిన సంభాషణ సందర్భంగా బుధవారం ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వారం ప్రారంభంలో మాస్కో డజన్ల కొద్దీ బ్రిటీష్ అధికారులను బ్లాక్ లిస్ట్ చేసిందని, దానికి బ్రిటీష్ ప్రభుత్వం ఎలా స్పందించాలో చెప్పాలని డియర్‌లోవ్‌ను రిడ్జ్ అడిగింది.

"రష్యన్లు మాతో యుద్ధంలో ఉన్నారని భావించే వాస్తవాన్ని మనం ఎదుర్కోవలసి ఉంటుంది" అని మాజీ స్పైమాస్టర్ చెప్పారు. పోలిష్ ప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్ దీనిని యుద్ధానికి ముందు పరిస్థితిగా పేర్కొన్నారు. అతను తప్పు అని, ఇది నిజమైన యుద్ధం అని తాను అనుకుంటున్నట్టు డియర్‌లోవ్ అన్నాడు. అయితే, సంఘర్షణ యొక్క "అసాధారణ" స్వభావాన్ని బట్టి, బ్రిటన్ కొన్ని కమ్యూనికేషన్ మార్గాలను తెరిచి ఉంచాలి. ఎందుకంటే "వారితో ఎటువంటి సంప్రదింపులు లేకుండా ఉండటం కంటే ఏదో ఒక విధమైన సంభాషణను కలిగి ఉండటం మంచిది" అని ఆయన చెప్పాడు.

ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాల సైనిక సహాయం సంఘర్షణలో వారి వాస్తవ ప్రత్యక్ష భాగస్వామ్యానికి సమానమని రష్యా అధికారులు పదేపదే పేర్కొన్నారు. ఛాలెంజర్ 2 ట్యాంకులు, ఇతర రకాల భారీ ఆయుధాలను పంపిణీ చేసిన బ్రిటన్ ఉక్రెయిన్ అగ్ర సరఫరాదారులలో ఒకటిగా ఉంది. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం, ప్రధాన మంత్రి కైర్ స్టార్మర్ ప్రభుత్వం ఇటీవల ఉక్రెయిన్‌కు అదనపు ఆంగ్లో-ఫ్రెంచ్ స్టార్మ్ షాడో క్రూయిజ్ క్షిపణులను పంపిణీ చేసింది.

నాటో సిబ్బంది ప్రత్యక్ష ప్రమేయం లేకుండా అధునాతన సుదూర క్షిపణులతో ఉక్రెయిన్ దాడులు చేయటం అసాధ్యమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. రష్యా గడ్డపై ఇటువంటి దాడులకు మాస్కో ప్రతీకారం తీర్చుకుంటుందని ఆయన హెచ్చరించాడు. 2022లో బాల్టిక్ సముద్రం ద్వారా జర్మనీకి రష్యన్ గ్యాస్‌ను పంపిణీ చేయడానికి నిర్మించిన నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్ల విధ్వంసం వెనుక అమెరికా, బ్రిటన్‌లు ఉన్నాయని మాస్కో ఆరోపించింది. అయితే తమ ప్రమేయం లేదని ఇరు దేశాలు ఖండించాయి.



ఢిల్లీలో 'మహా' పంచాయితీ..

- అమిత్ షా ఇంట కీలక భేటీ

న్యూఢిల్లీ: మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ పరిణామాల నడుమే రాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ శిండే గురువారం రాత్రి కేంద్ర మంత్రి అమిత్ షా తో సమావేశమయ్యారు. సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న ఆయన నేరుగా షా నివాసానికి చేరుకున్నారు. మరోవైపు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌లు కూడా రాత్రి పది గంటల సమయంలో హెూంమంత్రి ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఏర్పాటు విషయంలో మహాయుతి పక్షాల మధ్య భేటీ జరిగింది.

రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు తాను అడ్డు కాబోనని.. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండఏ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో మహారాష్ట్ర సీఎం పగ్గాలు బీజేపీకే దక్కుతాయని, దేవేంద్ర ఫడ్నవీస్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు డిప్యూటీ సీఎంలు, క్యాబినెట్ బెర్తులపై స్పష్టత రానుంది. అయితే ముఖ్యమంత్రిని ఓబీసీ చేస్తారా..లేక ట్రెండ్ మారుస్తారా..అన్నదే ఇపుడు హాట్ టాపిక్..

ఢిల్లీ లిక్కర్ స్కాం.. సీబీఐ కేసులో.. కోర్టు ముందుకు కవిత, సహ నిందితులు

- తదుపరి విచారణ డిసెంబర్ 6కు వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీబీఐ దాఖలు చేసిన సప్లమెంటరీ చార్జిషీట్‌పై విచారణను రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి వాయిదా వేసింది. సీబీఐ చార్జిషీట్‌లో పలు పేజీల మిస్సింగ్, ఖాళీలపై ప్రతివాదులు లేవనెత్తిన అభ్యంతరాలను సరి చేసి ఇవ్వాలని సీబీఐ అధికారులను కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 6కు వాయిదా వేస్తున్నట్లు ట్రయల్ కోర్టు వెల్లడించింది. ఈ కేసు వ్యవహారంలో ఈ ఏడాది జూన్ 7న కవితతో పాటు, మరో నలుగురిపై సీబీఐ సప్లమెంటరీ చార్జిషీట్ దాఖలు చేయడం, జులై 22న కోర్టు పరిగణనలోకి తీసుకోవడం తెలిసిందే. అంతకు ముందు మనీష్ సిసోడియా, అమన్ దీప్ దళ్, బుచ్చిబాబు, అభిషేక్ బోయినపల్లి, ముత్తా గౌతమ్, ,సమీర్ మహేంద్రులపై సీబీఐ అదనపు చార్జిషీట్ వేసింది. ఈ చార్జిషీట్లపై గురువారం మరోసారి సీబీఐ కోర్టు స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కవితతో పాటు, ఈ కేసులోని సహ నిందితులు వర్చువల్ మోడ్‌లో కోర్టు ముందు హాజరయ్యారు. సీబీఐ చార్జిషీట్‌లో స్పష్టంగా లేని పలు పేజీల విషయాన్ని కవిత, సహ నిందితుల తరపు అడ్వొకేట్లు కోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో కోరినప్పటికీ దర్యాప్తు సంస్థలు మరోసారి పాత కాపీలే సర్వ్ చేశాయని నివేదించారు. ఇందులో చాలా పేజీల్లో అక్షరాలు నల్లగా, స్పష్టంగా లేవని, ఖాళీలు ఉన్నాయని ధర్మాసనం దష్టికి తెచ్చారు. గతంలో కోర్టు ఆదేశించినా... సీబీఐ అధికారులు కొత్త కాపీలు అందించలేదని తెలిపారు. ఇందుకు సీబీఐ స్పందిస్తూ... మరోసారి అప్ డేట్ చేసిన కాపీలు అందజేస్తామని అధికారులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ప్రతివాదులు అడిగినట్లు స్పష్టతతో కూడిన కాపీలను సప్లై చేయాలని స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా సీబీఐని ఆదేశించారు. తదుపరి విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు.

రాష్ట్రంలో పెరిగిన చలి

- ఆదిలాబాద్ 8.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు
- రాష్ట్రం మీదుగా శీతల గాలులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగింది. రాష్ట్రం మీదుగా కిందిస్థాయిలో శీతల గాలులు వీస్తున్నాయి. ఆదిలాబాద్, కొమ్రంభీమ్ జిల్లాల్లో వచ్చే మూడు రోజుల పాటు ఆదిలాబాద్ జిల్లాలో శీతల గాలులు ఎక్కువ వీచే సూచనలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలో అత్యల్పంగా 8.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలంగాణ డెవలప్‌మెంట్, ప్లానింగ్ సొసైటీ ప్రకటించింది. రాష్ట్రంలో శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు వాతావరణం ఎక్కువగా ఉండే అవకాశముంది. ఈశాన్య, తూరు దిశగా ఉపరితల గాలు వీచే సూచనలున్నాయి.

పట్టభద్రుల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

- పార్టీ నేతలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాబోయే పట్టభద్రుల ఎన్నికలను పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. అభ్యర్థి కోసం అన్ని కోణాల్లో పరిశీలన చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాలని సూచించారు.సిట్టింగ్‌ను రక్షించుకోవాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. పట్టభద్రుల ఎన్నికలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ యువత, నిరుద్యోగులు, ఉద్యోగులకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని చెప్పారు. మొత్తంగా ఎన్నికల కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయడంతోపాటు జిల్లాల వారీగా, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఇన్‌చార్జిలను నియమించాలని సూచించారు. ఎమ్మెల్సీ పరిధిలో 42 అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తమ సొంత నియోజక వర్గాల్లో కీలకంగా పని చేయాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు కూడా ఓటర్లతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తిరిగి పోటీకి సిద్ధంగా ఉంటే, ఆయనకే మరోసారి అవకాశం ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కులం, జిల్లాలు, అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుని తదుపరి అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని సూచించారు. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో మంత్రులుగా ఉన్న శ్రీధర్‌బాబు, దామోదర్ రాజా నర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రణాళిక సిద్ధం చేస్తారని తెలిపారు. ఓటర్లను నమోదు చేయించడం, వారితో సమావేశాలు నిర్వహించి, మనకు మద్దతు ఇచ్చేలా చూసుకోవాలని కోరారు.

ధరణి దరఖాస్తులకు త్వరలో మోక్షం

పెండింగ్ సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశం

- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం
- తహసీల్దార్ల నుంచి కలెక్టర్ల వరకు గడువు విధింపు
- సర్క్యులర్ జారీ చేసిన సీసీఎల్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టింది తహసీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్, ఉన్నత స్థాయిలో పరిష్కారం కావాల్సిన సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ గురువారం సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్టు సర్క్యులర్‌లో వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న సీసీఎల్ఏ ఇచ్చిన ఆదేశాలకు లోబడి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా తహసీల్దార్ నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కూ, ఆర్డీవోకు అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆమోదం తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు. అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. అదనపు కలెక్టర్, ఆర్డీవోల నుంచి వచ్చిన ధరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే ధ్రువీకరించి ధరణి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. అలాగే సీసీఎల్ స్థాయి సమస్యలు ఉంటే వాటిని కలెక్టర్ ఆమోదించి పంపాల్సి ఉంటుంది. సీసీఎల్‌లో కూడా ఇదే పద్ధతిన విచారించి అన్ని సక్రమంగా ఉంటే వాటిని ధ్రువీకరించాలి. సమస్యలు ఆర్డీవో స్థాయిలోనే ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వాటికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా సంబంధిత రెవెన్యూ అధికారులు ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ధరణి పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారం కోసం తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు నిర్దేశిత గడువును విధించారు.

తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించాల్సి సమస్యలు

తహసీల్దార్లు క్షేత్ర స్థాయి నివేదిక, అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా ఈ కింది మాడ్యూల్స్‌లోని సమస్యలను అప్‌లోడ్ చేసి ఆమోదించాలి. ఒక వేళ తిరస్కరిస్తే తగిన కారణాలను తెలియజేయాలి

1. టీఎం 14 - ఆధార్‌లో తప్పులు, ఆధార్ లేక పోవడంపై ఫిర్యాదులు
2. టీఎం 10 - జీపీఏ, ఎస్‌పీఏ, ఎగ్జిక్యూటెడ్ జీపీఏ కోసం దరఖాస్తు
3. టీఎం4 - అసైన్డ్ భూములతో సహా వారసత్వం కోసం దరఖాస్తు
4. టీఎం 32- ఖాతా విలీనం దరఖాస్తు

ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సి సమస్యలు

ఆర్డీవోలు ఈ కింది మాడ్యూల్స్‌లో ఉన్న అన్ని పెండింగ్ అప్లికేషన్‌ల విచారించి ధ్రువీకరించి ధరణి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. ఒక వేళ దరఖాస్తులు తిరస్కరిస్తే తగిన కారణాలు తెలియజేయాలి

1. టీఎం 7 - పాస్‌బుక్ లేకుండా నాలా కోసం దరఖాస్తు
2. టీఎం 16 - సేకరించిన భూములకు సంబంధించిన ఫిర్యాదులు
3. టీఎం 20 - ఎన్ఆర్ఐ పోర్టల్ వివాదాలు
4. టీఎం 22 - సంస్థ కోసం పట్టాపాస్ బుక్ జారీ
5. టీఎం 26 - కోర్టు కేసుల సమాచారం
6). టీఎం 33 - పాస్‌బుక్ డేటా సవరణ కోసం దరఖాస్తు

కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాల్సి సమస్యలు

కలెక్టర్లు ఈ కింది మాడ్యూల్స్‌లో ఉన్న అన్ని పెండింగ్ అప్లికేషన్‌ల విచారించి ధ్రువీకరించి ధరణి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. ఒక వేళ దరఖాస్తులు తిరస్కరిస్తే తగిన కారణాలు తెలియజేయాలి

1.టీఎం 3 - మ్యుటేషన్ కోసం దరఖాస్తు
2.టీఎం 4 - అసైన్డ్ భూములతో సహా వారసత్వం కోసం దరఖాస్తు
3.టీఎం 15 - నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చడానికి సంబంధించిన ఫిర్యాదు
4.టీఎం 23 -సెమీ అర్బన్ ల్యాండ్ కోసం దరఖాస్తు
5.టీఎం 24 - కోర్ట్ కేసుల దరఖాస్తులు
6.టీఎం 31 - నాలా కన్వర్షన్, ఇంల్ల, ఇంటి స్థలం పేరు మార్పిడి
7.టీఎం 33- పాస్‌బుక్ డేటా కరెక్షన్ కోసం దరఖాస్తు, పేరు మార్పు

సీసీఎల్ స్థాయిలో పరిష్కరించాల్సి సమస్యలు

క్షేత్ర స్థాయిలో తహసీల్దార్లు, ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు, కలెక్టర్లు విచారణ చేసి సీసీఎల్‌కు పంపిన (ఈ కింది మాడ్యూల్స్‌లో ఉన్న) దరఖాస్తులను ధ్రువీకరించి ధరణి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. ఒక వేళ ధరఖాస్తులు తిరస్కరిస్తే తగిన కారణాలు తెలియజేయాలి

1).టీఎం 33-పాస్‌బుక్ డేటా కరెక్షన్ కోసం దరఖాస్తు

ఎ. అన్ని రకాల పట్టా భూములకు సంబంధిచిన జాతీయ జాతీయ ఖాతాలు

బి. భూముల కరక్షన్లు, స్వాధీనం చేసుకునే విధానం, సవరణలు

సి. రూ.50 లక్షల కంటె ఎక్కువ విలువ గల భూముల సవరణ

డి. రూ.50 లక్షల కంటె ఎక్కువ విలువ గల భూముల సర్వే నెంబర్ల మార్పు

ఈ కింద పేర్కొన్న కాలపరిమితిలో దరఖాస్తులను పరిష్కరించాలి

తహసీల్దార్ నుంచి మొదలుకుని సీసీఎల్ వరకు నిర్దేశించిన మాడ్యూల్స్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి కాలపరిమితిని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

1. తహసీల్దార్ 7 రోజులు
2. ఆర్డీవో 3 రోజులు
3. అదనపు కలెక్టర్ 3 రోజులు
4. కలెక్టర్ 7 రోజులు

బంగ్లాదేశ్‌లో మైనార్టీల రక్షణకు చర్యలు తీసుకోండి

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీల పరిస్థితి ఆందోళనకరంగా కొనసాగుతోందని, వారి రక్షణకు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో కోరింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రతకు ముప్పు కలిగించే వివిధ సంఘటనలు జరుగుతున్నాయని, మతపరమైన విభజనను సృష్టించేందుకు ఛాందసవాద శక్తులు క్రియాశీలకంగా ఉన్నా, మతపరమైన దాడులను అరికట్టేందుకు బంగ్లాదేశ్ అధికారులు ఎలాంటి తీవ్రమైన చర్యలు తీసుకోలేదని విమర్శించింది. శాంతి, సామరస్యల కోసం బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. మరోవైపు బంగ్లాదేశ్ పరిస్థితికి సంబంధించి భారత్‌లోని హిందుత్వ శక్తులు క్రూరమైన, రాజకీయ లబ్ధితో కూడిన ప్రచారానికి పాల్పడుతున్నాయని పొలిట్‌బ్యూరో విమర్శించింది. భారత్‌లో ముస్లింలపై దాడులు చేసే ఈ శక్తులు ఇలాంటి ప్రచారానికి పాల్పడుతుండటం అనేక అనుమానాలకు తావుఇస్తుందని తెలిపింది. మతతత్వం ఆధారంగా చేసే విభజన రాజకీయాలు బంగ్లాదేశ్, భారతదేశానికి హానికరమని పొలిట్‌బ్యూరో తన ప్రకటనలో తెలిపింది.

మతపరమైన ప్రాంతాల్లో న్యాయ వివాదాలు ఆపండి

రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో దర్గా క్రింద ఆలయం ఉందో లేదో నిర్ధారించడానికి సర్వేను నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను స్థానిక సివిల్ కోర్టు విచారణకు స్వీకరించడాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తప్పుపట్టింది. కోర్టు నిర్ణయం అసంబద్ధమైనదని, చట్టపరంగా ఆమోదం కాదని పేర్కొంది. కోర్టు తీసుకున్న నిర్ణయం 1991 ఆరాధన స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఉందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఇప్పటికే ఈ చట్టాన్ని ఉల్లంఘించడం వలన సంభాల్‌లో మసీదు సర్వేపై లోపభూయిష్ట నిర్ణయం జరిగిందని, అది హింసకు దారి తీసిందని, చివరికి ఐదుగురు మరణానికి దారి తీసిందని విమర్శించింది. 2019 ఆయోధ్య తీర్పు సందర్భంగా ఆరాధన స్థలాల చట్టాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ఈ చట్టం ఉల్లంఘనలు నివారించేందుకు, మతపరమైన ప్రాంతాల్లో న్యాయ వివాదాలను ముగించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరింది.

కేంద్రం చెప్పిందే మేం చేశాం

- 'సెకి' ఒప్పందంపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి
- శాలువా కప్పాల్సిందిపోయి.. విమర్శిస్తున్నారని వ్యాఖ్య



అమరావతి : వివాదాస్పద సెకి (సోలార్ ఎనర్జి కార్పొరేషన్) ఒప్పందంలో కేంద్రప్రభుత్వం చెప్పిందే తాము చేశామని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైసిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెకి ఒప్పందానికి సంబంధించిన వివిధ అంశాలను ఆయన ప్రస్తావించారు. 'ఉచిత కరెంటు ఇస్తూ రైతులకు మేము చేస్తున్న మంచిని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఆ మంచిని ప్రశంసించింది. ఆ సంకల్పానికి తోడుగా ఉంటామంటూ లేఖ రాసింది. తామే పవర్ సప్లై చేస్తామని చెప్పింది. దీనిలో మూడోపార్టీకి స్థానం ఎక్కడుంది?' అని ఆయన ప్రశ్నించారు. 'కేంద్రం చెప్పినట్టే మేం చేశాం. కేంద్ర ప్రభుత్వ సంస్థయైన సెకితో, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన డిస్కామ్‌లు ఒప్పందం కుదుర్చుకు న్నాయి. ఇది కేంద్ర రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందం' అని చెప్పారు. 'అది కూడా రూ.2.49కే ఇస్తామని చెప్పింది. ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు లేకుండా ఇస్తామని చెప్పింది. స్పెషల్ ఇన్సెంటివ్ కూడా ఇస్తానని అంది. వీటన్నింటివల్ల ఏడాదికి రూ.4,400 కోట్లు కలిసి వస్తాయి. ఒప్పదం ప్రకారం పాతికేళ్లకు లక్షలకోట్లు కలిసివచ్చేవి' అని జగన్ చెప్పారు. 'ఇది రాష్ట్ర చరిత్రలోనే అతి తక్కువ ఖర్చుతో వచ్చే విద్యుత్' అని ఆయన అన్నారు. ఇంత తక్కువకు విద్యుత్ తీసుకువస్తే శాలువా కప్పి సన్మానం చేయాల్సింది పోయి, విమర్శిస్తున్నారని, మంచి చేసిన వాడిపై రాళ్లు వేస్తున్నారని అన్నారు. 'మంచిలేదు.. చెడులేదు. ధర్మం లేదు.. న్యాయం లేదు బండలు వేయడమే వారి పని' అని ఆయన వ్యాఖ్యానించారు.


ఇలాంటి ఆఫర్‌ను కాదంటే, తక్కువ ధరకు విద్యుత్ వస్తుంటే కొనలేదని మరలా ఇదే నాయకులు విమర్శలు చేసేవారని పేర్కొన్నారు. అదానీపై నమోదైన కేసు వ్యవహారంలో ఎక్కడా తనపేరు లేదని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. సిఎంగా ఉన్నంతమాత్రాన తనకు ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తనపై దుష్ప్రచారమే ధ్యేయంగా తప్పుడు వార్తలు రాస్తున్న రెండు మీడియా సంస్థలపై 100 కోట్ల రూపాయల మేరకు పరువునష్టం దావా వేస్తున్నట్లు తెలిపారు. 48 గంటల్లో ఆ సంస్థలు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో దావా వేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన ఒప్పందాలపై వివరణ ఇస్తూ 2014-19 మధ్య కాలంలో 133 పిపిఎలు చేసుకున్నారని, వాటికి రూ.4.84 నుండి రూ.4.83 వరకూ ధర ఉందని వివరించారు. 2014లో 640 మెగావాట్లను చంద్రబాబునాయుడు యూనిట్ రూ.6.49కి ఒప్పందం చేసుకున్నారని వివరించారు. విండ్ పవర్లో చంద్రబాబు చేసుకున్న ఒప్పందం వల్ల 25 ఏళ్లలో రూ.50 వేల కోట్లు ప్రభుత్వంపై భారం పడుతుందని, సోలార్ ఎనర్జీని సరాసరి రూ.5.90 పైసలకు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, యథేచ్ఛగా చట్ట ఉల్లంఘన జరుగుతుందని పేర్కొన్నారు. తాను సంపద సృష్టిస్తే, చంద్రబాబు ఆవిరి చేస్తున్నారని మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

కార్చిచ్చుతోనూ గాలి కాలుష్యం



- ఏటా 15 లక్షల మంది మృతి

అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే అధిక మరణాలు : లాన్సెట్ రిపోర్టు వెల్లడి



న్యూయార్క్: వాయు కాలుష్యం ప్రపంచానికి పెద్ద సవాల్‌గా మారింది. వేగంగా పుంజుకుంటున్న పారిశ్రామికీకరణతో పాటు కార్చిచ్చు కూడా గాలి కాలుష్యానికి కారణమవు తోందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వందల ఎకరాల్లో అడవులు దహనం అవుతుండటం తో పాటు పంట వ్యర్థాలనూ తగలబెట్టడంతో గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఫలితంగా ఏటా 15 లక్షల మంది మృత్యువాత పడుతున్నట్టు తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే ఈ మరణాలు అధికంగా చోటుచేసుకుంటున్నట్టు ది లాన్సెట్ జర్నల్ తాజా అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

అంతర్జాతీయ పరిశోధకుల బృందం తెలిపిన వివరాల ప్రకారం అడవిలో చెలరేగే మంటలతో పాటు వ్యవసాయ భూమిలో పంట కోతలను తగలబెట్టడంతో గాలి కాలుష్యం ఎక్కువగా సంభవిస్తుంది. ఈ వాయు కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 15 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2000- 2019 మధ్య ఈ కార్చిచ్చు గాలి కాలుష్యంతో ఏటా 4,50,000 మంది గుండె జబ్బులతో, మరో 2,20,000 మంది శ్వాస సంబంధిత సమస్యలతో చనిపోయారు. అయితే, ఈ మరణాల్లో 90 శాతం పేద, మధ్యతరహా ఆదాయం ఉండే దేశాల్లోనే చోటుచేసుకుంటున్నాయి. ఒక్క ఆఫ్రికాలోనే 40 శాతం మరణాలు నమోదయ్యాయి. చైనా, కాంగో,

ఏపీలోఫార్మా విషవాయువుకు మరో కార్మికుడు బలి



పరవాడ : పరవాడ ఫార్మా సిటీలోని ఠాగూర్ లేబొరేటరీలో విషవాయువు లీకై అస్వస్థతకు గురైన కార్మికుల్లో గురువారం తెల్లవారుజామున సిహెచ్.వీరశేఖర్ మృతిచెందాడు. దీంతో మృతుల సంఖ్య రెండుకు చేరింది. ఠాగూర్ లేబొరేటరీలో మంగళవారం అర్ధరాత్రి రియాక్టర్ కమ్ రిసీవర్ ట్యాంక్ (జిఎల్ఆర్ -325) నుంచి హైడ్రోక్లోరిక్ యాసిడ్ (విషవాయువు) లీకైన ఘటనలో ఒడిశాకు చెందిన అమిత్‌బాగ్ మృతిచెందిన విషయం తెలిసిందే. ఇదే ఘటనలో అస్వస్థతకు గురైన 29 మందిలో కాకినాడ జిల్లా పిఠాపురం గ్రామానికి చెందిన సిహెచ్.వీరశేఖర్ గురువారం తెల్లవారుజామున మరణించారు.

సిపిఎం, సిఐటియు నాయకుల పరామర్శ

విశాఖ నగరంలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, సిఐటియు అనకాపల్లి జిల్లా కోశాధికారి వివి.శ్రీనివాసరావు పరామర్శించారు. మృతులకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి. కుమార్ పరామర్శించారు.

మృతుల కుటుంబాలకు రూ.40 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

ఠాగూర్ లేబొరేటరీలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన వారికి సంబంధించి ఒక్కొక్క కుటుం బానికీ రూ.40 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వను న్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రకటించారు. ఘటనపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో ఆయన మాట్లాడారు. కార్మికులకు న్యాయం చేయాలని సంస్థ యాజమాన్యంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. రూ.40 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందుకు యాజమాన్యంతో ఒప్పందం జరిగిందన్నారు. విషవాయువు లీకేజీ ఘటనపై విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

విజయ్‌బాబుకు రూ.50 వేలు జరిమానా



అమరావతి: ప్రభుత్వ వ్యతిరేక సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా పోలీసులు నమోదు చేస్తున్న కేసులు సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతి రేకమంటూ జర్నలిస్ట్ పోలా విజయ్‌బాబు దాఖలు చేసిన పిల్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. పోలీసులపై విచారణకు ఆదేశించాలంటూ పిల్ దాఖలు చేయడాన్ని తప్పుపట్టింది. ఇది రాజకీయ ప్రేరిత వ్యాజ్యమని తేల్చింది. కోర్టు ఖర్చుల కింద విజయ్‌బాబుకు రూ.50 వేలు జరిమానా విధించింది. నెలరోజుల్లో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకు ఆ మొత్తాన్ని చెల్లించాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. బెదిరింపులకు, వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేందుకు కొందరు సోషల్ మీడియాను వేదికలుగా చేసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించింది. బాధితులు కోర్టుకు రావాలేగానీ సంబంధం లేని వాళ్లు కోర్టులో పిల్‌వేయడం కుదరదని చెప్పింది.

ఢిల్లీలోని ప్రశాంత్ విహార్‌లో పేలుడు..

- ఒకరికి గాయాలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలో శాంతిభద్రతలు క్రమేపి క్షీణిస్తున్నాయి. కేంద్ర హోంశాఖ స్వీయ పర్యవేక్షణలో ఉన్న రాజధాని ఇటీవల కాలంలో వరుస పేలుళ్లు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా ఢిల్లీలో గురువారం ఉదయం పేలుడు జరిగింది. రోహిణీలోని ప్రశాంత్ విహార్ ప్రాంతంలో పివిఆర్ మల్టీప్లెక్స్ సమీపాన తక్కువ తీవ్రతతో పేలుడు సంభవించిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో అదే ప్రాంతంలో పార్క్ చేసిన త్రీ వీలర్ డ్రైవర్‌కి స్వల్ప గాయాలైనట్లు పేర్కొన్నారు.

"గురువారం ఉదయం 11.48 గంటలకు ప్రశాంత్ విహార్ ప్రాంతంలో పేలుడు జరిగినట్లు కాల్ వచ్చింది. ఘటనాస్థలానికి నాలుగు ఫైరింజన్లు తరలించాం. మా బృందాలు మిగిలిన వివరాలను సేకరిస్తున్నాయి" అని ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారి ఒకరు తెలిపారు. ప్రశాంత్ విహార్‌లోని సిఆర్‌పిఎఫ్ పాఠశాల సరిహద్దు గోడ సమీపంలో గత నెల పేలుడు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పేలుళ్ల ఘటనలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదే బాధ్యత అని, వరుస పేలుళ్లపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి డిమాండ్ చేశారు. రోహిణీలో చోటుచేసుకున్న పేలుడు ఘటనను ఆమె తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతల వైఫల్యానికి ఈ ఘటన నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.